# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారం, మార్చి 9, 2016

**WEDNESDAY, THE 9th MARCH, 2016**

14వ శాసన సభ 7 వ సమావేశం, వాల్యూం– 11 నంబరు–3

**14TH L.A. VII SESSION, VOL-11 No.3**

శక సంవత్సరం–1937, మాఘ – 30

**30- Magha, 1937 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు– 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
### ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(ఏడవ సమావేశము : మూడవ రోజు )**

**బుధవారం, మార్చి 9, 2016**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు -సమాధానములు | ..... | 5-49 |
| 3. | జీరో అవర్ | ..... | 50-54 |
| 4. | సంతాప తీర్మానాలు | ..... | 54 &55 |
| 5. | ప్రకటన | ..... | 55 |
| 6. | సభ ముందు ఉంచిన పత్రములు | ..... | 55 &56 |
| 7. | గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగింపు మరియు సభా కార్యక్రమం | ..... | 56-166 |
| 8. | ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ | .... | 166-170 |
| 9. | గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి సమాధానం | ..... | 171-204 |
| 11. | సభా వాయిదా ( సాయంత్రం గం. 6.11 ని.లకు. ) | ..... | 204 |

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**హైదరాబాద్**

**14వ శాసనసభ, 7వ సమావేశం**

**బుధవారం 9వ తేది, మార్చి 2016**

* * *

**(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

**MR.SPEAKER: Question Hour. Question No.2359 Minister for Health and Medical.**

**ప్రశ్న నెం.2359 (11) శ్రీ కిడారి సర్వేశ్వర రావు, ఎం.ఎల్.ఏ.,**

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) విమ్స్ ఆసుపత్రి పునరుద్ధరణకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?
ఇ) ఎప్పటిలోగా విమ్స్ ఆసుపత్రిని పునరుద్ధరించడమవుతుంది?

**ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్) :**

అ) అవునండీ.
ఆ) 1) పరికరాలను సేకరించే విషయం ప్రాసెస్‌లో ఉంది.
2) ఆక్సిజన్ పైపు లైన్ కోసం వర్క్ ఆర్డర్‌ను జారీ చేయడమైంది.
3) హుదూద్ నష్టాలు, ఇతర మౌలిక సదుపాయాల మరమ్మత్తు పనులు పురోగతిలో ఉన్నాయి.
ఇ) పనులు, సిబ్బంది నియామకం పూర్తి అయిన మీదట ఆసుపత్రిని నిర్వహణలోకి తేవడమౌతుంది.

శ్రీ కిడారి సర్వేశ్వరరావు (అరకు వ్యాలీ): ధన్యవాదాలు అధ్యక్ష. విమ్స్ ఆసుపత్రిని ఎప్పటిలోగా ప్రారంభిస్తారని అడగటం జరిగింది. పునరుద్ధరిస్తామని చెబుతున్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి భవనాలను నిర్మించి, ఆ విధంగా నిర్మించిన భవనాలు కూడా

బీటలువారిపోయే పరిస్థితి ఉంది. విమ్స్ ఆసుపత్రిని ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? ప్రారంభించే ఆలోచన ఉందా లేదా? ముఖ్యమంత్రి గారు మొదటి క్యాబినెట్ సమావేశాన్ని ఏయులో నిర్వహించినప్పుడు రూ.60 కోట్లు నిధులను విమ్స్ ఆసుపత్రికి కేటాయిస్తామని చెప్పడం జరిగింది. అది వాస్తవమా కాదా? వాస్తవమైతే ఆ రూ.60 కోట్లను మంజూరు చేశారా లేదా? అదే క్యాబినెట్ మీటింగ్‌లో మూడు నెలల్లో విమ్స్ ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్పిన మాట వాస్తవమా కాదా? వాస్తవమైతే ఎందుకు ప్రారంభించలేదు? విమ్స్ ఆసుపత్రిని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ఉత్తరాంధ్రాకు అటు ఈస్ట్ గోదావరి నుండి శ్రీకాకుళం వరకు, ఆర్థికంగానూ ఆరోగ్య పరంగానూ అక్కడి ప్రజలందరూ ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారనే ఉద్దేశంతో విమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, 2007లోనే శంకుస్థాపన చేయడం జరిగింది. సుమారు 110.24 ఎకరాల్లో 1130 పడకలతో 21 సూపర్ స్పెషాలిటీ విభాగాలతో 6 బ్లాకులలో దీనిని ఏర్పాటు చేయాలని మొదలు పెట్టడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం 200 పడకలతో 7 సూపర్ స్పెషాలిటీ విభాగాలతో ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్న మాట వాస్తవమా కాదా? ఇటు ఈస్ట్ గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరంతోబాటు అటు ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ ప్రాంతాల నుండి కూడా ఆరోగ్యపరంగా విశాఖపట్నానికి వస్తున్న పరిస్థితి ఉంది. అక్కడ ఉన్న ఒక్క కెజిహెచ్ విషయంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. ఆ విషయం గౌరవ మంత్రి గారికి కూడా తెలుసు. వారు మీటింగు పెట్టినప్పుడు నేను కూడా వెళ్లాను. ఒక్కొక్క బెడ్ మీద చిన్న పిల్లలైతే ఇద్దరూ ముగ్గురు పడుకుంటున్న పరిస్థితి ఉంది. బర్నింగ్ కేసుల విషయంలో కూడా ఇద్దరు ముగ్గురు పేషంట్లు ఒక బెడ్‌పైన పడుకునే పరిస్థితి ఉంది. యాక్సిడెంటు కేసులను కూడా ఇద్దరు ముగ్గురు పేషెంట్లను ఒకే బెడ్‌పైన పడుకోబెడుతున్న పరిస్థితులు అక్కడ ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో విమ్స్ ఆసుపత్రిని అక్కడ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు తలపెడితే, ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ దానిని అంటీ ముట్టనట్లు ఉన్న పరిస్థితి. ఒక పక్క శిథిలావస్తకు ఆ భవనాలు వెళ్లిపోతున్న పరిస్థితి అక్కడ ఉంది. మొన్ననే అక్కడకు నేను వెళ్లి చూడటం జరిగింది. అలాంటి పరిస్థితులు ఉన్నాయక్కడ. ఇటు తెలంగాణాకైతే నిమ్స్ ఆసుపత్రి ఉంది. అటు రాయలసీమ ప్రాంతానికి స్విమ్స్ ఉంది. మా వెనుకబడిన ప్రాంతాలన్నింటినీ గౌరవ ముఖ్యమంత్రి గారు అభివృద్ధి చేస్తాం, వారిని కూడా ఆర్థికంగానూ ఆరోగ్య పరంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో విమ్స్ ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఇదేకాకుండా దీనికి అనుబంధంగా డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు గిరిజన ప్రాంతానికి సంబంధించి అరకువ్యాలీ ప్రాంతంలో 200 పడకలతో, పాడేరులో కూడా 200 పడకలతో టెలిమెడిసిన్ అనే పద్ధతిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా కాకుండా, ఇక్కడ ఎవరైతే స్పెషలిస్టు డాక్టర్లు ఉంటారో వాళ్లందరినీ గ్రామీణ ప్రాంతాలకు గిరిజన ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడ వైద్య సేవలను అందించాలనే అలోచన చేశారు. రెండు సంవత్సరాలు అయ్యింది. కానీ గిరిజన ప్రాంతంలో ఒక్క స్పెషలిస్టు డాక్టర్ కూడా లేని పరిస్థితి ఉంది. రెండు సంవత్సరాల నుండి ఒక్క స్పెషలిస్టు డాక్టర్

కూడా అందుబాటులో లేరు. ముఖ్యమంత్రి గారేమో అరుకువ్యాలీ నియోజకవర్గం హెడ్‌క్వార్టర్‌ను దత్తత తీసుకున్నారు. నిజంగా నా నియోజకవర్గం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మరి అలాంటి అరకువ్యాలీ హెడ్‌క్వార్టర్‌లో సిహెచ్‌సి ఉంటే అక్కడ ఒక్క స్పెషలిస్టు డాక్టర్ కూడా లేకపోతే, ఎంత దుర్మార్గమో ఒక్కసారి ఆలోచించండి. ముఖ్యమంత్రి గారు తూతూ మంత్రంగా దత్తత తీసుకున్న పరిస్థితి ఏర్పడుతున్న పరిస్థితి. (మైక్ కట్ అయ్యింది)

(అంతరాయం)

డా.కామినేని శ్రీనివాస్(కైకలూరు) : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం. ఎటువంటి పరిస్థితుల్లోనూ విమ్స్ ఆసుపత్రిని ప్రైవేటు పరం చేసే ప్రసక్తే లేదు.

(అంతరాయం)

రేపు ఏప్రిల్ 7వ తారీకు నుండి అక్కడ ఓపి సేవలను ప్రారంభిస్తున్నాం. దీనిని తిరుపతిలో స్విమ్స్ మాదిరిగా తయారు చేయాలన్నది గౌ.ముఖ్యమంత్రి గారి సంకల్పం. మన రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మంచి వైద్యశాలలేవీ ప్రభుత్వ పరంగా లేవండి. ఉన్నదొక్కటే స్విమ్స్. అది తిరుపతిలో ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి స్వాస్థ్య యోజనా క్రింద రూ.150 కోట్లను రెండు ఆసుపత్రులకు కేటాయించిది. ఒకటి అనంతపురం రెండు విజయవాడ. అలాగే విశాఖపట్నం ప్రాంతంలో విమ్స్ ఆసుపత్రిని అభివృద్ధి చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు రెండుసార్లు సమావేశాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రభుత్వం పరంగా ఆర్థిక మంత్రి గారు రూ.36 కోట్లను మంజూరు చేయడం జరిగింది. ఎక్విప్‌మెంటు ప్రొక్యూర్ జరుగుతోంది. దాని విషయంలో ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏమంటే, దానిని ఏ రకంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా చేయాలన్నదే. మనకు ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీ అనేది ఉంది. దానికి మంగళగిరిలో 100 ఎకరాల స్థలం ఇచ్చిన తర్వాత, అది ఎయిమ్స్‌కి తీసుకున్న తర్వాత, ఈ యూనివర్శిటీకి ఒక అసుపత్రి, అక్కడ రీసెర్చ్‌తోబాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలు అందుబాటులో ఉండాలని స్విమ్స్‌కి ఏ విధంగా ఉందో అదే విధంగా విమ్స్‌ని యూనివర్శిటీ ఆసుపత్రిగా చేస్తే మెరుగైన సేవలను అందించవచ్చని ముఖ్యమంత్రి గారి ఉద్దేశం. త్వరలోనే దాని మీద ప్రణాళికను తీసుకుంటాం. ఏది ఎట్లా ఉన్నా రేపు ఏప్రిల్ 7వ తారీకు నుంచి అక్కడ ఓపీ సేవలను ప్రారంభిస్తున్నాము.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు(విశాఖపట్నం- నార్త్) : అధ్యక్షా, సర్వేశ్వరరావు గారు కెజిహెచ్‌లో ఒకే బెడ్డు మీద ఇద్దరు ముగ్గురు పడుకుంటున్నారని చెప్పారు. పైనే కాదు అధ్యక్ష ముగ్గురికి సరిపోకపోవడం వలన క్రింద కూడా పడుకుంటున్నారు. మీరు కూడా వైద్యులే కాబట్టి ఈ ప్రశ్న

మీద కొంచెం సమయం ఎక్కువ కేటాయించాల్సిందిగా కోరుతున్నాము. చాలా మంది సభ్యులు మాట్లాడాలి. ఎందుకంటే ఇది ఆరోగ్యానికి సంబంధించిన సబ్జెక్టు గనుక. ముందుగా మా మంత్రి డా.కామినేని శ్రీనివాస్ గారిని అభినందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సభ్యుడి మీద ఉంది. కారణమేమంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆయన ఒక మంత్రివర్యులుగా ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీ చేయించుకున్న ఏకైక మంత్రి. ఆయనను ఆదర్శంగా తీసుకొని మా ఎడ్యుకేషన్ మినిష్టర్ శ్రీ గంటా శ్రీనివాసరావు గారు కూడా వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాల్సిందిగా కోరుతున్నాను. అది ఒక్కటే కాకుండా మా మునిసిపల్ శాఖా మంత్రి గారు కూడా..

MR.SPEAKER: No.. Please put your supplementary. No speaches, no deviations please.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు : అధ్యక్షా, విమ్స్ అసుపత్రి విషయంలో దయచేసి ముఖ్యమంత్రి గారు కలుగజేసుకొని కొంచెం ఎక్స్‌ట్రా నిధులను మంజూరు చేసి దానిని త్వరగా పూర్తి చేసి, అక్కడ ఓపీ సేవలను ప్రారంభించడంతోబాటు మిగిలిన విభాగాలను కూడా ప్రారంభించాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

**ఉ. 9.10 (2)**

శ్రీ పీడిక రాజన్నదొర (సాలూరు): అధ్యక్షా, గౌరవ మంత్రి గారు విమ్స్ (VIMS) ఆసుపత్రిని విశాఖపట్టణంలో త్వరలో ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. కానీ, మా పార్టీ సభ్యుల ఆవేదన కూడా అర్థం చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: మీరు పాయింట్స్ చెప్పండి.

శ్రీ పీడిక రాజన్నదొర: చెబుతున్నాను సార్. ఎందుకంటే, శ్రీకాకుళం జిల్లా నుండి మొదలుకొని పశ్చిమగోదావరి జిల్లా వరకు కూడా అధికంగా గిరిజనులు నివసించే ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. కె.జి.హెచ్. గురించి మా రాజు గారు ఎప్పుడు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నారు. నేను కూడా గత సమావేశాల్లో కె.జి.హెచ్. గురించి ప్రస్తావించడం జరిగింది. అటువంటి పరిస్థితుల్లో పేదవాడికి ముఖ్యంగా కొండల్లో,కోనల్లో నివసిస్తున్న గిరిజన ప్రజానీకానికి ఏకైక అవసరాన్ని తీర్చేవిధంగా విమ్స్ ఆసుపత్రి ఉంటుంది. ఒక విశాఖపట్టణం జిల్లాలోనే సుమారు 7 లక్షలకు పైగా గిరిజన ప్రజానీకం ఉంది. అటువంటి పరిస్థితుల్లో మేమంతా కె.జి.హెచ్. పైనే ఆధారపడి ఉన్నాం. మా ఐ.టి.డి.ఎ.లు కూడా వారి వద్దకు వచ్చే గిరిజన పేషంట్లను నేరుగా కె.జి.హెచ్. నందే ఒక సెల్‌ను ఏర్పాటుచేసి వైద్యం నిమిత్తం పంపిస్తున్నారు. అక్కడ కూడా సరైన వైద్యం లేని కారణంగా వచ్చిన గిరిజనులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: రాజన్న దొర గారు, ఇష్యూ చాలా క్రిటికల్ మరియు సీరియస్ అనే విషయం అందరికి కూడా తెలుసు. చాలా మంది సభ్యులు ఆ అంశం విషయమై మాట్లాడవచ్చు. కానీ, ఎవరైనా సరే, క్లుప్తంగా మాట్లాడితే, సమస్య పరిష్కారం అవుతుంది. మంత్రి గారు కూడా సమాధానం ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అట్లాగాకుండా ప్రతి ఒక్కరు కూడా సబ్జక్ట్ డీవియేట్ అయిపోయి ఉపన్యాసం చెబితే ఎవరికి మాట్లాడే అవకాశం రాదు. Please, confine your self to the Question.

శ్రీ పీడిక రాజన్నదొర: మా ప్రాంతంలోని గిరిజన ప్రజానీకాన్ని వైద్య పరంగా ఆదుకోవడానికి గానూ విమ్స్ ఆసుపత్రిని ఎప్పుడు ప్రారంభిస్తారు? మా గౌరవ సభ్యుడు కోరినట్టుగా రూ.60 కోట్లు వెంటనే నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందా, లేదా? అందు నిమిత్తం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? నిధులు మంజూరుచేసి సత్వరమే విమ్స్ ఆసుపత్రిని ప్రభుత్వం ఏర్పాటు చేయనట్లైతే గిరిజన ప్రజానీకమే ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉంది.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖపట్టణం ఈస్ట్): అధ్యక్షా, మన ఉత్తరాంధ్ర ప్రజలకు ఎంతో అవసరమైన విమ్స్ ఆసుపత్రిని అతి త్వరలో ప్రారంభించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఆనాడు అప్పటి ముఖ్యమంత్రి గారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు 2007వ సంవత్సరంలో నిమ్స్ తరహాలో స్వయం ప్రతిపత్తి గల సంస్థగా 12 లక్షల sft తో విమ్స్‌ను ఏర్పాటుచేయడం జరుగుతుందని ఆనాడు వారు ప్రకటించడం జరిగింది. కానీ, గత ఐదు సంవత్సరాల కాలంలో నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ప్రతి సారి నేను ప్రభుత్వాన్ని నిధుల మంజూరు నిమిత్తం కోరడం జరిగింది. కానీ, అందుకు విరుద్ధంగా గత ప్రభుత్వాలు అరకొర నిధులు విమ్స్ ఆసుపత్రికి ఇవ్వడం వల్ల కేవలం రూ.115.00 కోట్లు మాత్రమే గత ప్రభుత్వాలు విడుదల చేయడం వల్ల 12 లక్షల sft కి గానూ 4 లక్షల sft వరకు మాత్రమే ఇంతవరకు infrastructure పూర్తి అయింది. గత సంవత్సరం జూన్ మాసం 12వ తేదీన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు ఆనాడు రూ.60.00 కోట్లు నిధుల క్రింద మంజూరు చేయడం జరిగింది. అంతకంటే ముందు, 2014, డిశంబర్ మాసంలో రూ.30.00 కోట్లు నిధులను కూడా విడుదల చేయడం జరిగింది. కేవలం ఈ విమ్స్ ప్రారంభించకపోవడానికి గల కారణం A.P.M.S.I.D.C. (Andhra Pradesh Medical Services Infrastructure Development Corporation) అధికారుల అలసత్వమే కారణమని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ముందుగా ఆ ఎ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి. అధికారుల మీద తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. డిశంబర్ మాసం, 2014 లో ప్రభుత్వం రూ.30.00 కోట్ల నిధులను మంజూరుచేసి విడుదల చేస్తే ఇప్పటి వరకు కూడా టెండర్లు పిలిచారో, లేదో కూడా తెలియదు. కానీ, విమ్స్ ఆసుపత్రికి ఇప్పటివరకు రూ.7-8 కోట్ల విలువ చేసే ఎక్విప్‌మెంట్స్ వచ్చాయి. anesthesia equipment గానీ, 50

మంచాలు, 50 వీల్ చైర్స్, 50 స్ట్రెచ్చర్స్, ఆపరేషన్ థియేటర్ ఎక్విప్‌మెంట్ తప్పితే ఇప్పటి వరకు విమ్స్ ఆసుపత్రికి మరేమి రాలేదు. వచ్చిన వాటిని ఇన్‌స్టాల్ చేయడానికి గానూ సెక్యూరిటీ స్టాఫ్ కూడా లేరు. శానిటరీ స్టాఫ్ కూడా లేరు. ఎట్టి పరిస్థితుల్లో కూడా సత్వరమే విమ్స్ ఆసుపత్రిని ప్రారంభించాల్సిన అవసరముంది. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కె.రోశయ్య గారి టైమ్‌లో విమ్స్ ఆసుపత్రిని ప్రైవేట్‌పరం చేయాలని ప్రభుత్వం చూస్తే, చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదే విమ్స్ ఆసుపత్రి ఆవరణలో ఒక భారీ బహిరంగసభను ఏర్పాటుచేసి నిరశన తెలియజేసి, ఆ వంద ఎకరాల సువిశాల స్థలంలో ఉన్న విమ్స్ ఆసుపత్రి ప్రైవేటువ్యక్తుల చేతికి చిక్కకుండా కాపాడటం జరిగింది. ఈ విమ్స్ ఆసుపత్రి విశాఖపట్టణం తూర్పు నియోజకవర్గ పరిధిలో ఉంది. ఎట్టి పరిస్థితుల్లో కూడా విమ్స్ ఆసుపత్రిని full pledged గా ప్రజలకు అందుబాటులోకి తేవాలంటే ప్రభుత్వం రూ.100.00 కోట్లు నిధులు విడుదల చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: (గౌరవ సభాపతి గారు "ఈశ్వరి" అని ప్రతిపక్షపార్టీకి చెందిన సభ్యురాలు శ్రీమతి వి.కళావతి వైపు చూస్తూ పిలిచారు)

(ఆ సందర్భంగా శ్రీమతి వి.కళావతి నిల్చొని "ఈశ్వరి" కాదు సార్, నా పేరు "కళావతి" అని చెప్పారు)

మిస్టర్ స్పీకర్: మైక్ పనిచేస్తోంది, మాట్లాడమ్మా కళావతి గారు.........

శ్రీమతి విశ్వసరాయి కళావతి (పాలకొండ): అధ్యక్షా, ముఖ్యంగా కె.జి.హెచ్.కు శ్రీకాకుళం జిల్లా నుంచి కూడా వైద్యం నిమిత్తం ప్రజానీకం వెళ్తుంటారు. పేదలకు ఆ ఆసుపత్రి ఎంతో శ్రేయోదాయకంగా ఉన్నప్పటికి కూడా ఎమర్జెన్సీ సర్వీసులు అందకపోవడం వల్ల వైద్యం నిమిత్తం వెళ్లే పేద ప్రజానీకం చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మా ఏరియాలో కూడా పి.హెచ్.సి.లో సరైన వైద్య సౌకర్యాలు లేవు. గిరిజన ప్రాంతాల్లోని సి.హెచ్.సి.లో కూడా సరైన స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో లేని కారణంగా చాలా ఇబ్బందులను గిరిజన ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నారు. మా పాలకొండ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ పరంగా ఒక ఏరియా ఆసుపత్రి ఉంది. ఆ ఆసుపత్రిలో ఇప్పటికి కూడా స్పెషలిస్ట్ డాక్టర్లు లేరు. ఎనస్తీషియా లేని కారణంగా చాలా ఇబ్బందులు ఎదురౌతున్నాయి. కె.జి.హెచ్. ఆసుపత్రి నుంచి కూడా చాలా మంది డాక్టర్లు బయటకు వెళ్లిపోవడం వల్ల వైద్యం కొరకు వెళ్లే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. కె.జి.హెచ్.ను ప్రభుత్వం మెరుగుపరిస్తే తప్ప పేదలకు ప్రయోజనం చేకూరదు. విమ్స్ ఆసుపత్రిని వీలైనంత త్వరలో ఏర్పాటుచేస్తే ప్రయోజనం చేకూరుతుంది.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు.........

శ్రీ కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులందరికి ఒక మనవి చేయదలిచాను. మనమందరం కూడా పబ్లిక్ లైఫ్‌లో ఉన్నాం. ఎక్కడ బాగుందో, ఎక్కడ బాగోలేదో మనకందరికి కూడా తెలుసు. ఎక్కడైనా బాగోలేకున్నా, తప్పులు జరుగుతున్నా, వాటిని సరిదిద్దుకుందాం. కానీ, ఉన్న మంచిని కూడా చెడుగా చెప్పుకోకూడదు. ఆంధ్ర రాష్ట్రంలో ఏమి లేదు, ఏమి జరగదనే విధంగా సంకేతాలు బయటివాళ్లకు పోతాయి. గౌరవ భారత ప్రధాన మంత్రి గారే ఒక యేడాది రెండు మాసాల్లోనే వచ్చి ఆశ్చర్యపోయారు. హుదూద్ జరిగిన 48 గంటల్లో భారత ప్రధాన మంత్రి గారు విశాఖపట్టణం వచ్చి చూసి చాలా బాధ పడినవారు మొన్నీమధ్య విశాఖపట్టణం వచ్చి పరిస్థితిని చూసి చాలా ఆశ్చర్యపోయారు. అందుకని విశాఖపట్టణానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ని తగ్గించే విధంగా ఎవరు కూడా ప్రయత్నం చేయొద్దని కోరుతున్నాను. నిజంగానే ప్రభుత్వాసుపత్రుల్లో గౌరవ సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్టుగా beds worth ఉంది. మనం 1200 బెడ్స్‌కు ప్లాన్ చేసుకుంటే ప్రస్తుతం అక్కడ 1400 బెడ్స్ ఉన్నాయి. ఇవాళ రాష్ట్రంలో జేబులో రూపాయి లేని వాళ్లు మాత్రమే ప్రభుత్వాసుపత్రికి వస్తున్నారు. నెలకు 60 లక్షల మంది వైద్యం నిమిత్తం ప్రభుత్వాసుపత్రులకు వస్తున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సూపర్ స్పెషాలిటీ ఫెసిలిటీస్ డాక్టర్ల కొరత వల్ల మాత్రమే జరగడం లేదు గానీ టెరిషరీ కేర్, సెకండరీ కేర్ వరకు మాత్రం ప్రభుత్వాసుపత్రుల్లో బాగా జరుగుతోంది. విమ్స్ ఆసుపత్రికి వచ్చేసరికి ఆ నాలుగు జిల్లాలకు అతి ముఖ్యమైన Institute గా డెవలప్ చేయాలనే నిశ్చయంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్నారు. మనకు డా.ఎన్టీఆర్ యూనివర్శిటీలో నిధులు ఉన్నాయి. రూ.300.00 కోట్ల ఫండ్స్ అక్కడ ఉన్నాయి. అందు నిమిత్తం విమ్స్ ఆసుపత్రిని అటాచ్ చేసి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా, Institute of Excellency గా విమ్స్‌ను తీర్చిదిద్దాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భావిస్తున్నారు. ఎక్కడైనా లోపాలుంటే వాటిని మనం సరిచేసుకుందాం. కానీ, మనమే అక్కడ ఏమి లేదు, ఏమి జరగడం లేదని చెప్పే ప్రయత్నం చేస్తే నిజంగానే మన ప్రతిష్ఠ ఎక్కడ కూడా పెరగదు. మంచిని మంచిగానే చెప్పుకుందాం. ఎక్కడైనా లోపాలుంటే వాటిని సరిచేసుకుందాం. విమ్స్ ఆసుపత్రిని మెరుగుపర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కిడారి సర్వేశ్వరరావు : అధ్యక్షా...........

**MR SPEAKER: You are taking 17 minutes of time for for one Question. దయచేసి కూర్చోండి సర్వేశ్వరరావు గారు...**

**Question No: 2432 (12) Minister for Transport, Roads & Buildings.**

ప్రశ్న నెం.**2432 (12)** **శ్రీ అయితాబత్తుల ఆనందరావు,ఎమ్మెల్యే.**

**గౌరవనీయులైన రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:**

అ) రోడ్లు వేయడానికి కొండ ప్రాంతాలలోని గట్టి నేలలు మరియు డెల్టా ప్రాంతాలలోని తేలికపాటి నేలలకు సంబంధించిన రెండింటికి ఒకే విధమైన అంచనాలను రూపొందిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, భూమి స్వభావంతో నిమిత్తం లేకుండా రోడ్లను వేయడానికి ఒకే విధమైన అంచనాలను రూపొందిస్తున్న కారణంగా తేలికపాటి నేలల్లో వేసిన రోడ్లు వారు వేసిన 2 సంవత్సరాలలోపే దెబ్బతింటుండగా గట్టి నేలల్లో వేసిన రోడ్లు 5 నుండి 7 సంవత్సరాల వరకు మన్నిక కలిగివుంటున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, తేలికపాటి నేలల్లో వేస్తున్న రోడ్లు 5 నుండి 7 సంవత్సరాలపాటు మన్నిక కలిగి ఉండేటట్లు చూడటానికి వీలుగా 33 శాతం కంటే అధికంగా అంచనాలను రూపొందించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

గౌరవ రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖామాత్యులు (శ్రీ సిద్దా రాఘవరావు (దర్శి):

అ) లేదండి, నేలల రకం మరియు రాకపోకల రద్దీ ఆధారంగా కాలిబాటను డిజైన్ చేయడం ద్వారా ఒక ప్రత్యేక రోడ్డుకు సంబంధించిన ఉపరితల ఆవశ్యకతను అంచనా వేయడమవుతుంది.

ఆ) లేదండి, తేలికపాటి నేలలు లేదా గట్టి నేలలలోని రోడ్లు ఏవైనా కనీసం 10 సంవత్సరాల కాలం పాటు మన్నిక కలిగి ఉండటానికి నేల రకం ఆధారంగా రోడ్ల ఉపరితలాన్ని డిజైన్ చేయడమయింది. అయినప్పటికీ, క్షేత్ర పరిస్థితి ఆధారంగా, ప్రాధాన్యతా ప్రాతిపదికన, 5 సంవత్సరాల కాలం తర్వాత పునరుద్ధరణలను చేపట్టడమయింది.

ఇ) లేదండి, తేలికపాటి నేలల విషయంలో రోడ్డు వేసిన తరువాత కనీసం 10 సంవత్సరాల కాలం పాటు సురక్షితంగా ఉండే విధంగా చూడటానికి రూపొందించిన ఉపరితలానికి అదనంగా 500 మిల్లీమీటర్ల మందం గల సబ్ గ్రేడ్‌ను సమకూర్చడమయింది.

* * *

శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం): నమస్కారం అధ్యక్షా, అమలాపురం కోనసీమ ప్రాంతం. ఆ ప్రాంతంలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఆ ఐదు అసెంబ్లీ

నియోజకవర్గాల్లో కూడా తీరప్రాంతం ఎక్కువగా ఉంది. తీరప్రాంతమే గాకుండా లంకమేట. మొత్తం లంకమేట క్రింద ఉంటుంది. ఆ లంకమేట ఎత్తుగా ఉండటం వల్ల, కాలువలు, డ్రైన్‌లు ఎక్కువగా ఉండటం వల్ల, మా ప్రాంతంలో ఉన్న ప్రతి రోడ్డు కూడా కాలువ ఒకవైపు, డ్రైన్ మరోవైపున ఉంటుంది. లేకుంటే రెండు వైపుల కాలువ ఉంటుంది. అలాగే సింకింగ్ స్వభావం ఉండి, బాగా లూజ్ సాయిల్ క్రింద రోడ్లు ఉంటాయి. దాంట్లో మా ప్రాంతంలో వేస్తున్న రోడ్లన్ని కూడా రెండు సంవత్సరాలకే పాడైపోతున్నాయి. డిజైన్స్ చూసి, నేల స్వభావాన్ని బట్టి రోడ్లు వేస్తున్నట్టుగా గౌరవ మంత్రివర్యులు చెప్పడం జరిగింది. అందు నిమిత్తం నేను ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులతో మాట్లాడటం జరిగింది. వారిచ్చిన సమాచారం ప్రకారం అలా రోడ్ల నిర్మాణం జరగడం లేదని తెలిసింది. ఉదాహరణకు రాజమండ్రి లాంటి మెట్ట ప్రాంతం, కొండ ప్రాంతమేదైతే ఉందో, ఆ ప్రాంతంలో వేసే రోడ్లకు సంబంధించిన ఎస్టిమేషన్స్, డిజైన్స్ ఏమున్నాయో, ఆ నమూనాలోనే అమలాపురం లాంటి పూర్తిగా సింకింగ్ స్వభావం కల్గి ఉండే లూజ్ సాయిల్‌లో కూడా రోడ్లను వేస్తున్నారు. అలా వేయడం వల్లే రోడ్లు వేసిన రెండు సంవత్సరాలకే పాడైపోతున్నాయి.

**9.20AM. (3)**

ఈరోడ్ల డిజైన్స్ అన్నీ రూరల్ ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని డిజైన్స్ చేస్తున్నారు. కానీ, గత ముప్పై సంవత్సరాలుగా ఓఎన్‌జీసీ నుండి 40 మెట్రిక్ టన్నుల బరువు కలిగిన వాహనాలు ఆరోడ్లపై రాకపోకలు సాగిస్తున్న కారణంగా రోడ్లు వేసిన రెండు సంవత్సరాలకే పాడైపోతున్నాయి తద్వారా ప్రభుత్వ డబ్బు నష్టపోవడం జరుగుతోంది. అలాగే క్వారీస్ ఉన్నాయి, ఈ క్వారీస్ అన్నీ కూడా మెట్ట ప్రాంతంలో 80 కి.మీ.ల దూరంలో ఉన్నాయి. అందువలన బీటీ రోడ్స్ మెయింటెనెన్స్‌లోకాని, ఎస్టిమేషన్ కాని అదనపు ఖర్చు కూడా ఎక్కువుగానే ఉంటుంది. దానిని కూడా ఇందులో కల్పివేస్తున్నారు. రాజమండ్రిలో ఎంత ఉందో అదే ఎస్టిమేషన్ ఇక్కడ కూడా ఇస్తున్నారు. నేను కోరేదేమిటంటే, నేల స్వభావాన్ని బట్టి బీటీ రోడ్స్ రెన్యువల్స్ కనీసం 50శాతం, అలాగే కొత్త రోడ్లు డిజైన్ చేసినప్పుడు కనీసం అప్‌ల్యాండ్స్‌తో పోల్చినప్పుడు 30 శాతం అదనంగా ఎస్టిమేషన్‌లో వేస్తేనే అక్కడ రోడ్లు ఉంటాయి. కనీసం వేసిన రోడ్డు అయిదు సంవత్సరాలైనా ఉండాలి. అలా ఉండకపోవడానికి కారణమేమంటే తమ ద్వారా గౌరవ మంత్రి గారికి చిన్న సూచన ఏమంటే, ఓఎన్‌జీసీ కూడా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వేలాది కోట్ల రూపాయలు రాయల్టీ కడుతుంది. అందుచేత రహదారులు మరియు భవనాల డిపార్టుమెంట్ ఓఎన్‌జీసీతో మాట్లాడి కోనసీమ ప్రాంత రోడ్లు పటిష్టంగా నిర్మించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆకుల సత్యనారాయణ గారు..

శ్రీ ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి-సిటీ) : ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఆనందరావు గారు ఏదైతే విషయం లేవనెత్తారో అది చాలా ముఖ్యవిషయం.

రోడ్లకు ముఖ్యమైన శత్రువు వాటర్. ఎక్కడైతే వాటర్ నిలబడి ఉంటుందో అక్కడ రోడ్డు త్వరగా పాడైపోతుంది. ప్రత్యేకించి కోస్తా ప్రాంతంలో మనం చూస్తున్నాం, సముద్రపు ఒడ్డున కాని, కెనాల్ ఒడ్డున కాని గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లుగా డెల్టా ప్రాంతంలో బంక మట్టి ఉన్నచోట డిఫరెంట్‌గా ఆలోచించాల్సి ఉంది.

There are latest technologies, Road Stabilization Technology అని కొత్తగా వస్తుంది. It is available in Australia, Australia Road Research Board కూడా చేస్తున్నారు, because ఏదైతే వాటర్ ఉందో, ఆ వాటర్ సీపేజ్ కాకుండా చూడవలసిన అవసరం ఉంది. కొత్తగా ఆలోచించాల్సిన అవసరం వస్తుంది. ఇప్పుడున్న Local material తో దానిని ఏవిధంగా prevent చేయగలమన్న అంశంపై ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ వారు

దృష్టిపెట్టాలని కోరుకుంటున్నాను. గతంలో లాగా కాకుండా ఇబ్బందులను అధిగమించే విధంగా base layer technology, already Indian Road Research Technology మన దగ్గర ఉంది, ఈరోజు infrastructure develop చేసే ఉద్దేశంతో ఉన్నందున ఆ విధానాల్ని కూడా అనుసరిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆంజనేయులు గారు...

శ్రీ జి.వి.ఆంజనేయులు(ఉంగుటూరు) : అధ్యక్షా, రోడ్లు, వాటి అంచనాలు, ఏ ప్రాంతంలో రోడ్లు ఎలా వేయాలి అనే దానిపై పూర్వపు లెక్కలకు ఇప్పటికీ సంబంధం లేదు. ఆక్వా రంగం అభివృద్ధి చెందుతున్న మాడెల్టా ప్రాంతంలో, రోడ్డుపై ఐస్‌క్రీం మోసుకువెళ్లే వాహనాలు తిరగడం, తారురోడ్డు వేయడం వలన తారురోడ్డు వేసిన తరువాత ఆరోడ్డు వేసినందుకు రావల్సిన బిల్లులు తీసుకోక మునుపే రోడ్లు చెడిపోతున్న పరిస్థితి వస్తోంది. డెల్టా ప్రాంతంలో వేసిన రోడ్లన్నీ కూడా భవిష్యత్తులో సిమెంట్ రోడ్లు వేస్తేనే శాశ్వతం పరిష్కారం. డెల్టా ప్రాంతంలో సిమెంట్ రోడ్లు కాకుండా ఎంత పటిష్టంగా బీటీ రోడ్లు వేసినా కూడా నిలిచే పరిస్థితిలో ఉండవు. దానిపై మంత్రిగారు డెల్టా ప్రాంతంలో రోడ్లు ఎలా వేయాలి, అప్ ల్యాండ్స్‌లో ఎలా రోడ్లు వేయాలి అన్న దానిపై దృష్టి సారించాల్సిన అవసరముంది. డెల్టాకు అప్ ల్యాండ్స్‌కు ఒకే విధానం పెట్టినట్లైతే అప్ ల్యాండ్‌లో రోడ్డు వేస్తే 20 సంవత్సరాల వరకు పాడుకాదు. డెల్టా ప్రాంతాల్లో రోడ్లు వేస్తే, రోడ్లు వేసిన ఆరు నెలలకే పాడైపోతున్నాయి. మాప్రాంతంలో అన్ని కెనాల్స్ ప్రక్కనే రోడ్లు ఉండటం వలన వెంటనే రోడ్లు పాడైపోయే అవకాశం ఉంది కాబట్టి డెల్టా ప్రాంతంలో అన్నిచోట్ల సిమెంట్ రోడ్లు వేసే విధంగా ప్రణాళికలు వేసుకొని వేసినట్లైతే ప్రభుత్వానికి ప్రజలకు ఉపయోగపడుతుందని తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : సూర్యారావు గారు..

శ్రీ జి.సూర్యారావు (రాజోలు) ః మా ప్రభుత్వం చేసే పనిని అభినందించండయ్యా అని మంత్రిగారు అంటుంటే నిజంగానే మెడికల్ అండ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందించాలని అనుకున్నాను. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాల వారు వైద్యం నిమిత్తం హైదరాబాద్ వైపు చూడడం లేదు, స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్స్ వైపుకు వెళుతున్నారు. మెరుగైన వైద్యం గ్రామీణ ప్రాంతాల్లోనే దొరుకుతుంది.

MR. SPEAKER : Come to the question please..

శ్రీ జి.సూర్యారావు ః మాది తూర్పుగోదావరి జిల్లా, ఈ జిల్లా రెండు ప్రాంతాలుగా ఉంది, అది డెల్టా ప్రాంతం, మెట్ట ప్రాంతం. 1983వ సంవత్సరం నుండి ఈవిషయాన్ని అడుగుతున్నాం, కాని దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లుగా మాకు కనపడలేదు. ఎందుకంటే రూ.1.00లక్ష రూపాయలతో పెద్దాపురం, రాజమండ్రి, రంపచోడవరం వంటి అప్ ల్యాండ్ డివిజన్స్‌లో రోడ్లు వేస్తే, ఈ మూడు డివిజన్స్ పోను మాకు రెండు డివిజన్స్ డెల్టా ప్రాంతం కింద ఉన్నాయి అవి రామచంద్రాపురం, అమలాపురం డివిజన్స్. ఈ విషయం తమరికి తెలియనిది కాదు. మా సోదర శాసనసభ్యులు ఆనందరావు గారు చెప్పినట్లు అక్కడా, ఇక్కడా లక్ష రూపాయలే ఇస్తున్నారు. లేదా మెట్ట ప్రాంతంలో రూ.పదిలక్షలు ఇస్తే, డెల్టా ప్రాంతంలో కూడా రూ.పది లక్షలు ఇస్తున్నారు. కానీ అక్కడ మెట్ట ప్రాంతంలో వేసిన రోడ్లు సుమారు ఏడు, ఎనిమిది సంవత్సరాలు ఉండగా, డెల్టా ప్రాంతంలో వేసిన రోడ్లు కనీసం ఒకటి, రెండు సంవత్సరాలు కూడా ఉండటం లేదు. డెల్టా ప్రాంతం అంటేనే ఒక సుందరమైన ప్రాంతం.

(బెల్ )

MR. SPEAKER : OK..

శ్రీ జి.సూర్యారావు ః అందమైన ప్రదేశం యొక్క అందాన్ని కాపాడాలంటే ముందు ట్రాన్స్‌పోర్టు, కమ్యూనికేషన్స్ బాగుండాలి. ఆ ప్రాంతం అభివృద్ధి కమ్యూనికేషన్స్ మరియు రోడ్లపై ఆధారపడి వుంటుందన్న ప్రాథమిక సూత్రాన్ని గుర్తుంచుకొని మాకు డెల్టా ప్రాంతంలో రహదారులు మరియు భవనాల శాఖ, కాని పంచాయితీరాజ్ శాఖ కాని, చేయతలపెట్టే రోడ్ల నిర్మాణ పనులకు అంచనాలు వేసే ముందు లూజ్ సాయిల్ ను దృష్టిలో ఉంచుకొని అంచనాలు తయారు చేయాల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఓకే.. మినిస్టర్ గారూ..

(ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సీపీ సభ్యులు శ్రీ బి.ముత్యాల నాయుడు మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా కోరుతూ చేయి పైకెత్తారు. )

( ఈ సందర్భంలో రహదారులు మరియు భవనాల శాఖా మంత్రి తమ స్థానం నుండి లేచారు.)

మిస్టర్ స్పీకర్ : నేను ఇందాక నుండి మీ (ప్రధాన ప్రతిపక్షం )వైపు చూస్తున్నాను. ఎవరూ చేయి ఎత్తలేదు. When I asked Minister to give reply, you are rising your hand. Minister garu... please wait a minute... keen గా observe చేస్తున్నాను. ఎవరూ చేయి ఎత్తక పోతే, I thought మీరెవరూ మాట్లాడరేమో అనుకున్నాను. Yes.. ముత్యాల నాయుడు గారూ....

శ్రీ బి. ముత్యాల నాయుడు(మాడుగుల) : అధ్యక్షా, రోడ్లు , మరియు వాటి స్టాండర్డ్స్ గురించి చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు మెట్ట ప్రాంతాలకు, డెల్టా ప్రాంతాలకు ఒకేవిధంగా లక్షరూపాయలు తీసుకోవడం ఎక్కడా జరుగదు. కారణమేమంటే ఇప్పటికే ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ వాళ్లు మెటల్‌కు ముందు జీఎస్‌బీ వేస్తారు....

MR.SPEAKER : Same thing you are repeating.. ఏదన్నా డిఫరెంట్‌గా ఉంటే అడగండి.

శ్రీ బి. ముత్యాల నాయుడు : ఇప్పటికే గ్రావెల్ తీసివేసి subways కింద 20,10ఎంఎం పెస్ట్ కలిపి జీఎస్‌బి తీసుకున్నారు. డెల్టా ప్రాంతంలో దాని లోడ్ కెపాసిటీ తీసుకొని అక్కడున్న లూజ్ సాయిల్‌ను తీసి జీఎస్‌బీతో ఫిల్ చేసి రోడ్డు వేసినట్లైతే, స్టాండర్డ్ పెరుగుతుందని సూచిస్తున్నాను.

శ్రీ శిద్దా రాఘవరావు(దర్శి) : రోడ్లను 10 సంవత్సరాలకు డిజైన్ చేసుకొని ముందుకెళ్లడం జరుగుతుంది. ఐదు సంవత్సరాలకు ఒకసారి బీటి రెన్యువల్ చేయడం కూడా జరుగుతుంది. రోడ్లు బాగులేని కొన్నిచోట్ల రెండు ప్రక్కలా కాలువలు ఉండి మధ్యలో రోడ్డు పోయే ప్రాంతాల్లో 500మిల్లీమీటర్లతోనూ గట్టినేలలుండేచోట 300-350మిల్లీమీటర్లు తీసుకోవడం జరుగుతోంది. కోనసీమ ప్రాంతంలో కొన్నిచోట్ల నేల షింక్ అయ్యే అవకాశాలు ఉన్నాయి కాబట్టి తప్పకుండా వాటిని పరిశీలించి టెక్నాలజీ ప్రకారం, అవసరం అయితే పర్సంటేజ్ పెంచుకొని రోడ్లు పూర్తిచేస్తాం. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నందున రోడ్లు పాడైపోతున్నట్లు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఆవిషయంలో కూడా ఓఎన్‌జీసీతో కూడా సంప్రదించి, ఆ ప్రాంతంలో ఆరోడ్లు కూడా భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా చేస్తాం. అలాగే గౌరవ సభ్యులు సత్యనారాయణ గారు రోడ్ల నిర్మాణానికి ఎక్కువ మొత్తాల్లో డబ్బులు ఇవ్వాలని కోరడం జరిగినందున ఆవిషయంపై కూడా చర్చించి తగు నిర్ణయం తీసుకుంటాం. మన ముఖ్యమంత్రి గారు రోడ్లను మరింతగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నారు. గత 20 నెలలుగా రాష్ట్రంలో రోడ్లు అభివృద్ధి బాగా జరుగుతుంది. అందులో

భాగంగా Hakey Road Servay Vehicle అని ఒక Australia Company తో రాష్ట్రంలో సర్వే చేయించడం జరుగుతోంది. రాష్ట్రంలో ఆర్అండ్‌బీ డిపార్టుమెంట్‌కు సంబంధించి 42వేల కిలోమీటర్ల మేర రహదారులున్నాయి. సర్వే రిపోర్టులు మరో నాలుగు నెలలల్లో రాబోతుంది. వచ్చిన తరువాత ఏవిధంగా రెన్యువల్ చేయాలి, ఏవిధంగా పనులు పూర్తి చేయాల్సి ఉందో ఆవిధంగా బాధ్యత తీసుకొని ముందుకు వెళతాం.

**9.30 am (4)**

నూతన టెక్నాలజీతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. గౌరవ ముఖ్యమంత్రిగారిచేత మొన్న విజయవాడలో మిషన్ కూడా ప్రారంభించడం జరిగింది. డెల్టా ఏరియాలో సిమెంట్ రోడ్డుకే ప్రాధాన్యత ఇస్తారా అని సభ్యులు శ్రీ ఆంజనేయులుగారు కూడా అడిగారు. తప్పకుండా అది కూడా పరిశీలిస్తున్నాం. మన రోడ్లు stagnate కాకుండా భవిష్యత్తులో సిమెంట్ రోడ్లు తీసుకొంటే స్టాండర్డ్‌గా ఉండే అవకాశాలున్నాయి కాబట్టి, వాటి గురించి కూడా ఆలోచించి మేం నిర్ణయం తీసుకుంటాం. అదేవిధంగా సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు కూడా అదే అడగటం జరిగింది. కోనసీమకు సంబంధించి సభ్యులు ముత్యాల నాయుడుగారు కూడా అడిగారు. ఏది ఏమైనప్పటికీ రోడ్లన్నీ అభివృద్ధి చేయడం ఈ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం. ఎప్పుడైతే రోడ్లు కరెక్టుగా ఉంటాయో, రాష్ట్రంలో అభివృద్ధి కూడా బ్రహ్మాండంగా ఉంటుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం గత 20 నెలల నుంచి రోడ్ల మీద దృష్టి పెట్టింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా పదే పదే రాష్ట్రంలో ఉన్న రోడ్లు ఎక్కడ ఏవిధంగా ఉన్నాయి, వాటన్నిటినీ దశల వారీగా రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఆదేశాలివ్వడం జరిగింది కాబట్టి ఎక్కడైనా రోడ్లు బాగోలేదని చెబితే ఇమ్మీడియట్‌గా క్వాలిటీ కంట్రోల్‌ను పంపిస్తాం. క్వాలిటీ కంట్రోల్ చెక్ చేసి బిల్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ మధ్య పుష్కరాల పనుల్లో కూడా ఒక పిప్పర్ రోడ్డు బాగోపోతే కాంట్రాక్టరుని పిలిపించి, వారికి షోకాజు నోటీసు ఇచ్చి, ఆ రోడ్డు మొత్తాన్ని మళ్లీ వేయించడం జరిగింది. రోడ్డు విషయంలో ఎక్కడైనా నాణ్యత లోపించినట్లయితే ఎవరినీ ఉపేక్షించేది లేదు కాబట్టి, తప్పకుండా డెల్టా ప్రాంతానికి న్యాయం చేస్తామని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

**MR SPEAKER: Question No.2362, Minister for Endowments.**

**ప్రశ్న నెం.2362 (13)**

**శ్రీ కోన రఘుపతి – ఎమ్మెల్యే.**

**గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ)2014-15, 2015-16 సంవత్సరాలలో బ్రాహ్మణ సామాజిక వర్గ ప్రజల సంక్షేమం కోసం బ్రాహ్మణ సంక్షేమ ఆర్థిక సహాయ సంస్థ ద్వారా కేటాయించిన నిధులు, అందులో ఖర్చు చేసిన మొత్తం ఎంత? ఆ వివరాలేమిటి?

ఆ) ఇప్పటివరకు బ్రాహ్మణ సామాజిక వర్గ ప్రజల సంక్షేమం కోసం చేసిన కేటాయింపులు మరియు చేపట్టిన కార్యక్రమాల జిల్లావారీ వివరాలేమిటి?

ఇ) రాష్ట్రంలోని బ్రాహ్మణ సామాజిక వర్గ ప్రజల జీవన పరిస్థితులపై ఏదేని సాంఘిక ఆర్థిక సర్వేను నిర్వహించడమయిందా?

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాల రావు):

అ) ప్రభుత్వం, బ్రాహ్మణ సామాజిక వర్గ సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ లిమిటెడ్‌కు 2014-15 సంవత్సరానికి రూ.25 కోట్లు, 2015-16 సంవత్సరానికి రూ.35 కోట్ల మొత్తాలను కేటాయించింది.
వివిధ సంక్షేమ పథకాలు (విద్య, పోటీ పరీక్షలకు కోచింగ్, నైపుణ్య అభివృద్ధి మున్నగు రంగాలలో), పరిపాలన ఖర్చులు, స్థిరాస్తులు మున్నగువాటిపై ఇప్పటివరకు రూ.16.85 కోట్లు ఖర్చు చేయడమయింది.
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సహకార పరపతి సంఘానికి గ్రాంటుగా రూ.20 కోట్లు విడుదల చేయడంతో సహా ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.60 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయడమయింది.
బి) జిల్లా వారీగా లబ్దిదారుల డేటా క్రింది విధంగా ఉంది.

| జిల్లా | విద్య కోసం భారతీ పథకం | పోటీ పరీక్షల కోచింగు కోసం వశిష్ఠ పథకం | నైపుణ్యం పెంపుదల కోసం ద్రోణాచార్య పథకం | మొత్తం (రూ. లక్షలలో) |
|---|---|---|---|---|
| అనంతపురము | 99.55 | 0.39 | 0.21 | 100.15 |
| చిత్తూరు | 57.30 | 0.20 | 0.00 | 57.50 |
| తూర్పు గోదావరి | 241.75 | 4.19 | 1.67 | 247.61 |

| | | | | |
|---|---|---|---|---|
| గుంటూరు | 181.20 | 5.73 | 1.46 | 188.39 |
| కృష్ణా | 232.75 | 5.16 | 0.42 | 238.33 |
| కర్నూలు | 77.70 | 1.80 | 0.21 | 79.71 |
| ప్రకాశం | 75.55 | 2.56 | 0.83 | 78.94 |
| ఎస్‌పిఎస్ నెల్లూరు | 80.15 | 0.80 | 0.42 | 81.37 |
| శ్రీకాకుళం | 68.80 | 0.39 | 0.83 | 70.02 |
| విశాఖపట్నం | 122.85 | 0.39 | 1.87 | 125.11 |
| విజయనగరం | 63.60 | 0 | 0.42 | 64.02 |
| పశ్చిమ గోదావరి | 142.35 | 0.79 | 0.62 | 143.76 |
| వైఎస్‌ఆర్ కడప | 37.55 | 0.39 | 0.62 | 38.56 |
| **మొత్తం** | **1481.10** | **22.79** | **9.58** | **1513.47** |

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్: రఘుపతి గారు.

శ్రీ కోన రఘుపతి (బాపట్ల): అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు ఈ సభలో ఏకైక బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినటువంటి శాసనసభ్యునిగా నేను ఉండటం, చాలామంది నువ్వు ఒక్కడివే ఉన్నావు, ఏకైక శాసనసభ్యునివి అంటే దానికి సంతోషపడాలో, బాధపడాలో అర్థంకాని పరిస్థితి. కారణం నేనైతే బాధపడుతున్నాను. గతంలో 23, 24 మంది శాసనసభ్యులుండేవారు, ఈరోజు ఒక్కే ఒక్కణ్ణి. అది కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వడం వలనే ఈరోజు మీ ముందర ఒక శాసనసభ్యునిగా బ్రాహ్మణ జాతికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ఈరోజు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో రూ.500 కోట్లతో బ్రాహ్మణ సామాజిక వర్గానికి మేలు చేసే విధంగా బ్రాహ్మణ కార్పోరేషన్ పెడతామని చెప్పడం, నేను కూడా సంతోషపడ్డాను. చాలామంది ఆశపడి ఆ పార్టీకి ఓట్లు కూడా గట్టిగానే వేశారు. ఆ క్రమంలో 2014-15 సంవత్సరంలో చాలా పట్టుబడితే ఒక రూ.25 కోట్లు ఇవ్వడం, దానికి విధివిధానాలు ఏర్పరచటంతోనే ఆ సంవత్సరం అంతా అయిపోయింది. మేము గట్టిగా అడిగిన తర్వాత thanks to Sri.I. Y.R.Krishna Rao garu, Chief Secretary గా ఉండడం,ఆ సామాజిక వర్గానికి చెందిన వారు అవ్వడం వల్ల మేం పదే పదే ఆయన్ని కోరడంతో ఇంకో రూ.35 కోట్లు 2015-16 సంవత్సరానికి కేటాయించారు. అయితే ఇదంతా బాగానే ఉంది. నేను Socio Economic Survey గురించి అడిగాను. ఈరోజు ఒక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలంటే దానికి ఈ సర్వే చాలా ఇంపార్టెంట్. దీనికొక legality రావాలి. రేపు ఎవరైనా ప్రశ్నించకుండా ఉండాలంటే ఇది చాలా అవసరం. దురదృ

ష్టకరం ఏంటంటే, చాలామందికి బ్రాహ్మణులు అనగానే ఏదో పౌరోహిత్యం చేసుకునే వాళ్ల కిందనే ఎక్కువ మందిని చూడటం నేను చూస్తున్నాను. దీంట్లో చాలామంది చిన్న చిన్న హోటల్లో పద్దులు కూడా రాసుకునే వాళ్లున్నారు. ఆడిటర్ ఆఫీసుల్లోనో, అడ్వొకేట్స్‌గానో, అడ్వొకేట్ ఆఫీసుల్లో గుమస్తాలుగానో రకరకాల వృత్తుల్లో ఉన్నవారు ఈ సామాజిక వర్గంలో ఉంటే, ఆ సామాజిక వర్గం మీద ప్రోపర్‌గా సర్వే జరగకుండా ఒక కార్పోరేషన్‌ని, ఏదో మనం మేనిఫెస్టోలో పెట్టాము కాబట్టి (బెల్) తూ తూ మంత్రంగా దానిని మనం జరిపించే విధానం కరెక్ట్ కాదు. ఈరోజు శాసనసభ్యులమీద గౌరవం లేదు. ఒక్కడ్నే శాసనసభ్యుడిని ఉంటే కనీసం ఆ కార్పోరేషన్‌లో ఏం జరుగుతుందోనన్న విషయం తెలియదు. దానికి కూడా పార్టీని ఆపాదించే దురదృష్టకర పరిస్థితి వచ్చింది. కనీసం రూ.500 కోట్లు కేటాయిస్తామని చెప్పిన పరిస్థితిలో ఈ సంవత్సరం ఎంత కేటాయించబోతున్నారో కూడా మీద్వారా గౌరవ ఆర్థిక మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే ఈ అరకొర నిధులతో వచ్చే ఉపయోగం ఏమీ లేదు. ఈరోజు మనం కార్పోరేషన్‌ని కూడా పెట్టుకున్నాం. దాంట్లోనే కార్పస్ ఫండ్ కింద రూ.20 కోట్లు డైవర్ట్ చేస్తామని అంటున్నారు. ఇది ఏ రకంగా ఉపయోగపడుతుందో మీరు దయచేసి గమనించాలి.

అలాగే దీంతోపాటుగా, ధూప దీప నైవేద్యాల గురించి రూ.2,500 లు గత ప్రభుత్వం ఇస్తుంటే, మేనిఫెస్టోలో రూ.5,000 లు ఇస్తామన్నారు. ఇప్పుడు రూ.5,000లు ఇవ్వకపోగా, గత 23 నెలల్లో ఇచ్చే రూ.2,500 లు కూడా వివిధ కారణాల చేత చాలా గుళ్లల్లో ఆపేసిన పరిస్థితి. ప్రత్యేకించి మా గుంటూరు జిల్లాలోనే 89 దేవాలయాల్లో ఈరోజు వచ్చే రూ.2,500 లు ఆపేసే పరిస్థితి. అలాగే దాంట్లో నిరుపేదలైన బ్రాహ్మణులు, పౌరోహిత్యం చేసుకొనే వాళ్లు 60 సంవత్సరాలు (బెల్) దాటితే కచ్చితంగా పింఛన్ ఇస్తామనే పరిస్థితి ఉన్నా ఏ ఒక్క బ్రాహ్మణుడికైనా పింఛన్ ఇచ్చే దాఖలాలున్నాయా అని ఈరోజు దయచేసి ఎండోమెంట్ మినిష్టరుగారిని అడుగుతున్నాను.

అలానే ఇండ్ల స్థలాలకు సంబంధించి అయితే ఎక్కడ కూడా అంగుళం ముందుకు పోయే పరిస్థితి లేదు. ఎన్నో వేల అప్లికేషన్లు ఈరోజు పెండింగ్‌లో ఉన్నాయి. దురదృష్టవశాత్తూ మేము చెప్పుకోవడానికైతే మాత్రం ఫార్వార్డ్ కమ్యూనిటీ. ఈరోజు జరుగుతున్న పరిస్థితులను చూస్తే, ఏరా బాపనోడా అన్నా అడిగే దిక్కు లేదు. ఈరోజు ఎస్సీ, ఎస్టీలకు కాదు... (మైక్ నిలిపివేయబడింది. )

మిస్టర్ స్పీకర్ః మిమ్మల్ని మీరు కించపరుకోకూడదండి. ప్లీజ్. మినిష్టరు గారు.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు(తాడేపల్లిగూడెం)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు సర్వే గురించి మాట్లాడటం జరిగింది. ఈ నెలలోనే సర్వే మొదలవుతుంది. మూడు నెలల్లో ఈ సర్వేని పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించడం జరిగింది. అలాగే ధూప దీప నైవేద్యాల స్కీము ఆగలేదు. అయితే కొన్ని చోట్ల ఈ అమౌంట్ పెంచాక ఇవన్నీ కూడా ఆధార్ సీడింగ్ పెట్టి

అప్‌డేట్ చేసుకొనే పరిస్థితి ఉంది. కొన్ని చోట్ల అర్చకులు లేకపోవడం గానీ, ఆ దేవాలయాల నుంచి బయటికి వెళ్లే పరిస్థితుల్లో కూడా, వారికి వ్యక్తిగతంగా వెళ్లేది గనుక, దేవాలయాల్లో సర్వీసు చేయకుండా వెళ్తుందనే దానిమీద కొన్ని చోట్ల అప్‌డేట్ చేసుకొంటున్నాం. అక్కడ ఏదైనా అట్లాంటిది ఉంటే మా దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా వెంటనే within the days లోనే దానిని రెక్టిఫై చేస్తామని కూడా మనవి చేస్తున్నాను. ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ఈ బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా బ్రాహ్మణ యువతీ యువకులకు ఆర్థికమైన లబ్ధిని అందించాలనే కార్యక్రమం ఏదైతే తీసుకుందో, దీంట్లో పారదర్శకంగా అందరం కూడా ఎక్కడా ఇందులో మీడియేటర్ వ్యవస్థ లేకుండా, చక్కగా వాళ్లు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకుంటే, ఆన్‌లైన్లో అప్లై చేసుకునే వాళ్లనే గుర్తించి, వాళ్లందరికీ కూడా స్కాలర్‌షిప్‌లిచ్చే కార్యక్రమం చాలా చక్కగా ఉంది. మేం తిరిగిన చోట కూడా అందరూ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అలాగే గౌరవ సభ్యులు స్కిల్ డెవలప్‌మెంట్ మీద కూడా సరైన సూచనలు చేస్తే, అవసరమైతే దానికి నిధులు పెంచడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

కం...

**9.40am (5)**

**MR. SPEAKER: Now, Question No.2314, Minister for Finance.**

**ప్రశ్న నెం.2314 (14)**
**శ్రీమతి అనిత వంగలపూడి – ఎం.ఎల్.ఏ.**

గౌరవనీయులైన **ముఖ్యమంత్రిగారు** దయచేసి ఈ క్రింది సమాచారం **తెలియజేస్తారా** ;

ఎ) చక్కెర ఫ్యాక్టరీల ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును నిర్ణయించడమయిందా ; అయితే, నిర్ణయించిన వయసెంత ;

బి) వారికి వేతనాలను ప్రతి నెలా చెల్లించమవుతున్నదా ;

సి) లేనట్లయితే, అందుకు గల కారణం ఏమిటి మరియు ఈ విషయాన్ని సరిదిద్దడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి **?**

**గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున ఆర్థిక శాఖామాత్యులు (శ్రీ యనమల రామకృష్ణుడు):**

ఎ) అవునండీ. సహకార చక్కెర ఫ్యాక్టరీలలోని ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాలుగాను మరియు చివరి గ్రేడ్/కార్మికులకు 60 సంవత్సరాలుగాను నిర్ణయించడమయింది.

బి) రాష్ట్రంలోని 10 సహకార చక్కెర ఫ్యాక్టరీలకు గాను 4 ఫ్యాక్టరీలు నిర్వహణలో ఉన్నాయి. మరియు ఆ ఫ్యాక్టరీల ఉద్యోగులకు క్రమంతప్పకుండా వేతనాలను చెల్లిస్తున్నాయి. గానుగాడడానికి చెరకు లభ్యంగాలేని కారణంగా మిగిలిన 6 ఫ్యాక్టరీలు నిర్వహణలో లేనందున ఆ ఫ్యాక్టరీలలోని ఉద్యోగులకు వేతనాలు చెల్లించడం లేదు.

సి) చెరకు లభ్యంగా లేని కారణంగా 6 సహకార చక్కెర ఫ్యాక్టరీలు గానుగాడు కార్యకలాపాన్ని చేపట్టడం లేదు. అందువల్ల ఏ విధమైన ఆదాయ/నిధులను ఆర్జించడం లేదు.

చక్కెర రంగంలోని అంశాలు/సమస్యలన్నింటిని పర్యవేక్షించడానికి ప్రభుత్వం ఒక మంత్రివర్యుల బృందాన్ని (జిఓఎం) ఏర్పాటు చేసింది. సిఫారసులు అందినపుడు ఈ అంశంపై ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

---

మిస్టర్ స్పీకర్ ః వంగలపూడి అనిత....

శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావుపేట) ః అధ్యక్షా, ఇప్పుడు రన్ అవుతున్న నాలుగు షుగర్ ఫ్యాక్టరీస్‌లో రెండు ఫ్యాక్టరీలు నా నియోజకవర్గంలోనే ఉన్నాయి. దానికి సంబంధించిన ఎంప్లాయిస్, అక్కడి వర్క్ ఈల్డ్ గురించి నాకు వివరించడం వల్ల, వారికి ఏదైనా న్యాయం జరుగుతుందని భావించి, అసెంబ్లీలో క్వశ్చన్ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ రిటైర్మెంట్ వయస్సు 58 ఏళ్ళ నుండి 60 ఏళ్ళ వయస్సుకు పెంచినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు.

అధ్యక్షా, ముఖ్యంగా 60 ఏళ్ళ పైబడిన ముసలి వాళ్ళకు రూ.1000 లు పింఛన్ను ప్రభుత్వం ఇస్తోంది. కానీ, గత పది సంవత్సరాల్లో షుగర్ ఫ్యాక్టరీల పరిస్థితి ఎంత అధ్వాన్న స్థితికి చేరిందనేందుకు ఇప్పుడు మూత పడిన ఫ్యాక్టరీలే అందుకు నిదర్శనం. ఇక్కడి పరిస్థితి చూస్తే, ఈరోజు రూ.18000 లు జీతంతో రిటైర్ అయిన ఒక షుగర్ ఫ్యాక్టరీ ఎంప్లాయ్‌కి వచ్చే పెన్షన్ రూ.1800 లేదా రూ.2000 లు మాత్రమే పింఛనుగా వచ్చే పరిస్థితి ఉంది. వాళ్ళు ఫ్యాక్టరీల్లో ఎంతో కష్టపడుతున్నారు. కాబట్టి, వాళ్ళ పింఛను పెంచేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మంచి జరుగుతుందని అనుకుంటున్నాను. (బెల్) చెరుకు దిగుబడి గురించి మంత్రివర్యులు సమాధానం చెప్పినందుకు సంతోషం. అనకాపల్లిలో రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. దానిలో ఒక రకమైన చెరకు వంగడం తయారు చేస్తున్నారు. (బెల్) modernisationలో భాగంగా చెరకు ఈల్డ్ పెంచేందుకు కృషి చేస్తే మంచిదని నా అభిప్రాయం. ఇంకొక్క పాయింట్ అధ్యక్షా. ఈ

షుగర్ ఫ్యాక్టరీల్లో తయారు చేసే చెక్కరను, మన సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ తీసుకోగలిగితే, షుగర్ ఫ్యాక్టరీలు మరికొంత బలపడుతాయన్న నమ్మకముంది. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ః రవీంద్రనాథ్ రెడ్డి గారూ...

శ్రీ పి.రవీంద్రనాథ్ రెడ్డి (కమలాపురం)ః ధన్యవాదాలు అధ్యక్షా. కడప షుగర్ ఫ్యాక్టరీ వైఎస్సార్ జిల్లాలో ఉంది. అది కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ. అది మూసివేసి చాలా ఏళ్ళయ్యింది. గతంలో వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సహాయమందించారు. దాంతో ఆ ఫ్యాక్టరీ రివైవ్ కావడం జరిగింది. కానీ, ఇప్పుడు కూడా దాన్ని రివైవ్ చేయాల్సిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ రివైవల్ కు సంబంధించి కాదండీ, ఉద్యోగుల గురించి.

శ్రీ పి.రవీంద్రనాథ్ రెడ్డి ః అధ్యక్షా, దానిలో ఉద్యోగస్తులందరికీ కూడా చాలా రోజుల నుండి జీతాలు రాక, చాలా కష్టాల్లో ఉన్నారు. ఫ్యాక్టరీ మూసివేసిన తరువాత ఇవ్వాల్సినవి కావు. పని చేసినప్పటి జీతాలు. అవి అరియర్స్ కాబట్టి, వాళ్ళకు ఆ జీతాల అరియర్స్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆ కాలనీ కూడా చాలా పాడైపోయింది.

మిస్టర్ స్పీకర్ః ఆనంద బాబు.

శ్రీ నక్కా ఆనంద బాబు (వేమూరు) ః థ్యాంక్యూ అధ్యక్షా. మా నియోజకవర్గంలో జంపన్న షుగర్ ఫ్యాక్టరీ ఉంది. దాని విషయమై అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాం. ముఖ్యమంత్రి గారు కూడా స్వయంగా ఇటీవల వేమూరు వచ్చినప్పుడు కూడా ఈ షుగర్ ఫ్యాక్టరీపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. దాని మీద అధికారులు, మంత్రులతో చర్చలు కూడా జరిగాయి. అక్కడున్నటువంటి ఉద్యోగులు ఆల్‌రెడీ వాలంటరీ రిటైర్మెంట్ ఇవ్వడానికి సిద్ధమయ్యారు. వారికి సుమారు 50 నెలలకు పైగా జీతాలు లేవు. జీవన భృతి కూడా జరగని పరిస్థితుల్లో అనేక రకాలైన ఇబ్బందులు పడుతున్నారు. గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్ళడం జరిగింది. ఆ షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన అకౌంట్‌లో రూ.2,25,00,000 లు డబ్బులున్నాయి. కాబట్టి, ఈ సమస్య పరిష్కారం అయ్యేలోపు, వారి దగ్గర ఉన్న డబ్బుల్లో నుండి వారికి కొంత చెల్లిస్తే, వాళ్ళు వారి కనీస అవసరాలను జరుపుకునే అవకాశముంటుంది.

దీనికి సంబంధించిన విధివిధానాలను తయారు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ త్వరగా చర్యలు తీసుకునేట్లుగా మంత్రిగారు ఆదేశాలివ్వాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మంత్రిగారూ...

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థికశాఖామంత్రి) ః అధ్యక్షా, ప్రైవేట్ షుగర్ ఫ్యాక్టరీస్ మాత్రమే కాదు, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ కూడా చాలా బ్యాడ్ షేప్‌లో ఉన్నాయి. ఆర్థికంగా చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లోనే ఉన్నాయి. అంచేత detailed study చేయమని ప్రభుత్వం ఈ మధ్యనే ఒక Expert Committee ని వేసింది. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ ఆధునీకరించడానికి ఏమైనా అవకాశం ఉంటుందా, లేదా అని కూడా చూడమని చెప్పడం జరిగింది. Expert Committee కూడా గవర్నమెంట్‌కి రిపోర్టు సబ్మిట్ చేసింది. That is under serious examination. రెండవది, దానిమీదే కేబినెట్ సబ్ కమిటీ కూడా ఉంది. దానిలో కూడా ఇవన్నీ డిటెయిల్డ్‌గా వర్క్ అవుట్ చేస్తున్నాం. షుగర్ ఫ్యాక్టరీస్‌ను రివైవ్ చేయాలనేది ఒకే ఒక ఆలోచన అయితే, ఏవిధంగా రివైవ్ చేయాలి, ఏవిధంగా ఆధునీకరించాలనే విషయమై త్వరలోనే ఒక డెసిషన్ తీసుకుంటాం.

**MR. SPEAKER: Now, Question No.2229 (15), Minister for Agriculture.**

ప్రశ్న నెం. 2229

శ్రీ/శ్రీమతి
వై. విశ్వేశ్వర రెడ్డి,
ఉప్పులేటి కల్పన,
చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,
విశ్వసరాయి కళావతి,
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) వ్యవసాయ రుణాలతోపాటు బంగారంపై ఉన్న అన్ని రుణాలను మాఫీ చేయడానికి ఇప్పటి వరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ;

బి) ఇప్పటి వరకు మాఫీ చేసిన వ్యవసాయ రుణాలు, బంగారు రుణాల సంఖ్య ఎంత ; మిగిలిన రుణాన్ని ఎప్పటిలోగా మాఫీ చేయడమవుతుంది ;

సి) బంగారంపై రుణాలు తీసుకున్న లబ్ధిదారులకు బ్యాంకు నోటీసులను జారీచేస్తున్నదన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా ; అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**వ్యవసాయ శాఖామాత్యులు (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) :**

ఎ) రుణ విమోచన విషయంలో ప్రభుత్వ విధానం, మార్గదర్శకాల ప్రకారంగా, రైతులకు పంట రుణాలను, పంట ప్రయోజనం కోసం మార్పు చేసిన పంట రుణాలు, బంగారంపై వ్యవసాయ రుణాలను విమోచన కోసం పరిశీలించడమయింది.

బి) ఇప్పటివరకు 54.06 లక్షల వ్యవసాయ రుణ ఖాతాలను విడిపించడమయింది. వాటిలో పంట ప్రయోజనాల కోసం 17.29 లక్షలు బంగారంపై వ్యవసాయ రుణాలు ఉన్నాయి.

వ్యవసాయ రుణ విమోచన పథకంలోని మార్గదర్శకాల ప్రకారం, రూ.50,000/-ల కంటే తక్కువ వున్న 22.52 లక్షల రుణ ఖాతాలను పూర్తిగా విడిపించడమయింది. మిగిలిన ఖాతాలకు సంబంధించిన మిగిలిన రుణ మొత్తాన్ని నాలుగు సమాన వాయిదాలలో విడిపించడమవుతుంది.

సి) లేదండీ.

మిస్టర్ స్పీకర్ : విశ్వేశ్వర రెడ్డి గారు.

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి (ఉరవకొండ) : గౌరవనీయులైన అధ్యక్షా, చాలా దశాబ్దాల పాటు రైతు రంగంలో పనిచేసిన మీద్వారా స్పష్టమైన సమాధానం రాగలదని ఆశిస్తున్నాం. వాస్తవానికి మేమడిగిన ప్రశ్నలకి సమాధానమిచ్చేప్పుడు, చాలా నిర్లక్ష్యంగా చెప్పినట్లయ్యింది. మొదటి ప్రశ్నకు మీరేమి చర్యలు తీసుకున్నారని అడిగితే, పరిశీలించడమైంది అని చెప్పారు. సి ప్రశ్నలో మేమడిగింది, బంగారంపై రుణాలు తీసుకున్న బ్యాంకు లబ్దిదారులకు నోటీసులు జారీ చేస్తున్నదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని అడగ్గా, మాకు ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమయిందా అన్నారు. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటంటే, లేదండీ అని సమాధానమిచ్చారు. నిజంగా చాలా దురదృష్టకరమైనటువంటి విషయం. ఎందుకంటే గత ఎన్నికల్లో ప్రధానమైనటువంటి హామీ రుణమాఫీ. ఆ హామీ మూలంగానే టి.డి.పి. వారు అధికారంలోకి వచ్చారనే విషయం కూడా అందరికీ తెలిసినటువంటి విషయమే.

**9.50 AM (6)**

దీనికి సంబంధించి ప్రారంభం నుంచి కూడా ఏవిధంగా మోసం చేయాలి, ఏవిధంగా రుణ ఖాతాలను తగ్గించాలి, ఏవిధంగా ప్రయోజనాలను తగ్గించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. అందుకే దాదాపు కోటి పద్నాలుగు లక్షల ఖాతాలకు గాను దాదాపు రూ.94,933 కోట్లు ఉందని ప్రభుత్వం చెబుతుంది. వాటిలో పంట రుణాల క్రింద 93 లక్షల ఖాతాలకు రూ.67 కోట్లు ఉంది. ప్రభుత్వం ఇంతకుముందు ఇచ్చిన సమాధానంలో ఉంది. వీటిలో 54 లక్షల ఖాతాలకు మాత్రమే రూ.7,433 కోట్లు ఇప్పటివరకు రైతుల ఖాతాలకు జమ చేసినట్లు చెబుతున్నారు.

వాస్తవంగా నేను అడుగుతున్నది ఏమంటే గత బడ్జెట్‌లో, ఇప్పుడు ముగుస్తున్న బడ్జెట్‌లో దాదాపు రూ.4,300 కోట్లు రుణాల కోసం, మాఫీ కోసమని కేటాయించడం జరిగింది. ఈ డిసెంబర్ నాటికి వాటిని జమచేస్తామని చెప్పడం జరిగింది. కానీ కొత్త బడ్జెట్ సమావేశం వస్తున్నా కూడా రెండవ విడతలో ఒక్క రూపాయి కూడా జమ చేయలేదు. అదేవిధంగా ఈరోజు వరకు కూడా దాదాపు ఐదు లక్షల ఖాతాలకు పైగా ఫిర్యాదులు వస్తే వాటికి సంబంధించిన సమాధానం ఈరోజు వరకు లేదు. మొదటి విడత క్రింద నాలుగు దశలుగా చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు మూడు దశలు మాత్రమే చేశారు. నాలుగో దశ క్రింద వచ్చిన ఫిర్యాదులు ఏమి అయ్యాయి? వాటిని ఎప్పటిలోగా చేస్తారు? వాటికి దాదాపు రూ.600 కోట్లు ఇవ్వాల్సిన అవసరం ఉంది. అంటే రూ.4,300 కోట్లు ప్లస్ రూ.600 కోట్లు దాదాపు రూ.5,000 కోట్లు ఇవ్వాల్సి ఉంది. సంవత్సరం గడుస్తున్నా కూడా ఇవ్వడం లేదు. పైగా కేంద్రం నుంచి నిధులు రావాలనే మాట చెప్పినట్లుగా పత్రికలలో మేము చూశాం. గానీ కేంద్రం రూ.1,40,000

కోట్లు ఇచ్చామని చెప్పి అమిత్‌షా గారు చెబుతున్నారు. మనవాళ్లు మాత్రం మాకు డబ్బులే రాలేదని చెబుతున్నారు. మేము అడుగుతున్నదేమంటే రైతుల రుణమాఫీ వచ్చినపుడే డబ్బులు లేకుండా పోతాయా అని గౌరవ మంత్రివర్యులు గారిని ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను.

అదేవిధంగా బంగారు రుణాలకు సంబంధించి ఇంత దారుణంగా సమాధానం చెబితే ఎలా అని నేను అడుగుతున్నాను. పేపర్ చదివే ప్రతి ఒక్కరికీ తెలుసు. ఈరోజూ, నిన్నటి రోజు ప్రతీరోజూ బంగారు రుణాలు వేలం వేస్తున్నారని చెబుతున్నారు. దాదాపు రూ.35,000 కోట్లు బంగారు రుణాలు ఇవ్వడం జరిగింది. ఆరోజు ఇంటింటికి తిరిగి బంగారు తాకట్లు పెట్టండి మీ రుణాలన్నీ రద్దు అయితాయని చెబితే తాళిబొట్లతోసహా బంగారు తాకట్టు పెడితే ఈరోజు వరకు బంగారు రుణాలు విచ్చలవిడిగా వేలం వేస్తుంటే, బంగారానికి రేటు తగ్గడం వల్ల రెండు సంవత్సరాల వడ్డీతో వారు తీసుకున్న అప్పు బంగారానికి తక్కువ వస్తుందని చెప్పి విచ్చలవిడిగా వేలం వేస్తున్నకూడా మా నోటీసుకు రాలేదనడం ఏవిధంగా సరైందని గౌరవ సభాపతి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఎన్ని వేల టన్నుల బంగారాన్ని వేలం వేశారో చెప్పమని ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను. వీరు (అధికారపక్షాన్ని ఉద్దేశించి) కరువు ప్రాంతాలుగా ప్రకటించారు. కరువు నిబంధనావళి ప్రకారం పంట రుణాల్లో భాగంగా తీసుకున్న బంగారు రుణాలు గానీ, ఇతర రుణాలు గానీ ఏవిధంగా రద్దు చేస్తారు, వేలం వేస్తారు దీన్ని ఆపాల్సిన అవసరం లేదా అని అడుగుతున్నాను. మీరు స్పష్టంగా రెన్యువల్ కాని రుణాలకు సంబంధించి, కరువు ప్రకటించిన తరవాత మీరు స్పష్టంగా వాటికి సంబంధించిన రీషెడ్యూల్ గానీ, రీస్ట్రక్చరింగ్ గానీ రాతపూర్వకంగా ఏదీ విడుదల చేయకపోవడం వల్లే ఈరోజు ఈ సంఘటనలు జరుగుతున్నాయి.

MR.SPEAKER: Yes, please brief it.

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి : ఒక చిన్న విషయం సార్. ఈ రుణమాఫీ వల్ల ఈరోజు రైతులకు లభ్యత పూర్తిగా తగ్గిపోతుంది. 2012-13 లో రూ.16,000 కోట్లు టార్గెట్‌కు అదనంగా ఇచ్చారు. 2013-14 లో కూడా రూ.2,000 కోట్లు టార్గెట్‌కు అదనంగా ఇచ్చారు. ఒకసారి రూ.16,000 కోట్లు, ఒకసారి రూ.2,000 కోట్లు అదనంగా ఇస్తే, 2014-15 లో కేవలం 70 శాతం మాత్రమే పంట రుణాలు ఇచ్చారు. అదేవిధంగా ఈ సంవత్సరం కేవలం 80 శాతం మాత్రమే ఇచ్చారు. ఎందుకు ఈవిధంగా జరుగుతుందంటే బ్యాంకర్స్‌ని ప్రభుత్వం నిందిస్తుంది. బ్యాంకర్స్ ఏమి చెబుతున్నారంటే 100 శాతం డిపాజిట్లకు 115 శాతం ఇచ్చాం. ఇవన్నీ కూడా ఈరోజు పేరుకుపోయాయి. NPS, overdues పేరుకుపోయాయి. దాదాపు రూ.22,000 కోట్లు ఓవర్‌డ్యూస్ ఉన్నాయి. రూ.5,000 కోట్లకు పైగా ఎన్‌పీఎస్‌లు ఉన్నాయి. ఈరోజు

100ః115 అయ్యింది. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం 100ః60 ఉండాలి. మేము ఎలా ఇస్తామని అంటున్నారు.

ప్రభుత్వాన్ని చివరకు కోరేదేమంటే ఈరోజు మీ నిర్వాకం వల్ల, రుణమాఫీవల్ల రైతులకు వడ్డీలు, ఎన్‌పీఎస్‌లు, ఓవర్‌డ్యూస్‌లు పెరిగిపోయాయి. రైతులు బ్యాంకులకు దూరమయినారు. తెలంగాణా రాష్ట్రంలో 50 శాతం ఇచ్చారు ఇంకో 50 శాతం ఒకే దఫాగా అమలుచేయమంటున్నారు. రెండు నాల్కల ధోరణి కాకుండా ఈ రాష్ట్రంలో కూడా 20 శాతం రద్దు చేశారు మిగిలిన 80 శాతం కోటీ పధ్నాలుగు లక్షల ఖాతాల నుంచి యాభై లక్షలకు తెచ్చారు. రూ.95,000 కోట్ల  నుంచి రూ.24,000 కోట్లు తెచ్చారు. కనీసం అదైనా ఒకే దఫా విడుదల చేస్తారా, లేదా ఈ బడ్జెట్‌లోనైనా పెడతారా అని అడుగుతున్నాను.

బంగారు రుణాలకు సంబంధించి కూడా స్పష్టంగా చెప్పి ఇప్పటికైనా ఆపివేయండి. ఆత్మహత్యలకు ఇవే కారణం. మీ నోటీసు వల్లనే ఈ రాష్ట్రంలో 400 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. చాలా సీరియస్ విషయం కాబట్టి ప్రభుత్వం నిర్లక్షంగా కాకుండా స్పష్టంగా సమాధానం చెప్పాలని రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారూ.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి(చంద్రగిరి) ః అధ్యక్షా, విశ్వేశ్వర రెడ్డి గారు ఎన్ని ఖాతాలు ఉన్నాయి, ఎంత రుణమాఫీ జరిగిందో, ఎలా జరిగిందో వివరంగా విశదీకరించి చెప్పారు.  ఆ విషయాలలో మరలా పోదలచుకోలేదు. సుమారు కోటి ఖాతాలు ఉండే 12 రకాల ఆంక్షలతో 33 లక్షలకు తీసుకొచ్చారు. ఇక్కడ మంత్రిగారు ఒక సమాధానం చెప్పారు.  బ్యాంకు నుంచి ఏమైనా నోటీసులు ఇచ్చారా అన్నప్పుడు 'లేదండి' అని సమాధానం ఇచ్చారు. ఇది నిజంగా చాలా బాధ్యతారాహిత్యం. అధికారులు అలా ఇస్తున్నారా, మంత్రిగారు అలా ఇస్తున్నారా, ఎవరికి ఏరకమైన బ్యాంకు నుంచి నోటీసులు ఉన్నట్లు ప్రభుత్వం దృష్టిలో లేదనడం నిజంగా బాధ్యతారాహిత్యం. ఒక చిన్న ఆసక్తికరమైన సంఘటన నా నియోజకవర్గంలో జరిగింది.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న వేయండి, సంఘటనలు చెప్పడానికి సమయం లేదు.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ః దీనికి సంబంధించిన సంఘటన అధ్యక్షా,  ఒక్క నిమిషంలో చెబుతాను. చాలా ముఖ్యమైనది. చంద్రబాబు నాయుడు గారు పుట్టిన నియోజకవర్గం, ముద్దుకృష్ణమ నాయుడు గారు పుట్టిన చంద్రగిరి నియోజకవర్గంలో, ఎంపీ శివప్రసాద్ గారి నియోజకవర్గం కూడా అదే.  అక్కడ జరిగిన సంఘటన గురించి చెబుతున్నాను. ఒక్క నిమిషం వినండి.

మొన్న సంక్రాంతి పండుగ రోజు చిత్తూరు జిల్లా, చంద్రగిరి నియోజక వర్గం, పాకాల మండలం గానుగపెంట పంచాయితిలో ఒక చిన్న సంఘటన జరిగింది. రాత్రి 12.45 నిమిషాలకు ఒక రైతు నాకు ఫోన్ చేశారు. భాస్కర్ రెడ్డి ఏమి చేస్తున్నావని అడగగా నిద్రపోతున్నానని అన్నాను. మా ఇంటి దగ్గర బ్యాంకర్లు వచ్చారు, ఏమి చేయాలా అన్నారు. బ్యాంకర్లు ఎందుకు వచ్చారని అన్నాను. రోజూ పగటిపూట నేను తిరుగుతున్నానని, దొరకడం లేదని రాత్రిపూట ఇంటి దగ్గరకు వచ్చారని అన్నారు. వారు మా ఇంటిముందు కూర్చొని రచ్చ చేస్తున్నారు. కావాలంటే విచారణ చేయండి. డబ్బులు కడితే తప్ప ఇంటి అరుగుపై నుంచి పోమంటున్నారని ఏమి చేయమంటావని అడిగారు. బ్యాంకర్స్‌కు భయపడి నేను ఇంటికి రావడం మానివేశానని, నా కూతురికి కొత్తగా పెళ్లి అయ్యిందని, పండగకు అల్లుడు వచ్చాడని ఇంటికి వచ్చాను. కర్మ కొద్ది పండగ పూట నన్ను దొంగలాగా, దోషిలాగా నిలబెట్టి ఇంటి బయటినుంచి పోము అంటున్నారు. బ్యాంకర్లకు ఫోన్ ఇవ్వమన్నాను. వారు ఆంధ్రబ్యాంకు అధికారులు. బ్యాంకర్లతో మాట్లాడాను. ఏమండీ అర్థరాత్రి ఏమండీ, వేళాపాళ లేదా అని అన్నాను. పగలంతా జీరంగుల మాదిరిగా తిరుగుతున్నాం. రైతులంతా ఊర్లు వదలి వెళ్లిపోతున్నారు. పండగపూట కచ్చితంగా దొరుకుతారని ఇంటికి రాత్రి వచ్చాం. ఇతను కడితే తప్ప ఇక్కడ నుంచి పోము అని అన్నారు. పండగపూట వదలి వెయ్యండి, తరువాత కడతారు అని నేను చెబితే, బ్యాంకర్స్ ఒప్పుకోలేదు. చివరకు ఒక కండీషన్ పెట్టాడు, మూడు నెలలు టైం ఇవ్వమని చెప్పండి, మూడు నెలలలో ఐదు ఎకరాలకు లోన్ తీసుకున్నాను. రెండు ఎకరాలు అమ్మి ఆ లోన్ కడతానని, రుణాల గురించి దేవుడు ఎరుక, ఈ ప్రభుత్వం చేసిన ద్రోహానికి, మోసానికి నా ఆస్తి అమ్మి కడతాను, పండగపూట పండగ చేసుకోనీ, భార్యాపిల్లలతో సంసారం చేయనియ్యండని, పండగపూట భార్యాపిల్లలతో ఉండనీయకుండా ఇబ్బంది పెడుతున్నారని అంటుంటే మంత్రి గారు నోటీసుకు రాలేదని అంటున్నారు.

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

పండగపూట కూడా ఇండ్లలో బ్యాంకర్స్ ఉండనీయడం లేదు. మంత్రిగారు ఇచ్చిన సమాధానం బాధ్యతారాహిత్యంగా ఉంది. ఎంక్వైరీ చేయమనండి.

ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీల వల్ల రైతులు ఎలా తయారైనారంటే ఇండ్లల్లో లేని పరిస్థితి వచ్చింది. పదిమందికి అన్నం పెట్టే రైతు దొంగలాగ దాక్కొని తిరుగుతున్నాడు.

MR.SPEAKER: Yes, please put your question.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ః ఈ ప్రభుత్వం బాధ్యత లేకుండా ప్రవర్తిస్తుంది. కనీసం పల్లెల్లో రైతులు ఉండేటట్లు చూడండి.

MR.SPEAKER: Uppuleti Kalpana garu.

**10.00AM (7)**

శ్రీమతి ఉప్పులేటి కల్పన(పామర్రు)ః నమస్కారం అధ్యక్షా, బంగారంపై రుణాలు తీసుకున్న లబ్ధిదారులకు బ్యాంకులు నోటీసులు జారీ చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అంటే రాలేదు అని మంత్రిగారు చెప్పడం చాలా దుర్మార్గం అధ్యక్షా. ఎందుకంటే స్వయాన ఒక్క నా నియోజకవర్గంలోనే చూసుకుంటే రోజుకి నలుగురు, అయిదుగురు మహిళలు వచ్చి బంగారం పెట్టి బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నాం, వాళ్లు నోటీసులు జారీ చేశారు. ఏమి చెయ్యాలని చెప్పి అడుగుతున్నారు. నోటీసులు జారీ చేసినట్టు, నోటీసులు జారీ చేసినవాళ్లు మంత్రిగారు కలిసినట్టు కూడా గతంలో దాఖలాలు ఉన్నాయి. అయితే వాళ్లు మేము ఏమి చేస్తాం? ఇది ప్రభుత్వం ఇచ్చిన హామీ. ప్రభుత్వం గతంలో పేద రైతులు బంగారం అంటే ముఖ్యంగా కొనుక్కునేది పుస్తెల గొలుసు. అలాంటివి అవసరం వచ్చినపుడు అవసరానికి బ్యాంకులో తాకట్టు పెట్టుకొని పంట రుణంగా తీసుకుంటారు. దానిమీద ఆ సెంట్‌మెంట్‌ని ఎన్‌క్యాష్ చేసుకుంటూ ప్రభుత్వం ఎన్నికల ముందు ముఖ్యమంత్రిగారు, పార్టీ నాయకులందరూ కూడా ఇంటింటికి వెళ్లి మీ పుస్తెల గొలుసు తీసుకువచ్చి మీ ఇంటికి ఇస్తాం అని చెప్పిన పరిస్థితి ఉంది. దానితో మహిళలందరూ కూడా మోసపోయారు. మోసపోయి ఈరోజు ఆ పుస్తెల గొలుసు తీసుకువచ్చి ఇస్తారేమోనని ఇంకా ఎదురుచూస్తున్నారు. కానీ వాళ్లకి బ్యాంకుల నుంచి నోటీసులు వచ్చాయి. వాళ్ల పుస్తెల గొలుసు తిరిగి రాలేదు. ఇది పూర్తిగా మహిళలను మోసం చేసిన పరిస్థితి అయితే ప్రభుత్వం దగ్గర ఉంది కనబడుతోందని చెప్పి దానిమీద ఒక శ్వేతపత్రం విడుదల చెయ్యాలని చెప్పి మేము అడుగుతున్నాం.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారూ..

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు విశ్వేశ్వరరెడ్డిగారూ, భాస్కర్‌రెడ్డి గారూ, గౌరవ సభ్యురాలు ఉప్పులేటి కల్పన గారూ ముగ్గురూ మాట్లాడారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా, బాధ్యతరాహిత్యంగా ఉంది అని మాట్లాడుతున్నారు.

(యెస్ అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు.)

గౌరవసభ్యులకి నేను ఒకటే తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం బాధ్యతగా రుణఉపశమన పథకాన్ని తీసుకోవడం జరిగింది. ఈ దేశంలో ఇంతవరకూ ఏ రాష్ట్రంలో అమలు జరగనటువంటి విధంగా చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.16,000కోట్లు లోటు బడ్జెట్ ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేసినటువంటి చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబునాయుడిగారిది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ తమ హర్షాతిరేకలను తెలియజేశారు)

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఇప్పటివరకూ..

(హామీలు ఇచ్చి రైతులను మోసం చేశారు అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

MR.SPEAKER: Don't respond to them. Please continue.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: 29 రాష్ట్రాలు ఉన్నాయి. 29 రాష్ట్రాలలో ఎక్కడైనా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈరోజు వరకూ దేవీలాల్ ప్రభుత్వం కానీ,

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి వినండి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: 2008లో యూపిఏ ప్రభుత్వం కూడా రూ.10,000 కోట్లకు మించిన రుణమాఫీ ఎప్పుడైనా ఆంధ్రప్రదేశ్‌లో జరిగినటువంటి చరిత్ర ఒక్కటి చూపించమనండి అధ్యక్షా. ఈరోజు చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోయినా ఈరోజు వడ్డీతో కలిపి రూ.24,500కోట్లు రుణమాఫీ చేసినటువంటి ఘన చరిత్ర చంద్రబాబునాయుడి గారిది. వాస్తవాలు వక్రీకరించి మాట్లాడే సభ్యులని ఏమనాలో అర్థం కావట్లేదు. ఈరోజు రాష్ట్రంలో రూ.54,06,000 ఖాతాలకి రూ.7,433కోట్లు జమ చేశాం ఈ దేశంలో వడ్డీతో కలిపి రూ.24,500కోట్లు ఎక్కడైనా, ఏ రాష్ట్రంలోనైనా చేశారా? మనది చిన్న రాష్ట్రం. పెద్ద రాష్ట్రం యు.పి కావచ్చు, బిహార్ కావచ్చు, మహారాష్ట్ర కావచ్చు, బెంగాల్ కావచ్చు. ఎక్కడైనా రూ.24,500కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర ఒక ఆ రాష్ట్రంలో ఉన్నటువంటి కేంద్రప్రభుత్వం సహకారం లేకుండా ఎక్కడైనా జమచేసిన దాఖలాలు చూపించమనండి.

(వాస్తవాలు చెప్పమనండి అని ప్రతిపక్షసభ్యులు అనసాగారు)

ఎక్కడైనా చూపించండి. 29 రాష్ట్రాలలో ఎక్కడైనా మీరు చూపించండి (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) ఒక ఉదాహరణ చూపించండి ఈ దేశంలో.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

54,06,000 ఖాతాలలో జమ వేశాం. రుణ విముక్తి పొందినటువంటి సన్న, చిన్నకారు రైతులు 46,24,000 మంది. రుణ విముక్తి పొందినటువంటి రైతు కుటుంబాలు 35,15,000. ఒకే విడతలో ఫుల్ సెటిల్‌మెంట్ అయినటువంటి రైతుల ఖాతాలు 22,52,000 మంది. వారికి ఒకేసారి ఫుల్‌సెటిల్‌మెంట్ అయిపోయింది. అదేవిధంగా ఒకే విడతలో ఇచ్చిన మొత్తం రూ.4,412.00కోట్లు. పూర్తిగా రూ.1,50,000 లబ్ధి పొందినటువంటి రైతు కుటుంబాలు 4,17,000మంది.

(ఇచ్చిన హామీ ఏమిటి సార్ అని చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి అన్నారు.)

అదేవిధంగా బంగారం తాకట్టు పెట్టి పంట రుణాలు తీసుకున్నటువంటి వాళ్లు 17,29,000మంది. దానికి ఇచ్చినటువంటి రుణ ఉపశమనం మొత్తం రూ.5,070కోట్లు. ఇప్పటివరకూ బంగారు తాకట్టు పంట రుణం ఉపశమనం ఇచ్చింది రూ.1727కోట్లు.

(నిజాలు చెప్పమనండి సార్ అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)

ఆ విధంగా ఈరోజు బంగారు తాకట్టు మీద పూర్తిగా రూ.867కోట్లు విడుదల చేయడం జరిగింది. గౌరవసభ్యులు మాట్లాడుతున్నారు రుణమాఫీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడానికి కూడా పారిపోయినటువంటి పార్టీలో ఉన్న ఆ నాయకులు అధ్యక్షా, ఈరోజు రుణమాఫీ గురించి మాట్లాడే నైతికత ఉందా అధ్యక్షా ఆ సభ్యులకి?

(అధికారపక్షసభ్యులు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు)

('రైతులకు హామీ ఇచ్చి మోసం చేశారు' అని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

రుణమాఫీ గురించి మ్యానిఫెస్టోలో పెట్టడానికి ముందుకు రానటువంటి పార్టీ, ఎన్నికల ప్రచారంలో చెప్పారు. రుణమాఫీ అసాధ్యం. ఇది సాధ్యం కాదు. చంద్రబాబునాయుడు గారు అవాస్తవాలు చెబుతున్నాడని ప్రచారం చేసినటువంటి పార్టీలో ఉన్న మీరు ఈరోజు రుణమాఫీ గురించి మాట్లాడేటటువంటి నైతికత వారికి ఎక్కడ ఉంది అధ్యక్షా? ఈరోజు వారు మాట్లాడుతున్నారు. ఆ విధంగా ఈరోజు.....

('క్వశ్చన్ ఏమిటి? చెప్పేది ఏమిటి' అని శ్రీ జ్యోతుల నెహ్రూ అన్నారు.)

గౌరవ సభ్యులు శ్రీ విశ్వేశ్వర్‌రెడ్డిగారు మాట్లాడారు. గౌరవసభ్యులు చరిత్ర కూడా ఒకసారి గుర్తుంచుకోవాలి. గౌరవ రాజశేఖర్ రెడ్డి 2008యూపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు రుణమాఫీ

అప్పటి యూపిఏ ప్రభుత్వం చేస్తామంటే రుణమాఫీ వద్దని లేఖ రాసినటువంటి ఘన చరిత్ర రాజశేఖర్‌రెడ్డిగారిది..

(షేమ్, షేమ్ అని అధికార పక్షసభ్యులు అనసాగారు.)

దానికి వారు ఏమి సమాధానం చెబుతారు అధ్యక్షా?

(ఇప్పుడు అధికారంలో ఉన్నది మీరు సార్ అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)

ఈరోజు చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వాన్ని, చంద్రబాబునాయుడుగారు రుణమాఫీ చేసినటువంటి విధానం ప్రపంచంలో ఏదేశంలో ఎక్కడా జరగనటువంటి విధంగా, విమర్శలకు తావు లేనటువంటి విధంగా ఒక జవాబుదారీతనంగా ఈ ప్రభుత్వం చేసింది అధ్యక్షా.

(నిజాలు మాట్లాడండి సార్ అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)

2008లో 10 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తే అందులో రెండు వేల కోట్ల రూపాయలు తప్పులతడకలు ఉన్నాయని కాగ్ అక్షింతలు వేసింది. ఈరోజు రూ.19,452 కోట్లు రుణమాఫీ వడ్డీతో కలిపి రూ.24,500కోట్లు ఒక సిస్టొమ్యాటిక్‌గా బ్యాంకు డేటా అప్‌డేట్ చేసినటువంటి దానిని ఎన్ఐసికి పంపించి వేలు ఎత్తి చూపేటటువంటి అవకాశం కూడా లేకుండా, తప్పు అనేటటువంటిది ఎక్కడా జరగకుండా ఒక సిస్టమ్యాటిక్‌గా చేసినటువంటి ఘనత ఈ ప్రభుత్వానిది అధ్యక్షా,

('రైతు ఆత్మగౌరవం, తాకట్టు–ఇక్కట్లు' అని ఒక పత్రికను మంత్రిగారిని చూడవలసిందిగా శ్రీమతి ఉప్పులేటి కల్పన కోరసాగారు)

చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వానిది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకలను వ్యక్తం చేశారు)

MR.SPEAKER:Yes.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అదేవిధంగా ఈసంవత్సరం లోన్స్‌కి సంబంధించి గౌరవసభ్యులు విశ్వేశ్వర్‌రెడ్డిగారు అడిగారు. ఖరీఫ్ వచ్చేటప్పటికీ 2015–16సంవత్సరానికి రూ.29,200కోట్లు టార్గెట్. ఎచీవ్‌మెంట్ వచ్చేటప్పటికీ రూ.31,979కోట్లు అదేవిధంగా రబీ వచ్చేటప్పటికీ రూ.19,045కోట్లు దానికి రూ.13,034కోట్లు ఇప్పటికే అయ్యింది. ఇంకా కొంత

సమయం ఉంది. ఆ విధంగా ఈ సంవత్సరం ఎక్సీడ్ అయ్యింది. టార్గెట్ ఖరీఫ్‌లో ఎక్సీడ్ అయ్యాము. అదేవిధంగా రబీలో ఇంకా కొంత ప్రోగ్రామ్ ఉంది ఈవిధంగా ఖరీఫ్ అండ్ రబీలో చెయ్యడం జరిగింది. గౌరవసభ్యులు చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డిగారు చర్చ సందర్భంగా ఒక రైతు ఫ్యామిలీని ప్రస్తావనకు తీసుకువచ్చారు. దానిపై కూడా మేము తప్పకుండా ఆ డిటేల్స్ తెప్పించుకుని యాక్షన్ తీసుకుంటాము.

(అది ఒక ఉదాహరణ మాత్రమే అని శ్రీ చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి అన్నారు.)

(ఒక కుటుంబం కాదు అనేక కుటుంబాలు ఉన్నాయి అని శ్రీమతి ఉప్పులేటి కల్పన అన్నారు)

ఉప్పులేటి కల్పన గారు, మాట్లాడినటువంటి ముగ్గురు గౌరవసభ్యులు బంగారు రుణాలపై ప్రభుత్వానికి ఏమైనా నోటీసులు వచ్చాయా అని అడిగారు. ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది. ప్రభుత్వ విధానాలు, మార్గదర్శకాలు ప్రకారం ఏదైతే బంగారు రుణాలు పంట ప్రయోజనాల కోసం తీసుకున్నారో వారందరికీ వర్తిస్తుంది. పంటరుణాలు కాకుండా ఇతర రుణాలు తీసుకున్న వారికి మాత్రమే వర్తించదు. ఇది చాలా స్పష్టంగా ఉన్నాం. (బెల్) మీ నోటీసులో పంట రుణాల కోసం తీసుకుని ఇంకా ఏమైనా ఉంటే మేము నిన్న 'రైతు కోసం చంద్రన్న కార్యక్రమంలో' కూడా మా నోటీసుకి వచ్చినటువంటి, అవి కూడా పరిష్కారం చేశాము.

**10.10am (8)**

4th grievanceవి ఎన్ని క్లియర్ చేశారన్నది ఒకటి అడిగారు. దాంట్లో 5లక్షల 11వేలు వచ్చాయి. 5లక్షల 11వేలల్లో క్లియర్ చేసినవి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 4,70,934ఖాతాలు. 842కోట్ల 63లక్షల 98వేల రూపాయలను ఫైనల్ చేశాం. ఇది రైతు కోసం చంద్రన్న కార్యక్రమం. 13జిల్లాలు తిరిగాం. నేను గానీ, కుటుంబరావు గారు గానీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి శ్రీ బి.గురునాథ్ రెడ్డిగారు గానీ, ఆ జిల్లా వెళ్లినప్పుడు అందరికీ సమాచారం ఇచ్చి వెళ్లాం.

మిస్టర్ స్పీకర్ః ఓ.కే.

వేలాది మంది రైతులు వచ్చారు. అక్కడ వచ్చిన grievances కూడా తీసుకున్నాం. ఆ grievancesలో వచ్చినటువంటివి క్లియర్ కూడా చేయడం జరిగింది. ఆ విధంగా ఎక్కడా కూడా వేలు ఎత్తి చూపడానికి అవకాశం లేకుండా ఏ దేశంలో ఏరాష్ట్రంలో జరగనటువంటి విధంగా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో చంద్రబాబు గారి ప్రభుత్వంలో, ప్రభుత్వ విధానాలు మార్గదర్శకత్వాల ప్రకారం రుణ ఉపశమన పథకాన్ని అమలు చేయడం జరిగింది.

(ఆ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు మైకు ఇవ్వమని కోరారు)
మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్ రెడ్డి గారూ.. ఎస్...

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, ఈ సంవత్సరం రూ.4300కోట్లు బడ్జెట్‌లో పెట్టారని చెప్పారు. గత సంవత్సరం, ఈ సంవత్సరం కలిపి 7,433కోట్ల రూపాయలు ఇప్పటివరకు జమ వేశాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నటువంటి దృష్ట్యా అవి కూడా రెండవ విడత గానీ, ఇప్పుడు వేయవలసిన వాటికి ప్రభుత్వం సమాయత్తం అవుతుంది. ఆ డిటేయిల్స్‌కు కూడా క్లారిటీ ఇవ్వవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో రైతులందరూ ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా వీలయినంత త్వరగా బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టింది కానీ, అవి కూడా చాలకపోతే అదనంగా తీసుకోవాలి గానీ, ఖాతాలో వేసిన దానికి ఆలోచన చేస్తుంది. సెకండ్ ఇన్‌స్టాల్‌మెంట్ రూ.3,265కోట్లు ఉంది. అదేవిధంగా వడ్డీ వచ్చేసరికి రూ.326కోట్లు ఉంది. అప్కామ్‌కి వచ్చేసరికి 59కోట్ల రూపాయలు ఉంది. హార్టికల్చర్‌కి సంబంధించి reduction amount రూ.580కోట్లు ఉంది. అదేవిధంగా grievance after phase -3 కి రూ.120కోట్లు ఉంది. RSS గానీ, JLG గానీ, KCC గానీ వీళ్లందరిని కలుపుకొని మొత్తంగా చూస్తే 4,563కోట్లరూపాయలు రైతుల ఖాతాలో జమ వేయవలసి ఉంది. ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వం ఆలోచన చేసి Anytime రైతుల ఖాతాలో జమ వేయడానికి సిద్ధమవుతున్నాం.

మిస్టర్ స్పీకర్ : ఓకే. జగన్మోహన్ రెడ్డిగారూ.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ఈ ప్రశ్న మీద మంత్రిగారు చెబుతున్న సమాధానాలు వింటే నిజంగా ఇంత దారుణమైన అబద్ధాలు చెప్పే ప్రభుత్వం బహుశా దేశంలో ఎక్కడా ఉండదు. ఎన్నికల వేళ రైతులతో ఓట్లు వేయించుకోవడం కోసం ఆరోజు మీరు, ఏమి చెప్పారండీ? బ్యాంకులో పెట్టిన "బంగారం ఇంటికి రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలని అన్నారు". రైతుల రుణాలన్నీ కూడా పూర్తిగా బేషరతుగా మాఫీ చేస్తామని అన్నారు. ఎన్నికలప్పుడు ఏ టివీ చూసిన ఇవే అడ్వర్టైజ్‌మెంట్‌లు, ఏ గోడలు మీద రాతలు చూసినా ఇవే. చివరికి గ్రామాల్లో ఫ్లెక్సీలు పెట్టి, ప్రజలకు కనబడదేమో అని ఫ్లెక్సీలకు లైట్‌లు కూడా పెట్టేవాళ్లు. చంద్రబాబు నాయుడు గారు ఏ పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడినా ఇవే మాటలు. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యే నాటికి ..87వేల...

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్‌రెడ్డిగారు ప్లీజ్ ..

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రశ్న మీద we are staging a walk out. దయచేసి మాట్లాడటానికి కొంచెం సమయం ఇవ్వండి.చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యే నాటికి రాష్ట్రంలో రైతు రుణాలు 87,612కోట్ల రూపాయలు ఉన్నాయి.

నేను ఇదే అంశం ప్రతీ మీటింగ్‌లోనూ చెప్పాను. ఈ రుణాలన్ని ఆయన పూర్తిగా మాఫీ చేస్తామని అంటూ ఉన్నాడు అని చెప్పా. ఆరోజు మీరంతా కూడా ఎన్నికల్లో ఇదే మాదిరిగా నమ్మించారు. 87,612కోట్ల రూపాయలు రుణాలు కట్టద్దూ అంటే, రైతులు రుణాలు కట్టడం ఆపివేశారు. రైతులు రుణాలు కట్టడం ఆపేసినందువలన, ఆ రైతులకు అంతవరకూ లక్ష వరకు ఉన్న రుణాలకు వడ్డీ లేకుండా వుండేది. అటువంటిది లక్ష లోపు, లక్ష నుంచి మూడు లక్షల దాకా ఉన్న పరిస్థితిలో ఉన్న వాళ్లకు పావలా వడ్డీనే కట్టవలసిన పరిస్థితి వచ్చేది. కానీ, చంద్రబాబునాయుడు గారు కట్టద్దూ అని చెప్పిన దానికి రైతులకు ఇవాళ అపరాధ వడ్డీ కింద 14శాతం నుంచి 18 శాతం ఇవాళ బ్యాంకులు రైతుల దగ్గర నుంచి వడ్డీలు వసూలు చేస్తూ ఉన్నారు. 87,612కోట్ల రూపాయలు మీద ఈ రెండు సంవత్సరాలల్లో రైతులకు వడ్డీ మాత్రమే పడింది 24వేల కోట్ల రూపాయలు రైతులు వడ్డీలే కట్టారు. చంద్రబాబు నాయుడు గారు ఈ రెండు సంవత్సరాలు కలిపి ఇచ్చింది, ముష్టి వేసినట్లు 7300కోట్ల రూపాయలో, 7400కోట్ల రూపాయలో అని మంత్రిగారు చెబుతూ ఉన్నారు. (చప్పట్లు).

నిజంగా వడ్డీలల్లో మూడవ వంతు కూడా సరిపోని పరిస్థితి. ఇటు చివరకు ఏ స్థాయిలో ఉందంటే, "బాబు బావకే మాఫీ కాలేదు" (న్యూస్ పేపర్ ప్రతిని సభకు చూపిస్తూ) (బెల్) చంద్రబాబు నాయుడు గారి సొంత బావ. మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసి మోసపోయారు.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డిగారూ ప్లీజ్...

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, రుణమాఫీ ఒక మాయ. (మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్ష నాయకుడు, జగన్మోహన్‌రెడ్డి ఆ సందర్భంలో మేము వాక్ అవుట్ చేస్తామని అన్నారు)

MR.SPEAKER : You can stage a walk out. That is left to you. దీని మీద సుదీర్ఘంగా వెళ్లడానికి లేదు. కావాలంటే మీరు ప్రాపర్ ఫాంలో రండీ. If you want to stage a walk out, it is left to you. But confine yourself to register protest. You cannot go on giving a lecture. Please conclude.

(INTERRUPTIONS FROM MEMBERS, YSRCP)

Please be seated. Yes Jagan Mohan Reddy Garu, please conclude.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, అదే అనంతపురం జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న అన్నదాతలు. (బెల్)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.. సుదీర్ఘంగా ఉపన్యాసం చెప్పడానికి ఇది సమయం కాదండీ. There is a limit for question hour. ఇది క్వశ్చన్ అవర్. ఒక్క క్వశ్చన్‌కి 40మినిట్స్ కావచ్చింది. I cannot allow like this. మిగతా ఐదు క్వశ్చన్స్ ఉన్నాయి. Please conclude.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ నుంచి కొంత మంది సభ్యులు "తప్పు ఏముంది చెప్పండీ అని అన్నారు". )

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, బ్యాంకులు ఆక్షన్. బంగారం వేలం వేస్తున్న ఆక్షన్‌లు రోజు పేపర్‌లో ప్రకటనలు వస్తున్నాయి. (వార్తపత్రిక పేపర్ ప్రతిని సభకు చూపిస్తూ) ప్రభుత్వం ఇచ్చిన సమాధానం ఏమిటంటే, ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ప్రభుత్వానికి తెలుసా! బంగారం ఆక్షన్ వేస్తున్నారంటే, ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా చెప్తుతుందంటే .. (మైకు కట్ చేయబడింది).

MR.SPEAKER: No, please stop it. There is a limit for Question Hour and you are not allowed beyond a point.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ నుంచి కొంత మంది సభ్యులు " మా దృష్టికి రాలేదు అని అన్నారు".)

ఏమి చెప్పాలో చెప్పండీ. You cannot go on giving a lecture in the Question Hour. Please conclude... Yes, we will take up the next question.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ నుంచి శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి సార్ సార్ అని అన్నారు)

Question Number 2137 is postponed at the request of the Member.

(గౌరవ ప్రతిపక్ష నాయకుడు (మైకు లేకుండా) protest చేయడానికి మాకు సమయం ఇవ్వండీ అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ : మీరు కన్‌క్లూడ్ చెయ్యాలండీ. You cannot go on continuing the lecture. దయచేసి కూర్చొండి. మీ డెసిషన్ ఏంటో చెప్పండి.

(గౌరవ ప్రతిపక్ష నాయకుడు (మైకు లేకుండా) protest చేయడానికి మాకు సమయం ఇవ్వండీ అని అన్నారు)

Protest రూపంలో ఎంత సేపు మాట్లాడుతారు? There is a limit. మీరు తెలియని వాళ్లు కాదు. Protest చేయవచ్చు, చేసే సందర్భం, చేసే సమయం ఉంది. Please confine to the subject. No. please. You have to understand the limitation of a Question.

Protest గురించి చెప్పండీ.అంతేకానీ, you cannot continue your lecture. మీరు కన్‌క్లూడ్ చేస్తే వన్ మినిట్. మీరు అర్థం చేసుకోవాలండీ.

శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, బంగారంపై రుణాలు తీసుకున్న లబ్ధిదారులకు బ్యాంకులు నోటీసులు జారీ చేసి ... (మైకు కట్ చేయబడింది.)

MR.SPEAKER: No.. మీరు Protest చెప్పాలంటే protest చెప్పండీ అంతే. No. Jagan Mohan Reddy Garu, you cannot continue your lecture. Option is yours. Please stop it and tell your protest. సబ్జెక్టు మీద పోవడానికి వీలు లేదు. No. You cannot continue the subject. దీని మీద ఎంతసేపు మాట్లాడుతారు? You have taken 40minutes time. Either you register your protest or participate in the proceedings. Kindly remember. మీరు protest చెప్పండీ. ఇప్పటికే చాలా ఎక్కువ మాట్లాడారు. No subject please. You are not a signatory to the question, but you were given a wide chance and do not misuse it. You only register your protest. No subject and no speeches please.

ఉ. 10.20 (09)

యు ఓన్లీ ప్రొటెస్ట్... నో స్పీచ్ ఆన్ సబ్జెక్ట్ ప్లీజ్..... కైండ్లీ అండర్‌స్టాండ్...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, మేం ఏ ప్రశ్న వేశామో మంత్రి గారు ఆ ప్రశ్నకి చ్చిన సమాధానం సరిగా లేనందువలన మేం ఏదైతే ప్రొటెస్ట్ చెయ్యదలచుకున్నామో, వాకౌట్ చేయదలచుకున్నామో దానికి సంబంధించిన ప్రశ్న నేను చదువుతున్నాను. మేం వాకౌట్ చేసే ముందు ఆ ప్రశ్న చదవాలి కదా? మీకు అర్థం కావడానికి ఆ ప్రశ్న చదవాలి కదా? బంగారంపై రుణాలు తీసుకున్న లబ్దిదారులకు.....(మైకు ఆగిపోయింది.)(వైసీపీ సభ్యులు తమ స్థానాల వద్ద నుంచి లేచి నుంచున్నారు.)

మిస్టర్ స్పీకర్: నాకు బాగా అర్థమయ్యింది. సే యువర్ ప్రొటెస్ట్. ఇఫ్‌యు డోన్ట్ సే యువర్ ప్రొటెస్ట్ ఉయ్ విల్ గోటు నెక్స్ట్ క్వశ్చన్.... మీరు ప్రొటెస్ట్ చెబుతారా చెప్పండి. లేదా అందరూ కూర్చోండి... (వైసీపీ సభ్యులచే అభ్యంతరాలు) నో.. యు ఆర్ నాట్ అలౌడ్..... ప్లీజ్ టెల్ యువర్ ప్రొటెస్ట్.... నో స్పీచ్ ఆన్ ది సబ్జెక్ట్... నో డిస్కషన్ ప్లీజ్.... ప్లీజ్ అండర్ స్టాండ్ ది ప్రొసీడింగ్స్ ఆఫ్ ది హౌస్.... పద్ధతులు తెలుసుకోవాలి మీరు. ఇన్ ది నేమ్ ఆఫ్ ప్రొటెస్ట్ యు కెనాట్ హైజాక్ ది హౌస్... నో ప్లీజ్... టెల్ యువర్ ప్రొటెస్ట్ అండ్ వాకౌట్.... Otherwise, sit and follow the Business of the House. (తమ నాయకునికి మైకు ఇవ్వా లంటూ వైసీపీ సభ్యులచే అంతరాయం ) మీ సలహాలు అవసరం లేదండి. దయచేసి కూర్చోండి మీరు. ఆస్క్ యువర్ లీడర్ టు సే ప్రొటెస్ట్.... మీరు ప్రొటెస్ట్ చేస్తామంటే నేను సరే అన్నాను.

దాని మీద సుదీర్ఘంగా మాట్లాడతామంటే కుదరదు. ఇటీజ్ ఎగైనెస్ట్ ది రూల్స్ ఆఫ్ ది హౌస్. దయచేసి కూర్చోండి. యువర్ లీడర్ ఈజ్ అలౌడ్ టు సే ప్రొటెస్ట్.. నో స్పీచెస్..... నో సబ్జెక్ట్....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ప్రొటెస్ట్ చేస్తున్నది ఎందుకన్నది నేను చెప్పేది ఒక నిమిషం వినండి. అసెంబ్లీలో మా సభ్యులడిగిన ప్రశ్నకు మంత్రి గారు బాధ్యతారహితంగా ఇచ్చిన రిప్లైకి మేం ప్రొటెస్ట్ చేయదలచుకున్నప్పుడు ఆ ప్రశ్న అయినా తెలియాలి కదా?

మిస్టర్ స్పీకర్ః అందరికీ తెలుసు. తెలియనివారెవరూ లేరు. సబ్జెక్ట్ అందరికీ తెలుసు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః బంగారం పై రుణాలు తీసుకున్న లబ్దిదారులకు బ్యాంకులు నోటీసులు జారీ చేశాయన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి...... (మైకు ఆగిపో యింది. ఆ దశలో వైసీపీ సభ్యులు ప్రొటెస్ట్ ఎందుకు చేస్తున్నామో చెప్పడానికి తమ నాయకునికి అవకాశమివ్వాలని డిమాండ్ చేయసాగారు)

నో ప్లీజ్.... Either you register your protest or sit and follow the Business of the House. ఓన్లీ టు థింగ్స్.... ప్లీజ్ దయచేసి కూర్చోండి.... (వైసీపీ సభ్యు లచే అంతరాయం )

మీకు రూల్స్ తెలుసు. పద్ధతులు తెలుసు. వయొలేట్ చేయాలనుకుంటే నేను చెప్ప లేను కాని ఫాలో ది రూల్స్ ఆఫ్ ది హౌస్..... రిస్ట్రిక్షన్స్ ఆఫ్ ది హౌస్ దయచేసి ఫాలోకండి.. మీకు తెలియంది కాదు. (వైసీపీ సభ్యులచే అంతరాయం )

మీరు ప్రొటెస్ట్ తెలిపి వెళ్లినా సరే లేదా కూర్చున్నా సరే. I request you to sit and follow the Business of the House. (ప్రొటెస్ట్ తెలపడానికి తమ నాయకునికి మైకు ఇవ్వా లని శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి తదితర వైసీపీ సభ్యులు డిమాండ్ చేయసాగారు.)

ఓన్లీ ప్రొటెస్ట్ ప్లీజ్.... నో స్పీచెస్ ఆన్‌ది సబ్జెక్ట్....

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఎన్నికలకు ముందు రైతులకు అబద్దాలు చెప్పి ఆ తరువాత మోసం చేసి వాళ్ల ఆత్మహత్యలకు కారణమైనందుకు నిరసన తెలుపుతూ ఈ ప్రశ్నకు మేం వాకౌట్ చేస్తున్నాం (సభలో ఉన్న వైసీపీ సభ్యులందరూ షేమ్ షేమ్ అంటూ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.)

శ్రీ ప్రత్తిపాటి పుల్లా రావుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్ రెడ్డి గారు ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయలేదని, మోసం చేశామని మాట్లాడుతూ సభను

పక్కదారి పట్టిస్తున్నారు. మోసాలు చేసే ఘన చరిత్ర వారికి, వారి తండ్రి గారికే ఉంది. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతుల భూములను ఎస్ఈజెడ్‌ల పేరిట కాని, పోర్టుల పేరిట కాని ఐదు లక్షల ఎకరాలకు పైబడి దోపిడీ చేసిన వారు ఈ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. నిజాయితీగా, ట్రాన్స్‌పరెంట్‌గా రూ.24,500 కోట్ల రుణ మాఫీ చేసిన ఘన చరిత్ర గలిగిన ప్రభుత్వం ఈ దేశంలోనే తెలుగుదేశానిది మరియు చంద్రబాబు నాయుడు గారిది. అలాంటి విషయాలను మరచి జగన్మోహన్ రెడ్డి గారు సభను పక్కదారి పట్టిస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ విష యానికొస్తే టోటల్ రూ.89 వేల కోట్లు ఇన్‌క్లూడ్ ఆల్ టైప్స్ ఆఫ్ లోన్స్ అందులో అగ్రికల్చర్, యానిమల్ హజ్బెండరీ, ఎక్విప్‌మెంట్ లోన్స్ అండ్ ఫిషరీస్ లోన్స్ కూడా ఉన్నాయి. ప్యూర్‌గా క్రాప్ లోన్స్ అయితే రూ.48 వేల కోట్లున్నాయి. రైతుల ఆత్మహత్యల గురించి ప్రతిపక్షనాయ కులు మాట్లాడారు. గతంలో ఈ దేశంలో ఎవరైనా రైతు ఆత్మహత్య చేసుకుంటే రూ.లక్షా 50 వేలు కాంపెన్సేషన్ మాత్రమే ఉండేది. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.ఐదు లక్షల పరిహారం ఇవ్వడం జరిగింది. అందులో రూ. లక్షా 50 వేలు ఎవరికైతే బాకీ ఉన్నారో వాళ్లకిస్తున్నారు. మిగతా రూ.మూడున్నర లక్షలు వాళ్ల ఫ్యామిలీ వెల్ఫేర్ కింద ఇస్తున్నారు. ఈ విధంగా ఈ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంది. రైతు అభ్యున్నతే ఈ ప్రభుత్వ ధ్యేయం.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెంబర్ 2137 ఈజ్ పోస్ట్‌పోన్డ్ అట్‌ది రిక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్. From now on, single supplementaries. క్వశ్చన్ నెంబర్ 2310 మినిస్టర్ ఫార్ ఫారెస్ట్స్.....

ప్రశ్న నెం.2310

సర్వశ్రీ/ శ్రీమతి
అమర్‌నాథ్ రెడ్డి,
విశ్వసరాయి కళావతి,
రాజన్నదొర పీడిక,
కళామాత వెంకట రమణ మూర్తి,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన పర్యావరణ, అటవీ, శాస్త్ర & సాంకేతిక విజ్ఞాన మరియు సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) 2014-15, 2015-16 సంవత్సరాలలో ఏనుగుల దాడి కారణంగా పంటలు నష్టానికి గురి అయ్యాయా ; ఆ వివరాలేమిటి ;

బి) పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఏదేని నష్టపరిహారాన్ని చెల్లించిందా ;

సి) అయితే, జిల్లా వారీగా ఆ వివరాలేమిటి ?

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి (అడవులు, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన మరియు సహకార శాఖ

సమాధానం

ఎ) 2014-15, 2015-16 సంవత్సరాలలో ఏనుగుల దాడి వల్ల పంట నష్టం వాటిల్లింది. వివరాలను అనుబంధం - I రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

బి) అవునండీ.

సి) 2014-15, 2015-16 సంవత్సరాలలో ఏనుగుల దాడి వల్ల పంటలు నష్టపోయిన రైతులకు చెల్లించిన నష్టపరిహార మొత్తానికి సంబంధించిన జిల్లా వారీ వివరాలను అనుబంధం - II రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఎ) ప్రశ్నకు సంబంధించిన సమాధానానికి అనుబంధం - I

| వరుస సంఖ్య | జిల్లా | **2014-15** విస్తీర్ణం (ఎకరాలు) | **2015-16** విస్తీర్ణం (ఎకరాలు) |
|---|---|---|---|
| 1 | చిత్తూరు | 585.74 | 402.39 |
| 2 | కడప | 0.852 | 0 |
| 3 | శ్రీకాకుళం | 23.61 | 55.72 |
| | మొత్తం | **610.202** | **458.11** |

**బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి,**
**పర్యావరణ, అడవులు, శాస్త్ర & సాంకేతిక విజ్ఞాన**
**మరియు సహకార శాఖ మంత్రి**

(సి) ప్రశ్నకు సంబంధించిన సమాధానానికి అనుబంధం –II

| వరుస సంఖ్య | జిల్లా | సంవత్సరం | రైతుల సంఖ్య | దెబ్బతిన్న పంట విస్తీర్ణం (ఎకరాలు) | చెల్లించిన నష్టపరిహారం రూ. లక్షలలో |
|---|---|---|---|---|---|
| 1 | చిత్తూరు | 2014-15 | 904 | 585.74 | 89.123 |
| | | 2015-16 | 698 | 402.39 | 47.63 |
| | | మొత్తం | **1602** | **988.13** | **136.753** |
| 2 | కడప | 2014-15 | 1 | 0.852 | 0.0825 |
| | | 2015-16 | 0 | 0 | 0 |
| | | మొత్తం | **1** | **0.852** | **0.0825** |
| 3 | శ్రీకాకుళం | 2014-15 | 261 | 23.61 | 14.036 |
| | | 2015-16 | 207 | 55.72 | 10.747 |
| | | మొత్తం | **468** | **79.33** | **24.783** |
| | పెరశి మొత్తం | | **2071** | **1068.312** | **161.618** |

**బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి,**
**పర్యావరణ, అడవులు, శాస్త్ర & సాంకేతిక విజ్ఞాన**
**మరియు సహకార శాఖ మంత్రి**

శ్రీ ఎ.అమర్‌నాథ్ రెడ్డి(పలమనేరు): అధ్యక్షా, నష్ట పరిహారం సక్రమంగా అందడం లేదు. ఏనుగుల దాడుల వలన రైతులు తమ పంటలను పూర్తిగా నష్టపోతున్న పరిస్థితులున్నా యి. దాని వలన రైతు కుటుంబాలు వీధిన పడే పరిస్థితులున్నాయి. నష్టం రూ. 30 వేల వర

కుంటే ఇచ్చే నష్ట పరిహారం మాత్రం రూ. ఐదు వేలకంటే ఎక్కువ ఇవ్వడం లేదు. అదే మామిడి చెట్లకు, కొబ్బరి చెట్లకు పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ రూ.500 నుంచి రూ.700 వరకు నష్టపరి హారం ఇచ్చే పరిస్థితి ఉంది. ఆ నష్ట పరిహారం కూడా సకాలంలో సక్రమంగా రావడం లేదు. సంవత్సరాల తరబడినా వచ్చే పరిస్థితి కనపడడం లేదు. ఉదాహరణకు నా నియోజకవర్గంలోని బి.కోట మండలంలో మద్దిమాకులపల్లి, వీరగురమ్మకోపు అనే గ్రామాలలోని బి.వెంకటరమణ, రంగనాథాచారి, సంపంగి రెడ్డి, బి.రఘుపతి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి అనే ఆరు మంది రైతులు పంట నష్టపోయారని 2015లోనే ఆ గ్రామాలకొచ్చి పంచనామా చేసిన పరిస్థితి ఉన్నప్పటికీ ఈ రోజు వరకూ వాళ్లకు పరిహారమివ్వలేదు. కాబట్టి వాళ్లకు ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాలని మంత్రి గారిని అడుగుతున్నాను.

అంతేకాకుండా గతంలో కాంపెన్సేషన్ ఇచ్చే అథారిటీ కన్జర్వేటర్‌కు ఉండేది. మా జిల్లాకు సంబంధించినంత వరకు ఇప్పుడు జిల్లా కలెక్టర్‌కు ఇచ్చినట్లుంది. దాని వల్ల దాదాపు ఆరు నెలలు, సంవత్సర కాలం పడుతున్నది. నేను మంత్రి గారిని కోరేదేమంటే ఆ అథారిటీని డిఎ ఫ్ఓకిచ్చినట్లయితే కొంతవరకు సత్వరంగా నిర్ణయం తీసుకునే అవకాశముంటుంది. అదే విధంగా నష్ట పరిహారం రేట్ల విషయానికొస్తే 2014 రేట్లే అమల్లో ఉన్నాయి. షుగర్‌కేన్‌కు, ప్యాడీకి, రాగికి రూ. ఆరు వేలే ఉన్నాయి. మ్యాంగో, కోకోనట్‌కు రూ.1500లు ఒక చెట్టుకిస్తు న్నారు. మాదగ్గర అరటి, బొప్పాయి చెట్లు ఎక్కువగా ఉన్నాయి. అవి చాలా కాస్ట్లీ తో కూడుకు న్నవి మరియు సంవత్సరం పాటు ఉండే పంటలు. వాటిని పూరిగా నష్టపోతే దానికి సంబంధించిన పరిహారం పూర్తిగా లేనందువలన రైతులు నష్టపోతున్నారు. ఇక కూరగాయల విషయానికొస్తే బంగాళదుంప, టమాట, బీన్స్, క్యారట్, క్యాబేజీ మొదలైన వాటిని పండించి బెంగళూరు, చెన్నై మొదలైన ప్రాంతాలకు పంపిస్తారు. వాటికి సంబంధించిన నష్టపరిహారం విషయంలో రేట్ల మీద క్లారిటీ లేదు. కాబట్టి వాటికి సంబంధించి ఏ నిర్ణయం తీసుకుంటారో చెప్పాలని నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**ఉ.10.30 (10)**

వాటికి కూడా రేటు స్పష్టత లేదు. ముఖ్యంగా ఏనుగులు పంటపొలాలపైకి రాకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలి. అదే విధంగా మాకు ఉండే పరిస్థితిని ఒకసారి చెప్పాలి. ఇది చాలా ముఖ్యమైనది.

మిస్టర్ స్పీకర్: మీకు సమస్యలు ఉంటే, you come in a different form.

శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డి: (మైక్ లేకుండా) మేం జరుగుతున్నది చెబుతున్నా మీకు వినడానికి ఓపిక లేకపోతే ఎలా సార్? మీకు ఓపిక లేకపోతే మేమేమి చేయాలి?

MR.SPEAKER: Don't say that. Confine yourself to the supplementaries, not stories.

శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డిః (మైక్ లేకుండా) మీకు ఓపికలేకపోతే ఏమి చేయాలి? ఎపుడో ఒకసారి అడుగుతాను.

MR.SPEAKER: I announced single supplementaries.

(Interruptions from Sri A.Amarnath Reddy)

Amaranath Reddy garu,

శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డిః (మైక్ లేకుండా) మేం కథలు చెప్పడానికి వస్తున్నామా? ఏమి మాట్లాడుతున్నారు సార్? మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః సింగిల్ సప్లిమెంటరీలు అని చెప్పాను. అంత సమయం లేదు. ఓకె.

శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డిః (మైక్ లేకుండా) నేను సీరియస్‌గా చెప్పే ప్రయత్నం చేస్తుంటే........

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి(శ్రీకాళహస్తి)ః అధ్యక్షా, అక్కడ సమస్య తీవ్రత ఉంది. డిఎఫ్‌వోకు అధికారాలు ఇవ్వలేదనేది వాస్తవం. ఈరోజు సాయంత్రం లోపు రైతులకు చెల్లించాల్సిన పరిహారం క్లియర్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ రోజు సాయంత్రంలోపు రూ.24 లక్షలు క్లియర్ అవుతాయి. క్లియర్ కాకపోతే ఆ విషయాన్ని నా దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరించి తెలియజేస్తాను. అదేవిధంగా ఏనుగుల దాడి మరలా ఫ్రీక్వెంట్‌గా లేకుండా కందకాలు తవ్వుతున్నాం.

MR.SPEAKER; Minister garu, you answer the question please.

బొజ్జల గోపాలకృష్ణారెడ్డిః అధ్యక్షా, ఏనుగులు రాకుండా నిరోధించడానికే కందకాలు తవ్విస్తున్నాం. అది చాలా విధాలుగా ఉపయోగపడుతుంది. ఎర్ర చందనం చెట్లు నరకకుండా చేశాం, తద్వారా అడవులు పరిరక్షించబడుతున్నాయి. వాననీరు ఇంకడంతోబాటు చాలా రకాలుగా కందకాలు ఉపయోగపడుతున్నాయి. అడవులలోకి సులభంగా వెళ్లడానికి వీలులేకుండా పోతుంది. అదే విధంగా వరి, చెరకు పంటలు నష్టపోతే ఎకరాకు రూ.6వేలు, మామిడి చెట్టుకు రూ.1500 మాత్రమే ఇస్తున్నారు కాబట్టి ఆ పరిహారం సరిపోదని చెప్పారు. ఆ మొత్తం పెంచడానికి ఆలోచిస్తాం. తప్పకుండా గౌరవసభ్యుల సూచనలు, సలహాలు స్వీకరిస్తామని తెలియజేస్తున్నాను.

(శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. మీరు చాలా సీనియర్ సభ్యులు. మీరు అర్థం చేసుకోండి. పది ప్రశ్నలు ఉన్నాయి.

శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డి: (మైక్ లేకుండా) మీరు నాపైన అంత కోపం ఎందుకు తెచ్చుకుంటున్నారు సర్?

మిస్టర్ స్పీకర్: మీమీద నాకు ఎందుకు కోపం? You are alleging the Chair. I don't want to argue with you (A.Amarnath Reddy). As the time is running out. The remaining questions are deemed to have been answered.

LAQ No. 2084(Starred)

Given Notice by
Sri Ganni Veeranjaneyulu, MLA;

**Will the Minister for Transport, Roads and Buildings be pleased to state:**

a) whether it is a fact that there is long pending demand from public to construct High Level Bridges over Eluru canal at Ungutur, Narayana puram, Gundugolanu in Ungutur Mandal and Pulla in Bhimadolu Mandal in Ungutur Assembly Constituency, West Godavari District; and

b) if so, the action taken by the Government to construct High Level Bridges over Eluru Canal in Ungutur Assembly Constituency, West Godavari District ?

TRANSPORT, ROADS & BUILDINGS (R-III) DEPARTMENT

**ANSWER:**

a) Yes Sir,

b) Administrative sanction was accorded for Rs.550.00 lakhs per each bridge under Normal State Plan vide G.O.Rt.No.289, TR&B Department, Dated:17.03.2012 for Gundugolanu and Narayanapuram bridges and G.O.Rt.No.488, TR&B Department, Dated: 01.05.2012 for Unguturu bridge.

**LAQ No.2212 (Starred Question)** **Notice given by**

Sri Alla Rama Krishna Reddy, MLA
Sri Kodali Sri Venkateswara Rao, MLA
Smt Uppuleti Kalpana, MLA
Dr.Gopireddy Srinivasa Reddy, MLA

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

**QUESTION**

a) the extent of land acquired by the Government as part of land pooling till March,2016 for the construction of new Capital City ; the number of ryoths who have surrendered their lands voluntarily ;

b) whether it is a fact that Ryoths in several villages have not agreed to the land pooling;

c) whether any cases have been registered against the Ryoths, who have not agreed to surrender their lands ; the ground on which the cases have been registered; and

d) the approach - of the Government on the villages in which Ryoths have not agreed to surrender their lands?

**MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT DEPARTMENT**

The Minister for **ANSWER** Municipal Administration & Urban Dev. (Sri P. Narayana)

a) The extent of land acquired by the Government as part of land pooling till now is 34142.74 Acres and the number of farmers who have surrendered their lands voluntarily are 28,264.

b) 94% of Ryoths have agreed for Land Pooling so far.

c) No, Sir.

d) Government will continue to convince the farmers to opt for land pooling. As a last and final resort "The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act,2013" will be invoked as per Master Plan requirement.

SESSION : 07

**L.A.Q.No.2062 (Starred)**

**Notice given by:**
**Sri Alapati Rajendra Prasad, MLA.,**
**Sri Kagitha Venkata Rao,MLA.,**
**Dr.Nimmala Rama Naidu,MLA.,**
**Sri Ramanamurthy Baggu,MLA.,**

**WILL THE MINISTER FOR AGRICULTURE BE PLEASED TO STATE :**

**QUESTION**

a) whether the Government has noticed that the chemical and pesticides residues are causing hazardous to not only human life but also soil health in agriculture in the State ?

b) whether the Government has also noticed that the utilization of chemical fertilizers and pesticides has increased in the state ? and

c) If so, the steps taken by the Government to encourage the organic farming methods in Agriculture and improve the soil health in the State?

The Minister for Agriculture & cooperation, (Sri Prathipati Pulla Rao)

**AGRICULTURE & COOPERATION (AGRI.III) DEPARTMENT**

**ANSWER**

a) Yes, Sir.

b) Government has noticed that, utilization of chemical fertilizers has increased whereas use of pesticides has decreased.

c) Details are placed on the table of the House.

## Answer to clause (c) of LAQ.No.2062 (Starred)

**Statement regarding Steps taken by the Government to encourage the organic farming methods in Agriculture and improve the soil health in the State:**

1) Implementing a new Project "Creation of viable and sustainable farm livelihoods by promoting Organic Farming and Natural farming" with an aim to bring 1,25,000 ha under Certified Organic farming in 130 clusters, 5 lakh ha under Natural farming in 566 clusters with Zero consumption of pesticides and reduced use fertilizers benefitting nearly 10 lakh farmers of A.P. in a period of 3-4 years. Financial allocations approved for 2015-16 is Rs.34.04 Crores under RKVY. During 1st phase, it is targeted to cover Organic farming in an area of 50700 ha in 725 villages in 131 clusters in 116 mandals @ 10 clusters in each district.

2) Department promoted Vermi composting by providing subsidy of Rs.7.44 Crores to establish Vermi compost units @ Rs.4750/- unit and Vermi hatcheries @ Rs.1.00 lakh per unit. (13394 No. of Vermi compost Units and 108 no. of Vermi hatcheries) during 2014-15.

3) Organic Certification promoted in the identified clusters in an area of 4550 ha with an expenditure of Rs.2.27 Crores.

4) Steps to improve the soil health by promoting:

   i. Bio fertilizers like Azolla.

   ii. Green Manuring with Dhaincha, Sunhemp, Pillipesara etc. and Green leaf manuring by Glyricedia, Pongamia, Subabul etc.

   iii. Mulching, Inter cropping, Crop rotation.

   iv. Cow Dung based formulations like Ghana Jeevamrutham, Drava Jeevamrutham, Use of Panchagavya etc.

   v. Promotion of NADEP Compost.

   vi. Encouraging farmer ITKs (Indigenous Technology Knowledge) like Fish Amino acids, Egg amino acids.

PRATHIPATI PULLA RAO,
MINISTER FOR AGRICULTURE, AGRI-PROCESSING,
MARKETING, WAREWOUSING, ANIMAL HUSBANDRY,
DAIRY DEVELOPMENT AND FISHERIES.

Now, let us go into the Zero Hour. B.Chiranjeevulu garu.

(శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డి నుంచి అంతరాయం)

ఉన్న సమయం అంతా మీరు వృథా చేస్తే నేనేమి చేయాలి? I cannot help it.

(శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ప్రశ్నోత్తరాల సమయం ఒక గంట జరుగుతుంది. I have run for 1 1/2 hours.

శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డిః (మైక్ లేకుండా) ఇంక అసెంబ్లీకి ఎందుకు రావాలి?

మిస్టర్ స్పీకర్ః ప్రశ్నోత్తరాల సమయం గంటన్నర జరిగిన తర్వాత కూడా మీరు సంతృప్తి చెందకపోతే నేనేమి చేయాలి?

శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డిః (మైక్ లేకుండా) నేనేమీ తప్పు చేయలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః చిరంజీవులు గారూ.

శ్రీ బి.చిరంజీవులు(పార్వతీపురం)ః అధ్యక్షా, మీద్వారా మా నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ముందుగా మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి, పెద్దలందరికీ నమస్కరిస్తున్నాను. విజయనగరం జిల్లాలో మా పార్వతీపురం నియోజకవర్గ కేంద్రం జిల్లాలో అతి పెద్ద రెవెన్యూ డివిజన్. అనేకమంది ప్రజలు గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు తరలుతూ వస్తున్నందున పార్వతీపురం పట్టణం రద్దీగా తయారైనది. రోడ్లు భవనాల శాఖ మంత్రిగారికి, ఇతర మంత్రులకు కూడా ఈ విషయంలో వినతిపత్రాలు సమర్పించాను. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, మా పార్వతీపురం పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ శిద్దా రాఘవరావుః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాను.

(శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు ఎంతమంది, ఎంతసేపు మాట్లాడుతున్నారో ఒకసారి చూడండి.

(శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డి నుంచి అంతరాయం)

మీరు దయచేసి వినండి. మీరు సంతకందారు కాకపోయినా, అధికారపక్ష సభ్యుల ప్రశ్నలు అయినా కూడా మీకు అవకాశం ఇస్తున్నాను. మీరు ఈ విధంగా ప్రవర్తించడం బాగాలేదు. పార్లమెంట్‌తో సహా where National issues are represented for one hour. ప్రశ్నోత్తరాలకు గంటన్నర సమయం దాటినా కూడా మీరింకా ప్రొలాంగ్ చేస్తే you are the loser. I cannot extend the time. Yes, .Dr.Desai Thippa Reddy garu.

(శ్రీ ఎ.అమరనాథ్‌రెడ్డి నుంచి అంతరాయం)

You come in a different form......

డా. దేశాయ్ తిప్పారెడ్డి(మదనపల్లి): అధ్యక్షా, మదనపల్లిలో బి.టి.కాలేజి వంద సంవత్సరాల ప్రాశస్త్యం కలిగినది. రాయలసీమలో మొట్టమొదటి డిగ్రీ కాలేజి. ఆ కళాశాలలో ఒకప్పుడు పదివేల మంది చదువుకొనేవారు. ఇపుడు దాని ప్రాశస్త్యం తగ్గి ప్రస్తుతం 250 మంది విద్యార్థులకు దిగజారింది. తగినంత బోధన సిబ్బంది లేక అధ్వాన్న పరిస్థితులలో ఉంది. ఆ కళాశాల మేనేజ్‌మెంట్ చెన్నైలో ఉంటున్నారు. వారికి ఈ కళాశాల మీద ఏమాత్రం శ్రద్ధ లేక అభివృద్ధి చేయకపోవడంతో సరైన మౌలికవసతులు కూడా లేవు. కాబట్టి ఆ కళాశాలను ప్రభుత్వం టేకోవర్ చేసి కరవు ప్రాంతమైన చిత్తూరు జిల్లాలో దానిని ఒక యూనివర్సిటీగా కన్వర్ట్ చేయాలి. కాబట్టి ప్రభుత్వం ఆ కళాశాల టేకోవర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రిగారికి తెలియజేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ షేక్ అంజాద్ బాషా(కడప): అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నందున నిరుద్యోగ యువతకు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది, పరీక్ష కూడా నిర్వహించారు. డీఎస్సీ 2014 నోటిఫికేషన్‌లో వైఎస్సార్ కడప జిల్లాలోని మండల పరిషత్తు పాఠశాలల్లో ఉర్దూ మీడియంలో ఎస్జీ టీ పోస్టులు 44 ఖాళీగా ఉన్నాయి. అదే విధంగా మునిసిపల్ పాఠశాలల్లో ఉర్దూ మీడియంలో 16 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం కలిపితే 60 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2014 డీఎస్సీలో కేవలం 13 పోస్టులు మాత్రమే భర్తీ చేయడం జరిగింది. ఇంకా 47 పోస్టులు పూర్తిస్థాయిలో ఖాళీగా వివిధ కేటగిరీలలో ఉన్నాయి. ఎందుకంటే ఉర్దూ మీడియం టీచర్ పోస్టులలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఓసీ కేడర్‌లో చూపిస్తున్నందున భర్తీకాక ఖాళీగా ఉంటున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా ఆ

విధంగా 274 పోస్టులు వివిధ కేటగిరీలలో ఖాళీగా ఉన్నాయి. అర్హత కలిగిన ఉర్దూ మీడియం చదివిన అభ్యర్థులు ఓపెన్ కేటగిరీలో ఉన్నా కూడా వారికి ఉద్యోగాలు దొరక్క చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉర్దూ మీడియం పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. ఆ విషయాలను దృష్టిలో పెట్టుకుని నా విన్నపం ఏమిటంటే, రాష్ట్రంలో వివిధ కేటగిరీలకు కేటాయించి భర్తీ కాని 274 పోస్టులను డీరిజర్వ్ చేసి ఉర్దూ మీడియంలో ఓసీ, బీసీ-ఈ కేటగిరీల అభ్యర్థుల నుంచి భర్తీ చేయాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఉర్దూ టీచర్ల కొరతను ఈ ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది. సంబంధిత శాఖ మంత్రిగారికి తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ః ఐజయ్య గారూ.

శ్రీ యక్కలదేవి ఐజయ్య(నందికొట్కూరు)ః అధ్యక్షా, నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. గత నెల 21వ తేదీన మా కర్నూలు జిల్లాలో సర్గీయ దామోదరం సంజీవయ్య గారి 95వ జయంతి ఘనంగా జరుపుకున్నాం. అన్ని జిల్లాలలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి గానీ మా కర్నూలు జిల్లాలో లేదని, దామోదరం సంజీవయ్య మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజిని ఏర్పాటుచేయాలని కోరగా జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తామని ప్రామిస్ చేశారు. ఆ సందర్భంలో నన్ను ఒక మాట అడిగారు. మీరు ఆ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తండి, నాకు అసెంబ్లీ నుంచి ఇన్‌స్ట్రక్షన్స్ వస్తే కచ్చితంగా చేస్తామని చెప్పారు. నందికొట్కూరు, జూపాడుబంగ్లా ఏరియాలో ప్రభుత్వ భూములు వేల ఎకరాలు అందుబాటులో ఉన్నాయి. ఆ ప్రాంతంలో 50 ఎకరాలు కేటాయించినచో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించే అవకాశాలున్నాయి. దామోదరం సంజీవయ్యగారు మహానాయకుడు. కేవలం 38 సంవత్సరాల వయసులోనే ముఖ్యమంత్రి అయినటువంటి ఏకైక దళిత నాయకుడు. అంత చిన్న వయసులో ఏ దళితుడు కూడా భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ముఖ్యమంత్రి కాలేదు. కాబట్టి వారి జ్ఞాపకార్థం ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ఆ కళాశాల స్థాపనకు 50 ఎకరాలు కేటాయించేందుకు జిల్లా కలెక్టరుకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇప్పించి భూమి కేటాయిస్తే తరవాత కాలేజీ స్థాపించడానికి నిధులు కూడా తీసుకురావచ్చు. దయచేసి మా విన్నపాన్ని మన్నించి కలెక్టర్‌గారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. దామోదరం సంజీవయ్యగారు అంటే అందరికీ గౌరవమే. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

**10.40 am (11)**

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, విశాఖపట్టణానికి వి.ఐ.పి.లు, వి.వి.ఐ.పి.లు, కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రుల తాకిడి ఎక్కువగా ఉన్నందున అక్కడ ప్రొటోకాల్ విధులు నిర్వహించడానికి విశాఖపట్టణం అర్బన్‌లో ఒక ఎంఆర్ఓ, రూరల్‌లో ఒక ఎంఆర్ఓ, గాజువాకలో ఒక ఎంఆర్ఓ ఉంటారు. ఈ ఎంఆర్ఓలే కాకుండా ఆర్‌డిఓలు కూడా వారి స్థాయిని బట్టి ప్రొటోకాల్ విభాగానికి రావడం జరుగుతుంది. అందుమూలాన వారి పని పెండింగ్ పడిపోయి ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఒక ప్రొటోకాల్ విభాగము విశాఖపట్టణానికి కేటాయించి ఆ విభాగం ద్వారా ప్రోటోకాల్ విధులు నిర్వర్తించడానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. ప్రభుత్వం తరపున తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ జీ.వి.ఆంజనేయులు(ఉంగుటూరు)ః థ్యాంక్యూ అధ్యక్ష. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో అనావృష్టి కారణంగా మంచినీటికి చాలా తీవ్రమైన సమస్య ఉంది. తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి నాగార్జున సాగర్ నుండి త్రాగునీటిని విడుదల చేయాలని కోరుతున్నాను. మంచినీటి చెరువులు, ఆర్‌డబ్ల్యూఎస్ మీద ఆధారపడిన చెరువులన్నీ నీరులేక చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. కేవలం 1.5 టిఎంసి నీటిని మాత్రమే విడుదల చేశారు కాబట్టి మిగిలిన నీటిని కూడా వెంటనే విడుదల చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖామంత్రి గారికి చెప్పి తగు చర్యలు తీసుకుంటాం.

డా.కొండపల్లి అప్పల నాయుడు(గజపతినగరం)ః ధన్యవాదాలు అధ్యక్ష. మా గజపతినగరం నియోజక వర్గంలో పశు సంపద చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా అక్కడ మెట్ట భూములు అధికంగా ఉండటం వలన అధిక సంఖ్యలో రైతులు పశుపోషణ మీద ఆధారపడి జీవిస్తున్నారు. పౌల్ట్రీ కూడా చాలా ఎక్కువగా ఉంది. అక్కడ ఉండే రైతులందరూ పౌల్ట్రీ పరిశ్రమ మీద ఆధారపడి జీవించడం జరుగుతోంది. కానీ అక్కడ పశువులకు ఏదైనా వ్యాధి వస్తే, శస్త్ర చికిత్స చేసే అవకాశం లేక పశు సంపదకు చాలా నష్టం వాటిల్లుతోంది. ముఖ్యంగా మా జిల్లా కేంద్రమైన విజయనగరంలో మాత్రమే వెటర్నరీ సర్జికల్ సెంటర్లున్నాయి. మీద్వారా గౌరవ మంత్రివర్యులను అర్థిస్తున్నాను. వెటర్నరీ సర్జికల్ సెంటర్లు ముఖ్యంగా మా జిల్లాలో గజపతినగరం, గంట్యాడల్లో.... రెండు వెటర్నరీ సర్జికల్ సెంటర్లు ఇస్తే పశు సంపదను

కాపాడుకోవడానికి, తద్వారా రైతాంగానికి మేలు చేకూరడానికి అవకాశం వస్తుందని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు అప్పలనాయుడు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు విధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి గుండా లక్ష్మీదేవి(శ్రీకాకుళం)ః అధ్యక్షా, నమస్కారం. ప్రభుత్వం గ్రామ పంచాయతీలో కరెంటు కోసం విలేజీ హెల్పర్లను నియమించడం జరిగింది. అయితే 10 సంవత్సరాలుగా ఆ వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం వలన ఇప్పుడు గ్రామాల్లో హెల్పర్లు ఎవరూ లేకుండా పోయారు. దీనిమీద మన ప్రభుత్వం సరియైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు సంతాప తీర్మానములు.**

## సంతాప తీర్మానములు

1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు డా.మెట్ల సత్యనారాయణ రావు మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది. డా.మెట్ల సత్యనారాయణ రావు గారు 1983-84, 1994-99, 1999-2003 కాలంలో తూర్పుగోదావరి జిల్లా అమలాపురం శాసనసభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మంత్రి వర్గంలో సహకార శాఖా మంత్రిగా పనిచేశారు. వారితోపాటు నేను కూడా కేబినెట్‌లో కలిసి పనిచేసే అవకాశం దక్కింది. వారు నాకు ఆప్తమిత్రులని తెలియచేసుకుంటున్నాను. ఆయన తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు తేది.25.12.2015 న పరమపదించారు.

2. ఆంధ్రపదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ టి.సత్యలింగ నాయకర్ గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది. శ్రీ సత్యలింగ నాయకర్ గారు 1983-84, 1985-89 మరియు 1994-99 కాలంలో తూర్పు గోదావరి జిల్లా సంపర శాసనసభ

నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు తేది.20.01.2016న పరమపదించారు.

3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ డి.సత్యనారాయణ రెడ్డి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది. శ్రీ డి.సత్యనారాయణ రెడ్డి గారు 1972-78 కాలంలో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు తేది.20.02.2016 న మరణించారు.

వీరందరి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి మృతికి సంతాప సూచకంగా సభ రెండు నిమిషాలు మౌనం పాటిస్తుంది.

(సభ్యులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు)

**ANNOUNCEMENT**

MR.SPEAKER: I am to announce to the House that the Andhra Pradesh Branch of CPA will be observing the Commonwealth Day on Monday the 14th March, 2016. The theme of Commonwealth Day, 2016 is “An inclusive Commonwealth”.

2. All the Hon’ble Members are requested to participate in the Commonwealth Day Programme to be held at Members Lounge of Assembly soon during the Tea Break on Monday the 14th March, 2016.

**Papers including in the agenda are deemed to have been laid on the Table of the House.**

**PAPER LAID ON THE TABLE**

1. “The copies of 41st Annual Report and Accounts of Leather Industries Development Corporation of Andhra Pradesh Limited, for the year 2013-14, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

2. A copy in each of Audit Reports of Andhra Pradesh Pollution Control Board, for the years 2011-12; 2012-13 and 2013-14, as required under Section 619-A of the Companies Act, 1956”.

**Now, the House is adjourned for tea-break for 10 minutes.**

**(The House then adjourned for tea–break for 10 minutes at 10.47 a.m.)**

**11.00 AM (12)**

**(విరామం అనంతరం సభ ఉదయం 11.05 నిమిషాలకు మరల ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

**MR.SPEAKER: Narendra Kumar garu, will continue the discussion.**

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్(పొన్నూరు) : అధ్యక్షా గవర్నర్ గారి ప్రసంగం అంటే ప్రభుత్వ విధివిధానాలను నిర్ధేశించే ముసాయిదా. ప్రభుత్వం యొక్క భవిష్యత్ ప్రణాళికకు దిశానిర్ధేశం చేసే విధంగా గవర్నర్ గారి ప్రసంగం ఉంటుందని మనందరికీ తెలుసు. గవర్నర్ గారి యొక్క ప్రసంగంలో రాష్ట్ర విభజన తర్వాత ఈ రాష్ట్రం ఎదుర్కొన్న పెను సవాళ్ల గురించి వివరించడం జరిగింది. రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వివిధ రంగాలలో ఏ విధంగా నష్టపోయింది, ఏ విధమైన సమస్యలను ఎదుర్కొంటుంది, ఏ విధమైన ఇబ్బందులు పడుతుందనే అంశాలను గవర్నర్ గారి ప్రసంగంలో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఏకపక్షంగా జరిగిన రాష్ట్ర విభజన వల్ల ఆరోజు ఉన్న గవర్నర్‌గారి పాలనలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాబోయే రోజుల్లో రూ.16500 కోట్ల ఆర్థిక లోటు ఉంటుందని ఆనాడే నిర్ధారించడం జరిగింది. ఏకపక్ష విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోవడం జరిగింది. ఇవాళ కొత్త రాష్ట్రం, ఏవిధంగానైతే ఒక తల్లి బిడ్డను కనడానికి పురిటినొప్పులుపడుతూ ఉంటుందో కొత్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఆ విధంగా ఈరోజు పురిటినొప్పులను ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర విభజన సందర్భంలో ఎన్నో అసమానతలను ఈ రాష్ట్రం ఎదుర్కోవడం జరిగింది. జనాభా ప్రాతిపదికన రాష్ట్రాన్ని విభజించినప్పటికీ ఆర్థిక వనరులను పంచడంలో గానీ లేదా వివిధ ఇన్‌స్టిట్యూషన్స్‌ని ఏర్పాటు చేయడంలోగానీ ఇక్కడ కేంద్రీకృతమైన సంస్థలకు సంబంధించిన ఆస్తులను పంచడంలోగానీ కేంద్ర ప్రభుత్వం యొక్క విధానం వల్ల ఈనాడు రాష్ట్రం నష్టపోయిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

మనందరికీ తెలుసు సుదీర్ఘ కాలం హైదరాబాద్ అనేది ఉమ్మడి రాష్ట్రానికి రాజధానిగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో అత్యధిక శాతం హైదరాబాద్ చుట్టు ప్రక్కల నుండే రావడం జరిగిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రాష్ట్రాన్ని జనాభా ప్రాతిపదికన విభజించారు. కానీ ఆదాయం విషయంలో ఎక్కడ వచ్చే ఆదాయాన్ని అక్కడే ఇవ్వడం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత మనందరం కూడా ఒట్టి చేతులతో కొత్త రాష్ట్రానికి వెళ్లిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. అటువంటి దయనీయమైన పరిస్థితిలో మన రాష్ట్రం ఉందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. 2014వ సంవత్సరంలో మనం ఎన్నికలను ఎదుర్కొన్నాం. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు గారికి అధికారాన్ని ఇచ్చారనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే ఎక్కడ ఉండాలో తెలియదు, ఎక్కడ నుంచి పాలించాలో తెలియదు, ఎక్కడ నుంచి పరిపాలన అనేది నడపాలో తెలియని పరిస్థితుల్లో మనం కొత్త రాష్ట్రంలోకి అడుగుపెట్టామనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం సుదీర్ఘమైన చరిత్ర కలిగిన ఎన్‌టి రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి, అలాగే మాకు నాయకుడుగా ఉన్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కష్టపడే తత్వం, ఆయన యొక్క దూరదృష్టి, శ్రమించే తత్వం ఆయనకున్న పరిపాలనా పరమైన అనుభవం ఒక్కటే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించగలదనే నమ్మకంతో ప్రజలు మాకు అధికారాన్ని ఇచ్చారనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఈనాడు ఒక్క విషయం మనందరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇన్ని రకాల ఇబ్బందికర పరిస్థితులు ఒకవైపున ఉన్నప్పటికీ, రెండో వైపు ఆర్థికపరమైన లోటును మనం చూస్తున్నాం. రాష్ట్ర విభజన సందర్భంలోనే రూ.16,500 కోట్లు ఆర్థిక లోటు ఉన్నా, పరిశ్రమలు లేకపోయినా, ఒకవైపు నేచురల్ కెలామిటీస్‌గా హుదూద్ తుపాన్లు గానీ, అధిక వర్షాలు గానీ, కరువు పరిస్థితులు గానీ, వర్షాభావ పరిస్థితులు గానీ, మనం ఎదుర్కొన్న వాటన్నింటినీ అధిగమించి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు అడుగులేసే విధంగా ఈనాడు ప్రభుత్వం కృషి చేస్తుందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

**ఉ.11.10,**

ఈనాడు ఈ రాష్ట్రం ఈ రెండు సంవత్సరాల కాలంలో ప్రణాళికాబద్ధమైన అడుగులు వేస్తూ రాష్ట్రం అభివృద్ధిని సాధించిందంటే, అది కేవలం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థతవల్లనే అనే విషయాన్ని ఒకసారి నేను గుర్తు చేస్తున్నాను. ఈనాడు మనమందరం కూడా ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఈనాడు నీటి పారుదల రంగమనేది అత్యంత ప్రధానమైన అంశమని గుర్తించుకోవాల్సిన పరిస్థితిని నేను గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు మనం కరవు పరిస్థితిని చూస్తున్నాం. కరవు రక్కసిని, కరవు ఛాయల్ని ఈ రాష్ట్రం ఎదుర్కొంటోంది. తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయి. మేం కూడా సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉన్నాం. ఆ విషయం మీకు కూడా తెలుసు. అలాగే, మన ప్రాంతంలో కూడా, మన జిల్లాలో ఎక్కడ చూసినా, ఏ పెద్ద వయస్సు కల్గిన వ్యక్తిని కదిలించినా, పలకరించినా ఒకటే చెబుతాడు. గత 50-60 సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేనంతగా ఈనాడు కరవు పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయనే విషయాన్ని అందరూ గుర్తుచేస్తున్నారు. ఆ విషయాన్ని ఈనాడు దృష్టిలో పెట్టుకుని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. చాలా స్పష్టంగా గవర్నర్ గారి ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలోని నిధుల లభ్యతను దృష్టిలో పెట్టుకుని ఎన్నో ప్రాజెక్టులను నిర్మించాలని గత ప్రభుత్వాలు భావించాయి. కానీ, అన్నీ కూడా అసంపూర్ణంగా నిర్మాణాలను ప్రారంభించి మధ్యలో పనులను నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇవాళ ఈ రాష్ట్రంలోని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కేవలం ఏడు ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఇవాళ ఒక తోటపల్లి కావచ్చు, వంశధార కావచ్చు, గాలేరు-నగరి కావచ్చు, హంద్రీ-నీవా కావచ్చు, పోలవరం కావచ్చు, వెలిగొండ వంటి ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో నిర్ధేశించుకుని, రాబోయే కాలంలో ఎప్పటిలోపు ఆయా ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యాలను నిర్దేశించుకుని ఈ ప్రభుత్వం పనిచేస్తోందనే విషయాన్ని నేను ఒకసారి గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు ఇక్కడ ఒక విషయాన్ని గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, మేమంతా కూడా 2004వ సంవత్సరంలో ప్రతిపక్షంలో ఉన్నాం. ఈ రాష్ట్రంలో 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. ఆనాడు ఈ సభలో మేం ప్రతిపక్షంలో ఉన్నాం. ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు నీటి పారుదల రంగానికి సంబంధించి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఆరోజు కూడా మేం చాలా స్పష్టంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పడం జరిగింది. మీరేదైతే ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకుంటున్నారో, ఆర్థిక వనరుల లభ్యత వల్ల వాటిని ఏకకాలంలో పూర్తి చేయడం వీలుపడదని, ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణాన్ని తీసుకోవల్సిందిగా కోరడం జరిగింది. అందుకు తగ్గ ప్రణాళికలను సిద్ధం చేసుకుని ముందుకువెళ్లండని మేం కోరితే, లేదు మా ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఆయా ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తిచేస్తుందని ఆనాటి ప్రభుత్వం చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారి స్థానంలో నిల్చొని రాజశేఖరరెడ్డి గారు ప్రాజెక్టుల నిర్మాణం విషయమై సభలో చెప్పడం జరిగింది. ఆరోజు ప్రతిపక్ష స్థానంలో ఉన్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పదే పదే ఆనాడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏకకాలంలో మీరు నిర్మించ తలపెట్టిన సాగునీటి ప్రాజెక్టుల వల్ల ఆర్థిక భారం ఈ రాష్ట్రం మీద పడుతుంది. తదుపరి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయలేని పరిస్థితిని ఎదుర్కోవల్సి వస్తుందని చాలా

స్పష్టంగా చెప్పడం జరిగింది. కానీ, మేం ఐదు సంవత్సరాల కాలంలో ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం చెప్పడంతో పాటు కోటి ఎకరాలకు సాగునీటిని అందిస్తామని చెప్పడం జరిగిందనే విషయాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఆరోజున ప్రతిపక్షపార్టీ నాయకుడిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చాలా స్పష్టంగా చెప్పారు. మీరు ఏవైతే 26 సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించారో, వాటిని ఐదు సంవత్సరాల కాలంలో కనుక పూర్తి చేస్తే, ఇదే శాసనసభలో మీకు సన్మానం చేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు ఒకసారి మనం అవలోకనం చేసుకోవాల్సిన అవసరముంది. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆరోజున ఎవరైతే అంకురార్పణ చేశారో, వాళ్లే ఇవాళ మాట్లాడుతున్నారు. మనం ఒక విషయాన్ని మాట్లాడుకోవాలి. ఆనాడు దాదాపు రూ. 20 వేల కోట్ల అంచనా వ్యయంతో తీసుకున్న ప్రాజెక్టులేవైతే ఉన్నాయో, తిరిగి ఆనాటి కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం 2009వ సంవత్సరంలో, డా.రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని ప్రభుత్వం ఆ అంచనా వ్యయాన్ని రూ.60 వేల కోట్లకు పెంచిన మాట వాస్తవమా కాదా అనే విషయాన్ని నేను ప్రశ్నిస్తున్నాను. మీరు ఆనాడు చేసిన ఆలోచనారహిత విధానం వల్ల, ఒక స్పష్టమైన విజన్, విధానం ఆనాడు లేకపోవడం వల్ల, మీకు కచ్చితమైన ప్రణాళికాబద్ధమైన విధానం లేకపోవడం మూలాన, మీ యొక్క వ్యక్తిగత స్వార్థం కోసం చేసిన, తీసుకున్న నిర్ణయాల వల్ల, ఈనాడు వేల కోట్ల రూపాయలు ఆయా ప్రాజెక్టుల నిర్మాణానికి ఖర్చు చేసినా కూడా ఇవాళ్టికి కూడా ఆయా ప్రాజెక్టుల వల్ల కల్గిన ఫలితాలు శూన్యం. ఫలితాలు ప్రజలకు అందనటువంటి పరిస్థితి నెలకొంది. ఆనాడు వేల కోట్ల రూపాయాలేవైతే ప్రాజెక్టుల నిర్మాణానికి ఖర్చు చేశారో, అవన్ని కూడా నిరర్థకమైన ఆస్థులుగా తయారైపోయి రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితికి గుదిబండగా మారిన మాట వాస్తవమని నేను స్పష్టం చేస్తున్నాను.

అధ్యక్షా, నేను కోరేదొకటే. ఏ ప్రభుత్వానికైనా స్పష్టమైన ఆలోచన ఉండాలి. స్పష్టమైన ప్రణాళిక, నడవడికతో ముందుకు నడవాల్సిన అవసరముంది. అదేవిధంగా ఆర్థిక వనరుల లభ్యత ఏ మేరకు ఉంటుందనే విషయాన్ని కూడా ఆలోచించాల్సిన అవసరముంది. ఆర్థిక వనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకున్నప్పుడు, ఏ ప్రాజెక్టును మనం ప్రాధాన్యతా క్రమంలో తీసుకుని నిర్మాణాన్ని పూర్తి చేయాలని నిర్దేశించుకున్నప్పుడు కచ్చితమైన ఫలితాలు సాధించడం సాధ్యపడుతుందని నిరూపించడానికి ఈనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఆ కోవలో ప్రభుత్వం ఏవైతే ఏడు ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతా క్రమంలో తీసుకోవడం జరిగిందో, ఆ ఏడు ప్రాజెక్టులను కూడా రాబోయే సంవత్సర కాలంలో పూర్తిచేసి, రైతాంగానికి సాగునీరు అందించాలనే ఒక సత్‌సంకల్పంతో ఈనాడు ప్రభుత్వం అడుగులు ముందుకువేస్తోందనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు ఒక విషయం మనకందరికి కూడా తెలుసు. గత కృష్ణదేవరాయల కాలం నాటి విషయాలను కూడా మనం మాట్లాడుకుంటుంటాం. ఆనాటి పాలకుల, రాజుల కాలంనాటి చెరువులు ఏవైతే ఉన్నాయో, అవన్నీ కూడా నిర్లక్ష్యానికి గురైనటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఒక ప్రత్యేక దృష్టి సారించి "నీరు - చెట్టు" కార్యక్రమాన్ని అమలుచేస్తూ, ఎక్కడెక్కడి చెరువులనన్నింటిని కూడా అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఇవాళ మనం ఒకసారి ఆలోచనచేసినట్లైతే, రాష్ట్రం మొత్తంలో రాయలసీమ ప్రాంతంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రాయలసీమ ప్రాంతంలో పడిన వర్షాలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు వంటి కొన్ని ప్రాంతాల్లో కావచ్చు. వర్షం కురవడం వల్ల వచ్చే నీటిని ఒడిసిపట్టుకుని చెరువుల్లోకి వదిలే అవకాశం కల్గింది. తద్వారా భూగర్భ జలాలను రాష్ట్ర రైతాంగం వినియోగించుకునే అవకాశం ఈనాడు మనకు కల్గిందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈనాడు మనమందరం కూడా ఒకసారి ఆలోచనచేయాల్సిన అవసరముంది. ఈ దేశంలో నదుల అనుసంధానం జరగాలని చాలా సుదీర్ఘంగా జరుగుతున్న చర్చ. గతంలో ఎన్నో ప్రభుత్వాలను మనం చూశాం. దేశంలోని పాలకులు ఎంతోమంది ఆ విషయాన్ని చర్చించడం జరిగింది. నదుల అనుసంధానంతో దేశాభివృద్ధి సాధ్యపడుతుందనే విషయాన్ని మనమంతా చెప్పుకుంటుంటాం. కాగా, ఈరోజున తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టాక ఒక ఆలోచన చేశారు. ఏదైతే పట్టిసీమ నుంచి గోదావరి నది నీటిని తీసుకుని కృష్ణానదికి ఆ నీటిని అనుసంధానం చేస్తే, కృష్ణా డెల్టా ప్రాంతం రైతాంగాన్ని, పంటలను కాపాడుకోవచ్చని ఆలోచన చేయడం జరిగింది. ఆ విధంగా కృష్ణా డెల్టా ప్రాంత రైతాంగం వాడుకోవల్సిన 132 టి.ఎం.సి.ల నీరు ఏదైతే ఉందో, ఆ నీటిని ఆ పైన ఉన్న రాయలసీమ ప్రాంత అవసరాలకు వాడుకోవచ్చనే దృక్పథంతో ఈనాడు ప్రభుత్వం పట్టిసీమ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత కల్గిన ప్రాజెక్టుగా నిర్మించ తలపెట్టడం జరిగింది.

అధ్యక్షా, ఈనాడు మనకందరికి ఒక విషయం తెలుసు. మన జిల్లాలో అటు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కావచ్చు. కృష్ణా డెల్టా ప్రాంతంలో రైతాంగం కష్టాలను నేను స్వయంగా చూశాను. పూర్తి స్థాయిలో ఇవాళ్టి వరకు కూడా నీరు అందడం లేదు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఆ విధమైన వర్షాభావ పరిస్థితులేవైతే ఉన్నాయో, గతంలో ఎన్నడు కూడా అంటే కృష్ణా డెల్టాలో గత 150 సంవత్సరాల కాలంలో చూడని వర్షాభావ పరిస్థితులను ఈనాడు ఆ ప్రాంత రైతాంగం ఎదుర్కొవడం జరిగింది. ఆ పరిస్థితుల్లో సాగునీరులేక, ఏ విధంగా వేసిన పంటను కాపాడుకోవాలనే ఆలోచనతో రైతాంగం తల్లడిల్లుతున్న పరిస్థితుల్లో గోదావరి నది నుంచి వచ్చే 8 టి.ఎం.సి.లు కావచ్చు, 4 టి.ఎం.సి.లు కావచ్చు, ఆ నీటితో ఈనాడు కృష్ణా డెల్టా ప్రాంతంలో రైతాంగం వేసిన పంటలను కాపాడుకోవడం జరిగింది. తద్వారా వేల కోట్ల రూపాయల విలువైన పంటలను కాపాడటం జరిగిందనే వాస్తవాన్ని మనం చెప్పుకోవాల్సిన అవసరముంది. పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణమనేది ప్రభుత్వం తీసుకున్న ఒక చారిత్రాత్మకమైన

నిర్ణయం. చారిత్రాత్మకమైన ఘట్టంగా మనం చెప్పుకోవాలి. గోదావరి నది ద్వారా వచ్చే నీళ్లు కృష్ణా నదిలో కలిసే సంగమాన్ని మేం చూశాం. ఒక రైతుగా నేను కూడా కోరుకున్నదదే అనే విషయాన్ని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఒక రైతు బిడ్డగా ఆ ఘట్టం నాకు ఎంతో ఆనందాన్ని కల్గించింది.

అధ్యక్షా, ఈనాడు మనకందరికి తెలుసు. మన ప్రాంతమంతా వర్షాధార వ్యవసాయమే. ఈనాడు సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల ఏ విధంగా వ్యవసాయరంగం ఆటుపోట్లను ఎదుర్కొంటుందో కూడా మనకందరికి తెలుసు. వర్షాలు బాగా పడితే వ్యవసాయం బాగుంటుంది. పంట పండుతుంది, రైతు బాగుంటాడు. తద్వారా పండిన పంటను అమ్ముకుని ఆ వచ్చిన ఫలంతో రైతు సంతోషంగా ఉండే పరిస్థితులుంటాయి. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో ఉన్న వర్షాభావ పరిస్థితులేవైతే ఉన్నాయో, గతంలో ఎప్పుడు చూడని, కనివిని ఎరుగని విధంగా ఉన్నాయి. ఆ పరిస్థితుల్లో ప్రభుత్వం చేసిన కృషిని గురించి కూడా ఒకసారి మనం చెప్పుకోవాలి. ఇవాళ ప్రభుత్వ పరంగా వర్షపు నీరు వృథా కాకుండా సద్వినియోగం చేసుకునే విధంగా ముఖ్యంగా వ్యవసాయపరంగా డ్రిప్ ఇరిగేషన్ కావచ్చు, స్ప్రింక్లర్స్ కావచ్చు, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతుల చెంతకు తీసుకువెళ్లి ఉన్న నీటిని ఏ విధంగా వినియోగించుకుని పంటను కాపాడుకోవాలో, అటువంటి పరికరాల కొనుగోలు నిమిత్తం రైతులకు 90% సబ్సిడీతో రైతులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈనాడు ఒక విషయాన్ని మనమంతా గుర్తుంచుకోవాల్సిన అవసరముంది. ఈ రాష్ట్రంలో అధునాతన యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ఆనాడు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోనే అనే విషయం తెలిసిందే. ఇవాళ మళ్లీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టాక రైతాంగం పైనపడే ఆర్థిక భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో అధునాతన వ్యవసాయ యంత్ర పరికరాలను 50% సబ్సిడీతో రైతులకు అందించడం జరుగుతోంది. అదే విధంగా ఎస్సీ ఎస్టీ రైతులకు 75% సబ్సిడీతో అందించడం జరుగుతోంది. ఈనాడు ఒక విషయం గురించి చెప్పడానికి నేను ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఈ రాష్ట్రంలోని రైతాంగం పంటలను అమ్ముకోవడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పుడు, ఈ ప్రభుత్వం అండగా ఉంటుందనే మనోధైర్యాన్ని రైతుకు కల్పించే విధంగా ముందుకు రావడం జరిగింది. రైతుకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చిన ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం. ఆ ఘనత మన ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కిందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

11.20AM

(అధికారపక్ష సభ్యులచే చప్పట్లు )

ఎందుకంటే ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఒంగోలు జిల్లాలో రైతులు శనగలు అమ్ముకోలేక గోదాముల్లోనే ఉంచుకొని ఉన్న పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత

వాటికి  ధరలు నిర్ణయించి రైతుల దగ్గర నుండి శనగలు కొనుగోలు చేసిన ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులచే చప్పట్లు )

అలాగే కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో మొక్కజొన్నలు, గిట్టుబాటు ధరలు లేక ఉన్నాయో, వాటికి గిట్టుబాటు ధరలు లేక రైతులు తెగనమ్ముకుంటున్న పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడి గారి తెలుగుదేశం ప్రభుత్వం ముందుకొచ్చి మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్ధతు ధర నిర్ణయించడం వలన రైతులవద్ద నుండి మొక్కజొన్నలు,తెల్లజొన్నలు కొనుగోలు జరిపించింది ఈ తెలుగుదేశం ప్రభుత్వం అని మీకు తెలియజేసుకుంటున్నాను. ఒంగోలు జిల్లాలోని రైతాంగం అంతా సమస్యలు ఎదుర్కొంటున్నారు, పొగాకు అమ్ముకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారిని ఆదుకోవాలనే దృక్పథంతో కేంద్ర ప్రభుత్వంతో కలిసి రైతులకు వ్యాపారులు ఇచ్చే ధరతోపాటు కేజి పొగాకు కొనుగోలుపై అదనంగా రూ.5.00 నుండి 6.00 రూపాయలు ఇచ్చిన ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వం. ఇది రైతు సంక్షేమం కోరుకునే ప్రభుత్వం రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం, రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు అంటే, ఖచ్చితంగా ముందుకు వచ్చి ఆదుకునే నాయకుడు చంద్రబాబు నాయుడు గారు అని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సీపీ సభ్యులచే చెరకు సంగతి ఏమైంది అంటూ వ్యాఖ్యానాలు వినిపించాయి.)

ఈనాడు మనందరికీ తెలుసు, ఒక మాట ఇక్కడ చెప్పుకోవాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు గురించి. పోలవరం అనేది సుదీర్ఘమైన చరిత్ర. ఎంతో కాలంగా పోలవరం ప్రాజెక్టు కావాలి, పోలవరం ప్రాజెక్టు వస్తేనే ఈ ప్రాంతం సశ్యశ్యామలం అవుతుంది, ఏదైతే గోదావరి జలాలు 80 టీఎంసీల నీటిని మనం ఈ ప్రాంతంలో ఉపయోగించుకుంటే దానిద్వారా రాయలసీమ ప్రాంతం ఆ మిగులు నీటిని వినియోగించుకోవచ్చు అనే పరిస్థితుల్లో చాలా కాలంగా మనం ఆలోచించాం. ఈనాడు నేను ఒక్కటే సూటిగా అడుగుతున్నాను. 2005వ సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టు తీసుకున్నప్పుడు, మీరు టెండర్లు పిలిచినప్పుడు ఆ ప్రాజెక్టు విలువ రూ.1650కోట్లు. రూ.1650కోట్లుతో మీరు ఏజెన్సీలను పిలిచి, ఏజెన్సీలకు అప్పజెప్పిన తరువాత ఆ ఏజెన్సీలను ఎందుకు క్యాన్సిల్ చేయించారు? బలవంతంగా ఆ ఏజెన్సీలను క్యాన్సిల్ చేయించితే, తిరిగి మీ ప్రభుత్వం, మీ తండ్రి రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టు యొక్క అంచనాలు ఎంతకు పెరిగాయి అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్

(వైఎస్ఆర్‌సీపీ సభ్యులచే అంతరాయం )

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : రూ.4700 కోట్ల రూపాయలు కేవలం మీవల్ల మీరు చేసిన నిర్వాహకంవల్ల, మీ డీఫాల్ట్ వల్ల నష్టం జరిగింది. మీరే కనుక ఆరోజు ఉన్న కాంట్రాక్టర్లును పనిచేయనిస్తే, పోలవరం పూర్తయ్యి ఆ నీటితో ఫలితాలు పొందేవారమా కాదా అధ్యక్షా. తిరిగి 2009వ సంవత్సరంలో టెండర్లు పిలిచినప్పుడు ఆమొత్తం ఎంతకు పెరిగిందనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

(వైఎస్ఆర్‌సీపీ సభ్యులచే అంతరాయం )

నేను చెప్పను అధ్యక్షా వాళ్లనే చెప్పమనండి. తిరిగి 2012వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లు పిలిచినప్పుడు దాని అంచనాలు ఎంతకు పెరిగాయి?. దీనికి కారణం ఎవరు? ఆ పాపానికి కారణం మీరు. మీరు చేసిన పాపానికి ఈనాడు రాష్ట్రం ఫలితం అనుభవిస్తుందన్న విషయాన్ని గుర్తుచేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వానికి పర్యాయ పదం సంక్షేమ రంగం. సంక్షేమ రంగానికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేసింది.

(ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సీపీ సభ్యులచే ఆహా... అంటూ అంతరాయం )

ఆహా.. ఓహో అనే నాయకులకు అది కూడా చెబుతాను. ఎందుకంటే చంద్రబాబు నాయుడు గారు ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడూ చేయని విధంగా 2800కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. వారితోపాటు పాదయాత్ర చేసే అవకాశం మాకు కూడా కలిగింది. పాదయాత్ర సమయంలో ఎంతోమంది పేద వర్గాల ప్రజలు ఆయనను కలిశారు. అంతే కాదు, వివిధ పార్టీలు, బీసీ సంఘాలు, సంఘాల నాయకులు ఆయనతో కలిసి, వారికున్న ఎన్నో సమస్యలపై విజ్ఞాపనలను అందజేశారు. వారిలో వృద్ధులు, నిరాదరణకు గురైన అభాగ్యులు ఎవరైతే ఉన్నారో వారు చంద్రబాబు నాయుడు గారిని కోరారు, వారు మాకు ఇచ్చే పెన్షన్స్ సరిపోవడం లేదు పెన్షన్స్ పెంచండి అని కోరారు. ముఖ్యమంత్రులుగా పనిచేసిన రాజశేఖర్‌రెడ్డి గారి దగ్గర నుండి కిరణ్ కుమార్‌రెడ్డి గారు, రోశయ్య గారు ఇచ్చిన పెన్షన్ చూస్తే రూ.200/- మాత్రమే. ఇదే విధంగా ఆహా, ఓహో అని చెప్పిన నాయకులు.....

(వైఎస్ఆర్‌సీపీ సభ్యులచ్ అంతరాయం )

చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత వారి ఆవేదనలను దృష్టిలో పెట్టుకొని పెన్షన్లను రూ. 1000/-లకు పెంచారు. అలాగే వికలాంగులకు రూ.1500/- చేశారు. ఇది ఒక చరిత్ర. చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంది.

(అధికారపక్ష సభ్యులచే చప్పట్లు )

ఎవరైతే అభాగ్యులున్నారో, ఎవరైతే నిరాదరణకు గురై ఉన్నారో వారికి ఆపన్నహస్తం అందించే విధంగా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఒక్కసారి గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా ఇక్కడ నేను కూడా ఒక విషయం చెప్పాలి. ఎందుకంటే, వాళ్లకు వాళ్లు ఆత్మ విమర్శ చేసుకోవాలి. నేను చూశాను, నా నియోజకవర్గం పొన్నూరు మండలంలో ఆరువేల పెన్షన్స్ ఉన్నాయి. గతంలో so called, ఆహా.. ఓహో.. బ్రహ్మాండం అంటూ చరిత్ర అని చెప్పుకునే నాయకులు రూ.200 చొప్పున పెన్షన్స్ ఇస్తే, నెలకు రూ.12లక్షల రూపాయలు ఆ పొన్నూరు మండలంలో పెన్షన్లు అందుతుండగా, ఆ మొత్తం నెలకు రూ.1000/-, 1500/-లు గా చేయడం మూలానా నెలకు రూ.65.00లక్షలు ఆ మండలంలో పేదలకు అందుతున్నాయి. అంటే నెలకు రూ.45లక్షలు అదనంగా ఆ మండలంలో ఉన్న ఆరువేల మంది పేద కుటుంబాల వారికి అందుతున్నాయి. దానినే సంవత్సరానికి లెక్కేస్తే, రూ. 5.57కోట్లు, ఒక సంవత్సరానికి ఒక మండలంలో ఈ ప్రభుత్వం ఆరువేల మంది నిరుపేదలకు పెన్షన్ ద్వారా లబ్ధి చేకూరుస్తుంది అంటే ఈ ఒక్క అంశం చాలాదా అధ్యక్షా ఇది పేదల ప్రభుత్వం అని చెప్పడానికి.

(వైఎస్ఆర్‌సీపీ సభ్యులచే అంతరాయం )

ఆవిధంగా ఈ రాష్ట్రంలో దాదాపు వెయ్యి మండలాలు ఉంటే గత ప్రభుత్వంతో పోల్చి చూసుకున్నట్లైతే, నాలుగు వేల నుండి అయిదు వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు పంచే ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధ్యక్షా. మాది దోపిడీ పాలన కాదు. దోపిడీ వారసత్వం మీది. రాష్ట్ర ప్రభుత్వం యొక్క వనరులు ఏవైతే ఉన్నాయో, వచ్చిన ఆదాయం ఏదైతే ఉందో, ఆ పెరిగిన ఆదాయాన్ని పేదలకు పంచాలనే లక్ష్యంతో ముందుకు నడుస్తోన్న ప్రభుత్వం మా ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను. ఇంకొక పథకం గురించి చెప్పాల్సిన అవసరం ఉంది. ఎన్‌టీఆర్ పేరు మీద ఎన్‌టీఆర్ గృహనిర్మాణ పథకం పేరుతో శ్రీకారం చుట్టింది ఈ ప్రభుత్వం. గతంలో ఎస్సీ, ఎస్టీల వారికి రూ.1.00లక్ష వరకు గత ప్రభుత్వాలు పెంచాయి, మామూలు వారికి రూ.60-70వేలు ఇచ్చే వారు. " పెళ్లి చేసి చూడు, ఇళ్లు కట్టి చూడు" అనే సామెత ఉంది.

మనం ఇళ్లు కట్టుకోవాలంటే ఏవిధమైన ఆర్థిక భారంలో మునిగిపోతామో మనకు తెలుసు. ఆ ఆర్థిక భారం నుండి పేదలను బయట పడేయాలనే ఉద్దేశంతో రెండు లక్షల ఇళ్లను ఈ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఈనాడు ఓసీలు, బీసీలు ఎవరైతే ఉన్నారో వారు ఒక్కొక్కరు రూ.2.50లక్షలతో ఇల్లు కట్టుకునే విధంగా ఈ ప్రభుత్వం నిర్ణయం

తీసుకోవడం జరిగింది. ఎస్సీ ఎస్టీలు ఎవరైతే ఉన్నారో వారికి రూ.2.75లక్షలతో ఇల్లు నిర్మించుకునేవిధంగా ఈనాడు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది.

(వైఎస్ఆర్‌సీపీ సభ్యులచే అంతరాయం )

అధ్యక్షా, పేదలను ఆదుకునే గుణం మాకుంది. వచ్చిన ఆదాయాన్ని పేదలకు పంచే గుణం మాకు ఉంది. వచ్చిన ఆదాయం ద్వారా ఈ రాష్ట్రంలోని పేదల యొక్క స్థితిగతులను మార్చాలనే దృక్పదంతో ఈనాడు ప్రభుత్వం ముందుకు నడుస్తోందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఈనాడు ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. మనందరకీ తెలుసు ఈరోజున రాష్ట్రంలో 12.50 లక్షల మందికి కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చిన ప్రభుత్వం మా ప్రభుత్వం అని గుర్తు చేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు గతంలో ఏ ప్రభుత్వాలు ఖర్చు పెట్టలేదు. కానీ ఈరోజున ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా, రూ.8000కోట్ల నిధులు ఏవైతే వారికి కేటాయించబడి ఉన్నాయో, వాటిని ఖర్చుపెట్టే విధంగా ఏ గ్రామాలు, దళితులు, గిరిజన వర్గాల ప్రజానీకం సంవత్సరాలు తరబడి ఏ ప్రజానీకం అయితే రోడ్లు లేవో ఆ గ్రామాలకు రోడ్లు వేసే విధంగా నిర్ణయం తీసుకుంది ఈ ప్రభుత్వం అని మీకు తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా నలబై శాతం పైబడిన గ్రామాలు ఏవైతే ఉన్నాయో, ఆ గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. మీ ప్రభుత్వాలు పనిచేసిన కాలంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఔటర్ రింగురోడ్లు నిర్మాణాలకు, ఇక్కడ హుస్సేన్ సాగర్‌లో మురుగు నీటికి ఖర్చు చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను అధ్యక్షా.

ఏవర్గాలకు అయితే నిధులు కేటాయించబడ్డాయో ఆ వర్గాలకే చెందే విధంగా ఖచ్చితంగా ఖర్చుపెట్టే విధంగా ముందుకు పోతుంది మా ప్రభుత్వం. ఇక్కడున్న దళిత, గిరిజన శాసనసభ్యులు ఒక్కసారి చూసుకోవాలి, ఎందుకంటే ఎస్సీ కార్పోరేషన్‌ను గత పాలకుల కాలంలో నిర్వీర్యం చేయబడింది.

11.30 am

గతంలో శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా పేదలకు ఆరోజు ఎకరానికి రూ.50,000 లు డబ్బులిచ్చి, వాళ్లకు ఆరోజు మేం భూమిని కొని పెట్టాం. మీ 10 సంవత్సరాల కాలంలో మీరు చెప్పుకునే గొప్ప గొప్ప నాయకులు ఎవరైతే ప్రభుత్వ పాలకులుగా పనిచేశారో, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా సెంటు భూమిని కొనిపెట్టారా అని నేను ప్రశ్నిస్తూ ఉన్నాను. ఎస్సీ కార్పోరేషన్ వ్యవస్థ ఏదైతే ఉందో దానిని నిర్వీర్యం చేసి, దళిత వర్గాల ప్రజలకు అందాల్సిన ఫలాల్ని అందకుండా చేసి మీరు ఇవాళ దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడటం అనేది చాలా హాస్యాస్పదం అని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మళ్లీ ఇవాళ తెలుగుదేశం ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ

నారా చంద్రబాబునాయుడుగారు వచ్చిన తర్వాత NSFDCతో కూడా మాట్లాడి, ఇవాళ రాష్ట్ర ప్రభుత్వమే గ్యారంటీలిచ్చి National SC Federation Corporation ద్వారా దళితులకు రుణాలిచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కూడా నేను తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ చప్పట్లు)

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంటే the sunrise State. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత మన దగ్గర పరిశ్రమలు లేవు, గతంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఐ.టి. పరిశ్రమను తీసుకొచ్చి, మనం అభివృద్ధి చేస్తే, ఇవాళ ఐ.టి. పరిశ్రమ ఇక్కడ రూ.50,000 నుంచి 60,000 కోట్ల ఆదాయాన్ని సంపాదించే పరిస్థితికొచ్చింది. ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు లేవు, ఐ.టి. రంగం లేదు, టూరిజం లేదు. మరి ఇటువంటి పరిస్థితిలో ఈ రాష్ట్రానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే విధంగా ఈ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు కృషి చేశారనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఇవాళ ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఎక్కని గడప లేదు, దిగని గడప లేదు. ఎక్కడెక్కడ ఎవరైతే పారిశ్రామిక వేత్తలు ఉన్నారో, వాళ్లందర్నీ కూడా ఈ రాష్ట్రానికి రావాలి, పరిశ్రమలు పెట్టండి, మీకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని చెప్పి పారిశ్రామిక విధానాన్ని ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా, ఇవాళ మనం చూస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం CIA తో కలిసి విశాఖపట్నంలో ఒక పారిశ్రామిక పెట్టుబడి సదస్సు నిర్వహిస్తే, దాదాపు 40 దేశాలకు సంబంధించిన ప్రతినిధులు వచ్చారు. ఈ రాష్ట్రంలో అక్కడికి వచ్చిన వివిధ కంపెనీల ప్రతినిధులతో కలిసి దాదాపు రూ. 4.63 లక్షల పెట్టుబడుల కోసం MoU లు కుదుర్చుకున్న విషయం గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, మనది కొత్త రాష్ట్రం. కచ్చితంగా, కొత్త రాష్ట్రంలో ఉన్న బలం ఏంటి, మనకున్న బలాన్ని ప్రపంచానికి ఏవిధంగా చాటాలి, ఇక్కడ ఆకర్షణీయమైన ప్రాంతాలేంటి? ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టుకోవడానికి ఆస్కారం ఉంది, ఎక్కడెక్కడ ఇక్కడ ఇతర పారిశ్రామిక రంగం రావడానికి ఆస్కారం ఉందని, ఇవాళ మనం ప్రతీ ఒక్కరికీ కూడా చెప్పుకోవలసిన అవసరముంది. ప్రతీ ఒక్కరికీ కూడా తెలియజేయాల్సిన అవసరముంది. ప్రతీ ఒక్కరినీ కూడా ఈ రాష్ట్రానికి ఆహ్వానించవలసిన అవసరముంది. దాంట్లో భాగంగానే ఎంతోమంది దేశ, విదేశీ ప్రతినిధులు వస్తున్నారు. ఈ రాష్ట్రంలో వివిధ రంగాలకు సంబంధించి మేము మీకు సహాయ సహకారాలు అందజేస్తామని వస్తున్నారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేయడం జరిగిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఆవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పెట్టుబడులకు మార్గం సుగమం చేయాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు కృషి

చేస్తున్నారన్న విషయాన్ని ఒకసారి ఆలోచన చేసుకోవాలని చెప్పి నేను గుర్తు చేస్తున్నాను. మన రాష్ట్రానికి ఆర్థిక లోటు ఉంది. నిధులు లేవు. మనది పారిశ్రామిక ప్రాంతం కాదు, వ్యవసాయక ప్రాంతం. ఇటువంటి పరిస్థితిలో ఈ రాష్ట్రానికి ఉన్న ఒకే ఒక పెట్టుబడి మన నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారే. (అధికార పార్టీ చప్పట్లు)

ఈనాడు ప్రభుత్వం ఎన్నో నిర్ణయాలు తీసుకొంటోంది. ఒక ఐ.టి. పాలసీ, ఒక హార్డ్‌వేర్ పాలసీ, ఒక టూరిజం పాలసీ తీసుకున్నారు. ప్రతీ విధానానికి కూడా ఒక విధానాన్ని తీసుకొచ్చి, ఇవాళ ప్రభుత్వం ఒక పూర్తి పారదర్శకత్వమైన విధానంతో ఎవరైనా సరే ఇక్కడ ఇండస్ట్రీ పెట్టాలని వస్తే 21 రోజుల్లో వాళ్లకి అనుమతి ఇచ్చే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది.

అధ్యక్షా, ఈనాడు ఎవరైతే గత ప్రభుత్వంలో సంవత్సరాల తరబడి, పారిశ్రామిక రంగానికి అందజేయవలసిన రాయితీలు అందజేయని పరిస్థితిలో ఇవాళ చంద్రబాబునాయుడుగారు వచ్చిన తర్వాత రూ.1400 కోట్లు పారిశ్రామిక రాయితీలు గత ఐదారు సంవత్సరాల నుంచి ఇవ్వకుండా ఉన్న రాయితీలు ఏవైతే ఉన్నాయో, ఆ రూ.1400 కోట్లు ఇచ్చిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం. ఎందుకంటే ఈనాడు మనమందరం కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈనాడు మనం ఒకసారి ఆలోచిస్తే, ఎన్నికల సందర్భంగా ఈ ప్రభుత్వం ఎన్నో హామీలిచ్చింది. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో, వాటిని అమలు చేసే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్న విషయం గుర్తు చేస్తున్నాను.

ఇందాక చెప్పాను. పింఛన్లు ఏవైతే ఉన్నాయో, రూ.200 లు నుంచి రూ.1,000 లు ఇవ్వడం జరిగింది. అలాగే ఉద్యోగులకు సంబంధించి రిటైర్మెంట్ వయసు 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచడం జరిగింది. అలాగే రైతు రుణ మాఫీ గురించి ఈ సభలోనే ఉదయం చర్చ జరిగింది. దాదాపు రూ.24,000 కోట్లు రైతులకు సంబంధించి మూడు సంవత్సరాల కాలంలో చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. దాంట్లో రూ.7,800 కోట్లు తొలి విడతగా విడుదల చేశారు, రెండో విడతగా విడుదల చేయబోతున్నారు.

అదేవిధంగా ఈరోజు డ్వాక్రా మహిళలకు సంబంధించి, ఏదైతే ప్రతీ ఒక్క మహిళకు రూ.10,000 చొప్పున ఇస్తామని చెప్పారో, దానిలో ఇప్పటికే రూ.3,000 లు వాళ్ల అకౌంట్స్‌లో వేశారు. (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం) ఏదైతే ప్రభుత్వం అపరాధపు వడ్డీ ఎవరైతే కట్టలేదో దానికి సంబంధించిన నిధులు కూడా వాళ్ల ఖాతాలలో వేయడం జరిగింది.

అధ్యక్షా, నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. నేను ఇక్కడే కూర్చుంటాను. నేను అనుకోవడం ప్రతిపక్ష నాయకుడు అనుకుంటా ముష్టి రూ.3,000 లు అంటారు. మరి ఆయనకు రూ.3,000 లు అనేది ముష్టే అవ్వొచ్చు. ఆయన స్థాయిలో ఆయనకు. కానీ

అత్యంత సామాన్యమైన పేదవాడికి రూ.3,000 ల యొక్క విలువ సామాన్యుడికి, పేదవాడికి తెలుస్తుంది గానీ, అటువంటి గొప్ప ధనవంతుడైన అపర కుబేరుడికి అది ముష్టి లాగే కనపడుతుందనే దాంట్లో ఎటువంటి సందేహం కూడా లేదు. (నవ్వుతూ) ఇక్కడ ఒక సమస్య ఉంది. ఎందుకంటే చాలామంది కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు ప్రతిపక్షంలో ఉన్నారు. చరిత్ర తెలియదు. చరిత్ర తెలియకపోవడం వల్ల వాళ్లు ఏం అనుకుంటున్నారంటే, ఒక్కసారి ఈ సభలోకి వచ్చిన తర్వాత అసలు మేమేదో చేయగలమనుకున్నామే కాని ఇక్కడంతా చూస్తుంటే పరిస్థితులంతా వేరేవిధంగా ఉన్నాయని ఆశ్చర్యపడేలా ఉంది వాళ్ల పరిస్థితి. (ప్రతిపక్షంచే అభ్యంతరం) నేను ఎక్కువగా మాట్లాడను. నేనేం మాట్లాడినా, నేను ఏమి మాట్లాడినా అథారిటీతో, కాన్ఫిడెంట్‌తో మాట్లాడతాను. నాకేం అభ్యంతరం లేదు. మీరు చెప్పేది ఏదైనా సరే, దేనికైనా సరే సమాధానం చెప్పే పరిస్థితి నాకుంది. దానికేం భయం లేదు. పాపం జగన్మోహన్‌రెడ్డి మాయలో పడి వాళ్లు కూడా చెడిపోతున్నారు. అదీ సమస్య ఇక్కడ. ఎందుకంటే..

అధ్యక్షా, ఎప్పుడైనా సరే మన పిల్లల్ని స్కూల్‌కు పంపిస్తాము. స్కూలుకు పంపించినప్పుడు ఆ పిల్లలు, ఆ స్కూలేంటి, ఆ హెడ్ మాస్టర్ ఏంటి, చదువు ఏవిధంగా చెప్తారనేది మనం ఆలోచిస్తాం. కాకపోతే వాళ్లు, (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నుద్దేశించి) వాళ్ల హెడ్ మాస్టరు సరైనవారు కాదు కాబట్టి, చెడ్డవారు కాబట్టి వాళ్ల భావజాలం, వాళ్ల భావాలన్నీ అన్నీ ఆ రకంగానే ఉంటాయి. అది వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాను. (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

అధ్యక్షా, ఈనాడు ఇంకో ప్రధానమైన అంశం గురించి వివరించ వలసి ఉంది. అధ్యక్షా, నాకు బాగా గుర్తు. గతంలో 2014వ సంవత్సరానికి ముందు ఈ రాష్ట్రంలో గ్రామాలలోకి వెళ్తే కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియదు, ఎప్పుడు పోతుందో తెలియదు. (ఈ సమయంలో ప్రతిపక్షం నుంచి అంతా మీ గొప్పే అని వినపడింది) మా గ్రామాలన్నీ కూడా 8 నుంచి 10 గంటలు అంధకారంలో ఉండేవి. రైతులు కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గృహాల్లో 8 నుంచి 10 గంటలు విద్యుత్ కోతలుండేవి. అటువంటి పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత ఇవాళ గృహాలకు నిరంతర విద్యుత్ ఇస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. (అధికార పార్టీ చప్పట్లు) ఇవాళ రైతులకు నిరంతరంగా 7 గంటలు విద్యుత్ ఇస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం. ఈ ప్రభుత్వం చేసిన నిర్ణయాల వల్ల, ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఈ రాష్ట్రంలో విద్యుత్ రంగం గణనీయమైన ప్రగతిని సాధించింది. ఇవాళ పరిశ్రమల దగ్గర్నుంచి, గృహాల దగ్గర్నుంచి రైతులందరికీ కూడా నిరంతర విద్యుత్ ఇచ్చే పరిస్థితిని తీసుకురావడానికి ఈనాడు ఈ ప్రభుత్వం ముందుకొచ్చిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

చివరిగా అత్యంత ప్రధానమైన అంశం. (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు రాజధానా అని అన్నారు) రాజధాని గురించి మిత్రులు బాగా గుర్తు చేశారు. ఎందుకంటే మనందరం చరిత్రను చదువుతాము. (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు అందుకే ఇవాళ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేశారని అన్నారు) జపాన్ లాంటి నగరం మీద అణుబాంబు వేసిన తర్వాత జపాన్ దేశాన్ని పునర్మించుకోడానికి పౌరులందరూ కూడా కష్టపడి పనిచేసి ఇవాళ ఈ దేశంలో అత్యధికమైన విదేశీ సంపద ఎక్కడుందంటే జపాన్ దేశంలోనే. నేను విజ్ఞప్తి చేసేదేమంటే, రాజకీయాలు మనకు నిత్యం ఉంటాయి. నిత్యం మనం రాజకీయాలు చేస్తుంటాం. రాజకీయపరమైన పోరాటాలు చేస్తూ ఉంటాం. రాజకీయంగా విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటూ ఉంటాం. కానీ ఇవాళ రాజధాని గురించి మనం ఒక విషయం అయితే చెప్పాల్సిన అవసరముంది. ఎందుకంటే ఈ రాష్ట్రానికి రాజధాని అంటూ లేని పరిస్థితిలో.. (ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు సభలో నుంచి బయటకు వెళ్లడం జరిగింది.)

11.40am (16)

జగన్మోహన్ రెడ్డి గారు కూడా ఉంటే బాగుంటుంది.

ఎందుకంటే, ఈ రాష్ట్రానికి రాజధాని అంటూ లేని పరిస్థితుల్లో, నిలువ నీడలేని పరిస్థితుల్లో, ఎక్కడ పాలన సాగించాలో తెలియని పరిస్థితుల్లో, చంద్రబాబునాయుడు గారు ఈ సభలో రైతాంగానికి ఒక ప్రకటన చేసి, గుంటూరు జిల్లాలో కృష్ణానదికి అటూ, ఇటూ ఉన్న ప్రాంతంలో రాజధాని ఏర్పాటు చేస్తాం, రైతులారా రండీ, కదలి రండి అని పిలుపునిస్తే, 9000 మంది పైబడిన రైతులు ముందుకు వచ్చి, తమ ప్రాణంగా భావించే భూమిని, చంద్రబాబునాయుడు గారిపైన నమ్మకం మీద, 33,250 ఎకరాల భూమిని ఈ ప్రభుత్వానికి అప్పజెప్పిన వాస్తవాన్ని మనం గుర్తుంచుకోవాలని తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

ఒకసారి చరిత్ర చూడండి. ఈ దేశంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా, భూ సమీకరణ పేరుతో, రైతులు స్వచ్ఛందంగా వచ్చి, 33250 ఎకరాలను ఈ ప్రభుత్వానికి ఇచ్చారు. ఈ రాష్ట్రానికి రాజధాని లేదు, కాబట్టి రాజధానికి మా భూములివ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని రైతాంగం ముందుకు వచ్చి భూములను అప్పజెప్తే, అధ్యక్షా, ఎంత ఆవేదన కలుగుతూ ఉందంటే, ఎన్ని కుట్రలూ, కుతంత్రాలు, ఎత్తులు, పై ఎత్తులు, జిత్తులు చేస్తున్నారు.

ఈరోజు ఈ రాష్ట్రం ఉన్నటువంటి పరిస్థితి ఏంటి? మీరూ, మేమూ ఈ రాష్ట్రంలో ఉన్నాం. ప్రజలు మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. మాకు ఐదేళ్ళ పాలన కోసం అధికారాన్ని ఇచ్చారు. ఈ రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్న పరిస్థితుల్లో, రాజధాని లేని పరిస్థితుల్లో, ఎక్కడి నుండి పాలన

సాగించాలో తెలియనటువంటి ఈ రాష్ట్రంలోని ప్రత్యేక విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్షంగా మీ బాధ్యతేమిటని ప్రశ్నిస్తున్నాను. ఒక ప్రతిపక్ష నాయకుడిగా మీ బాధ్యత ఏమిటి? ఒక ప్రతిపక్షంగా మీ బాధ్యతేమిటని సూటిగా ప్రశ్నిస్తున్నాను. మీరొక ఛానెల్ పెట్టుకొని, మీరొక పేపర్ పెట్టుకొని... ఆ ప్రాంతం మీద, ఈ రాష్ట్రం మీద ఎందుకు విషం చిమ్ముతున్నారని అడుగుతున్నాను.

అధ్యక్షా, రాజకీయాల్లో పగలుంటాయి. కానీ, చావు సమయంలోనో, పెళ్ళిళ్ళప్పుడో మనం ఇళ్ళకు వెళ్తుంటాము. ఎవరైనా చనిపోయారని తెలిస్తే, వాళ్ళు మనకు శత్రువైనా సరే మనం వెళ్తాం. వాళ్ళని పలకరిస్తాం. లేదా మా ఇంట్లో పెళ్ళని ఎవరైనా చెబితే, వాళ్ళింటికి వెళ్తాం. అధ్యక్షా, రాజధాని శంకుస్థాపన ఈ రాష్ట్ర ప్రజల పండగ.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

అటువంటి పండగ సందర్భంలో అందరినీ గౌరవించాలి, సగౌరవంగా ఆహ్వానించాలని మంత్రుల బృందాన్ని వేసిన ముఖ్యమంత్రి గారు, దేశంలో ఉన్న ప్రముఖుల నుండి, రాష్ట్రంలో ఉన్న ప్రముఖుల వరకు ఆహ్వానించారు. అధ్యక్షా, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎవరంటే, చంద్రబాబునాయుడు గారి పేరు చెప్తారు. ఈ రాష్ట్రానికి ప్రతిపక్ష నాయకుడు ఎవరంటే, ఎవరిపేరు చెప్పాలి? నాకు ఇష్టమున్నా, లేకపోయినా జగన్మోహన్‌రెడ్డి గారి పేరు చెప్పాలి. అదేవిధంగా వారికి ఇష్టమున్నా, లేకపోయినా రాష్ట్ర రాజధాని శంకుస్థాపనకు ఆహ్వానాన్ని ఇవ్వడానికి వెళ్తే, తలుపులేసుకున్న ఘన చరిత్ర కలిగిన మీ నాయకుడు, మీ పార్టీ, మీకు అసలు ఏవిధంగా మాట్లాడే హక్కు ఎక్కడుందని మిమ్మల్ని అడుగుతున్నాను. అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కలిసి ఉన్నప్పుడు, ఆంధ్ర ప్రాంతం మీద విద్వేషం చిమ్మిన పక్క రాష్ట్రంలోని ముఖ్యమంత్రి వస్తాడు. ఈ రాష్ట్రంలోని ప్రజలు ఎన్నుకుని, ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు అప్పజెప్పిన... జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర రాజధాని శంకుస్థాపనకు రాలేదంటే, దాని అర్థమేమిటి, పరమార్థమేమిటి అని నేనడుగుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం వ్యక్తం చేయబడగా, అందుకు కొందరు అధికార పక్ష సభ్యులు స్పందించడంతో ఇరువురి మధ్య స్వల్ప వాద, ప్రతివాదాలు నడిచాయి)

అధ్యక్షా, నేను ఈ మాటలను చాలా ఆవేదనతో మాట్లాడుతున్నాను. అధ్యక్షా, ఇవాళ ఒకటి చాలా స్పష్టంగా కనబడుతోంది.

(ప్రతిపక్ష సభ్యులు మీ దోపిడీ అన్నారు.)

జగన్మోహన్ రెడ్డి గారికి ఈర్ష్య ఉంది, అసూయ ఉంది. ఎందుకంటే, నేను ముఖ్యమంత్రిని కావాలి, కానీ ప్రజలు ముఖ్యమంత్రి అనే అధికారం నాకు ఇవ్వలేదు, చంద్రబాబునాయుడు గారికి ఇచ్చారనే అక్కసుతో, ఈ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి, రాజధాని నిర్మాణాన్ని అడుగడుగునా అడ్డుకోవడానికి ఎన్ని కుట్రలు. కొంతమంది గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేస్తారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు అయిన తరువాత, నాకు గుర్తున్నంతవరకు నాలుగు సార్లు కేవలం రాజధాని అంశం మీద ఆందోళన చేశారు. ఎందుకని నేనడుగుతున్నాను. ఎందుకు?

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అభ్యంతర వ్యక్తం చేయబడింది)

33250 ఎకరాల భూములిచ్చిన రైతులెవ్వరూ వీళ్ళను పిలవలేదు. కేవలం రాజకీయం కోసం, రాజకీయ పరమైన స్వార్థం కోసం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరగకూడదని కుట్రలు, కుతంత్రాలు చేస్తున్న ఫలితమది. అధ్యక్షా, మనందరికీ ఇబ్బందులుంటాయి. ఇబ్బందులున్న పరిస్థితుల్లో మనమంతా కలిసి నడవాల్సిన అవసరం లేదా? ఇవాళ ఈ దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉంది, అంటే అది ఆంధ్రప్రదేశ్ మాత్రమే. కాబట్టి, మనం కలిసి ముందుకు నడుద్దాం. సమన్వయంతో వెళ్దామన్న ఆలోచన కనీసమైన ఇంగిత జ్ఞానం ప్రతిపక్షానికి లేకపోవడం చాలా బాధాకరం.

అధ్యక్షా, ఈనాడు సాక్షి పత్రిక, సాక్షి ఛానల్ ద్వారా ఈ రాష్ట్రం మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. అభూత కల్పనలు. అవాస్తవాలు. సత్యదూరమైన వార్తలు రాసి, ఈ రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే కుట్ర సాక్షి ఛానల్, సాక్షి పత్రిక చేస్తోంది. నేనడుగుతున్నాను. వ్యక్తులుగా మా ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేయండి. మాకు బాధలేదు. మేము రాజకీయంగా ఎదుర్కొంటాం. ఎంతో మందిని చూశాం. వాళ్ళ తండ్రి రాజశేఖర రెడ్డి గారి నుంచి... వారు అక్కడ నిలబడి, మావైపు చేతులు చూపించి మీలో ఎవరు గెలుస్తారో నేనూ చూస్తాను అంటే, గెలిచి ఈ అసెంబ్లీకి వచ్చాము. మీ దయాదాక్షిణ్యాల మీద మేము లేము. ఈ రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే హక్కు మీకు ఎవరిచ్చారని సాక్షి ఛానల్‌నీ, సాక్షి టీవీని అడుగుతున్నాను. మీకా అధికారం ఎవరిచ్చారని నేను ప్రశ్నిస్తున్నాను. మాలాంటి రాజకీయ నాయకుల కేరక్టర్‌ని అశాసినేషన్ చేసే హక్కు మీకు ఎవరిచ్చారని నేనడుగుతున్నాను. మీకు దమ్ము, ధైర్యం ఉంటే, రాజకీయాలే చేద్దామనుకుంటే, రాజకీయంగా ఎదుర్కొందాం, రాజకీయ పరమైన పోరాటాలు చేద్దాం. రాష్ట్ర ప్రభుత్వం యొక్క విధి విధానాల మీద తప్పులుంటే, వాటిమీద మాట్లాడండి గానీ, అవాస్తవాలు, అభూత కల్పనలు చేసి ఈ రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదు, పెట్టుబడులు పెట్టేవాళ్ళు ఎవరైనా వస్తే, వాళ్లని వెనక్కి పంపించాలని మీరు ఆ ఛానల్‌నీ, ఆ టీవీని అడ్డంపెట్టుకుని ప్రయత్నిస్తున్నారనేది వాస్తవం కాదా అని ప్రశ్నిస్తున్నాను. అధ్యక్షా, వ్యక్తులుగా మనం ఎంతకాలం ఉంటామో తెలియదు. భగవంతుడు అవకాశం ఇచ్చినంత కాలం ఈ భూమి

మీద ఉంటాం. మనం ఎప్పుడో పోతాం. పోయిన తరువాత ఉండేది ఈ రాష్ట్రం. పోయిన తరువాత ఉండేది ఈ భూమి.. మన భవిష్యత్ తరాల కలల స్వప్నం ఈ రాజధాని. అటువంటి ఈ రాజధానికి సహకరించాల్సిన బాధ్యత మీకు లేదా అని నేనడుగుతున్నాను.

(ఆ సందర్భంలో కొందరు ప్రతిపక్ష సభ్యులు 'మీ దోపిడీకి ఎవరు సహకరిస్తారు?' 'మీ దోపిడీకి సహకరించాలా?' అంటూ సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను ప్రశ్నించారు)

అధ్యక్షా, ఏ కేరక్టర్‌ని అయితే అశాసినేట్ చేశారో...

(ఆ సందర్భంలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ జ్యోతుల నెహ్రూ తో మరి కొందరు ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతిని ఉద్దేశిస్తూ 'అధ్యక్షా, ఇది గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడమా, లేక జగన్ గారిని విమర్శించడమా' అనడం వినిపించింది)

దానిలో నేను కూడా ఉన్నాను. నేనూ బాధితుణ్ణే.

(కొందరు ప్రతిపక్ష సభ్యులు 'సి.బి.ఐ. ఎంక్వైరీ వేయించండి' అంటూ అభ్యంతర తెలుపగా, అందుకు అధికార పక్ష సభ్యులు కూడా స్పందించడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

**11.50 AM**

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం మీకు చెప్పాల్సిన అవసరం ఉంది. నామీద ఒక ఆర్టికల్ రాశారు. నేను ఒక వాగు పోరంబోకు భూమిని ఎవరికో ఇచ్చానని రాశారు. ఎందుకంటే ఒక అంశం మీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) రాసే వార్తలలో అవాస్తవం ఏమిటో. దీనిలో ఒక్కసారి చూస్తే, ఏదైతే సాక్షి పేపర్ రాసిందో, సాక్షి చానల్ నాపై పుంకాలుపుంకాలుగా టెలికాస్ట్ చేసిందో, దానికి సంబంధించి పట్టా ఎవరు ఇచ్చారు.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ మైక్ లేకుండా మాట్లాడుతూ 'చర్చకు పెడితే తేలుతుంది' అన్నారు)

1993లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. ఎవరెవరికి ఇచ్చారు, 274/B6-80 Cents, 274/B7-96 Cents Lankapalli Bhikshalu S/o Kotaiah, 274/B8- 2 acres 12 Cents Venna Pedda Atchi Reddy అనే పేరు మీద 274/B6-81 Cents Kanuganti Ratnamma W/o Subbaiah ఇవి 1993లో మార్కెట్ విలువ మీద ఇచ్చిన పట్టా. ఆ సమయాలలో నేను రాజకీయాలలో లేను. ఎక్కడో చదువుకుంటూ ఉన్నాను. ఆరోజు ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. వీళ్లకు మార్కెట్ పట్టా 1993లో ఇస్తే, వాళ్ల నుంచి 2009లో కొనుక్కున్నది ఎవరు? 274 same document లో ఆ 3 ఎకరాల 89 సెంట్స్ Devarapu Sambaiah S/o

Pullaiah 2009 లో ఆయన కొనుక్కున్నారు. అది నాకేమి సంబంధం అని నేను ప్రశ్నిస్తున్నాను. నేను ఇచ్చానా వారికి పట్టాలు. నేను ఉన్నప్పుడు కొనుక్కున్నారా వారు. ఇటువంటి తప్పుడు వార్తలు రాస్తే...

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు సీబిఐ ఎంక్వాయిరీ చేయించండి అన్నారు)

అది మార్కెట్ పట్టాని సాక్షి పేపర్, సాక్షి చానల్‌లో వాగు పోరంబోకు భూమిని నేను కొట్టేశానని చెప్పి అభూతకల్పనలు చేస్తే, నా క్యారక్టర్ assasination చేయడానికి ప్రయత్నిస్తే నేను Police complaint ఇచ్చాను. కచ్చితంగా ఎవరైతే ఈ అవాస్తవాలు, వాస్తవ దూరమైన, వాస్తవ సత్యదూరమైన అవాస్తవాలు ప్రచురించి మా ప్రతిష్టతకు భంగం కల్గించే వారిపై నేను కేసు పెట్టాను. చర్యలు తీసుకోండని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెండవది అధ్యక్షా, నేను కోరుతున్నాను జగన్మోహన్ రెడ్డి. . .

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు సీబిఐచే విచారణ చేయించండి అన్నారు)

నిన్న మా మిత్రులు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు, పాపం సీబిఐ గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి గారి తండ్రి గారు ఉన్నప్పుడు రూ.43,000 కోట్లు (చిల్లర నాకు గుర్తుకు లేదు) అన్ని వేల కోట్లు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఆయన అక్రమార్జన చేశారని ఆల్‌రెడీ మీమీద (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) నిర్ధారించబడింది. ఆ నిర్ధారించిన డబ్బుని కట్టి మాట్లాడాలని మా మంత్రులు అడిగారు. దీనిపై స్పందించండి, మీరు కడతారో ఏమిటో స్పందించండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

స్పందించండి మీరూ. మేము కాదన్నామా స్పందించండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులచే సభకు అంతరాయం)

అధ్యక్షా, నా మీద...

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి గారు తన సీట్లో నుంచి లేచి 'ఏది పడితే అది మాట్లాడనిస్తున్నారు, ఏమి సార్ ఇది, ఇది న్యాయమా సార్' అని అన్నారు)

రాయండి, మాకు అభ్యంతరం లేదు. మేము రాజకీయాలలో ఉన్నాం, ఎదుర్కొంటాం, కోర్టులకు వెళతాం, కేసులు పెడతాం ఏమైనా చేస్తాం కానీ ఈ రాష్ట్రంపై విషం చిమ్మొద్దని నేను కోరుతున్నాను. అయ్యా, దోపిడీ వారసత్వం ఎవరిది?

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు స్పందిస్తూ 'దోపిడీ మీది' అని అన్నారు)

ఈ రాష్ట్రంలో 1,73,000 ఎకరాలు అప్పనంగా దోచిపెట్టిన మూడు లక్షల కోట్ల విలువైన భూమిని దోచిపెట్టిన వారసత్వం మీది (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి).

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేసి వేల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు అప్పనంగా కట్టపెట్టిన ఘనచరిత్ర మీది.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులచే సభకు అంతరాయం)

దోపిడీ గురించి చెప్పాలంటే.... చివరకు ఈ దేశ ప్రతిష్ట వోక్స్‌వ్యాగన్ లాంటి దానిలో ఈ దేశాన్ని కూడా తాకట్టు పెట్టిన ఘనచరిత్ర మీది. అధికారాన్ని ఉపయోగించుకొని ఔటర్ రింగ్ రోడ్డులో అక్రమాలకు పాల్పడ్డారని సీబిఐ నిర్ధారించిన చరిత్ర మీది. ఆ దోపిడీ వారసత్వం మీది.

(అధికారపక్ష, ప్రతిపక్ష సభ్యులు వారి వారి సీట్లోనుంచే 'హే..హే' అని అరవ సాగారు)

దోపిడీలే వారసత్వంగా వచ్చిన మీకు అన్నీ దోపిడీలే కనపడతాయి గానీ ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు కనపడకపోవడం బాధాకరం.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు 'వెన్నుపోటు గురించి చెప్పు' అని అన్నారు)

చివరగా నేను కోరేది ఒకటే అధ్యక్షా. మాట్లాడితే చాలా చెప్పాలి ఎందుకంటే. . . చివరికి ఏమంటె తల ఎక్కడ పెట్టుకోవాలో తెలియని పరిస్థితి మీకు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) వస్తుంది.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి తన సీట్లో నుంచి మరలా లేచి 'ఏది పడితే అది మాట్లాడుతున్నారు, ఏమి సార్ ఇది' అని అన్నారు)

నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా నేను కోరేది ఒక్కటే, విజ్ఞప్తి చేసేది ఒక్కటే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మిగతా రాష్ట్రాలతో పోల్చుకున్నప్పుడు, ఒక ప్రత్యేకమైన పరిస్థితులలో మనం ఉన్నాం. ఏ రాష్ట్రం ఎదుర్కోలేని ఇబ్బందులలో మనం ఉన్నాం. అటువంటి ఇబ్బందికరమైన పరిస్థితులలో ఈ

రాష్ట్రం ఉంది. నేను కోరేది ఒక్కటే. ఈ రాష్ట్రం ఎదుర్కొంటున్న ఈ విపత్కరమైన పరిస్థితుల నుంచి, ఈ రాష్ట్రం అభివృద్ధివైపు నడవాలంటే ఒక మంచి ఆలోచనతో మనం ముందుకు నడవాలి. సమన్వయంతో ముందుకు నడవాలి. కాబట్టి నేను కోరేది ఒక్కటే. గౌరవ ప్రతిపక్ష నాయకుడికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ఈ రాష్ట్రంపై విద్వేషం వద్దు, ఈ రాష్ట్ర ప్రజలపై అక్కసు వద్దు. కేవలం తనకు అధికారం దక్కలేదనే అక్కసుతో, అసూయతో, ఈ రాష్ట్రాన్ని రావణకాష్టంగా చేసే ప్రయత్నం చేయవద్దు. ఒక బాధ్యతగల ప్రతిపక్షంగా సహకరించండి. సమన్వయంతో పనిచేద్దాం. ఈ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడదాం. ఈ రాష్ట్ర ప్రజలు మీకు, మాకు కొన్ని బాధ్యతలు అప్పజెప్పారు. మన బాధ్యతలను మనం సమర్థవంతంగా నిర్వహించుకుంటూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిద్దామని తెలియజేస్తూ గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించే అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను. జైహింద్.

మిస్టర్ స్పీకర్ ః బొండా ఉమామహేశ్వర రావు గారూ.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు(విజయవాడ-సెంట్రల్) ః అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ఇప్పటిదాకా నా సహచర శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

ఇవాళ ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు గవర్నర్ గారి ప్రసంగం అద్దం పట్టింది. ఒక పాలసీ డాక్యుమెంట్‌గా, ప్రభుత్వ విధానాలకు సంబంధించిన ఒక విధానపత్రంగా గవర్నర్ గారి ప్రసంగం జరగడం చూస్తే ఈ రాష్ట్రంలోని 20 నెలల కఠోర శ్రమ, 20 నెలల పరిపాలనకు అద్దం పడుతూ కొనసాగింది.

(ఈ సందర్భంగా కొంతమంది వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు 'దోపిడీ రాజ్యం' అని అన్నారు)

దోపిడీ మీది (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) బాబూ. మాది కాదు. చెంచల్‌గూడ జైలుకు వెళితే దోపిడి ఎవరిదో, లోపల ఎవరిని పెట్టారో చెబుతారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులచే అభ్యంతరాలు)

ఈ రాష్ట్రంలో కేవలం రెండేళ్ల పరిపాలనలోనే వ్యవసాయ అనుబంధ రంగాల్లో గానీ, నీటిపారుదలరంగంలో గానీ, పారిశ్రామిక విద్యుత్‌సేవా రంగాలలో గానీ ఈ రాష్ట్రం సాధించిన ప్రగతి గవర్నర్ గారి ప్రసంగం ద్వారా అర్థం అయ్యింది. అలాగే మనం ఒక్కసారి రెండు సంవత్సరాలు వెనక్కి వెళ్లాల్సిన అవసరం ఉంది.

ఆరోజు అశాస్త్రీయంగా ఈ రాష్ట్ర విభజన జరిగిన తరువాత 56 శాతం ఉన్నటువంటి జనాభాలో 46 శాతమే రాబడి ఉన్నా రాజధాని లేకపోవడంతో సహా అనేక సమస్యలు ఈ రాష్ట్రంలో ఉన్నా, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మా నాయకుడు చంద్రబాబు నాయుడి గారికి బాధ్యతలు అప్పజెప్పిన తరువాత చెట్ల క్రింద ఉండి పరిపాలించే పరిస్థితి. ఒక కుర్చీ లేదు, ఒక ఆఫీస్ లేదు, ఆ స్థితి నుంచి 20 నెలల పరిపాలనలో ఈ భారతదేశంలోనే పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా రెండో స్థానంలోకి తీసుకొచ్చిన ఘనత మా అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిది.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులచే సభకు అంతరాయం)

**12.00**P.M**. (18)**

ఎందుకంటే వాస్తవాలని వాళ్లు జీర్ణించుకోలేని పరిస్థితి. ఈరోజు భారతదేశంలో 29 రాష్ట్రాలు అయితే పెట్టుబడులకి అనువైన ప్రాంతంగా రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్ని ఈరోజు ప్రపంచం గుర్తించిందంటే ఒక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చంద్రబాబునాయుడుగారు చేసినటువంటి కృషి వల్ల. అలాగే మాకు బాధ్యత ఈ రాష్ట్ర ప్రజలు ఇచ్చినా, మేము దానిని అధికారం అని అనుకోలేదు. అధికారం మాకు వచ్చిందని ఎప్పుడూ భావించలేదు. ఇది మా బాధ్యతగా భావించాం. అహర్నిశలు కఠోర శ్రమ చేస్తూ, 'శ్రమ యేవ జయతే, సత్యమేవ జయతే' అనే సూక్తులను పాటిస్తూ, పరిపాలనను ముందుకు కొన సాగిస్తున్న సందర్భంలో ఇందాక గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడడం చూస్తే మొన్న నాలుగురోజుల నుంచి చూస్తున్నాం. ఈ ప్రభుత్వం మీద మొదటి నుంచి కూడా అడుగడుగునా విమర్శలు కురిపిస్తూ ఈ రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతూ ఈ రాష్ట్ర రాజధాని అమరావతి దగ్గర నుంచి, భోగాపురం విమానాశ్రయం దగ్గర నుంచి, పట్టిసీమ దగ్గర నుంచి ప్రాంతాల వారీగా, కులాల వారీగా అడుగడుగునా ఈ రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని చూపిస్తున్నటువంటి ప్రతిపక్షనాయకుడు దొరకడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్నటువంటి దురదృష్టం. ఎందుకంటే ఇందాక అనేక విషయాలు మా సోదరుడు ధూళిపాళ్ల నరేంద్ర గారు చెప్పారు. ఈరోజు ముఖ్యమైనటువంటి ప్రభుత్వ నిర్ణయం కూడా ఏమంటే 2014వ సంవత్సరంలో ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన మ్యానిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలను కూడా అన్నిటిని అమలు చేస్తూ ముందుకు వెళ్తున్న సందర్భంలో కాపుల రిజర్వేషన్ అనేది ఒక ప్రధానమైన అంశం. 2004లో గౌరవ ప్రతిపక్షనాయకుడి గారి తండ్రి రాజశేఖర్‌రెడ్డిగారు 2004లో మ్యానిఫెస్టోలో పెట్టారు. కాపు సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పిస్తాం అని చెప్పారు. అది పెద్ద కాంగ్రెస్ పార్టీ. ఇది పిల్ల కాంగ్రెస్ అయితే అది తల్లి కాంగ్రెస్ పార్టీ యొక్క మ్యానిఫెస్టో అధ్యక్షా. స్పష్టంగా ఈ మ్యానిఫెస్టోలో కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాలను బి.సి.లలో చేర్చడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, పార్టీ కట్టుబడి ఉందని ఆ రోజు రిజర్వేషన్లు పెట్టారు.

ఆ విధంగా కాపులను దారుణంగా పది సంవత్సరాలపాటు వంచించి, మోసం చేసినటువంటి ప్రభుత్వం ఆనాటి రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం మరియు ఆ తరువాత ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఎందుకంటే అంత దుర్మార్గంగా ఈ సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగా వాడుకుని, ఓట్లు తెచ్చుకుని రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉండి ఎందుకు ఈ సామాజిక వర్గానికి అన్యాయం చేశారు? ఆరోజున జస్టిస్ దాళవ సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతన బి.సి. కమీషన్ ఏర్పాటు చేసి 14 కులాలు ఆ రోజున ఉంటే అందులో 8 కులాలకి రిజర్వేషన్లు కల్పించి కాపు సామాజిక వర్గాన్ని ఎందుకు వీళ్లు వదిలేశారో జగన్మోహన్‌రెడ్డిగారు రాష్ట్రంలో ఉన్నటువంటి కాపు సామాజిక వర్గానికి జవాబు చెప్పవలసిన అవసరం ఉంది. ఈరోజు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో మ్యానిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీకి కట్టుబడి ఒక పద్ధతి ప్రకారం భవిష్యత్తులో చట్టపరంగా, న్యాయపరంగా ఎటువంటి చిక్కులు రాకుండా ఉండడం కోసం బి.సి.కమీషన్‌ని ఏర్పాటు చేసి, ఒక పద్ధతి ప్రకారం ఈ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పించడానికి కృషి చేయడమే కాకుండా ఈ రిజర్వేషన్ల వల్ల ఇప్పుడున్నటువంటి బి.సి.సామాజిక వర్గాలకు మరియు ఎవరికైతే రిజర్వేషన్లు వస్తూ ఉన్నాయో, వాళ్లకి కూడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏ సామాజిక వర్గానికి ఇబ్బంది రాకుండా చెయ్యడం కోసం ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తూ ఉంటే, తునిలో ఒక ఆయన కాపు గర్జన సభ పెట్టుకుంటే దాంట్లో కూడా వీళ్లు దూరి ఇష్టారీతిన విధ్వంసం చేసిన పరిస్థితిని రాష్ట్ర ప్రజలందరూ గమనించారు. అది వాళ్ల నైజం అధ్యక్షా. అట్లాగే బీసీల్లో చేర్చాలని ఈ కాపు సామాజిక వర్గానికున్న 60 సంవత్సరాల కోరిక. ఈ సామాజిక వర్గం రిజర్వేషన్ల స్టేటస్ అడుగుతూ ఉంది. ఈ 60 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొట్టమొదటిసారిగా కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కూడా మా నాయకుడు చంద్రబాబునాయుడిగారిది. ఈరోజు దానికి ఒక చట్టబద్ధత కల్పిస్తూ, నిధులు మంజూరు చెయ్యడం, రిజర్వేషన్ స్టేటస్ కల్పించడం వంటి వాటితో ముందుకు వెళ్తుంటే ఈరోజు అడుగడుగునా కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తారు. ఇంకా అక్కడ రెచ్చగొట్టాలని చూస్తారు. ప్రాంతాల మధ్యన చిచ్చుపెట్టాలని చూస్తారు. ప్రతీ విషయంలో కూడా వీళ్లు చేస్తున్నటువంటి విషయాన్ని కాపు సామాజిక వర్గం చాలా నిశితంగా గమనిస్తుంది.

నేను వారిని అడుగుతున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు ఇక్కడే ఉన్నారు. ఎందుకు కాపుల మీద మీకు అంత కక్ష? మొన్న కాపులు మీ వెనుక లేరనే కదా ఈ సామాజిక వర్గాన్ని నిరంతరం మీరు వెంటాడి వేధిస్తున్నారని జగన్మోహన్‌రెడ్డిగారిని నేను అడుగుతున్నాను. ఖచ్చితంగా ఇది నిజం. ఈరోజు ఈ సామాజిక వర్గానికి మచ్చ తేవాలనే ఆరోజు తునిలో విధ్వంసం సృష్టించి ట్రైన్‌ని తగలబెడితే కాపులకి ఆ మరక అంటించాలని చూశారు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

దర్యాప్తులో అవన్నీ కూడా తేలాయి. సాక్షాత్తు గవర్నరు ప్రసంగంలోనే గవర్నరుగారి బంగ్లాకు వెళ్లినప్పుడే ఆయన బయటికి వచ్చి మా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులని లోపలపెడుతున్నారు ఈకేసులో అని చెప్పి జగన్మోహన్‌రెడ్డిగారే మాట్లాడారు. దానికి ప్రత్యక్ష సాక్షి జగన్మోహన్‌రెడ్డిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి చెప్పాలి.

ఈరోజు ఈ బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు కాపు సామాజిక వర్గానికి కాపు కార్పోరేషన్ ద్వారా ఏర్పాటు చేస్తాననడం వల్ల కాపులలో ధైర్యం వచ్చింది. కాపులలో ఉన్నటువంటి పేద వర్గాలు సంతోషంతో ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో ఏవైతే ఐదు వేల కోట్లు ఐదు సంవత్సరాలకి ఏర్పాటు చేస్తామని చెప్పిందో ఆ ప్రతీ హామిని కూడా నిలబెట్టుకునే విధంగా నిన్న జరిగిన  గవర్నర్‌గారి ప్రసంగంలో వెయ్యికోట్ల రూపాయలు ఈ సామాజికి వర్గానికి పెట్టడం అనేది ఒక చరిత్రాత్మకమైన నిర్ణయం. ఆ ఘనత  ఒక మా పార్టీకి, మా పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడుగారికే దక్కింది అని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేకాదు బిసి స్టేటస్‌కి జస్టిస్ మంజునాథ కమీషన్‌ని ఏర్పాటు చెయ్యడం మరో గొప్ప పరిణామం.  దానిని కూడా తొమ్మిది నెలల్లో నివేదిక కోరడం. అంటే ఈ ప్రభుత్వం కాపులకి మేలు చెయ్యాలని, కాపు వర్గానికి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ఎంత చిత్తశుద్ధితో ఉందో అది జగన్మోహన్‌రెడ్డిగారు అర్థం చేసుకోవాలి. జగన్మోహన్‌రెడ్డిగారు ఆడిస్తున్నటువంటి తూర్పుగోదావరిజిల్లాలో నాయకులు కూడా అర్థం చేసుకోవలసిన పరిస్థితి ఉంది. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డిగారిని కోరేది ఏమిటంటే లోటస్‌పాండ్ నుంచి రిమోట్ కంట్రోల్ ఆపెయ్యమని. చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం కాపులకి ఇచ్చిన హామీలను  నిలబెట్టుకునే పరిస్థితిలోఉన్నందున దయచేసి కులాల మధ్య చిచ్చుపెడుతూ, కాపులని రెచ్చగొట్టే ప్రయత్నాలు చెయ్యొద్దని ఇప్పటికీ మేము కోరుతున్నాం. అమరావతి భూముల మీద అసత్య ప్రచారాలు చేశారు. దానికి ఈరోజు మీరు న్యాయ విచారణ ఎదుర్కొంటున్నారు. నిన్న నరేంద్ర గారు పోలీస్‌స్టేషన్లో కేసు పెట్టారు. అలాగే మంత్రులు ఈరోజు informative scrutiny చేస్తున్నారు. క్రిమినల్ కానీ, సివిల్ సూట్‌లు కానీ మీరు ఎదుర్కోబోతున్నారు. కాకపోతే వారికి అలవాటు అయిపోయింది. ప్రతీ శుక్రవారం న్యాయస్థానాలకు వెళ్లడం, అక్కడ సి.బి.ఐ. కోర్టులు చూడడం అలవాటు అయిపోయి ఇవన్నీ పెద్ద లెక్కలుగా కన్పించడం లేదు. పదహారు నెలలు ఆయన జైలులో విచారణ ఎదుర్కొన్నాడు. అన్నీ కూడా వారికి సర్వసాధారణం అయిపోయాయి.

ఈరోజు ఈ ప్రభుత్వం ఇరవై నెలల  కఠోర శ్రమ వలన పూర్తి స్థాయిలో ఈ రాష్ట్రంలో ఎక్కడో ఉన్నటువంటి వ్యవసాయ రంగం ఈరోజు అభివృద్ధి  చెందిఈ రాష్ట్రం జిడిపి  రెండు అంకెల వృద్ధిని సాధించే దిశగా ముందుకు వెడుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల అనుబంధరంగంలో ఈరోజు 88.04శాతం వృద్ధి సాధించడం జరిగింది. అలాగే అన్ని రంగాలు ముఖ్యంగా వ్యవసాయ రంగం అయితే ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్‌పాలేకర్ గారు

చెప్పినట్లు ఎంతో అభివృద్ధి చెందింది. సుభాష్‌పాలేకర్‌గారు అంటే భారతదేశంలోనే స్ఫూర్తిని ఇచ్చినటువంటి వ్యవసాయ శాస్త్రవేత్త. వారిని తీసుకువచ్చి శిక్షణా కార్యక్రమాలు ఈరోజు ఆ విధానాలను ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకి పెట్టుబడి లేకుండా వ్యవసాయం చేయించడం కోసం సుభాష్‌పాలేకర్ గారిని తీసుకువచ్చి చేస్తున్నటువంటి శిక్షణ వల్ల గానీ, వారి వ్యవసాయ విధానాలను ఈ ప్రభుత్వం ఆచరించడం వల్ల గానీ ఈరోజు రాష్ట్రంలోని రైతాంగానికి అత్యంత మేలు జరుగుతుంది. అలాగే కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ప్రయత్నం. అహర్నిశలు ఈ ప్రభుత్వం పూర్తిగా దానికి కృషి చేస్తోంది. గవర్నర్‌గారి ప్రసంగంలో స్పష్టంగా అది కూడా తెలిపారు. అలాగే మాట్లాడితే రైతు రుణమాఫీ మీద మాట్లాడతారు. గతంలో రైతు రుణమాఫీ వద్దు అని రాజశేఖర్‌రెడ్డిగారు కేంద్రానికి లేఖ వ్రాశారు.

**12.10pm (19)**

ఆ లేఖ కాపీ కూడా ఇక్కడే ఉంది. అలాంటి పరిస్థితి నుంచి రైతు రుణమాఫీ చేయడానికి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరోజు పార్టీ అధ్యక్షుడిగా ముందుకు వచ్చి, ఈరోజున లోటు బడ్జెట్‌లో ఇన్ని ఇబ్బందులున్నా ఇవాళ రూ.24,500కోట్లు రాష్ట్ర రైతాంగానికి ముందుకు వచ్చిన విషయానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి గారు ఎందుకు జీర్ణించుకోవడం లేదో అర్థం కావడం లేదు. ఈరోజు రైతు రుణ మాఫీకి వ్యతిరేకమన్నటువంటి జగన్మోహన్ రెడ్డిగారు రైతు రుణమాఫీ గురించి మాట్లాడటం చూసి రైతులు నవ్వుకుంటున్నారు, రైతులు అసహ్యించుకుంటున్నారు. ఇవాళ, ఈ ప్రభుత్వం తప్పనిసరిగా రైతు రుణమాఫీకి కట్టుబడి ఉంది. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఇప్పటికి ఇచ్చినటువంటి రూ.7,433 కోట్లు కాకుండా అతి త్వరలో రెండో ఇన్‌స్టాల్‌మెంట్ ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అలాగే ఇన్‌పుట్ సబ్సిడీ, సూక్ష్మసేద్యం, బిందుసేద్యం ఇలా ప్రతి విషయంలోనూ, ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి విడిపోయినటువంటి నూతనంగా ఏర్పడిన మన రాష్ట్రం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుంది. అలాగే చాలా ముఖ్యమైన విషయం ఏమంటే గత ప్రభుత్వం రూ.200/- పింఛను ఇచ్చేది. ఆ రెండు వందల రూపాయల్లో రూ.25/-లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టేసేవాళ్లు. ఇవాళ ఈ రాష్ట్రంలో మా మానిఫెస్టోలో ఇచ్చిన హామీని కట్టుబడి, ఇవాళ తల్లులు లాంటి వయసు ఉన్న వృద్ధులకు, తండ్రిలాంటి వయసు ఉన్న వృద్ధులకు, అక్కలాంటి వితంతువులకు, చెల్లెలాంటి వితంతువులకు ఈ ప్రభుత్వం రూపాయి, రూపాయి కూడబెట్టి ఇవాళ రూ.200 నుంచి రూ.1000/-ల వరకు ఐదు రెట్లు పెంచినది ఈ భారతదేశంలో ఒక్క చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం. (బెల్) ఏ ప్రభుత్వం చేయలేదు. ఇంత పెద్ద ఎత్తున ఇవాళ. దాని వలన రూ. 1000/- తీసుకున్న వృద్ధురాలికి తెలుసు, ఆ వెయ్యి రూపాయల విలువ ఏమిటో, చాలా కించపరిచేటట్లు వారిని 1000రూపాయలు ముష్టి పడేస్తున్నట్లు పడేస్తున్నారు. రూ. 3000/- ముష్టి పడేస్తున్నట్లు పడేస్తున్నారని జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడుతున్నారు గానీ, ఆయన దగ్గర లక్ష కోట్లు ఉన్నాయి కాబట్టి ఆయనకు అలా అనిపించదు. ఆ

రూ.1000/-తీసుకునే వృద్ధురాలికి, తల్లి లాంటి, తండ్రి లాంటి వయసు ఉన్న వృద్ధులకు తెలుసు. ఆ రూ.1000/- వాళ్ల అంతిమ దశలో ఏవిధంగా వాళ్లకు ఐదు రెట్లు భరోసా కల్పించేటట్లు ఇవాళ వాళ్లకు ఉపయోగపడుతున్నాయో వాళ్లకు తెలుసు. ఇవాళ 43లక్షల మందికి 13జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛన్లు ఇస్తున్నాం. కనీసం, అప్పట్లో వీళ్లు 4కిలోల బియ్యంను 5కిలోల చేస్తారని చాలా సార్లు రాజశేఖర్ రెడ్డిగారు చెప్పారు. (బెల్) ఏరోజు కూడా చేసిన పాపాన పోలేదు. ఇవాళ ఈ రాష్ట్రంలోని కోటి ముప్పై ఆరు లక్షల రేషన్ కార్డులకు, ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన ఐదు కిలోల బియ్యం ఇస్తున్నాం. ఆ ఐదు కిలోలల్లో ఐదు గింజలు కూడా పక్కదారి మళ్లకుండా E –pass machine లు పెట్టాం. E –pass machine లు పెట్టి పర్‌ఫెక్ట్‌గా వాళ్లకు కుటుంబానికి ఇంతకు ముందు 20కేజీల సీలింగ్ లిమిట్ ఉండేది. దానిని కూడా తీసివేసి వాళ్లకు బియ్యం ఇవ్వడం వలన బ్రహ్మాండంగా పేద వర్గాలకు, ఏ నమ్మకంతో ఈ ప్రభుత్వాన్ని గెలిపించారో ఆ నమ్మకాన్ని వమ్ముచేయకుండా పేద వర్గాలకు, బలహీన వర్గాలకు, బడుగులకు అండగా ఉండటం వలన, వాళ్లందరూ సంతోషం వ్యక్తం చేస్తు ఉన్నారు. ఇవన్నీ కూడా నచ్చని వ్యక్తి ఒక్క జగన్మోహన్ రెడ్డిగారు. ఇంకెవరూ లేరు. ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారు. అట్లాగే ఇవాళ, ఎన్టీఆర్ వైద్య సేవ. చాలా కీలకమైనది. ఇవాళ పింఛన్లు పెంచి, ఆర్థికంగా పేదవాళ్లను ఆదుకుంది ఈ ప్రభుత్వం. బియ్యం కోటా పెంచి ఆహార భద్రత ఇచ్చింది పేదవాళ్లు కడుపు నిండా అన్నం తినాలని ఈ ప్రభుత్వం. పేదవాడి ఆరోగ్యం కూడా అత్యంత కీలకంగా ఈ ప్రభుత్వం తీసుకున్న బాధ్యత. గతంలో 2లక్షల వరకూ ఉన్న ఆరోగ్య సేవ పథకాన్ని 2,50,000రూపాయలు చేయడమే కాకుండా గతంలో కవర్ కానటువంటి వాటిని కూడా ఎన్టీఆర్ ఆరోగ్య సేవలో తీసుకురావడమే కాకుండా, ఇవాళ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌లో బ్రహ్మాండమైనటువంటి వైద్య పరీక్షలన్ని, రక్త పరీక్షలన్ని ఉచితంగా చేసిన ప్రభుత్వం ఈ ప్రభుత్వమేననీ ధైర్యంగా చెబుతున్నాను. (చప్పట్లు) ఇవాళ జగన్మోహన్ రెడ్డి సభ్యులను ఏ నియోజకవర్గం వెళ్లినా చూడమని చెప్పండి , బ్రహ్మాండంగా అన్ని పేద వర్గాలకు వేల రూపాయలు ఖర్చు పెట్టి దొరకనటువంటి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా ఉచితంగానే తీసుకురావడం జరిగింది. (బెల్) అధ్యక్షా, మీరు బెల్ కొట్టకండీ. డైవర్ట్ అవుతుంది. టింగ్ టింగ్ అని కొడితే వెళ్లిపోతాం. ఒక రెండు నిమిషాలు సమయం ఇవ్వండీ. పూర్తి చేస్తాను.

గత ప్రభుత్వం బీసీ వర్గాలను చాలా మోసం చేసింది. కేవలం ఓటు బ్యాంకు వరకు మాత్రమే వాడుకొని వాళ్లను వదిలివేయడం వల్ల పాపం మా బీసీ విద్యార్థి సోదరులు హాస్టల్స్‌లో ఆత్మహత్యలు చేసుకున్నటువంటి సంఘటనలు రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వంలోనూ, కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ జరిగాయి. దానికి నిదర్శనం అనేకం ఉన్నాయి. కనీసం కుల వృత్తులు చేసుకునే వాళ్లకు కూడా గత ప్రభుత్వాలు అండగా నిలబడలేదు. మొట్ట మొదటగా ఇవాళ ఈ రాష్ట్ర చరిత్రలో సబ్‌ప్లాన్‌లు పెట్టించి, ఆ సబ్ ప్లాన్ నిధులను బీసీల కోసం చాలా పకడ్బందిగా అర్హులైన ప్రతిఒక్కరికీ కుల వృత్తులు చేసుకునే వాళ్లకు కుల వృత్తుల సహాయం అందించాం.

పనిముట్లు ఇచ్చాం. 10ఫెడరేషన్‌లకు నిధులు అందజేశాం. బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చాం. ఎస్సీ విద్యార్థులకు సబ్ ప్లాన్ నిధుల ద్వారా సంవత్సరం ఇచ్చే నిధులను నెలవారి కూడా చేశాం. ఇవాళ, ఎస్సీ కులాలకు చెందిన చదువుకునే విద్యార్థులు విదేశాలు వెళ్లి చదువుకోవాలనుకుంటే, అంబేడ్కర్ గారి స్కీమ్ పేరు మీద వాళ్లను విదేశాలల్లో చదివిస్తున్నాం. ఎస్సీ కులాల్లో చదువుకునే విద్యార్థులు గ్రూప్ వన్ గానీ, నేషనల్ లెవల్ కాంపిటేషన్, సివిల్ సర్వీసులో గానీ చదువుకోవాలంటే వాళ్లకు ఢిల్లీలో గానీ, వాళ్లు ఎక్కడ కోరుకుంటే అక్కడ ప్రభుత్వ ఖర్చు మీద వాళ్లకు ట్రైయినింగ్, కోచింగ్ ఇప్పిస్తున్నాం. దాని వలన బీసీల్లో గానీ, ఎస్సీల్లో గానీ, గిరిజనుల్లో గానీ, మైనారిటీల్లో గానీ ఇవాళ బ్రహ్మాండమైనటువంటి ఒక నమ్మకం ఏర్పడింది. ఈ ప్రభుత్వం వల్ల మేము ధైర్యంగా ఈ సమాజంలో బ్రతకగలుగుతున్నాం అనుకుంటున్నారు. అప్పటి పాలకులు పది సంవత్సరాలు మమ్మల్ని అన్ని రకాలుగా వాడుకొని వదిలివేశారు. ఇవాళ, ఈ ప్రభుత్వం వచ్చినతరువాతనే మాకు మేలు కలుగుతుందని వాళ్లు ఆలోచిస్తున్నారు. అంతేగాక, ఈ రాష్ట్రంలోని ఆడపడుచులకు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, దీపం పథకం క్రింద ఆరోజు 33నుంచి 40లక్షల దాకా దీపం కనెక్షన్ ఇచ్చాం. ఈరాష్ట్రంలోని ప్రతి ఆడపడుచు కూడా కట్టె పొయ్యి మీద వంట చేయకూడదని ఇప్పటికీ 11లక్షల వరకు గ్యాస్ కనెక్షన్ ఇచ్చాం. ఇంకా, ఈ రాష్ట్రంలో ఆఖరి మహిళ వరకు కూడా ఇవ్వడానికి ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉంది. దానికి అనేక రకమైనటువంటి చర్యలు తీసుకున్నాం. ఇవాళ మైనారిటిలకు కూడా....

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి " మైనారిటీల గురించి మాట్లాడవద్దు అని అన్నారు")

దుల్హన్ పథకం గానీ అనేక పథకాలు మైనారిటి సంక్షేమం కోసం ప్రవేశపెట్టడమే కాకుండా వక్ఫ్ బోర్డు ఆస్తులను, గత పది సంవత్సరాలల్లో అన్యాక్రాంతమైన ఆస్తులను తిరిగి రప్పించడం కోసం, అలాగే వాళ్లకు అన్ని రకాలుగా మేలు చేయడం కోసం, ఈ ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంది. నిన్న జరిగిన గవర్నర్ గారి ప్రసంగం , తెలుగు జాతి చరిత్రలో ఒక కీలక మలుపు, ముంగిట్లో ప్రస్తుతం ఉన్నాం. అలాంటి రాష్ట్ర విభజన తరువాత, కొత్తగా పాత పేరుతో పిలవబడే కొత్త రాష్ట్రంలో మొన్న జరిగిన గవర్నర్ గారి ప్రసంగంలో ఇవాళ రాష్ట్ర ప్రజలకు ఒక నమ్మకం ఇచ్చినట్టుగా, ఒక ఆశ ఇచ్చినట్టుగా ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో తీసుకోబోయే చర్యల వలన మంచి జరిగింది. చివరిగా కొన్ని విషయాలు చెబుతున్నాను. ఇవాళ కొన్ని వాస్తవాలు అధ్యక్షా, ఈ వాస్తవాలు మీ ముందుకు తీసుకురావడం నా బాధ్యత కూడా లీడర్ అనే వ్యక్తి ఎలక్షన్స్ గురించి ఆలోచిస్తాడు జగన్మోహన్‌రెడ్డిగారిలాగా. కానీ స్టేట్స్‌మెన్ ఎప్పుడూ కూడా రాబోయే జనరేషన్ గురించి ఆలోచిస్తాడు.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి "మా జిల్లాలో ఒక రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు")

మా నాయకుడు, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రాష్ట్ర భవిష్యత్తుకి, రాష్ట్రానికి ఒక స్టేట్స్‌మెన్‌లాగా పనిచేస్తున్నారని, (చప్పట్లు) ఈ సందర్భంగా అందరూ గమనించాలని కోరుతున్నాను. ఒక తెలుగు కవి తన బాధను ప్రపంచ బాధగా అనుకొని ఒక కవిత రాశాడు. మహాకవి శ్రీ శ్రీ గారు ప్రజల బాధను తన బాధగా భావిస్తాడు. జగన్మోహన్ రెడ్డి గారేమో తన బాధను ప్రజల బాధగా ఆలోచించమని ప్రజల మీద రుద్దుతున్నాడు. మా నాయకుడు ప్రజల బాధను తన బాధగా భావించి, (బెల్) ఎప్పుడూ కూడా ఈ రాష్ట్రం ముందు వెళ్లడం కోసం ఆలోచిస్తాడు. గవర్నర్ గారి ప్రసంగంలో, ఆఖరులో వివేకానందుని ప్రసంగంలోని కొన్ని మాటలు చదివారు.

**మ. 12.20 (20)**

దీనిని దయచేసి జగన్మోహన్ రెడ్డి గారు, వైస్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా బాగా వినాలి. వివేకానందుల వారి మాటలు మనందరం ఒకసారి గుర్తు తెచ్చుకోవాలి.

"మన స్థితికి మనమే బాధ్యులం. మనమెలా ఉండాలనుకుంటామో అలాగే ఉంటాము. మనల్ని మనం తీర్చిదిద్దుకునే శక్తి మనకుంది. మన గత చర్యల ఫలితమే మన ఇప్పటి పరిస్థితి అయినట్లయితే ప్రస్తుత మన చర్యలను బట్టే భవిషత్తులో మనం ఎలా ఉండబోయేది అవగతమవుతుంది కాబట్టి మనం ఎలా వ్యవహరించాలో తెలుసుకోవాల"ని వివేకానందుల వారు చెప్పారు. దీనిని జగన్మోహన్ రెడ్డి గారికి ఎందుకు చెబుతున్నానంటే ఇప్పుడు ఆయన కేసుల్లో ఉన్నారు కాబట్టి ఆ కేసుల్లో నిరంతరం ఉండాలంటే ఎప్పుడూ అలాగే ఉండిపోవచ్చు. లేదూ మారాలనుకుంటే ఎప్పుడూ అలా ఉండిపోకుండా మారే అవకాశముంది. మారి ఈ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనుకుంటే కచ్చితంగా ఈ రాష్ట్రానికి మంచి జరుగుతుంది. కాబట్టి నా విజ్ఞప్తి ఏమిటంటే రాజధాని నిర్మాణానికి సహకరించండి. ప్రభుత్వానికి అండగా ఉండండి. రాజకీయాలను విడిచిపెట్టండి. కలిసికట్టుగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఈ సందర్భంలో మనందరం కూడా రాజకీయాలను వదిలిపెట్టి ముందుకురావాలని జగన్మోహన్ రెడ్డి గారిని కూడా కోరుకుంటున్నాను. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టకుండా, అమరావతి మీద అబద్ధపు వార్తలు రాయించకుండా ఆయనకు మంచి బుద్ధిని ఆ దేవుడు ప్రసాదించాలని కోరుకుంటూ, నాకు ఈ అవకాశమిచ్చిన తమరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ అధ్యక్షా.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద జరిగే చర్చలో మాట్లాడే అవకాశమొచ్చినందుకు సంతోషంగా ఉంది. గతంలో జరిగిన గవర్నర్ గారి ప్రసంగమైతేనేమి, ఈ సారి ప్రసంగం అయితేనేమి బంగారం లాంటి రాష్ట్రాన్ని

విడగొట్టారు. విడగొట్టిన తరువాత ఏర్పడిన పరిస్థితుల గురించి మనం ప్రతి స్పీచ్‌లోనూ మాట్లాడుతూనే ఉన్నాం వింటూనే ఉన్నాం చూస్తునే ఉన్నాం. బంగారం లాంటి రాష్ట్రాన్ని విడగొట్టిన తరువాత ఇది మూడవ బడ్జెట్. ఇంకా మిగిలివున్నవి రెండు బడ్జెట్లు మాత్రమే. సాక్షాత్తూ పార్లమెంటునే సాక్షిగా చేస్తూ రాష్ట్రాన్ని విడగొట్టిన తరువాత అలా విడగొట్టడంలో అటు అధికార పక్షం, ఇటు చంద్రబాబు నాయుడుగారితో కూడిన ప్రతిపక్షం ఇద్దరూ కలిసి ఓటు వేసి రాష్ట్రాన్ని విడగొడుతూ పార్లమెంటునే సాక్షిగా చేస్తూ ఇద్దరూ కలిసి కొన్ని హామీలిచ్చారు. ఆ హామీలేమంటే ప్రత్యేక హోదా కల్పిస్తామన్నారు. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, పారిశ్రామికంగా వేగంగా ముందుకుపోయేందుకు, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు, హైదరాబాదు వంటి నగరాన్ని మన మధ్య నుంచి తీసేస్తున్నారు కాబట్టి కాంపెన్సేషన్‌గా ప్రత్యేక హోదా అంటూ మనకు హామీ ఇచ్చారు. దానివల్ల ఇండస్ట్రియల్ ఇన్‌సెంటివ్స్ వస్తాయి, ట్యాక్స్ బెనిఫిట్స్ వస్తాయి తద్వారా రాష్ట్రం అభివృద్ధిపథంలో పరుగుతీస్తుందన్న హామీలిచ్చారు. అప్పటి ప్రధాన మంత్రి, ఆయన కేబినెట్ 2014 మార్చి 2వ తారీఖున ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకుని తీర్మానం చేసి ప్లానింగ్ కమీషన్‌కు ఆదేశాలు కూడా జారీ చేశారు. ప్లానింగ్ కమీషన్‌కు ఆ ఆదేశాలు జారీ చేసి కూడా ఇప్పటికి 24 నెలలయ్యింది. అప్పుడున్న ప్లానింగ్ కమీషన్ ఇప్పుడు నీతి అయోగ్ అయ్యింది. ఈ నీతి అయోగ్ వచ్చి కూడా ఇప్పటికి 15 నెలలయ్యింది.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదటి గవర్నర్ ప్రసంగంలో 15 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ఉండేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు గవర్నర్ ప్రసంగం ద్వారా చెప్పించారు. ఇప్పటికి రెండేళ్లయింది. ప్రతి సందర్భంలోనూ ఏదో ఒకటి చెప్పుకుంటూ కాలం నెట్టేస్తున్నారు. కథలు చెబుతున్నారు మేం చూస్తూనే ఉన్నాం.

పార్లమెంటు సాక్షిగా రాష్ట్రాన్ని విడగొడుతూ మరో ఇంపార్టెంట్ హామీ కూడా ఇచ్చారు. అదేమంటే యుద్ధప్రాతిపదికన పోలవరం ప్రాజెక్టుకడతామన్నారు. దానికోసం అవసరమైతే చట్టాలను కూడా అమెండ్ చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేస్తామని గవర్నర్ గారి మొట్టమొదటి ప్రసంగంలోనే చెప్పారు. ఇప్పటికి రెండేళ్లయిపోయినా పోలవరం ప్రాజెక్టు పనులు నత్తనడకన నడుస్తున్న పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు గారు పోలవరం ప్రాజెక్టు ఫేజ్ వన్ పూర్తి చేస్తామని ఇవ్వాళ కొత్తగా చెబుతున్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల్లో ఫేజ్ వన్ ఉందని ఎవరికీ తెలియదు. బహుశా ఎందాక కడతారో అదే ఫేజ్ వన్ అంటారేమో! లేకపోతే పట్టిసీమనే ఫేజ్ వన్ అంటారేమో మాకు తెలియదు. పోలవరం ప్రాజెక్టు రెండేళ్లయినా నత్తనడకన నడుస్తుంటే చంద్రబాబు నాయుడు గారు కాలయాపన చేస్తుంటే మేం చూస్తూనే ఉన్నాం.

పార్లమెంటును సాక్షిగా చేస్తూ రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలను అభివృద్ధి బాటలో నడిపిస్తామని, స్పెషల్ డెవలప్‌మెంట్ ప్యాకేజీలిస్తామని, ఇంకొక ఇంపార్టెంట్ హామీ కూడా ఇచ్చారు. అనేక సందర్భాలలో చంద్రబాబు నాయుడు గారు ఆ ప్రాంతాలకు వెళ్లినప్పుడు కూడా ఆ మాటలు చెబుతూ ఆ ప్రాంతాలను బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామని ఊదరగొట్టారు. చంద్రబాబు నాయుడు గారు చేస్తారని ఎదురు చూస్తూ చూస్తూ ఇవ్వాళ్టికి రెండేళ్లు గడిచిపోయాయి. రాష్ట్రాన్ని విడగొడుతూ పార్లమెంటు సాక్షిగా ఆంధ్ర రాష్ట్రానికి ఏదైనా రిసోర్స్ గ్యాప్ ఉంటే దానిని పూర్తిగా కాంపెన్సేట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడేమో బీద ఏడుపులు ఏడుస్తారు. అక్కడికెళ్లి ఢిల్లీ వాళ్లను బ్రహ్మాండంగా పొగిడి వస్తారు. ఆయన ఢిల్లీకి ఎందుకెళ్లి వస్తున్నాడన్నది మాకు ఒక్కొక్కసారి అర్థం కాదు. ఆయన ఢిల్లీ వెళ్లి సొంత పనులు చక్కబెట్టుకుంటున్నారా అర్థం కాదు. ఆయన తెలంగాణాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కోట్ల డబ్బులు ఖర్చు చేసి పట్టుబడ్డ ఆడియో వీడియో కేసు కోసమా అన్నది మాకైతే అర్థం కావడం లేదు. రిసోర్స్ గ్యాప్‌కు సంబంధించిన కాంపెన్సేషన్ వస్తుందని, చంద్రబాబునాయుడు గారు తెస్తారని మేం గత రెండేళ్లుగా ఎదురు చూస్తున్నాం. అదేరకంగా రాష్ట్రాన్ని విడగొడుతూ పార్లమెంటు సాక్షిగా రాజధాని లేదు కాబట్టి రాజధాని నిర్మాణం కోసం అవసరమైతే ఫారెస్ట్ ల్యాండ్‌ను డీగ్రేడెడ్ చేస్తామని మరొక హామీ కూడా ఇచ్చారు.

**మ.12.30 (21)**

రాజధాని లేదు కాబట్టి అవసరమైతే డీగ్రేడెడ్ ఫారెస్ట్‌ను డీనోటిఫై చేస్తామన్నారు. ఇదే గుంటూరు జిల్లా వినుకొండలో 20వేల ఎకరాల డీగ్రేడెడ్ అటవీ భూమి ప్రస్తుత రాజధానికి 30 కి.మీ.ల దూరంలో ఉన్నా అక్కడ రాజధాని పెట్టలేదు. అక్కడ భూమి అందుబాటులో ఉన్నా కూడా అది అవసరం లేదంటాడు. చంద్రబాబు నాయుడుగారేమో తను బినామీల కోసం ల్యాండ్ పూలింగ్ ముద్దు అంటాడు. అంతేకాదు, కేంద్రం వనరులు ఇచ్చి ఆ వనరులతో చేయండి అంటే చేయనంటాడు. సింగపూర్‌తో చేస్తానంటాడు, చైనాతో చేయిస్తానంటాడు. ఏ దేశానికి వెళితే ఆ దేశంతో చేయిస్తానంటాడు. రాష్ట్రం విడిపోయి ఇప్పటికి రెండేళ్లు అయింది కానీ రాజధాని నిర్మాణానికి ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. రెండేళ్లు అయిపోయింది చంద్రబాబు నాయుడుగారు ఏమి చేస్తున్నారంటే పెద్ద పెద్ద ఫోటోలు చూపిస్తున్నారు, పెద్ద బిల్డింగులు చూపిస్తున్నారు. అదిగో బిల్డింగ్, ఇదిగో బిల్డింగ్ అంటూ చెబుతూ ఇప్పటికి రెండేళ్లు పూర్తయింది. మేం మాత్రం ఫోటోలు చూస్తున్నాం. ఇప్పటికి రెండేళ్లు అయిపోయింది, అయినా కూడా చంద్రబాబు నాయుడు చేస్తాడు, చేస్తాడు, చేస్తాడని చూస్తున్నాం.

మన రాష్ట్రాన్ని విడగొడుతూ పార్లమెంటు సాక్షిగా చేస్తూ ఇచ్చిన వేరే హామీలు కూడా ఉన్నాయి. రాష్ట్రానికి రైల్వే జోన్ ఇస్తామన్నారు, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ కడతామన్నారు, కడపలో స్టీల్ ప్లాంట్ కడతామన్నారు. ఇప్పటికి రెండేళ్లు అయిపోయాయి. కేంద్రంతోబాటు రాష్ట్రంలో

ఇపుడు ప్రవేశపెడుతున్నది మూడో బడ్జెట్. ఆ తరవాత మిగిలినవి రెండు బడ్జెట్‌లు మాత్రమే. అయినా ఎక్కడా కూడా రైల్వే జోన్ ప్రస్తావనే లేదు. పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఊసే ఎక్కడా కనిపించడంలేదు. కానీ చంద్రబాబు నాయుడు గారేమో ఈ ప్రాంతాలకు వెళ్లినపుడు మాత్రం అదిగో జోన్ అంటారు, ఇదిగో కాంప్లెక్స్ అంటాడు, అదిగో స్టీల్ ప్లాంట్ అంటాడు. రెండేళ్లు అయిపోయింది చేస్తాడు, చేస్తాడు, చేస్తాడని మేం చూడబట్టి.

నేను ఒకటే అడగదలచుకున్నాను. ఈ హామీలలో కనీసం ఒక్కటైనా కూడా చంద్రబాబు నాయుడుగారు సంతృప్తికరంగా చేసే విధంగా కనీసం ఒక్కటంటే ఒక్కటైనా తెచ్చుకోగలిగాడా అని చంద్రబాబు నాయుడుగారిని అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడుగారిలో చిత్తశుద్ధి కనిపించడంలేదు. ఎందుకు చంద్రబాబు నాయుడుగారి సిన్సియారిటీ చూపించడంలేదు, ఎందుకు చంద్రబాబు నాయుడుగారు కేంద్రప్రభుత్వాన్ని నిలదీయడంలేదని అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడుగారిని నేను రెండేళ్ల తరవాత అడుగుతున్నాను. మీకు నెల రోజుల గడువు ఇస్తున్నాను, ఒకవేళ మీరు కేంద్రం నుంచి ఇచ్చిన హామీలు అమలుచేయకపోతే మా పార్టీకి చెందిన కేంద్ర మంత్రులను కేంద్ర మంత్రివర్గం నుంచి ఉపసంహరించుకొంటామని ఎందుకు కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వలేకపోతున్నారని చంద్రబాబు నాయుడుగారిని అడుగుతున్నాను. ఒక్కొక్కసారి చంద్రబాబు నాయుడుగారు ప్రవర్తిస్తున్న తీరు చూస్తే నిజంగా బాధ వేస్తుంది. కారణమేమంటే, వారిలో చిత్తశుద్ధి కనిపించడంలేదు, సిన్సియారిటీ కనిపించడంలేదు. ఇక్కడ రాష్ట్రంలో ఉన్నప్పుడు బీద టైపులో ప్రవర్తిస్తారు, అక్కడకు వెళ్లినపుడు వేరే రకంగా పొగుడుతారు. కేంద్ర మంత్రులకు వేరే రకమైన పిక్చర్ ఇస్తారు. అదే రకంగా బయటి ప్రపంచానికి వేరే రకంగా పిక్చర్ ఇస్తాడు.

(శ్రీ కె.అచ్చెన్నాయుడు మాట్లాడే అవకాశం కల్పించాలని గౌరవ సభాపతిని కోరారు)

అధ్యక్షా, ఈ మధ్య కాలంలో చంద్రబాబునాయుడుగారి సిన్సియారిటీని, చిత్తశుద్ధిని శంకిస్తూ...........

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం జగన్మోహన్‌రెడ్డిగారూ. అచ్చెన్నాయుడు గారూ.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు నిరసన తెలియజేస్తూ తమ తమ సీట్లనుంచి లేచి అంతరాయం కలిగించసాగారు)

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, నేను సబ్జెక్ట్‌లోకి పోవడం లేదు.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

ఒక్క నిమిషం ఆగవయ్యా. అధ్యక్షా, నేనైతే సబ్జెక్ట్‌లోకి వెళ్లడంలేదు. ప్రతిపక్షనాయకులు గారు చెప్పిన విషయాలన్నీ వింటున్నాం, వారు చెప్పిన ప్రతి ఒక్క విషయానికి కూడా సరైన సమాధానాలు చెబుతాం. అయితే నేనొక సూచన చేస్తున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకుడిని చూస్తున్నాను. పెద్దలను, వారు ఏ రాజకీయ పార్టీకి చెందినవారైనా, ఎంత విరోధి అయినా సరే గౌరవించడం నేర్చుకోవాలి. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ ప్రతి విషయానికి చంద్రబాబు నాయుడు, చంద్రబాబు నాయుడు అనడం సంప్రదాయం కాదు, మంచి విధానం కాదు. పెద్దలను మనం గౌరవించడం నేర్చుకోవాలి. నేను సబ్జెక్ట్‌లోకి వెళ్లడంలేదు. ఆయన చెప్పిన ప్రతి విషయానికి కూడా సమాధానం చెబుతాం. కానీ గౌరవప్రదమైన ముఖ్యమంత్రిగారిని పట్టుకొని గాడు, గాడు అని అనడం మంచి విధానం కాదు. కనీసం ఇంగితజ్ఞానంతో మాట్లాడి........ (మైక్ కట్ చేయబడింది.)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చున్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ప్రతి విషయంలో ప్రభుత్వం అడ్డుతగిలే తీరును ప్రజలు గమనిస్తున్నారు. వినడానికి ఓపికలేని తీరును కూడా చూస్తున్నారు. ఎవరిది తప్పు, ఎవరిది తప్పు కాదని ప్రజలు గమనిస్తున్నారు. వీరి గురించి మాట్లాడి సమయం వృథా చేసుకోవడంకన్నా ప్రజల సమస్యల మీద మాట్లాడడం ఎక్కువ. నిజంగా చంద్రబాబు నాయుడు గారి చిత్తశుద్ధిని ఎందుకు ప్రశ్నించాల్సి వస్తుందంటే, ఎందుకు ఇష్యూ చేయాల్సి వస్తుందంటే ఆయన ప్రవర్తనా తీరు ఒక్కొక్కసారి ఆ రకంగా ఉంటోంది. ఉదాహరణకు ఇటీవల రాష్ట్రంలోని విశాఖపట్నంలో రెండు రోజులు పెట్టుబడిదారుల సదస్సు చంద్రబాబు నాయుడుగారు పెట్టడాన్ని మనమంతా చూశాం. ఆ సదస్సుకు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీగారితోబాటు అరడజను మంది కేంద్ర మంత్రులను కూడా చంద్రబాబు నాయుడుగారు పిలిచారు. వారిని పిలిచిన తరవాత దానికి పెద్దగా పబ్లిసైజ్ కూడా చేశారు. ఆ సదస్సులో వారి సమక్షంలో రెండు రోజులలో రూ.4.67లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని ఎంఓయూలు చేశామని పెద్ద పెద్ద గొప్పలు చెబుతూ డంభాలు పలికారు. ఏ లెవల్‌లో చంద్రబాబు నాయుడుగారు గొప్పలు పలికారు, డంభాలు పలికారంటే, మోదీగారికన్నా నేను ఎక్కువ కష్టపడి ఎక్కువ దేశాలు తిరిగాను, సింగపూర్ వెళ్లాను, దావోస్ వెళ్లాను, నేను ఇన్ని దేశాలు తిరిగాను కాబట్టే నా వ్యక్తిగత కరిష్మా మీద పెట్టుబడులు వచ్చాయని గొప్పలు, డంభాలు పలికారు. నిజంగానే చంద్రబాబు నాయుడు గారు గొప్పలు, డంభాలు పలుకుతుంటే కేంద్ర మంత్రులు అరడజను మందిని పిలిచి దేశానికి మొత్తం తెలిసేటట్లుగా పబ్లిసిటీ చేస్తుంటే కేంద్ర మంత్రులు అక్కడకు వెళ్లి ఎలాంటి పిక్చర్ ఇస్తున్నారంటే, వారేమి అనుకుంటున్నారంటే, అవును కదా, 48

గంటలలో చంద్రబాబు నాయుడుగారు రూ.4.67లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారు నిజమే కదా. ఈ రాష్ట్రానికి అన్నీ బాగున్నాయి, చంద్రబాబు నాయుడుగారు రెండు రోజులలో అంటే 48 గంటలలో రూ.4.67లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారు కాబట్టి ఇటువంటి రాష్ట్రానికి మనం ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా ఫర్వాలేదు అనుకోరా? ఇక్కడ నేను ఒక విషయం చెబుతాను. ఎందుకు చెబుతున్నానో దానికి ఒక కారణం కూడా ఉంది. చంద్రబాబు నాయుడు గారు 1995 నుంచి 2004వరకు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశారు.

12.40 pm (22)

చంద్రబాబు నాయుడు గారు గత 9 సంవత్సరాల్లో ఈ మాదిరిగానే ప్రతీ సంవత్సరం దావోస్‌కు (స్విట్జర్లాండ్‌కు) పోయేవాడు. ప్రతీ సంవత్సరం సింగపూర్‌కు పోయేవాడు. ప్రతీ సంవత్సరం విదేశాల్లో షికార్లు కొట్టేవాళ్లు. ప్రతీ సంవత్సరం ఇన్వెస్టర్ మీట్స్ పెట్టేవాళ్లు. ఇదే మాదిరిగా గతంలో చంద్రబాబు నాయుడు గారి 9 సంవత్సరాల పాలన సాగింది. నేను ఒక్కటే అడుగుతున్నాను. 1995 నుంచి 2004 దాకా సాగిన ఆయన పరిపాలనలో చంద్రబాబు నాయుడు గారు వెయ్యి కోట్ల రూపాయల పైబడిన పెట్టుబడులతో ఎన్ని గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు తీసుకుని వచ్చారని అడుగుతున్నాను. ఎన్ని వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకుని వచ్చారని అడుగుతున్నాను. ఎన్ని వేల మందికి ఉద్యోగాలిప్పిచ్చాడు అని నేను చంద్రబాబు నాయుడు గారిని గట్టిగా అడుగుతున్నాను. అధ్యక్షా, కారణమేమిటంటే ఏ ప్రభుత్వమైనా ఎలా పనిచేసింది అన్నదానికి కొలమానం ఆ ప్రభుత్వ పరిపాలన కాలంలో (జిఎస్‌డిపి) స్థూల ఉత్పత్తి పెరుగుదల రేటు అంటే దాంట్లో వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాలుంటాయి. సేవా రంగమంటే ఐ.టి., టూరిజమ్‌కు సంబంధించినవి. చంద్రబాబు నాయుడు గారు ఈ మధ్య తనకు తానే వైట్ పేపరు ఇచ్చాడు. 9 సంవత్సరాల పరిపాలన గురించి చెబితే చాలా అన్యాయమైన ఫిగర్స్ వస్తాయి. కానీ వైట్ పేపరులో తాను చెప్పిన 5 సంవత్సరాల కాలానికి సంబంధించిన ఫిగర్లను పోల్చడం కోసం కోట్ చేస్తాను.

చంద్రబాబు నాయుడు గారు 1999 నుంచి 2004 వరకు 5 సంవత్సరాల కాలంలో వ్యవసాయంలో సాధించిన గ్రోత్ రేటు 2.89 శాతం. పరిశ్రమల రంగంలో 5 సంవత్సరాల్లో 5.20 శాతం గ్రోత్ రేటు సాధించాడు. సేవా రంగంలో (సాఫ్ట్‌వేర్, టూరిజమ్ లాంటివి) 5 సంవత్సరాల్లో చంద్రబాబు నాయుడు గారు సాధించింది 7.70 శాతం. మొత్తం కలిపి రాష్ట్రానికి సంబంధించిన జిఎస్‌డిపి గ్రోత్ రేటు (స్థూల ఉత్పత్తి పెరుగుదల రేటు) 5.81 శాతం. ఒక్కసారి చంద్రబాబు నాయుడు గారి 5 సంవత్సరాల కాలంతో, 2004-05 నుంచి 2008-09 దాకా రాజశేఖర్ రెడ్డి గారి 5 సంవత్సరాల పాలనతో పోలుస్తాను. రాజశేఖర్‌రెడ్డి గారు ఈయన మాదిరి దావోస్ పోలేదు. గొప్పలకు పోలేదు. గొప్పగా చెప్పుకోలేదు, డబ్బాలు పలకలేదు. ఏమీ చేయలేదు. రాజశేఖర్ రెడ్డి గారి కాలంలో వ్యవసాయం 6.14 శాతం గ్రోత్ రేటు నమోదు కాగా చంద్రబాబు నాయుడు గారి హయాంలో 2.89 శాతం ఉన్నది. పరిశ్రమల్లో చంద్రబాబు

నాయుడు గారి హయాంలో 5.20 శాతం పెరుగుదల రేటు ఉండగా, రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో 10.91 శాతం పెరుగుదల రేటు నమోదైంది. సేవా రంగం (సాఫ్ట్‌వేర్, టూరిజమ్)కు సంబంధించి చంద్రబాబు నాయుడు గారి హయాంలో 7.70 శాతం పెరుగుదల రేటు అయితే రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో 10.60 శాతం నమోదైంది. చంద్రబాబు నాయుడు గారి హయాంలో జిఎస్‌డిపి గ్రోత్ రేటు 5.81 శాతమైతే రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో 9.56 శాతం నమోదైంది. అధ్యక్షా, ఈ ఫిగర్స్ అన్నీ ఫైనల్ ఆడిటెడ్ ఫిగర్స్. చంద్రబాబు నాయుడు గారి మాదిరి అడ్వాన్స్ ఎస్టిమేట్స్ కాదు. ఫైనల్ ఆడిటెడ్ ఫిగర్స్.

అధ్యక్షా, ఇవన్నీ నేను చెప్పడానికి బలమైన కారణముంది. ఈ మధ్య కాలంలో మనం చూశాం. హీరో మోటార్ కార్పోరేషన్ వాళ్లు ఫ్యాక్టరీ పెడుతుంటే వాళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు గారు పోజిచ్చి నిలబడటం చూశాం. అదే విధంగా ఏషియన్ పెయింట్స్‌కు సంబంధించిన పరిశ్రమ కోసం వాళ్లొచ్చినప్పుడు చంద్రబాబు నాయుడు గారు పోజిస్తూ వాళ్ల పక్కన నిలబడటం చూశాం. గతంలో కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనతో కూడా హీరో మోటార్స్ కంపెనీ యాజమాన్యం, ఏషియన్ కంపెనీ యాజమాన్యం కిరణ్‌కుమార్ రెడ్డి గారితో ఫొటోలు దిగిన సందర్భాలు మనం చూశాం. కిరణ్‌కుమార్ రెడ్డి గారి పాలన అయిపోయింది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యి రెండు సంవత్సరాలు పూర్తైంది. ఇప్పుడు నేను అడుగుతున్నాను. ఏమయ్యాయి హీరో మోటార్స్ కార్పోరేషన్, ఏషియన్ పెయింట్స్ సంస్థకు సంబంధించిన పెట్టుబడులు అని నేనడుగుతున్నాను.

రెండు సంవత్సరాల పాలన పూర్తైనప్పటికీ విశాఖపట్టణంలో కనీసం ఒక్కటంటే ఒక్కటైనా ఐ.టి. కంపెనీని తీసుకు వచ్చారా, తీసుకు రాగలిగాడా అని చంద్రబాబు నాయుడు గారిని నేనడుగుతున్నాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈ విషయాలన్నీ కూడా నేను ఎందుకు చెబుతున్నానంటే......

(ఈ సందర్భంలో శ్రీ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః అధ్యక్షా,

(శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు. )

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. ఒక్క నిమిషం.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారికి అవకాశం వచ్చింది కదా అని చెప్పిన అబద్ధం చెప్పకుండా ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆయనను గుండె మీద చేయి వేసుకుని చెప్పమనండి. యావత్ ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌కు ఒక ప్రత్యేకమైన స్థానాన్ని తీసుకుని వచ్చింది చంద్రబాబు నాయుడు గారు. దేశంలోని ప్రతీ ఒక్కరికీ తెలుసు. ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్ నగరంలో హైటెక్ సిటీ గానీ, ఐటి అభివృద్ధి సాధించింది కూడా ఆయన హయాంలోనే. రూ.65,000 కోట్ల పెట్టుబడి రావడమే కాకుండా 3,30,000 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఈరోజున దేశ, విదేశాల్లో లక్షలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారంటే అది చంద్రబాబు నాయుడు గారి చలవే. ప్రతిపక్ష నాయకులు రూ.4.67 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయా అని అంటున్నారు. అవును వచ్చాయి. సిఐఏ కంపెనీలు వచ్చాయి. చంద్రబాబు నాయుడు గారి మీద నమ్మకంతో, విశ్వాసంతో, చంద్రబాబు నాయుడు గారివల్లనే ఐ.టి.రంగం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో విశాఖపట్టణంలో కూడా ఆయనకు (ప్రతిపక్ష నాయకునికి) తెలుసో, లేదో కానీ 63 కంపెనీలు వచ్చాయి. దాదాపు రూ.6,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 65,000 మందికి ఉద్యోగాలు వచ్చాయి. రికార్డులు కూడా ఇస్తాము. ఏదంటే అది మాట్లాడటం కరెక్ట్ పద్ధతి కాదు. చంద్రబాబు నాయుడు గారికి ఈయనతో పోలికే లేదు. ఈయన పద్ధతి, తత్వం వేరు. చంద్రబాబు నాయుడు గారు రాత్రింబగళ్లు ఈ రాష్ట్రంలోని ప్రజలందరూ బాగుండాలి, ఎంతో నమ్మకం ఉంచారు, విశ్వాసం ఉంచారు, గౌరవం పెంచారు కాబట్టి వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో 24 గంటలూ ఆయన కష్టపడుతున్నారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే దానికి కారణం ఉంది. రెండు సంవత్సరాల చంద్రబాబు నాయుడు గారి కాలంలో ఎన్ని గ్రీన్‌ఫీల్డ్ కంపెనీలు వెయ్యికోట్లకు పైబడిన పెట్టుబడులతో పరిశ్రమలు ఎన్ని వచ్చాయి, విశాఖపట్టణంలో ఎన్ని ఐ.టి.కంపెనీలు వచ్చాయని అడుగుతున్నాను. అధ్యక్షా, ఇది నా పుస్తకం కాదు. (పుస్తకం చూపిస్తూ) వాళ్లిచ్చినదే. Quarterly Performance Assessment Report మీరిచ్చినదే. దీంట్లో మీరంతట మీరే ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటుకు సంబంధించి పేజీ నెం.32 లో Large and Mega Industrial Projects Investments అంటే వెయ్యి కోట్ల రూపాయల పై చిలుకు పెట్టుబడుల కంపెనీలు..... Achievements in 2014-15- రూ.3080 కోట్లు, 2015-16 - రూ.3986 కోట్లు అంటే అధ్యక్షా, నాకు తెలిసినంత వరకూ ఈ Large and Mega Industrial Projects Investments అనేది ఏదైతే ఉందో ఇది గ్రీన్‌ఫీల్డ్స్ కూడా కాదనుకుంటాను. కేవలం బ్రౌన్‌ఫీల్డ్స్ ప్రాజెక్టులు మాత్రమే అనుకుంటాను. బ్రౌన్‌ఫీల్డ్స్ ప్రాజెక్టులంటే దానర్థం కేవలం expansions అని మాత్రమే అనుకుంటాను. I doubt if there are any Green Fields Projects.

**12.50 pm (23)**

నేను ఎందుకు చెబుతున్నానంటే, 2014-15కి సంబంధించి రూ.3 వేల కోట్లు 2015-16కి సంబంధించి మనకు వచ్చిన పెట్టుబడులు కేవలం రూ.3900 కోట్లు మాత్రమే కనిపిస్తుంటే, ఒకవైపు సంవత్సరానికి రూ.3 వేల కోట్లు రూ.4 వేల కోట్లు దాటని పరిస్థితి మనకు కనిపిస్తుంటే, మనమేమో డంబాలు కొట్టుకొని 48 గంటల్లో రూ.4,67,000 కోట్ల పెట్టుబడులను మేము తెచ్చేశాం, ఎంఓయుల పై సంతకాలు చేసేశామని, అరడజను మంది కేంద్ర మంత్రులను పిలిపించి వాళ్లందరి ముందర ఈ మాటలు మాట్లాడి, దేశం మొత్తం చూసే విధంగా ఈ మాటలన్నీ చెబితే, ఇక్కడ అందరికీ తెలిసిన విషయమేమంటే, నా దగ్గర నుంచి, దేశంలోగానీ రాష్ట్రంలో గానీ కాస్త లౌక్యం ఉన్న వాళ్లందరికీ తెలిసిన విషయమేమంటే ఈ రూ.4.67 లక్షల కోట్ల ఎంఓయుల పైన ఎవరైతే సంతకాలను చేశారో, అదే పారిశ్రామికవేత్తలు ఇక్కడా సంతకం చేస్తారు మిగిలిన రాష్ట్రాలకు వెళ్లి అక్కడ కూడా ఎంఓయుల పైన సంతకాలను చేసే వాళ్లలో కూడా వీళ్లే ఉంటారన్న సంగతి అందరికీ తెలుసు. ఇంకొకటి కూడా, ఈ రూ.4.67 లక్షల కోట్ల పెట్టుబడులు ఏవైతే 48 గంటల్లో తెచ్చామని, ఎంఓయుల పై సంతకాలు చేశామని చెబుతున్నారో అందరికీ తెలిసిన విషయమేమంటే దీంట్లో 5 శాతం కూడా నిజస్వరూపం దాల్చదు అన్న సంగతి కూడా అందరికీ తెలిసిన విషయమే. ఈ విధంగా పెట్టుబడిదార్లతో ఎంఓయులు చేస్తే పరిస్థితి ఏమిటీ అన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. నేను ఎందుకు చెబుతున్నానంటే, ఈ మాదిరిగా అర డజను మంది కేంద్ర మంత్రులను పిలిచి ఈ మాదిరిగా జరగనిది జరుగుతున్నట్లు చూపిస్తూ దేశం మొత్తానికి వేరే రాంగ్ మెసేజ్‌ని పంపిస్తూ ఈ మాదిరిగా చేస్తే రేప్పొద్దున ప్రత్యేక హోదాను ఇవ్వవలసిన పని లేదని వాళ్లు అనుకునే పరిస్థితి తీసుకొస్తే, దానికి కారణం చంద్రబాబు నాయుడు గారు కాదా అని అడుగుతున్నాను. నిజంగా ప్రత్యేక హోదా అనేది మనకు వచ్చి ఉంటే, ఈ రూ.4.67 లక్షల కోట్లలో అయిదు శాతం మాత్రమే రియలైజ్ అయ్యే పరిస్థితి పోయి, 5 శాతం మాత్రమే నిజస్వరూపంలోకి వచ్చే పరిస్థితి పోయి, ఈ రూ.4.67 లక్షల కోట్లు నాలుగింతలు పెట్టుబడులు పెరిగేవి. ఈ రూ.4.67 లక్షల కోట్లు నాలుగింతలు పెరిగి ఉద్యోగాలు లక్షల్లో వచ్చే పరిస్థితి కూడా మనకు వచ్చేది. (మైక్ కట్ అయ్యింది. )

(అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు తెలిసి మాట్లాడుతున్నారో తెలియక మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎక్కడా కూడా భారతదేశంలో గానీ విదేశాల్లో గానీ ఇండస్ట్రీస్ సమ్మేళనాలు జరిగినప్పుడు ఎంఓయులు ఎంటర్ అవుతాయి. ఆయా దేశాల సామర్థ్యాన్ని బట్టి గానీ ఆయా నాయకుల సామర్థ్యాన్ని బట్టి గానీ 30 శాతమా, 40 శాతమా లేక 25 శాతమా అన్నవి మామూలుగా అమల్లోకి వస్తాయి. ఇక్కడ రూ.4.67 లక్షల కోట్ల పెట్టుబడులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రానికి వస్తాయనే నమ్మకం మాకుంది. అంతేకాకుండా ఆయన (శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు) విశాఖపట్నం

సరిగ్గా చూశారో లేదో తెలియదు గానీ, దేశంలోనే అయిదవ బ్యూటిఫుల్ సిటీగా చాలా అద్భుతంగా ఉంది. ఒక్కసారి వెళ్లి రమ్మనండి. మధురవాడ–1 ఉంది. మధురవాడ–2 ఉంది. మధురవాడ–3 ఉంది. అక్కడే విప్రో కూడా వచ్చింది. అక్కడే టెక్ మహేంద్ర వచ్చింది. అక్కడే లక్షలాది మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంది. అంతెందుకు దగ్గర్లో ఉన్న తిరుపతికి రమ్మనండి ఒకసారి. అక్కడ లావా వచ్చింది, కార్బన్ వచ్చింది, సెల్‌కాన్ వచ్చింది, మైక్రోమ్యాక్స్ వచ్చింది, కుప్పలుగా బండ్లకొద్దీ ఇండస్ట్రీలు రాష్ట్రానికి తరలి వచ్చాయి. వారు న్యూస్ పేపర్లు చదవడం లేదు. ఆయనకు ఎల్లప్పుడు ఆయన కేసు గురించి ఆలోచించడానికే సమయం సరిపోవడం లేదు. ప్రతి శుక్రవారం కోర్టుకు పోవాలి. దాని మీద శ్రద్ధ వహించి ఇప్పుడు కోట్లు రాలేదంటే ఎట్లా? ఒకసారి బహిరంగ చర్చకు రండి మీ నాయన హయాంలో ఐటి రంగం ఎంత అభివృద్ధి చెందిందో ఇప్పుడెంత అభివృద్ధి చెందిందో తేల్చుకుందాం. బహిరంగంగా తేల్చుకుందాం. అంతేగానీ లేనిపోని ఆరోపణలు చేస్తూ, తెలిస్తే మాట్లాడండి, తెలియకపోతే ఊరుకోవడం మంచిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు : అధ్యక్షా.. ఈ సభలో...

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైకు లేకుండా) : ఇది అన్యాయం అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్ : శ్రీకాంత్‌రెడ్డి గారూ.. మీరు ఎంఓయులన్నీ వాస్తవ రూపం దాల్చవు అన్నారు కాబట్టి దానికి సమాధానం చెబుతున్నారు.

శ్రీ కె.అచ్చెన్నాయుడు : అధ్యక్షా, ఈ సభలో రాష్ట్ర అభివృద్ధి విషయంలోనూ పెట్టుబడులను రాబట్టే విషయంలోనూ ప్రతి ఒక్కరి బాధ్యత ఉంది. ఒక మంచి ఉద్దేశంతో కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలనే ఉద్దేశంతో ఒక సదస్సును ఏర్పాటు చేస్తే నమ్మకంతో రూ.4 లక్షల 75 వేల కోట్ల పెట్టుబడుల గురించి ఒప్పందాలు జరిగాయి. అది అందరికీ తెలుసు. నిన్న కూడా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఇన్ని లక్షల కోట్ల ఒప్పందాలు జరిగినా సరే 20 నుండి 25 శాతం మనం సాధించినా అది బిగ్ ఎచీవ్‌మెంట్ అని ముఖ్యమంత్రి గారే చెప్పారు. దీనికి ప్రతిపక్ష నాయకుడు గారు ఏ విధంగా అన్వయిస్తున్నారంటే, చంద్రబాబు నాయుడు గారు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆరుగురు మంత్రులను తీసుకొచ్చారు. వాళ్ల సమక్షంలోనే రూ.4 లక్షల 75 వేల కోట్ల పెట్టుబడులని చెప్పారు. అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చాలా ధనిక రాష్ట్రం. ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా ఇవ్వవలసిన అవసరం లేదని కేంద్రం నుంచి నిధులు రావడం జరగదని తప్పుత్రోవ పట్టిస్తున్నారు. నీకు తెలివితేటలు లేకపోవచ్చు. ఒప్పందాల గురించి ఎంఓయుల గురించి నీకు పూర్తిగా నాలెడ్జ్ లేదు.

(అంతరాయం)

కానీ కేంద్ర మంత్రులకు పూర్తిగా నాలెడ్జ్ ఉంది. ఒక మంచి ఉద్దేశంతో కొత్త రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావాలని, ప్రపంచమంతా తిరుగుతున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు గారని వారికి నాలెడ్జ్ ఉంది. అయితే రూ.4,75,000 కోట్లు పెట్టుబడులు వచ్చాయి కాబట్టి ఇవన్నీ అమలు జరుగుతాయని మేమెప్పుడూ చెప్పలేదు. ప్రయత్నం చేస్తున్నాం. ప్రతి దానికి ఒక ప్రయత్నం ఉండాలి. ఏదైనా ఒక విషయాన్ని సాధించాలంటే అది ఆచరణ జరగాలంటే ముందు ఆలోచన ఉండాలి. ముఖ్యమంత్రి గారు అదే ఆలోచనతో ముందుకెళుతున్నారు. దానికి మీ అందరినీ ప్రతి విషయంలో మేము కోరుతున్నాము. ప్రతి విషయంలో మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాం. మీరు సహకరించకపోయినా ఈ రాష్ట్ర అభివృద్ధి గురించి మీరు సహకరించడానికి ఎట్టి పరిస్థితుల్లో మీ మనస్సు అంగీకరించడం లేదు. కానీ వచ్చిన అభివృద్ధిని మాత్రం ఎక్కడా అడ్డుకోవద్దని కోరుతున్నాము. ప్రతిపక్ష నాయకుడిగా మీకు బాధ్యత ఉంది. మీకు కూడా అవకాశం ఉంటే దేశంలో ప్రపంచంలో మీకు తెలిసిన వాళ్లు ఎక్కడైనా ఉంటే, నీకు కూడా లక్షల కోట్లు డబ్బుంది, నీవు కూడా ఈ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టు, రాష్ట్ర ప్రభుత్వం నీకు కూడా సహకరించడానికి సిద్ధంగా ఉంది. కానీ ఇటువంటి విషయాలను ఇంటర్‌ప్రిట్ చేసి, ఈరోజు మీరు అధ్యక్షా ఒక అవకాశం నాకిస్తే మొట్టమొదట, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి గవర్నర్ ప్రసంగం మీద ప్రతిపక్ష నాయకుడు గారు ఏదైతే మాట్లాడారో, ఈ రోజు మీ దగ్గర సమాచారం ఉంది. సమాచారం కూడా తెప్పిస్తున్నాను. ఎందుకు చెబుతున్నానంటే, చెప్పిందే చెప్పుకొని ఒక్క కొత్త విషయం చెప్పకుండా ప్రతి సమావేశంలో కూడా, ప్రతి బడ్జెట్ సెషన్‌లో కూడా, ప్రతి గవర్నర్ ప్రసంగం మీద కూడా వాళ్ల నాన్న గారిని చంద్రబాబు నాయుడు గారితో పోల్చుతున్నారు. చంద్రబాబు నాయుడు గారితో రాజశేఖరరెడ్డి గారికి పోలిక లేదు. ఈ రాష్ట్రం ఈ విధమైన కష్టాల్లో ఉందంటే, చంద్రబాబు నాయుడు గారు రోజుకు 20 గంటలు పని చేస్తున్నా సరే ఈరోజు అభివృద్ధి జరగడంలేదంటే దీనికి మూల కారణం రాజశేఖరరెడ్డి, వారి కుటుంబం. ఇది అచ్చెన్నాయుడు చెప్పడం కాదు, ఒక సభ్యుడు చెప్పడం కాదు, రాష్ట్రంలో ఏ ఒక్క పౌరుడ్ని అడిగినా, ఈ రాష్ట్రానికి ఈ గతి పట్టడానికి కారణమెవరని వారి గురించి చెబుతారు. దయచేసి ప్రతిపక్ష నాయకుడి గారికి విన్నవిస్తున్నాను. రెండు గంటలు మాట్లాడండి. ఈ రాష్ట్రానికి మంచి జరగడానికి ఈ రాష్ట్రానికి పది పరిశ్రమలు రావడానికి, ఈ రాష్ట్రం దేశంలోనే ఒక అగ్రగామి రాష్ట్రంగా తయారవడానికి మీరు సలహాలనివ్వండి. తప్పుంటే చంద్రబాబు నాయుడు గారూ.. మీరు ఈ తప్పు చేశారు, అది కూడా ఏదో ప్రతిపక్ష నాయకుడ్ని ఏదో కక్షతో తెలుగుదేశం పార్టీని ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే అటువంటి ఉద్దేశం మీరు పెట్టుకోవద్దు. ఈ రోజు మేము ధైర్యంగా, రాష్ట్ర అభివృద్ధి గురించి, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత, ఈ రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాలంటే, ఈ రాష్ట్రం మళ్లీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు గారి వల్లే

సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మేము పరిపాలన చేస్తున్నాం. రేపు మళ్లీ అయిదు సంవత్సరాల తర్వాత ప్రజల దగ్గరకు మేము వెళతాము. మేము చేసిన పనులు మేము చేసిన అభివృద్ధిని ప్రజలు విశ్వసిస్తే మళ్లీ మాకు అధికారం ఇస్తారు లేకపోతే దూరం పెడతారు. కానీ నీకు అధికారం రాలేదని, అధికారం చెయ్ జారిపోయిందని ప్రతి నిమిషం ప్రతి విషయానికి అడ్డు తగలడం మంచి విధానం కాదు. ఎంతో మంది ప్రతిపక్ష నాయకులను చూశాం. కొన్ని విషయాల్లో ప్రభుత్వానికి సహకరించేవారు. కొన్ని విషయాల్లో ప్రభుత్వానికి సలహాలను ఇచ్చే వారు.

**మ. 1.00 (24)**

మరికొన్ని విషయాల్లో ప్రభుత్వం చేసినటువంటి తప్పుల్ని ఎత్తిచూపేవారు. కానీ, ఈ ప్రతిపక్షనాయకుడు ప్రతి విషయానికి, ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేసినా, ఏ మంచి కార్యక్రమం చేసినా, వెంటనే వ్యతిరేకించడం, వారి పత్రికా టి.వి.ల్లో అనునిత్యం ప్రసారాలు చేసి ప్రజలను confusion చేయడం పరిపాటైపోయింది. కానీ, అది మంచి విధానం కాదు అని నేను చెబుతున్నాను. ఈరోజున అధికారంలో మేం ఉంటాం. రేపు ఇంకొకరు అధికారంలో ఉంటారు. భావితరాలు చెప్పుకునే విధంగా మనం ప్రయత్నం చేయాలి. ఈరోజున మనం తప్పుచేస్తే, భావితరాలు నష్టపోతాయి. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతిపక్షం అధికారపక్షానికి సహకరించాల్సిన అవసరముంది. దయచేసి ఆ విధంగా సహకరించండి. ప్రభుత్వానికి మంచి సలహాలు, సూచనలివ్వండి. రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటునందించాల్సిందిగా మీ ద్వారా ప్రతిపక్షనాయకుడిని కోరుతున్నాను.

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, శ్రీ సి.హెచ్. జగ్గిరెడ్డి వారి స్థానాల్లో నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు.)

మిస్టర్ స్పీకర్: దయచేసి మీరు కూర్చోండి. విష్ణుకుమార్ రాజు గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (విశాఖపట్టణం నార్త్): అధ్యక్షా, మీద్వారా ప్రతిపక్షనాయకుడైన జగన్మోహన్ రెడ్డి గారిని కోరుతున్నాను. దయచేసి వారి పార్టీ సభ్యులను కొంచెం నిశబ్ధంగా ఉండమని చెప్పమనండి.

అధ్యక్షా, రాష్ట్రాభివృద్ధి గురించి గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇన్వెస్టర్స్ మీట్ పెట్టి రూ. 4 లక్షల 67 వేల కోట్లకు సరిపడ ఎం.ఓ.యు.లకు ఎంటరైతే అందుకు ప్రతిపక్షనేత సంతోషించడం మానేసి ఉలికిపడుతున్నారెందుకో? ఇదేదో విచిత్రంగా ఉంది. అందుకు ప్రతిపక్షనేత సంతోషించి ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేయాల్సిన అవసరముంది. ఆ ప్రక్రియను గౌరవ ముఖ్యమంత్రి గారు రెండు రోజుల్లో ముగించారు.తరువాత కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వస్తే, ఈయన భయపడటమేమిటి సార్?

నాకైతే అర్థం కావడం లేదు. కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వస్తే, ఈయన ఉలికి పడనవసరం లేదు. కానీ, యావరేజ్‌గా చూస్తే, వారు చెప్పినదాంట్లో కూడా వాస్తవం ఉంది.

అధ్యక్షా, వర్ల్డ్ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఎప్పుడైనా సరే, ప్రపంచం మొత్తం మీద కూడా యావరేజ్‌గా 6.5% గ్రోత్ రేటు ఉంటుంది. అదే విధంగా రూ.20 లక్షల కోట్లకు గతంలో ఎం.ఓ.యు.లు చేసుకున్న గుజరాత్ రాష్ట్రంలో కూడా ఆ శాతం 10% గా నమోదైంది. అధికంగా 10% గా నమోదైంది. ఇప్పుడు మన రాష్ట్రం కూడా అంత కంటే ఎక్కువ శాతం నమోదయ్యేట్టుగా ప్రభుత్వం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. అందుకు ప్రతిపక్షం సహకరించాల్సిన అవసరముంది. ఆ బాధ్యత ప్రతిపక్ష పార్టీకి ఉంది. అందరం కలిసి మన రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలే తప్ప ప్రభుత్వం చేసే ప్రతి పనిని వక్రీకరించడం ప్రతిపక్షానికి సభ్యత కాదు.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు, మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు, గౌరవనీయులైన బి.జె.పి. సభ్యులు తదితరులు చెబుతుంటే, నిజంగానే మాకేమి భయం లేదు. కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినందుకు మాకు కూడా ఆనందమే. ఎవరేమి భయపడాల్సిన పనిలేదు. మా భయమంతా ఎక్కడంటే, వీరిని, ఈ పరిస్థితిని చూసి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం పోతుందేమోననేదే మా భయం. రాష్ట్ర విభజన జరిగి రెండు సంవత్సరాలైనప్పటి నుంచి మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదు కాబట్టి, ప్రత్యేక హోదా రాష్ట్రానికి రాకుండా ఎగ గొడతారేమోననే భయం మాకుంది. ఇంకేమి భయాలు మాకు లేవు. ఎందుకు మనం భయపడుతున్నామంటే, అందుకు కారణం మరొకటి ఉంది.

అధ్యక్షా, సొంత ఇమేజ్ పెంచుకోవడం కోసం రాష్ట్రాన్ని తాకట్టుపెడుతున్నారనేదే భయం. భయమెందుకంటే, ప్రత్యేక హోదా కోసం పోరాడుతుంటే, ఆ పోరాటాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారనేదే మా భయం. ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తూ, నిరాహారదీక్షలు చేశాం మేం. ప్రత్యేక హోదా కోసం ఢిల్లీలో పోరాటం చేశాం. ఢిల్లీలో కూడా మా 65 మంది ఎమ్మెల్యేలు, ఎం.పి.లతో కలిసి ధర్నా చేశాం. ఇవాళ్టికి కూడా ప్రత్యేక హోదా కోసం ప్రతిపక్షపార్టీ తరఫున మేం పోరాటం చేస్తూనే ఉన్నాం. యువభేరి పేరుతో ప్రతి జిల్లాలో తిరుగుతూ ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తూనే ఉన్నాం. ప్రత్యేక హోదా కోసం మేం పోరాటం చేస్తుంటే, వీళ్లు అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రత్యేక హోదా రాష్ట్రానికి వస్తే రాష్ట్రం బాగుపడుతుందని తెలిసి, సొంత ఇమేజ్ కోసం రాష్ట్రాన్ని మీరు ఫణంగా పెడుతున్నారనే బాధతో మేం చెబుతున్నాం.

అధ్యక్షా, ప్రత్యేక హోదా టాపిక్ ప్రస్తావనకు వచ్చినప్పుడల్లా అధికారపక్షం వైపు సభ్యులు ఏవేవో అంశాలను ప్రస్తావిస్తారు. వీళ్లు ఒక్కొక్కసారి మాట్లాడే మాటలను వింటుంటే గుండె తరుక్కుపోతోంది. ప్రత్యేక హోదా అంశం యాక్ట్‌లో చేర్చి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదనే

విధంగా కొంత మంది మాట్లాడతారు. కొంత మంది మంత్రుల చేత, కొంత మంది ప్రజాప్రతినిధుల చేత అనిపిస్తారు. ఇంకోసారి వాళ్లే మాట్లాడతారు. 14th Finance Commission ప్రత్యేక హోదాకు ఒప్పుకోవడం లేదనే విధంగా వాళ్లే మాట్లాడతారు. రకరకాలుగా మాట్లాడతారు. సత్యదూరమైన మాటలు మాట్లాడుతూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఇతర రాష్ట్రాలు ఒప్పుకోవడం లేదు కాబట్టి రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించలేకపోవడం జరుగుతోందని మరి కొన్ని సందర్భాల్లో మాట్లాడుతున్నారు. ఆ విధంగా రకరకాలుగా మాట్లాడే కార్యక్రమాలను చేస్తున్నారు. నేను ఒక విషయాన్ని చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను. ఏమయ్యా చంద్రబాబు నాయుడు గారూ, ప్రత్యేక హోదా అంశం కనుక యాక్ట్‌లో పెట్టకపోవడం ఒకటే కారణమైతే, ఈ యాక్ట్‌ను ఈ రెండు సంవత్సరాల కాలంలో ఎందుకు అమెండ్ చేయలేదనే విషయాన్ని నేను చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను వేరుచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపేందుకు గాను యాక్ట్‌ను అమెండ్ చేయలేదా అని నేను చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను. ఇదే రకంగా మన రాష్ట్రానికి మరియు తెలంగాణ రాష్ట్రానికి పవర్ విషయంలో సమస్యలొస్తే, సెంట్రల్ పవర్ స్టేషన్స్ నుంచి ఆ సమస్యలను పరిష్కరించడం కోసం మరొకసారి యాక్ట్‌ను అమెండ్ చేయలేదా అని నేను అడుగుతున్నాను. అదే రకంగా 50 మంది ఎమ్మెల్సీలను 58 మంది ఎమ్మెల్సీలుగా చేసేందుకు, ఎమ్మెల్సీల సంఖ్య పెంచేందుకు గానూ A.P.Re-organization Act ను మీరు అమెండ్ చేయలేదా అని అడుగుతున్నాను. అటువంటి పరిస్థితుల్లో మళ్లీ ఇవాళ కొత్తగా ఏమంటున్నారంటే, 175 ఎమ్మెల్యే నియోజకవర్గాలను 225 నియోజకవర్గాలుగా సంఖ్యను పెంచుకునేందుకు గాను అవసరమైతే రాజ్యాంగాన్నే మేం అమెండ్ చేస్తామనే రీతిగా ఈమధ్య కాలంలో వాళ్లు మాట్లాడుతున్నారు. ఇటువంటి సందర్భంలో నిజంగానే యాక్ట్‌లో ప్రత్యేక హోదా అంశం చేర్చకపోవడమే ఒక సమస్య అయితే, ఇక్కడ రాష్ట్రంలో అధికారంలో ఉండేది వాళ్ల తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే, అక్కడ కేంద్రంలో వాళ్ల పార్టీ తరఫున కేంద్ర మంత్రులుగా ఉన్నది బి.జె.పి. ప్రభుత్వమే. అటువంటప్పుడు యాక్ట్‌లో ప్రత్యేక హోదా అంశాన్ని చేర్చే విషయంలో ఎవరు అడ్డు తగులుతున్నారనే విషయాన్ని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇక్కడ నేను ఎందుకు ఈ విషయాల గురించి చెబుతున్నానంటే, ప్రత్యేక హోదా ఇవ్వాలనే అంశంలో యాక్ట్‌కు సంబంధం లేదు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి కల్పించాలనే అంశం కేవలం ప్రధాన మంత్రి గారి నిర్ణయం. ఆరోజున శ్రీ వాజ్‌పాయ్ గారు దేశ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో అంటే, 2003 వ సంవత్సరంలో ఉత్తరాఖండ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని ఆయన అనుకున్నప్పుడు ఒక pen stroke తో సంతకం పెట్టి ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించడమనే నిర్ణయం తీసుకోవాల్సింది N.D.C. (నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్). అంటే, ఈ నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌కు చైర్మన్ ప్రధాన మంత్రి గారే. నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌కైనా చైర్మన్ ప్రధాన మంత్రే, ప్లానింగ్ కమీషన్‌కు

చైర్మన్‌గా కూడా ప్రధాన మంత్రి గారే వ్యవహరిస్తారు. అదే విధంగా నీతి అయోగ్‌కు కూడా చైర్మన్ ప్రధాన మంత్రే, కేంద్ర కేబినెట్‌కు కూడా అధ్యక్షుడుగా ప్రధాన మంత్రి గారే ఉంటారు. కాబట్టి ప్రధాన మంత్రి గారు ప్రత్యేక హోదాను రాష్ట్రానికి కల్పించాలని భావిస్తే, ఒక నిమిషంలో ఆ పని జరగడానికి అవకాశం ఉంది. ఆ విషయం అందరికీ కూడా తెలుసు. చివరకు అసలు విషయమేమిటంటే, అప్పటి ప్రధాన మంత్రి కేబినెట్‌లో నిర్ణయం తీసుకుని, అందులో తీర్మానం చేసి, ప్లానింగ్ కమీషన్‌కు కూడా మార్చి 2వ తేది, 2014 న ఆదేశాలు ఇచ్చి ఇప్పటికి రెండు సంవత్సరాలైందనే బాధతో నేను ప్రత్యేక హోదా గురించి చెబుతున్నాను. చివరికి ప్రత్యేక హోదా గురించి 14th Finance Commission ఒప్పుకోలేదని ఈమధ్య కాలంలో రకరకాలుగా కూడా వీళ్లు అభాండాలు వేస్తున్నారు. 14th Finance Commission పరిధిలోనిది ప్రత్యేక హోదా అంశం కాదనే విషయం కూడా వీళ్లకు తెలిసినప్పటికీ, పదే పదే మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా నేను ఒకటే వీళ్లను అడుగుతున్నాను. నిజంగానే ప్రత్యేక హోదా కల్పనకు 14th Finance Commission ఒప్పుకోలేదనే అంశమే ఒక టాపిక్ అయితే, ఇవాళ దేశంలోని 11 రాష్ట్రాల్లో ప్రత్యేక హోదా కొనసాగుతుందా, లేదా అని నేను అడుగుతున్నాను. ఆ విధంగా 11 రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కొనసాగుతున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించే విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని నేను అడుగుతున్నాను. ప్రత్యేక హోదాను కల్పించే విషయంలో ఇతర రాష్ట్రాలు అందుకు ఒప్పుకోవడం లేదనే కుంటిసాకులు వీళ్లు ఎందుకు చెబుతున్నారు? ఆరోజున ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పార్లమెంట్‌లో లేరా? ఓటు వేసేటప్పుడు, రాష్ట్రాన్ని విడగొట్టేటప్పుడు వాళ్లకు తెలియదా? అందుకు విరుద్ధంగా ఇవాళ మళ్లీ ఇతర రాష్ట్రాల ప్రస్తావన తీసుకురావడం వీళ్లకు తగునా అని నేను ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, ఆనాడు పార్లమెంట్ సాక్షిగా ఏవైతే హామీలిచ్చారో, ఆ హామీలు రాష్ట్రానికి తీసుకురావడంలో చంద్రబాబు నాయుడు గారికి చిత్తశుద్ధి, దృఢసంకల్పం, సిన్సియారిటీ లేదని చెప్పడానికి మరొక ఉదాహరణ ఉంది. ఈమధ్య కాలంలోనే మనమంతా చూశాం. నిన్న కూడా గవర్నర్ గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. రాష్ట్రంలో జి.ఎస్.డి.పి. గ్రోత్ రేట్ 10.99% ఉందని వారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు గవర్నర్ గారి చేత చెప్పించడం జరిగింది. జి.ఎస్.డి.పి.గ్రోత్ రేట్ 10.99% గా ఉందని గవర్నర్ గారితో నిన్నటి ప్రసంగ పాఠంలో చెప్పిస్తూ, అదే సందర్భంలో మరో మాట చెప్పారు. చంద్రబాబు నాయుడు గారు మరో మాట గవర్నర్ గారితో చెప్పించారు. కేంద్ర ప్రభుత్వం 7.30% G.D.P. growth rate నమోదు చేసినా స్థూల ఉత్పత్తి పెరుగుదల రేటు నమోదు చేసినా, మేం కేంద్ర ప్రభుత్వం కంటే ఎక్కువగా 10.99% గా మేం G.S.D.P. పెరుగుదల రేటుగా నమోదు చేసినాం అని చంద్రబాబు నాయుడు గారు గవర్నర్ ప్రసంగంలో ఊదరగొట్టే ప్రయత్నం చేశారు. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం చూపించే ఆ 7.30% G.D.P. growth rate ఏదైతే ఉందో ఆ అంశంలో చాలా మంది నిపుణులు చెబుతున్నారు. ఆ విషయాన్ని గురించి మీడియాతో పాటు చాలా మంది నిపుణులు కూడా మాట్లాడుతున్నారు, క్వశ్చన్ చేస్తున్నారు. అది

exaggerated figure అని, అది సరైన ఫిగర్ కాదు, చాలా ఎక్కువగా ఆ ఫిగర్‌ను చూపిస్తున్నారు.

1.10PM (25)

ఎందుకు వారంతా చెబుతున్నారు, దానికి కారణం ఏమిటంటే, పారిశ్రామికవేత్తలకు ఏవైతే బ్యాంకులు రుణాలు ఇచ్చాయో, ఆ రుణాలులో 17శాతం ఈరోజు Non Performing Assetsగా రూపుదాల్చాయి. బ్యాంకింగ్ సెక్టార్ 17 శాతం Non Performing Assetsతో మూలుగుతూ, కొత్త పరిశ్రమలకు లోన్స్ ఇవ్వాలంటే ఇబ్బంది పడుతున్నారు. కొత్త పరిశ్రమలు రావడం లేదు. ఉన్న పరిశ్రమలు 50-60శాతం కెపాసిటీతో నడుస్తున్నాయి. అది ఒక్కటే కాకుండా చివరకు రెండు సంవత్సరాలు నుండి కరువు కాటకాలతో దేశం మొత్తం అల్లాడుతోంది. ఈ కారణాల వలన దేశంలో చూపించే 7.3శాతం గ్రోత్‌రేటు కూడా exaggerated figures అని చెబుతుంటే, మన చంద్రబాబు నాయుడు గారు ఇక్కడ మాత్రం మాకు దేశంకన్నా ఎక్కువ 10.99శాతం గ్రోత్‌రేటు మాకు వచ్చింది అంటూ డంబాలు పలుకుతున్నారు.

నేను ఇక్కడ ఒకటి అడుగుతున్నాను. దేశం కన్నా మనం ఇంకా అన్యాయమైన పరిస్థితుల్లో ఉన్నాం కారణమేమిటంటే హైదరాబాదు మన దగ్గర నుండి వెళ్లిపోయిన తరువాత ఒక్క ఐటీ, అంటే ఒక్క ఐటీ కంపెనీని కూడా మనం ఈ రెండేళ్లలో తెచ్చుకోలేకపోయాం. అదొక్కటే కాదు. దేశంలో ఉన్న అవే సమస్యలు మనకు ఉన్నాయి. ఈవేళ మనకున్న కెపాసిటీస్‌లో మనకున్న పరిశ్రమలు 50-60 కెపాసిటీతో నడుస్తున్నాయి. స్టీలు గానీ సిమెంట్ గానీ ఏ రంగం చూసుకున్నా 50-60 కెపాసిటీతో నడుస్తున్నాయి. స్పిన్నింగ్, జిన్నింగ్ మిల్లులు మూత పడుతున్నాయి Ferro Manganese Plants మూత పడుతున్నాయి. షుగర్ ఫ్యాక్టరీలు మూత పడుతున్నాయి. ఇది మనకున్న పరిస్థితి. Jute mills మూత పడుతున్నాయి. ఇవీ మనకున్న పరిస్థితులు. చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో వరుసగా రెండు సంవత్సరాలు కరువులు వచ్చాయి. కరువులతోపాటుగా వరదలు కూడా చూశాం. ఇటువంటి దారుణమైన పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు గారు రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి అబద్ధమాడిన పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితులు కూడా మనం చూశాం. ఇటువంటి దారుణమైన పరిస్థితుల్లో రాష్ట్రం ఉంటే చంద్రబాబు నాయుడు గారు మాత్రం దేశం 7.3 శాతం గ్రోత్‌రేటు చూపిస్తే మన రాష్ట్రం 10.99 శాతం గ్రోత్‌రేటు చూపిస్తుంది అంటున్నారు.

చంద్రబాబు నాయుడు గారు ఈ మాదిరిగా ఎలా చెప్పగలుగుతున్నాడు, ఎలా బొంకుతున్నాడు అంటే, నిజంగా ఎలా చెప్పగలుగుతున్నాడు అంటే, నిజంగా ఇంత బరితెగింపు ఎలా చూపిస్తున్నాడు అని చూస్తే, అందుకు కారణం ఏమంటే చంద్రబాబు నాయుడు గారు ఈరోజున చెబుతున్న figures ఏవైతే ఉన్నాయో వాటిని Advance Estimates అంటారు.

అంటే ఈవాళ చెప్పే figures Advance Estimates. ఈ Advance Estimates లో నిజమెంతా అన్నది తెలిసే సరికే నాలుగు సంవత్సరాలు పడుతుంది. అంటే అధ్యక్షా, example కింద Socio Economic Survey 2014-15కి సంబంధించిన పుస్తకం అంటే 2014-15 ఒక example కింద చెబితే, ఆ సంవత్సరం చెప్పే estimatesను Advanced Estimates అంటారు. దానికన్నా ముందు 2013-14వ సంవత్సరం చెప్పే దానిని First revised అంటారు. అంటే ఈ First revised estimates కు వచ్చే సరికి corrections కొన్ని జరుగుతాయి. దానికన్నా ముందు 2013-14వ సంవత్సరానికి చెప్పేది Second Revised Estimates అంటారు. దాంట్లో corrections ఇంకా ఎక్కువ జరుగుతాయి. దానికన్నా ముందు సంవత్సరం 2011-12వ సంవత్సరానికి వచ్చే సరికి Third Revised Estimates అంటారు. అక్కడ ఇంకా ఇంకా ఎక్కువ corrections జరుగుతాయి. తరువాత 2010-11కు కానీ finalised accounts రావు.

అంటే 2010-11 నుండి 2014-15 కల్లా అంటే దాని అర్థం Finalized Accounts వచ్చే సరికే నాలుగు సంవత్సరాలు పడుతుంది కాబట్టి ఈ నాలుగేళ్లలో చంద్రబాబు నాయుడు గారు ఏదైనా చెప్పొచ్చు, ఏదైనా బొంకవచ్చు అనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు గారు విపరీతమైన గ్రోత్‌రేట్ figures చూపిస్తున్నారు. విపరీతమైన అబద్ధాలు చెబుతూ పోతున్నారు. ఇక్కడ ఒకటి చెప్పాలి. ఎందుకు ఈ విషయాలు చెబుతున్నాను అంటే చంద్రబాబు నాయుడు గారు ఈమాదిరిగా చూపించినందువల్ల మనకు జరిగే నష్టాలు ఏమిటీ అనేది ఒక్కసారి చెప్పాలి. కారణమేమిటంటే, అందరకూ తెలిసిన విషయమే. గ్రోత్‌రేటుకు రెవెన్యూస్‌కు Direct గా proportionality...

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది. ప్రతిపక్ష సభ్యులు తమ నాయకునికి మైక్ ఇవ్వాల్సిందిగా కోరుతూ తమ స్థానం నుండి లేచారు.)

(ఈ సందర్భంలో రాష్ట్ర ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి గారు మాట్లాడేందుకు తమ స్థానం నుండి లేచారు. )

MR. SPEAKER : What is this? What is that you want to tell? ఏంటీ ఏం చెప్పాలనుకున్నారు మీరు? ఎస్... చెప్పండి..

SRI YANAMALA RAMAKRISHNUDU: అధ్యక్షా, we are not criticizing.

శ్రీ కె. శ్రీనివాసులు : సార్ ప్రతిపక్ష నాయకులు ఆయన చెప్పాలనుకున్నది Clear గా ఆయన Statistical reports చూపిస్తున్నారు.

MR. SPEAKER: That is o.k. Please be seated. There is a limit for ignorance also. Please be seated.

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా ఆంధ్రప్రదేశ్ Economic Survey లో ఉండే details అయినా, కేంద్రప్రభుత్వ Economic Survey లో ఉండే details అయినా, లేక World Bank లో ఉన్నా, IMF లో ఉన్నా ఏ బ్యాంకులో ఉన్నా, World wide ఏ Country లో ఉన్నా కూడా ఒకటే Methodology ఉంటుంది. ఆ Methodology ను follow అయ్యే ఈ calculations జరుగుతాయి. అంతే కానీ ఈ జగన్మోహన్ రెడ్డి గారి లెక్కలో లేక ఇంకొకరి లెక్కలను బట్టి Methodology ఉండవు. World wide ఏదైతే Methodology అవలంబించారో అదే కేంద్రప్రభుత్వం అవలంబించింది. కేంద్రప్రభుత్వం ఏదైతే అవలంబించిందో అదే మా రాష్ట్రప్రభుత్వం కూడా అవలంబించింది. మేమే కాదు మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అవలంబించాయి. ప్రతిదానికి Critics ఉంటారు. Critics చెప్పే Methodology పై Criticise చేయవచ్చు. కాని World wide ఒకటే Methodology ఉంటుంది ఆ Methodology ప్రకారం చేశాము తప్ప, చంద్రబాబు నాయుడు కావాలని boost చేసింది కాదు అధ్యక్షా. Boost చేసింది అయితే Agriculture మైనస్ గ్రోత్ ఉంది మన రాష్ట్రంలో మేము boost చేయలేదు.

Actual figures అన్నీ కూడా New Methodology ప్రకారం 2011-12 figures ను base year గా తీసుకొని Methodology కేంద్రప్రభుత్వం అడాప్ట్ చేసి, కేంద్రప్రభుత్వ అడాప్ట్ చేసిన Methodology adopt చేసి calculate చేస్తారు Statistical Department వారు. ఈరోజు ఆయన చూపించే Economic Survey బుక్కే కాదు. రేపొచ్చే Economic Survey Book లో కూడా last page లో ఆ Methodology ఉంటుంది అవి చూసుకుంటే తెలుస్తుంది. అందుచేత ఎవరో చెప్పినటువంటిదానిపై estimate చేయాల్సిన అవసరం లేదు. ఏమీ differ కావాల్సిన అవసరం లేదు. ఈ Methodology World wide Methodology.

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ప్రతి విషయానికి వెంటనే ఆపడం, మంత్రులతో మాట్లాడించడం, ఏం సాధిస్తాం అధ్యక్షా, దానివలన ఏం సాధిస్తాం? నాస్పీచ్ అయిపోయిన తరువాత అంతా కలిపి ఒకటేసారి మాట్లాడించండి. అయినా పైన దేవుడు ఉన్నాడు దేవుడు చూస్తాడు. ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా గ్రోత్ రేటుకు రెవెన్యూస్‌కు Direct గా Proportionality ఉందన్నది బాధాకరమైన విషయం. ఎందుకు నేను చెబుతున్నానంటే ఇది మీరు అర్థం చేసుకోకుండా మీరు చూపిస్తున్న ఈ budget figures, ఈ తప్పుడు figures వల్ల జరిగే నష్టం ఏమిటంటే, కారణమేమిటంటే ఈ మధ్య కాలంలోనే, మనం అంతా చూశాం అరుణ్ జైట్లీ గారు 7.3శాతం జీడిపీ చూపిస్తూ, అరుణ్ జైట్లీ గారి నోటిలో నుండి వచ్చిన మాటలు Indirect Tax revenue 35.1 శాతం పెరిగాయి అని చెప్పారు. ఆ మాట చెబుతూ, direct tax revenue, indirect tax revenues రెండూ కలిపితే average revenue 22 percent

పెరిగాయి అని అరుణ్ జైట్లీ గారు చెప్పడం విన్నాం. అదేరకంగా అందరికీ తెలిసిన విషయమేమంటే ఏ రాష్ట్రంలో కూడా direct tax revenues ఉండవు ఎందుకంటే income tax, corporate tax ఈ రెండూ కూడా direct tax revenues పరిధిలోకి వస్తాయి. Central Government కాని మన రాష్ట్రానికి కానీ ఏ రాష్ట్రానికైనా వచ్చే సరికి అది Indirect tax revenues. మనం కేంద్రప్రభుత్వం విధించే పన్నుల కన్నా నాలుగింతలు అదనంగానే పన్నులు వేశాం. పెట్రోలుపై 33 శాతం వ్యాట్ ఉంటే, డీజిల్‌పై 25 శాతం ఉంటే దానికి అదనంగా లీటరుకు 4/-ఎక్కువుగానే ట్యాక్స్ వేశాం.

మన రాష్ట్రంలో ఉన్న పెట్రోలు,డీజిల్ ధరలు దేశంలో ఎక్కడా లేవు హయ్యెస్ట్ మనరాష్ట్రమే. అంత బాదుడు బాదాం, బాదడమే కాకుండా లిక్కరు మీద 160శాతం ఉన్న వ్యాట్ ఈరోజు 190శాతానికి పెంచాం. ఇంతటితో కూడా సరిపోలేదు. భూముల రిజిస్ట్రేషన్ల విలువలు విపరీతంగా పెంచి భూముల రిజిస్ట్రేషన్‌కు ఎక్కువ డబ్బులు తీసుకునే కార్యక్రమాలు చేశాం. అంతే కాకుండా ఇసుకపై కూడా క్యూబిక్ మీటరుకు ఇంతకు మునుపు రూ.40/- ఉండగా ఈరోజు రూ.550/-లకు అంటే 12-15 రెట్లు పెంచాం. అంతటితో సరిపోలేదు, కరెంటు పెంచాం, మున్సిపాలిటీ ట్యాక్సులు పెంచాం, విపరీతంగా బాదుడే బాదుడు బాదాం.

**1.20 pm (26)**

మరి ఇంతగా బాదుడు బాదిన తర్వాత కేంద్రప్రభుత్వమే 7.3 శాతం గ్రోత్ రేటుకే 22 శాతం over all revenues పెరిగాయి అని చెబుతున్నప్పుడు నేచురల్‌గా 10.99 శాతం గ్రోత్ రేటు మనం చూపిస్తూ ఉంటే కేంద్రంలో ఉన్న వాళ్లకైనా గానీ, ఇంకా ఎవరికైనా, బయట ప్రపంచానికి కూడా అందరికీ అర్థమయ్యేది ఏంటి అధ్యక్షా? 7.3 శాతానికే 22 శాతం over all revenues పెరిగినప్పుడు 10.99 శాతానికి మన రెవెన్యూస్ కనీసం 30 శాతమైనా పెరిగి ఉండాలని చెప్పి ఎవరికైనా తడుతుంది. కానీ వాస్తవంగా ఇక్కడ మన పరిస్థితి ఏంటంటే ఇది Core Dash Board నుంచి తీసిన డేటా.... (అని చూపిస్తూ) వాస్తవంగా మన పరిస్థితి ఏంటంటే మన రెవెన్యూస్ పెరిగింది కేవలం 13 శాతం. అంటే దాని అర్థం ఈ 13 శాతం రెవెన్యూస్ పెరిగాయన్నదైనా తప్పు అయి ఉండాలి లేదా మనం చెప్పే ఈ గ్రోత్ రేటు ఫిగర్స్ 10.99 శాతం అయినా తప్పు అయి ఉండాలి. వాస్తవం ఇది అయితే, మనం ఇచ్చే బిల్డప్ ఏమిటీ అని అంటే 10.99 శాతం మన గ్రోత్ రేటు కేంద్రం కన్నా ఎక్కువ అని బిల్డప్ ఇస్తున్నాం.

అధ్యక్షా, ఇక మనకు కేంద్రం నుండి సహాయం చేసే వాళ్లందరూ కూడా, కేంద్ర మంత్రులు, ఆ కేంద్ర ప్రభుత్వమూ, బయట ప్రపంచం, ఇతర రాష్ట్రాల వాళ్లంతా కూడా ఏమనుకుంటారు అధ్యక్షా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశం కన్నా ఎక్కువ పురోగతిలో ఉందీ, దేశంలో 7.3 శాతం ఉంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 10.99 శాతంలో ఉందీ, ఇక ఇటువంటి రాష్ట్రానికి రెవెన్యూస్ కూడా, కేంద్రానికి 22 శాతం పెరిగితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 30 శాతం

పెరుగుతాయి. ఇక ఇటువంటి రాష్ట్రానికి మనం ఏరకమైన సహాయం కూడా చేయవలసిన పని లేదూ, చేయకపోయినా వాళ్ల కాళ్లమీద వాళ్లు బ్రతకగలుగుతారని చెప్పే ఇంప్రెషన్ మనం ఇవ్వడం లేదా అని నేను అడుగుతున్నాను. ఇటువంటి ఇంప్రెషన్ మనం ఇస్తే కేంద్రం నుంచి మనకు వాళ్లు సహాయం చేస్తారా అని నేను అడుగుతున్నాను. మీ మనస్సాక్షిని మీరు క్వశ్చన్ చేసుకోమని కూడా నేను గట్టిగా అడుగుతున్నాను. ఈ మాదిరిగా సొంత ఇమేజ్ పెంచుకొనే దాని కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడం ఎంతవరకు ధర్మం అని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇవన్నీ కూడా సరిపోవు అన్నట్టుగా, కేంద్రంలో ఉన్న వారు నిజంగానే మన రాష్ట్రంలో చాలా డబ్బులున్నాయి, మన రాష్ట్రం చాలా బాగా ఉంది, మన రాష్ట్రంలో రెవెన్యూస్ చాలా బాగా పెరిగాయి అనుకునే విధంగానే, మన రాష్ట్రంలో మన పాలకులు ఏమి చేస్తున్నారు? పోలవరం ప్రాజెక్టు మూడు సంవత్సరాల్లో కేంద్రం వాళ్ల డబ్బులతో కడుతుందని చెప్పి, కేంద్ర మంత్రుల దగ్గర్నుంచి, చంద్రబాబునాయుడుగారి వరకూ అందరూ కూడా ఒకవైపున ఊదరగొడతారు. రెండో వైపున టెంపరరీ ప్రాజెక్టు అని రూ.1600 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పట్టిసీమ ప్రాజెక్టును కడతారు.

(ఈ సందర్భంలో జల వనరుల శాఖా మంత్రి శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరగా ఆయనకు అవకాశమివ్వబడింది.)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, డెల్టా ప్రాంతం నుంచి వచ్చిన మీరు ఇక్కడ ఒక చక్కటి ఉదాహరణ మీ ద్వారా మరియు సభ ద్వారా పంపించాలి. కృష్ణా డెల్టా ప్రాంతంలో, కృష్ణా బేసిన్‌లో మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో వర్షాలు రాని పరిస్థితిల్లో 666 టి.ఎంసీలు రావలసిన కృష్ణా బేసిన్ నుంచి ఈరోజు ఆల్మట్టి నుంచీ గానీ, తుంగభద్ర నుంచి గానీ ఒక్క చుక్క నీరు రాకపోవడం వల్ల శ్రీశైలం కేచ్‌మెంట్ ఏరియాలో 66 టి.ఎంసీలు వచ్చాయి. ఆ 66 టిఎంసీలలో కూడా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు, కోట్లాది మంది ప్రజలు, ఆరేడు జిల్లాలు ఆ మంచినీటిపైనే బతకాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు దూరదృష్టితో పోలవరం ప్రాజెక్టు 2018వ సంవత్సరానికి అవుతుంది కాబట్టి, ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 28 మోటార్లు పెట్టి లిఫ్ట్ చేసి ఈ సీజన్‌లో మీరు నీళ్లిస్తే, కృష్ణా డెల్టాలో కృష్ణ, గుంటూరు జిల్లాలను కాపాడుకొని రాయలసీమకు నేను మంచినీళ్లు ఇచ్చి, పంటలను కాపాడుకోవాలని చెప్పి గౌరవ ముఖ్యమంత్రిగారు పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా రికార్డు స్థాయిలో ఐదున్నర నెలల్లో పవిత్ర సంగమం ద్వారా గోదావరి, కృష్ణాను కలిపిన అపర భగీరథుడు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు అని చెప్పి తెలియజేస్తున్నాను. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు)

అధ్యక్షా, మీకు తెలుసు. సెప్టెంబరు 16 కల్లా 4.4 టిఎంసీలు పట్టిసీమ ద్వారా, 4.4 టిఎంసీలు పోలవరం రైట్ కెనాల్ ద్వారా మొత్తం 8.8 టిఎంసీలు వస్తే, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో,

కృష్ణా బేసిన్‌లో నీళ్లు లేకుండా 8,30,000 ఎకరాల పంట వేసి, రూ.2,400 కోట్ల విలువైన పంటను కాపాడిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానిది, శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిది. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు)

అధ్యక్షా, బాధ్యత గల ప్రతిపక్షనాయకుడిగా చేతనైతే అభినందించాలి. తెలుగుదేశం పార్టీ పుట్టిన రోజున మార్చి 29, 2015న ప్రారంభం చేసిన పట్టిసీమ మార్చి 29, 2016 కు పూర్తవుతుందని కూడా నేను చెబుతున్నాను. (అధికార పార్టీ సభ్యులచే చప్పట్లు) రికార్డు టైంలో మేం ప్రాజెక్టు పూర్తి చేసి, ఇవాళ కృష్ణా డెల్టాను కాపాడి, ఆమేరకు ఆ నీళ్లు రాయలసీమ ప్రాంతంలో కర్నూలుకు, అనంతపురానికి, జీడిపల్లికిస్తే, తద్వారా వేల బోర్లు రీచార్జ్ అయి..

(ఈ సందర్భంలో మిస్టర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)
(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఏంటి అధ్యక్షా ఇది అన్నారు.)

అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారిని నేను అడుగుతున్నాను. గత సంవత్సరం, ఈ సంవత్సరం పులివెందుల నియోజకవర్గంలో చీనీ చెట్లకు నీళ్లిచ్చి, బలపనూరు, హిమకుంట్ల, ఆనకలగూడెం, కామసముద్రం, బిడన మాచెర్ల, వెనిగండ్ల రైతులనాదుకున్నాం. అధ్యక్షా, 30 సంవత్సరాలు అధికారం వెలగబెట్టారు. గ్రామ స్థాయి సర్పంచ్ నుంచి, ముఖ్యమంత్రి పదవి వరకూ, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, సర్పంచ్‌లు, ఇవాళ పులివెందుల నియోజకవర్గంలో గత సంవత్సరం, ఈ సంవత్సరం నీళ్లిచ్చి చీనీ చెట్లను బతికించడం వల్ల ఎకరానికి 10 టన్నుల చొప్పున పులివెందుల నియోజకవర్గం చుట్టుపక్కల వేలాది ఎకరాల్లో రైతులు ఎకరానికి రూ.4 లక్షల నుంచి, రూ.9 లక్షలు సంపాదించుకున్నారు. ఇవాళ పులివెందుల నియోజకవర్గంలో, కడప జిల్లాలో చాలా ఆనందపడుతున్నారు. ఈ రెండు సంవత్సరాల్లో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు శ్రద్ధ తీసుకొని, పులివెందుల నియోజకవర్గానికి నీళ్లు ఇచ్చారని ఆ ప్రాంతం వాళ్లు చెబుతూ ఉంటే, ఆ ప్రాంత శాసనసభ్యునిగా మంచి పని చేశారు, తొందరగా గాలేరు-నగరి పూర్తి చేయండీ, తొందరగా హంద్రీనీవా పూర్తి చేయండనే మాట అనకుండా ఏదో విధంగా ప్రతీ రోజూ సాక్షి పత్రికలో, సాక్షి టీవీలో ఏదోవిధంగా అవినీతి జరిగిందనీ, దోచుకున్నారని ఇవాళ అసత్య ఆరోపణలు చేస్తూ ఉన్నారు. నేను దమ్ముతో, ధైర్యంగా చెబుతున్నాను. (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డినుద్దేశించి) నీ తండ్రి జలయజ్ఞంలో రూ.21,000 నుంచి రూ.81,000 కోట్లు దోచుకున్నాడు..... (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

అధ్యక్షా, జలయజ్ఞంలో రూ.21,000 నుంచి రూ.81,000 కోట్లు వరకు అంచనాలు పెంచి, ప్రాజెక్టులు అన్నీ కూడా మూలన పడేస్తే, రూ.12,000 కోట్లు... 20 నెలల్లో రూ.12,000 కోట్లు ఖర్చుపెట్టి తోటపల్లి ప్రాజెక్టు ద్వారా 75వేల ఎకరాలకు నీళ్లిచ్చాము. ఈ

సంవత్సరం 1.50లక్ష ఎకరాలకు నీళ్లిస్తున్నాం. పోలవరం రైట్ కెనాల్ మే నెల చివరి కల్లా పూర్తి చేస్తాం. పట్టిసీమ పూర్తయింది, గుండ్లకమ్మ పూర్తి చేశాం, హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 ఈ సంవత్సరంలో పూర్తి చేసి అనంతపురం జిల్లా, చిత్తూరు జిల్లా, పలమనేరు, తంబళ్లపల్లి, కుప్పం, హిందూపురం, మడకసిరకు నీళ్లిచ్చి చూపిస్తాం. (ప్రతిపక్షంచే అభ్యంతరం)

ఇవాళ ఒక అవినీతి పత్రికను పెట్టుకొని, ఒక అవినీతి ఛానల్‌ను పెట్టుకుని అసత్య ప్రచారం చేసి రోజూ మీ ఇష్టా రాజ్యంగా రాసినా, నీళ్లిచ్చి చూపిస్తామని సవాలు చేసి చెబుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారు...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు ఆడిన అబద్ధాలకు సమాధానాలు చెప్పాలంటే, నిజంగా ఇది అగ్రికల్చర్ డిమాండ్‌లోకి పోతుంది. సబ్జెక్ట్ ఏంటీ, మాట్లాదేంటీ, మీరు ఏమి అనుమతిస్తున్నారు, వాళ్లు ఎంతెంత సేపు మాట్లాడుతున్నారన్నది మీ గుండెల మీద చేయి వేసుకొని ఆలోచన చేయండి. (ఈ సందర్భంలో జల వనరుల శాఖామంత్రి శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు మైకు లేకుండా మళ్లీ చెబుతాను అని అన్నారు.)

అధ్యక్షా, నిజంగా కేంద్రంలో ఉన్న వారు, బయట ప్రపంచంలో ఉన్న వారు కూడా నిజంగానే మన రాష్ట్రంలో చాలా డబ్బులు ఉన్నాయి అనుకొనే విధంగా ఉన్నాయి. మనం చేస్తున్న దుబారా ఖర్చులు ఏ స్థాయిలో ఉన్నాయంటే పోలవరం ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం వాళ్లు 3 సంవత్సరాల్లో కడతామని ఒకవైపున చెబుతూ ఉన్నా, రెండో వైపున టెంపరరీ ప్రాజెక్టు కింద ఏ స్టోరేజీ కెపాసిటీ లేని పట్టిసీమ ప్రాజెక్టుకు రూ.1600 కోట్లతో 21.9 శాతం ఎక్కువ ఇస్తూ, మనం అలాట్ చేస్తాం, అదే సంవత్సరంలో ప్రాజెక్టును పూర్తి చేసినా కూడా దానికి అప్పుడు Terms & Conditions ప్రకారం ఎటువంటి బోనస్ క్లాజు లేకపోయినా కూడా మళ్లీ అదే పనిగా 16.9 శాతం బోనస్ కింద చూపించి, 21.9 శాతం ఎక్కువకు పట్టిసీమ ప్రాజెక్టును kick backs కోసం తీసుకొని ప్రాజెక్టును పూర్తి చేస్తాం.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టును మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ఒకవైపు చెబుతూ, టెంపరరీ ప్రాజెక్టు కింద, ఏ స్టోరేజీ కెపాసిటీ లేని పట్టిసీమ ప్రాజెక్టును చేపడతాం. ఒకవైపున సెక్రటేరియేట్‌ను సంవత్సరంలోపు కడతామంటాం. టెంపరరీ సెక్రటేరియేట్ అని చెప్పి రూ.230 కోట్లు దుబారా చేస్తున్నాం.

**1.30PM (27)**

ఇది సరిపోదన్నట్లుగా, ఎక్కడికి పోయినా కూడా మామూలు విమానాల్లో ప్రయాణం చేయం. ఎక్కడికి పోయినా కూడా ప్రైవేట్ విమానాలే, ప్రైవేట్ జెట్‌లే. అధ్యక్షా, ఇవేవీ సరిపోవు

అన్నట్లుగా రాజధాని నగరానికి ఫౌండేషన్ ప్రోగ్రామ్ చేస్తాం. ఒక్క రోజు కార్యక్రమానికి అరడజను మంది కేంద్ర మంత్రులను పిలిచి రూ.400 కోట్లను దుబారాగా ఖర్చు చేస్తాం. ఈ దుబారాలు సరిపోవన్నట్లుగా పుష్కరాలకు రూ.1600 కోట్లు నామినేషన్ పద్ధతిలో ఖర్చు పెట్టి చూపిస్తాం. ఇవి సరిపోవన్నట్లుగా, హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లకు రిపేర్లు అంటాం. ఇది సరిపోదన్నట్లుగా మీ టెంపరరీ ఇళ్ళకు రిపేర్లంటాం. ఇది సరిపోదన్నట్లుగా మీ టెంపరరీ కార్యాలయాలకు రిపేర్లంటాం. వీటికి అవలీలగా మరో రూ.300 కోట్లు వృథాగా ఖర్చు చేస్తాం.

ఇవన్నీ సరిపోవన్నట్లుగా కన్సల్టెంట్స్ అంటాం. నామినేషన్ పద్ధతిలో కన్సల్టెంట్లకు మీరు డబ్బులివ్వడం నేర్చుకున్నారు. కన్సల్టెంట్స్ అంటాం. విదేశీ టూర్‌లు అంటాం. మీరు పోతే, మీతోపాటు ఒక సైన్యాన్ని తీసుకుపోతారు. ఆ సైన్యాన్ని మేపడానికి ఖర్చులు. ఎక్కడికి పోయినా కూడా ప్రైవేట్ చా ఛార్టర్డ్ ఫ్లైట్‌లు. వీటికన్నింటికీ దుబారా ఖర్చులు మరో రూ.200 కోట్లు పైచిలుకే ఖర్చు పెట్టి ఉంటారు. ఈ మాదిరిగా దుబారా ఖర్చులు చేస్తోంటే, పైనున్న కేంద్రం గానీ, బయటి రాష్ట్రాలు గానీ వీళ్ళంతా ఏమనుకుంటారు? మన దగ్గర డబ్బులు చాలా ఉన్నాయి. మనకు ఏ సహాయమూ చేయకపోయినా పరవాలేదు అని వాళ్ళు అనుకోరా? మీ స్వంత ఇమేజ్ పెంచుకోవడాని కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడం సరైన పద్ధతేనా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇది కాక, కేంద్రం పార్లమెంటు సాక్షిగా రాష్ట్రాన్ని విడగొడుతూ మనకిచ్చిన ఇంకొక హామీ, చాలా ప్రధానమైన హామీ పోలవరం ప్రాజెక్టు. అధ్యక్షా, ఈ పోలవలం ప్రాజెక్టు మీద చంద్రబాబునాయుడు గారికి ఉన్న చిత్తశుద్ధిని ఒకసారి చూస్తే, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం కన్నా కూడా, పోలవరం ప్రాజెక్టులో కాంట్రాక్టులు, కమీషన్ల మీదనే ఎక్కువ చిత్తశుద్ధి చూపుతున్నారు. నిజంగా ఒక్కసారి, పోలవరం ప్రాజెక్టు నత్తనడకన నడుస్తోందని, ఆర్.కె.గుప్తా 05.08.2016 న రాసిన లేఖ. సాక్షాత్తూ to the Chief Secretary, Government of Andhra Pradesh కి కేంద్ర ప్రభుత్వం రాసిన లేఖ.

The progress during the period January to June is about 2%. It is worthwhile to mention the time and again, the criticality of the works and head works have been brought to the notice of all concerned and still there is no commitment on the part of the contractor to execute the works. అంటే పోలవరం ప్రాజెక్టు పనులు జరగడం లేదు, నత్తనడకన జరుగుతున్నాయి, కాంట్రాక్టరు సరిగ్గా లేడు అని పోలవరం ప్రాజెక్టు అథారిటీ గవర్నమెంటుకు లేఖలు వ్రాస్తూ ఉంటే, గవర్నమెంట్ ఏం చేసింది? 10.10.2015న జరిగిన కేబినెట్‌కు ఈ విషయాన్ని గవర్నమెంట్ తీసుకెళ్ళింది. ఈ మీటింగ్‌లో పోలవరం ప్రాజెక్టు పనితీరు ఎలా జరుగుతోందంటూ రివ్యూ తీసుకుంది. Work progress, Execution status పైన రివ్యూ తీసుకుని, వాళ్ళంతటవాళ్ళు తెలుసుకుంది ఏమంటే, 5.52 శాతం మాత్రమే వర్క్ జరిగిందని. అంటే, పనులు జరగడం లేదు, కాంట్రాక్టరు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం రాయడమూ, దాన్ని కేబినెట్ పరిగణనలోకి తీసుకుని, పనులు జరగడం లేదు,

5.52 శాతం మాత్రమే జరిగిందని తెలుసుకుంది. తెలుసుకున్నాక ఏమి చేయాలి? ఇటువంటి కాంట్రాక్టరుని తీసేసి, కొత్త టెండర్లను పిలిచి పోలవరం ప్రాజెక్టు అథారిటీకి బాధ్యతలు అప్పజెప్పి, పోలవరం ప్రాజెక్టు అథారిటీ మీద ఒత్తిడి తీసుకుని రావలసింది పోయి, చంద్రబాబు నాయుడు గారు ఏమి చేశారంటే, ఇదే కాంట్రాక్టరు సరిగ్గా పనిచేయడం లేదని తెలిసీ, ఆ కాంట్రాక్టరును తీసేయాల్సిన పని చేయకుండా, అదే కాంట్రాక్టరును కొనసాగించడమే కాకుండా, ఆ కాంట్రాక్టరుకు modification of price variation clause తో వెసులుబాటు ఇచ్చారు. అంటే, ఇంతకు ముందున్న ఈపీసీ కాంట్రాక్టు అగ్రిమెంట్ ప్రకారం, కాంట్రాక్టరుకు రేట్లు మార్చుకోవడానికి వెసులుబాటు లేకపోతే, ఆ వెసులుబాటును వీళ్ళు ఇస్తూ, రేట్లు పెంచుకునే దానికోసం కేబినెట్‌లో తీర్మానం చేస్తారు.

However, the machinery component had not been considered for price variation Clause, even-though the works in this project are machinery intensified, It is proposed that machinery component be brought under price variation Clause, as per the widely accepted formula. Similarly, the component other materials also to be included in the price variation Clause, as per the formula being used. The base year for the price variation for all the components will be changed to 2015-16. అంటే, పని చేయని కాంట్రాక్టరుని తీసేయకుండా, అదే కాంట్రాక్టరుని కొనసాగించడం..., కొనసాగించడమే కాకుండా రేట్లు పెంచుకునేందుకు సౌలభ్యాన్ని క్రియేట్ చేస్తూ, కేబినెట్‌లో price modification కు కూడా ఆమోదం తెలపడం. అంతటితో కూడా ఆగిపోలేదు.

(ఆ సందర్భంలో జలవనరుల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు తమకు సమాధానం చెప్పేందుకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ ఉప సభాపతిని కోరసాగారు.)

అలా ఆగిపోకుండా, అదే కేబినెట్‌లో ఇంకా జరిగిన తీర్మానాలు..., In the event, the transtroi plants to bring on mode, certain specialized agencies/ sub contractors for supporting the project execution with their technical expertise and mobilization of resources. These special agencies/Sub-contractors would be brought in by transtroi. Therefore, it may not require the approval of Polavaram Project Authority. అంటే, కాంట్రాక్టరు సరిగ్గా పనిచేయడం లేదని తెలిసీ, తీసేయాల్సిన కాంట్రాక్టరుని తీసేయకుండా, అదే కాంట్రాక్టరును కొనసాగిస్తున్నారు. కొనసాగించడమే కాకుండా, వాళ్ళు రేట్లు పెంచుకునేందుకు సౌలభ్యాన్ని చూపిస్తున్నారు. సౌలభ్యాన్ని చూపించడమేకాకుండా, ఆ పోలవరం కాంట్రాక్టరు సబ్ కాంట్రాక్టర్లను తెచ్చుకోవచ్చు, ఇష్టమొచ్చిన వాళ్ళను నామినేషన్ పద్ధతిలో సబ్ కాంట్రాక్టర్లను తెచ్చుకోవచ్చు, తెచ్చుకోవడమే కాకుండా ఈ విషయాలను మేము పోలవరం ప్రాజెక్టు అథారిటీకి తెలపాల్సిన అవసరం కూడా లేదని చెబుతూ...

(ఆ సందర్భంలో జలవనరుల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు తమకు సమాధానం చెప్పేందుకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ ఉప సభాపతిని కోరగా ఆయనకు అవకాశమివ్వబడింది.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మినిస్టర్ గారూ...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : ..ఏకంగా కేబినెట్‌లో కూడా తీర్మానం చేస్తే, Chief Secretaries సంతకాలు పెట్టడానికి కూడా భయపడ్డారు. Chief Secretaries సంతకాలు పెట్టడానికి భయపడితే... (మైకు నిలుపుదల చేయబడింది.)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, ఏమిటి అధ్యక్షా ఇది?

(జలవనరుల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుకు మైకు ఇవ్వబడింది.)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: అధ్యక్షా, తెలుగు ప్రజల ఆకాంక్ష పోలవరం ప్రాజెక్టు. పోలవరం ప్రాజెక్టు పూర్తవ్వాలి. పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తవ్వాలని ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు. వాస్తవంగా 2010-13 మధ్య కాలంలో, స్పిల్‌వే గానీ, రాక్‌ఫిల్ వర్క్స్ గానీ వాటికి సంబంధించిన కాంట్రాక్టులన్నింటినీ కూడా పవర్ ప్రాజెక్ట్‌కు కట్టబెట్టాలన్న ఒక దుర్మార్గమైన ఆలోచనతో ఆ టెండర్లన్నింటినీ రద్దు చేశారు. దానిమీద ఆ కాంట్రాక్టర్లందరూ కూడా కోర్టుకెళ్ళారు.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం వ్యక్తం చేయబడింది. )

(ప్రతిపక్షాన్ని ఉద్దేశిస్తూ) ఇంకా ఆ కేసులన్నీ కూడా మీ నిర్వాకమే. 960 మె.వా. జలవిద్యుత్ ప్రాజెక్టులు కొట్టేయాలనే ఒక దుర్మార్గమైన ఆలోచనతో, రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆ కాంట్రాక్టులను క్యాన్సిల్ చేయించారు.

(అ సందర్భంలో తమ స్థానంలో కూర్చున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి 'మీ ఆలోచన మాకు రుద్దుతారే' అనడం వినిపించింది.)

ఆ కాంట్రాక్టర్లు కోర్టుకు వెళ్ళారు. తరువాత కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, టెండర్లు ఫైనల్ అయినప్పుడు ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ వచ్చింది. ఇవాళ, ఆ కంపెనీని మేము తీసుకొచ్చామని చెబుతున్నాడు.

('మేము చెప్పలేదు', 'అసత్యాలు మాట్లాడొద్దు' అంటూ ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఎస్.బి. అమ్జద్ బాషా అన్నారు. )

ఒక ప్రక్కన స్పిల్‌వే, రాక్‌ఫిల్ డ్యామ్ కాంట్రాక్టులన్నీ కోర్టు పరిధిలో ఉన్నాయి. ఇవాళ ఉన్న ఏజెన్సీ కాంగ్రెస్ హయాములో వచ్చింది. డ్యామ్ సైట్‌లో మూడు గ్రామాలు, ఖాళీ చేయనీయకుండా, మాజీ శాసన సభ్యుడు బాలరాజు, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులని డ్యామ్ సైట్‌కు పంపించి, నిర్వాసితులను ఖాళీ చేయకుండా అడ్డం పడితే, తహశీల్దారు కంప్లైంట్ ఇచ్చాడు. అక్కడ మాజీ మంత్రి ఫోన్ చేసి, మీరెళ్ళి అడ్డం పడమంటే, గోదావరి నీళ్ళు తాగిన నేను పోలవరం ప్రాజెక్టుకు అడ్డం పడనని చెప్తే, ఇంకా ఏమాత్రం సిగ్గుపడకుండా, (అధికార పక్ష సభ్యులు కొందరు 'షేమ్, షేమ్' అన్నారు.) నిస్సిగ్గుగా ఇవాళ జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు.

**1.40 PM (28)**

జనవరి నెలలో 24,97,810 cum మట్టి, పనులు చేయించాను. ఫిబ్రవరి నెలలో 29,85,604 cum. గ్రావెల్ మట్టి పనులు చేయించాను. డ్యాం సైట్‌లో, పవర్ ప్రాజెక్ట్‌లో, స్పిల్‌వేలో, రాక్‌ఫిల్ డ్యాంలో ఏదైతే Transtroi కాంట్రాక్ట్‌లో ఉందో, ఆ కాంట్రాక్ట్‌కు అనుగుణంగా డయాఫ్రంవాల్ కట్టాల్సింది దేశంలో ప్రపంచంలో అతి పెద్ద సంస్థలలో జర్మనీ భావర్ సంస్థ ఉంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులచే సభకు అంతరాయం)

ఆ భావర్ సంస్థను రప్పించాం. ఆ భావర్ సంస్థకు తోడు ఎల్ అండ్ టీ సంస్థను కలిపాం. వీరందరి ద్వారా అమెరికా నుంచి, జర్మనీ నుంచి భారీ యంత్రాలు తీసుకొచ్చి, మద్రాస్ పోర్ట్ నుంచి నెల్లూరు ద్వారా డ్యాం సైట్‌కు తీసుకొచ్చి, డ్యాంలో పెట్టి, నేను ఈ వాస్తవాలు చెప్పినా వీరు (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) సత్యదూరమని అంటారని ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మొత్తాన్ని కూడా పోలవరం డ్యాం సైట్‌కు వెళ్ళి చూపిస్తే, వారం రోజుల క్రితం వారు ఆశ్చరపోవడమే కాకుండా ప్రతి ఛానల్‌లో అరగంట, సాక్షి ఛానల్, సాక్షి పేపర్ తప్ప, ప్రతి ఒక్క పేపర్‌లో, ప్రతిఒక్క ఛానల్‌లో కూడా పోలవరం ప్రాజెక్ట్ పరిగెడుతుందని 2018 కల్లా పోలవరం ప్రాజెక్ట్ చంద్రబాబు నాయుడు గారు పూర్తి చేస్తారని నమ్మకం ఈ రాష్ట్ర ప్రజలకు వచ్చింది.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ శ్రీకాంత్ రెడ్డి మైక్ లేకుండా మాట్లాడుతూ 'వారి గొంతునొక్కుతున్నారు, కేసులు పెడతారు' అని అన్నారు.)

వాస్తవాలు ఈవిధంగా ఉంటే, మొన్న భారతీయ జనాతా పార్టీ అధ్యక్షుడు, కేంద్రంలోనున్న ప్రధానమంత్రి గారు, ఆర్థికమంత్రి గారు, శ్రీమతి ఉమాభారతి గారు అందరూ కూడా చంద్రబాబు నాయుడు గారిని రేపు దిల్లీకు రమ్మన్నారు. కేంద్రంలో ఖర్చు పెట్టిన రూ1,500 కోట్లు గానీ, ఏవిధంగా ప్రాజెక్ట్‌ను ఇటు AIEDP గానీ, లేకపోతే rehabilitation కు రూ.10,000

కోట్లు అవుతుంది. ఆ రూ.10,000 కోట్లను మనం ఏవిధంగా supplement చేయాలన్న దాని గురించి ముఖ్యమంత్రి గారితోపాటు Secretary, Principal Secretary మా అధికారులంతా కూడా దిల్లీ వెళుతూఉంటే(ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) ఈవేళ విషం కక్కుతున్నాడు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ స్పందిస్తూ 'విషం ఎందుకు కక్కుతాం' అని అన్నారు.)

కాంట్రాక్టులు రద్దు చేయండి, టెండర్లు మళ్లీ పిలవండీ అంటున్నారు. జాతీయ ప్రాజెక్ట్‌గా పోలవరం ప్రాజెక్ట్‌ను కేంద్రంలో శ్రీ నరేంద్రమోదీ గారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తప్పకుండా 2018 కల్లా పోలవరం ప్రాజెక్ట్ చేసితీరుతారు, చేసితీరుతాం, చేసితీరుతాం. అలాగే రాయలసీమలో హంద్రీనీవా ఫేజ్ వన్, ఫేజ్ టూ, గాలేరు-నగరి, కడప, పులివెందులకు నీరు ఇచ్చి నీ ఊరిలో సన్మానం చేయించుకుంటానని జగన్మోహన్ రెడ్డికి చెబుతున్నాను. రాసిపెట్టుకో.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, పోలవరం ప్రాజెక్ట్ ఎట్టిపరిస్థితులలో పూర్తి అవుతుంది, అందులో డౌట్ లేదు. కేంద్రం కూడా పూర్తి చేసే ఉద్దేశంతో నిమగ్నమై ఉంది. కానీ ప్రతిపక్షనేత శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు చెప్పిన దానిలో కూడా ఒక పాయింట్ ఉంది. ఒక చేతకాని కాంట్రాక్టర్‌ని పెట్టి. .

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

వారు పనిచేయకపోతే ఇప్పుడు escalation ఇవ్వడం ఏమిటి? Escalation ఇవ్వవచ్చు ఎప్పుడూ ఒరిజినల్ టైంలో ఎంతవరకు పనిచేయాలో చూసి value ని calculate చేసినంతవరకు escalation ఇవ్వకూడదు. ఒక పనిని మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తానని పని తీసుకొని మూడు సంవత్సరాల తరువాత కూడా పని చేయకుండా, నామూలాన తప్పు అయితే కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ పనిచేయడానికి ఇబ్బందికరమైన పరిస్థితులలో కాంట్రాక్టర్ ఉండి ఉంటే అప్పుడు escalation ఇచ్చినా ఇబ్బంది లేదు. అది ఏమీ కాకుండా కాంట్రాక్టర్ చేసిన తప్పిదానికి escalation ఇవ్వడం చాలా విచిత్రంగా ఉంది. నేనూ 35 సంవత్సరాలు కాంట్రాక్ట్స్ ఫీల్డ్‌లో ఉన్నాను. Escalation ఇవ్వడమనేది చాలా ఆలోచించాల్సిన విషయం. దానిపై మంత్రివర్యులు కూడా సరైన సమయంలో సమాధానం ఇవ్వవలసిన అవసరం ఉంది.

(తమ నాయకుడు మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి గారిని కోరసాగారు. )

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : ఏదైతే డ్యాం సైట్‌లో గ్రామాలు ఖాళీ చేయకుండా అడ్డం పడినప్పటికి కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద, ఎవరైతే పేదవారున్నారో వారందరికి కూడా మరొక్కసారి రూ.100 కోట్లు మానవతా దృక్పథంతో నష్టపరిహారం ఇచ్చి ఇళ్లు కట్టి వారందరినీ నచ్చజెప్పి డ్యాం సైట్ ఖాళీ చేయిస్తున్నాం. అంతేకాకుండా 2018 కి కూడా సమయం ఉన్నప్పటికీ, ఆ సమయం లోపు నిపుణులైన కాంట్రాక్టర్లను తీసుకొవచ్చి జర్మనీ భావర్ గానీ, ఎల్ అండ్ టీ సంస్థలను తీసుకొవచ్చి పనులను వేగవంతం చేస్తున్నాం.

('కమీషన్ల కోసం' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు. )

రాక్‌ఫిల్ డ్యాం, స్పిల్‌వే పనులు గానీ ఎట్టి పరిస్థితులలో 2018 సంవత్సరం నాటికి గ్రావిటీ ద్వారా నీరు ఇస్తాం. పోలవరం ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి తీరతాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : శాసనసభ్యులకు, పాత్రికేయులకందరికీ వర్కింగ్ లంచ్ ఏర్పాటుచేయబడిందని తెలియజేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, మేము మాట్లాడిన తరువాత వారికిష్టమైన సేపు క్లారిఫికేషన్లు మాట్లాడుకోమనండి. ప్రతి ఐదు నిమిషాలకు ఒకసారి ఆపుతారు, ఇన్నిసార్లు ఎందుకు ఆపుతారు? నిజంగా అన్యాయం అధ్యక్షా. ఇంతకు ముందు నేను చెప్పినట్లు కాంట్రాక్టర్ తరం కాదని తెలిసినా ఆ కాంట్రాక్టర్‌ను కొనసాగించడం, కొనసాగించిన కాంట్రాక్టర్‌కు ఇంతకు ముందు ఈపీసీ కాంట్రాక్ట్‌లో లేనివిధంగా వారు రేట్లు పెంచుకొనే దానికోసం ధరలు కూడా పెంచేవిధంగా కేబినెట్‌లో తీర్మానం చేయడం, అది ఒక్కటే సరిపోకుండా, ఆ కాంట్రాక్టర్ తనకు నచ్చిన వ్యక్తులను నామినేషన్ పద్ధతిలో, అంటే వీళ్ల (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) బినామీలను కాంట్రాక్టర్లుగా తెచ్చుకొనడానికి సౌలభ్యం, అది కూడా పోలవరం ప్రాజెక్ట్ అథారిటీకీ ఏమాత్రం కూడా చెప్పవలసిన పనిలేదని కేబినెట్‌లో తీర్మానాలు చేయడం.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

రేట్లు ఎందుకు పెంచాల్సిన అవసరం ఉందని నేను అడుగుతున్నాను. ఆరోజు కన్నా ఈరోజుకు డీజిల్ రేట్లు, స్టీల్ రేట్లు, పెట్రోలు రేట్లు, అల్యూమినియం రేట్లు, సిమెంట్ రేట్లు తగ్గాయి. ఇసుక కూడా ఫ్రీగా ఇస్తామంటున్నారు. అప్పటికీ ఇప్పటికీ ఏమంత రేట్లు పెరిగిన దాఖలాలు లేవు. రేట్లు ఎందుకు పెంచాలి? ఇదే fresh tenders పిలిస్తే, పాతరేట్లకు వస్తాయో లేకపోతే తక్కువ రేట్లకు రావచ్చునేమో! అలా కాకుండా మీరు మాత్రం ఎందుకు రేట్లు పెంచాలి? కమీషన్లు తీసుకోవాలి?

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

పోలవరం ప్రాజెక్ట్, మిగతా ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎంత దారుణంగా చేస్తున్నారంటే, పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి Right Main Canal లో 7th package లో ఎల్ అండ్ టీ సంస్థ కాంట్రాక్ట్. ఈ సంస్థ చేయడం లేదని రూ.23 కోట్ల వర్క్‌ను తీసివేశారు. ఈ రూ.23 కోట్ల వర్క్‌ను Nomination basis లో Bollineni Seenaiah & Construction Company తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎక్స్ ఎమ్మెల్యే చంద్రబాబు నాయుడు గారి బినామీకి నామినేషన్ పద్ధతిలో ఇచ్చారు. రూ.23 కోట్ల వర్క్‌ను రూ.74 కోట్లు చేసి, మూడింతలు పెంచితే Chief Secretaries సంతకాలు పెట్టడానికి భయపడ్డారు.

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

భయపడినా కూడా బుల్‌డోజ్ చేసి కేబినెట్‌లో ఆమోదం తెలుపుతున్నారు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'షేం... షేం...' అని అన్నారు)

(మైక్ కట్ చేయబడింది.)

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, పోలవరం రైట్ కెనాల్‌లో మట్టి పనులు చేసుకొని వందల కోట్ల రూపాయలు రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో mobilization advance లు వసూలు చేయించిన నీకు (ప్రతిపక్ష నాయకుున్ని ఉద్దేశించి) ఈరోజు పోలవరం రైట్ కెనాల్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

Civil structures అన్నీ వదలివేసి కేవలం మట్టి పనులు చేసుకొని ఇవాళ పోలవరం రైట్ కెనాల్ పట్టిసీమ ద్వారా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామంలో జక్కంపూడి దాకా, కొండ ప్రాంతంలో, అక్కడ ఉన్న స్ట్రక్చర్స్ అన్నీ కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి సెప్టెంబర్ 16న నీరు ఇస్తే శీనయ్య కంపెనీ, నా పార్టీ, పోలవరం కాంట్రాక్టును తీసివేయండి, మళ్లీ టెండర్లను పిలవండి, ఇది ఏమిటి? పనులు ఆలస్యం అవ్వాలి, ప్రాజెక్ట్ పూర్తి కారాదు. పట్టిసీమ పూర్తి అయితే. . . గత శాసనసభలో ఏమి మాట్లాడారు? ఒకాయన చేయి కోసుకుంటానన్నాడు. ఒకాయన కాలు కోసుకుంటానన్నాడు. ఇంకొకాయన రాజీనామా

చేస్తానన్నాడు. ఈరోజు మరలా చెబుతున్నాను జగన్మోహన్ రెడ్డీ, నీ సాక్షి పత్రిక, ఛానల్‌లో రాసిపెట్టుకో. .

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

**01.50PM (29)**

2018కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి తీరతాను. పోలవరం రైట్ కెనాల్ ద్వారా, పట్టిసీమ ద్వారా 80 టి.ఎం.సి తీసుకువచ్చి రాయలసీమను రత్నాల సీమ చేసి హార్టీకల్చర్ చేసి.. ఈరోజు మీ శాసనసభ్యులు మా పార్టీలోకి వస్తే నేను అనుకున్నాను. నీలో మార్పు వస్తుందని. నీలో కొద్దిగా జ్ఞానం వస్తుందని. ఒప్పుకుంటాను. నీలో అహంకారం తగ్గి వాస్తవాలు మాట్లాడతావు

(ప్రతిపక్షసభ్యులు సార్ సార్ అని అనసాగారు)

అసత్యాలు మాట్లాడవు అనుకున్నాను కానీ, ఈరోజు పోలవరం ప్రాజెక్టు ఆపాలి. లేకపోతే హంద్రీనీవా ఆపాలి. గాలేరు-నగరి ఆపాలి. పోలవరం టెండర్లు కొత్తగా పిలవాలి ఆంటున్నావు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

అయిపోయిన పెళ్లికి మళ్లీ బాజా కావాలంటున్నాడు. పోలవరం రైట్ కెనాల్ ద్వారా నీళ్లు తీసుకువచ్చి పంటలను కాపాడి రూ. 2,400కోట్ల విలువైన కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పంట కాపాడితే ఈరోజు రాళ్లు వేసే కార్యక్రమం చేస్తున్నాడు. జర్మనీ బావర్ కంపెనీ నా బినామీ అట. ఎల్ అండ్ టీ కంపెనీ నా బినామీ అట. అంటే ఎంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాడు, ఎంత అసత్య ప్రచారం చేస్తున్నాడు, ఎంత అహంకారంగా మాట్లాడుతున్నాడో మీరు ఒకసారి చూడండి.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి దయచేసి.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు రూ.23కోట్ల విలువైన పనిని నామినేషన్ పద్ధతిలో రూ.74 కోట్లకు ఇచ్చారా లేదా అని అడుగుతున్నారు. దానికి సూటిగా మంత్రిగారే సమాధానం చెప్పవచ్చు.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.)

దాంట్లో తప్పు ఏమి ఉంది? లేనిపోని communication gaps ఎందుకు? అది కాదు అనుకుంటే ఇది కాదు అని చెప్పాలి. అంతేకానీ లేనిపోని అనుమానాలకు ఆస్కారమివ్వడమెందుకు? నేను ఎందుకు అడుగుతున్నానంటే క్లారిఫికేషన్ కనుక సూటిగా ఇవ్వకపోతే ప్రజల మైండ్స్‌లో కొంత తప్పుగా వెళుతుందని అడుగుతున్నాను.

(క్లారిఫికేషన్ చెప్పండి అని ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః రాజుగారూ, మీరు అన్నట్లుగా leader of the opposition can discuss, criticize, suggest anything. ఆయన చెయ్యొచ్చు. కాని అలా చేసేటప్పుడు అందరు మంత్రులకి మాట్లాడే అవకాశం రాదు. కాని చర్చల్లో ఒకటేమిటంటే స్పెసిఫిక్ డిపార్ట్‌మెంట్ మీద ఎలిగేషన్ ఇచ్చినపుడు రెస్పాండ్ అయ్యేందుకు అవకాశం వస్తుంది. Anything you want to say. (క్లారిఫికేషన్ చెప్పండి అని ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

So, Wild allegations ఉన్నప్పుడు తప్పకుండా వాళ్లు రెస్పాండ్ కావాలి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః అధ్యక్షా, పోలవరం రైట్ కెనాల్ పనులు ఏదైతే జలయజ్ఞం నవగ్రహాలను పెట్టి ...

(క్లారిఫికేషన్ చెప్పండి అని ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. మాట్లాడనివ్వండి. కొంచెం ఓర్పు ఉండాలి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః అధ్యక్షా, పోలవరం రైట్ కెనాల్ పనులు ఎక్కడికక్కడ గాలికి వదిలేస్తే, నేను కృష్ణా జిల్లా కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ వాళ్లందరినీ కూడా పెట్టి ఎక్కడికక్కడ పనులన్నీ కూడా డివైడ్ చేసి యుద్ధ ప్రాతిపదికన లక్షలాది, కోట్లాది క్యూబెక్ మీటర్లు పెట్టి ఎక్కడికక్కడ స్ట్రక్చర్స్ అన్నీ కూడా......

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః ఏవైతే రాములేరు కానీ, తమ్మిలేరు కానీ ఒల్లేరు కానీ ఆ పనులన్నీ కూడా యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా పనులు చేసి చూపించి నీళ్లు ఇచ్చామని చెబుతున్నాం అధ్యక్షా.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఇది పద్ధతి కాదండీ, అవతల మాట్లాడనివ్వకుండా, ప్రతివాళ్లు interfere అయితే ఎట్లాండి? దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఎవరి పద్ధతి బాగోలేదన్నది కూడా ప్రజలు చూస్తున్నారు.

MR.SPEAKER: That's good, carry on.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఇక్కడ ఇంత దారుణంగా పోలవరం ప్రాజెక్టులలో చీఫ్ సెక్రటరీలు సైతం సంతకాలు పెట్టడానికి భయపడే పరిస్థితిలో ఈ ప్రాజెక్టులు జరుగుతుంటే మా భయమేమిటంటే ఇటువంటిరీతిలో ఇంత దారుణంగా ప్రాజెక్టుల స్కామ్‌లలో involve అయితే ఈ ప్రాజెక్టులు చివరికి కేంద్రప్రభుత్వం కూడా వెనకడుగు వేస్తుందేమో అన్న భయంతో ఈ మాటలన్నీ చెబుతున్నాను. చంద్రబాబునాయుడిగారి చిత్తశుద్ధి, సిన్సియారిటీ ఏమేరకు ఉన్నాయి అని? అధ్యక్షా, అదేరకంగా కేంద్రం రాష్ట్రాన్ని విభజిస్తూ పార్లమెంటుని సాక్షిగా చేస్తూ ఇచ్చిన మరో ముఖ్యమైన హామి. డిగ్రేడెడ్ ఫారెస్ట్ ల్యాండ్‌ని డినోటిఫై చేస్తాము, రాజధాని నిర్మాణం కోసం మీకు అవసరమైతే ఆ పని చేస్తాం అంటే కూడా చంద్రబాబునాయుడుగారు మాత్రం డినోటిఫై అవసరం లేదు మాకు ల్యాండ్‌పూలింగ్ విధానం తప్ప ఏమీ వద్దని చెప్పిన తరువాత అక్కడ ఏ రకంగా జరుగుతున్న అన్యాయాలు కాని, చంద్రబాబునాయుడు గారు బినామీలకు సంబంధించి ఏరకంగా ప్రమోట్ చేస్తున్నారన్న దానికి సంబంధించి కాని ఆయన ఆడుతున్న అబద్ధాలకు సంబంధించి కాని ఒకసారి గమనిస్తే అధ్యక్షా, గవర్నర్ స్పీచ్‌లో చంద్రబాబునాయుడుగారు రాజధానికి సంబంధించి మాట్లాడుతూ The support given by Singapur Government in arranging master plan in time bound manner free of cost deserves special commendation. అంటే రాజధాని ప్రాంతంలో ఏ లెవిల్‌లో స్కామ్‌లు జరుగుతున్నాయన్నది చెప్పడానికి ఇది ఉదాహరణ. అంటే సింగపూర్ ప్రభుత్వానికి డబ్బులు తీసుకోకుండా మాస్టర్ ప్లాన్ తయారు చేసినందుకు సింగపూర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాలి అని చెప్పి చంద్రబాబునాయుడుగారు గవర్నర్ చేత మాట్లాడించారు.

అధ్యక్షా సి.ఆర్.డి.ఏకి అంటే క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీకి అధ్యక్షుడు చంద్రబాబునాయుడుగారే అంటే ముఖ్యమంత్రే. Capital Region Development Authority or otherwise you can also say Chandrababu Real-estate Development Authority అని కూడా చెప్పవచ్చు.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.)

అధ్యక్షా, మొత్తానికి ఈ సిఆర్‌డిఏకి కూడా అధ్యక్షుడు చంద్రబాబునాయుడే. తన అధ్యక్షతన జరిగిన మినిట్స్ It is resolved to hire surbana on nomination basis to prepare detailed master plan for 217 square KMs. at a cost of 11.92 crores. చంద్రబాబు నాయుడుగారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి సంబంధించి ఆయన సంతకం చేసిన మినిట్స్. ఆయన అధ్యక్షతన సుర్‌బాన అనే ప్రైవేట్ సింగపూర్ కంపెనీకి నామినేషన్ పద్ధతి కింద కన్సల్టెంట్‌కి డిటేల్డ్ మాస్టర్‌ప్లాన్ తయారు చెయ్యడం కోసం వర్క్‌లు ఇస్తూ రూ.12కోట్లు రిలీజ్ చేశారు. గవర్నర్‌గారి చేత అబద్ధాలు చదివిస్తారు. చేసేదేమో డైరక్ట్‌గా ఆయన అధ్యక్షతన.

MR.SPEAKER: How much time do you want more? You have taken one hour 20 minutes. Limit your time.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః ప్రతిపక్షం నుంచి మాట్లాడే ఏకైక సభ్యున్ని నేను. ఎంతసేపు interruptions చేశారు అని మావాళ్లు లెక్కలు కట్టారు.

మిస్టర్ స్పీకర్ః అది కూడా నా దగ్గర ఉంది. Apart from that you have spoken for one hour twenty minutes. రూలింగ్ పార్టీ నుండి కూడా ఇద్దరు one hour twenty minutes మాట్లాడారు. One hour twenty minutes ఇద్దరూ మాట్లాడారు. అందుకని, limit your time. మీరు ఏమైనా మాట్లాడండి. But, limit your time. How much time you want.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ప్రతిపక్షం నుండి ఏకైక సభ్యుణ్ణి, నేను ఒక్కడినే మాట్లాడుతున్నాను. గవర్నర్ స్పీచ్‌ను నేనొక్కడినే అడ్రెస్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఎస్. ఎంత సేపు మాట్లాడుతారో చెప్పమంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః ఈ స్పీచ్‌లో ఇప్పటికి 45 నిమిషాల సేపు ఇంటరప్షన్స్ జరిగాయి. వాళ్ళు ఎవరు మాట్లాడుతున్నప్పటికీ కూడా మేము ఇంటరప్షన్స్ జరపలేదు. జరపనప్పటికీ కూడా, నా దగ్గరకి వచ్చేసరికి స్పీచ్ కట్ చేయాలి...

మిస్టర్ స్పీకర్ః నో, నేను కట్ చేయలేదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః మాట్లాడనివ్వకూడదని ఆలోచన చేస్తూ ఉండడం దుర్మార్గం. ప్రజలు చూస్తూ ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ ః మీరు అవన్నీ నాకు చెప్పాల్సిన అవసరం లేదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : నేను కనీసం అంటే ఇంకొక నలభై నిమిషాలు మాట్లాడుతాను.

మిస్టర్ స్పీకర్ : ఎంత?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : మరో నలభై నిమిషాలు మాట్లాడుతాను.

MR.SPEAKER: You can take for 15 minutes time.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, మీరు అన్యాయాలు చేస్తే ప్రజలు చూస్తున్నారు. ఆ అన్యాయాలు కూడా ప్రజలలోకి పోనివ్వండి.

MR.SPEAKER: That's O.K. ప్రజలందరూ చూస్తుంటారు. You can speak 15 mintues.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : ప్రజలు చూస్తున్నారు మాకు అదే చాలు.

MR.SPEAKER: By 2.15 P.M. you have to close.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలు ఏ లెవిల్‌లో ఉన్నాయంటే ఇంతకుముందే నేను చూపించాను.

**2.00 pm(30)**

ఇంతకుముందు చంద్రబాబు నాయుడుగారు గవర్నరు గారి ద్వారా ఏ మాదిరిగా చెప్పించారు. ఆ తరువాత ఆయనే CRDA అధ్యక్షుడిగా ఉండి, ఏకార్యక్రమం చేశాడు, ఎంత అబద్దాలు చెప్పించాడో చూశాం. నేను చంద్రబాబు నాయుడు గారిని అడగదలచుకున్నాను. మొట్ట మొదటగా రాజధాని ఎక్కడ వస్తుందని, నీకు, నీ బినామీలకు తప్ప ఎవరికి తెలియకుండా ఉంచడం ధర్మమేనా అని అడుగుతున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

చంద్రబాబునాయుడు గారిని మళ్లీ అడగదలచుకున్నాను. పలానా చోట రాజధాని తేవాలని నీకు మనసులో ఉండి, నీ బినామీలకు మేలు చేసేందుకు వాళ్లు తక్కువ రేటుకు భూములు కొనే విధంగా facilitate చేయడం కోసం రాజధాని వేరే చోట వస్తున్నట్లుగా ప్రకటనలు చేయడం, భ్రమలు కల్పించడం నూజివీడు, నాగార్జునా యూనివర్సిటీ వంటి ప్రాంతాల్లో

రాజధాని వస్తుందని చెప్పడం మోసం కాదా? నువ్వు రాజధాని పెట్టాలనుకునే ప్రాంతంలో నీ బినామీలు, రైతుల దగ్గర నుంచి తక్కువ రేట్లకు కొనడం ధర్మమేనా అని అడుగుతున్నాను. నీ బినామీలందరూ భూములు కొని సెటిల్ అయిపోయిన తరువాత వారి భూములను మాత్రం ఎక్విజిషన్ పూలింగ్‌లోకి తేకుండా పక్కన ఉన్న భూములను పూలింగ్‌లోకి తీసుకురావడం ధర్మమేనా అని అడుగుతున్నాను. మీ బినామీలు భూములకు మంచి రేట్లు వచ్చి, వాళ్లు ఎక్కువ ధరలకు అమ్ముకునేందుకు facilitate చేస్తూ, వాళ్ల భూములకు డిమాండ్ క్రియేట్ చేయడానికి, ఆ ప్రాంతాలను మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనువైన జోన్‌లల్లో పెట్టడం, మిగిలిన రైతులు ఎవ్వరూ కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయకుండా వాళ్ల భూములు సప్లై తగ్గించేందుకు వాళ్ల భూములను అగ్రి జోన్‌లోకి నెట్టవేయడం ఎంతవరకు ధర్మమని నేను అడుగుతున్నాను.

అసైన్డ్ ల్యాండ్స్ మరియు లంక భూములు అమ్మడం, కొనడం నేరమని తెలిసి, ఎస్సీ, ఎస్టీ మరియు పేద రైతులను బెదిరించి వాళ్లవి ఎసైన్డ్ భూములు కాబట్టి వాళ్ల భూములు లాక్కోబడతాయని, కాంపన్‌సేషన్ వాళ్లకు రాదని చెప్పి, వారి భూములు తక్కువ రేట్లకు 5లక్షల రూపాయల నుంచి 20, 30లక్షల రూపాయలకు, అనగా తక్కువ రేట్లకు వాళ్ల భూములు కొని, కొన్న తరువాత ఆ భూములకు ఆ తరువాత ప్యాకేజ్ ఫిబ్రవరి 17నజీవో ఇష్యూ చేసి ప్యాకేజ్ ఇవ్వడం ఎంత వరకు ధర్మమని అడుగుతున్నాను. అధ్యక్షా, జీవో నెం.41 ఇచ్చింది 17.02.2016 (జీవో పేపర్‌ను సభకు చూపిస్తూ) ఇప్పుడు 17.02.2016 అంటే మొన్న...(మైకు కట్ చేయబడింది)

(ఆ సందర్భంలో అచ్చెన్నాయుడు గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు. )

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు, జగన్మోహన్‌రెడ్డిగారు సాక్షి పత్రిక, సాక్షి ఛానల్ లో ఏవిధంగా అయితే అవాస్తవాలు , అసత్యాలను ప్రచురించి పబ్లిష్ చేస్తు ఉన్నారో, ఈ శాసనసభలో కూడా అవాస్తవాలు, అసత్యాలను సభ దృష్టికి తీసుకువస్తున్నారు.

(ప్రతిపక్షం వైపు నుంచి సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి నువ్వు నిజాలుచెప్తావా అని అన్నారు)

మొదట, వినాలి. మీరు మాట్లాడినప్పుడు మేమందరం వింటున్నాం. సింగపూర్ మాస్టర్ ప్లాన్ గురించి చెప్పారు. సింగపూర్ మాస్టర్ ప్లాన్ ఒక్క రూపాయి తీసుకోకుండా సింగపూర్ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ ఇచ్చింది. డిటెయిల్డ్ మాస్టర్ ప్లాన్‌కి ఆ 12కోట్లరూపాయలు ఈ ప్రభుత్వం చెల్లించడం జరిగింది.

( ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి మరి కొంతమంది సభ్యులు "మాస్టర్ ప్లాన్ వేరు, డిటైయిల్డ్ ప్లాన్ వేరు అని అన్నారు")

రెండవది, తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 03.09.2014న రాజధాని ఎక్కడా అనేటటువంటిది అసెంబ్లీలో ప్రకటించడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత, రాజధాని ప్రకటించే లోపల ఈ ప్రభుత్వాన్ని నిందిస్తున్నాడని ప్రతిపక్ష నాయకుడు ప్రకటించే లోపల అక్కడ భూములు కొనుగొళ్లు జరిగినాయి. 604 మంది రైతుల పేరిట 515 ఎకరాలు మాత్రమే కొనుగోళ్లు జరిగినాయి. జగన్మోహన్‌రెడ్డిగారు నేను అధికారంలోకి వస్తున్నాను. దొనకొండలో నేను రాజధానిని తీసుకుపోతున్నాను అని చెప్పి అక్కడ భూములు కొనుగోలు చేసిన తరువాత అక్కడ హత్య కూడా జరిగింది. ఆయన బంధువులే అవినాష్ రెడ్డి మామ ప్రతాప్‌రెడ్డి హత్య చేయడం జరిగింది. ఎందుకు చెబుతున్నానంటే, ఈ ప్రభుత్వం రాజధాని ప్రకటించే లోపల 604 మంది రైతులకు సంబంధించి 515ఎకరాలు మాత్రమే అక్కడ భూముల ట్రాన్సాక్షన్స్ జరిగినాయి.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి కొంతమంది సభ్యులు బినామీలు తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు)

వినాలి, అసత్యాలో, అవాస్తవాలో, అబద్ధాలో ఈ సభ దృష్టికి తీసుకురావడం కాదు జగన్మోహన్‌రెడ్డి గారూ, రామకృష్ణా రెడ్డిగారు మీరు కూడా వినండి.. ఇవన్నీ కూడా పత్రికల్లో వచ్చినాయి. ఇవన్నీ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లితే స్పష్టంగా చెబుతారు. ఆ తరువాత డిసెంబరు వరకు జరిగింది. కేవలం 1700 ఎకరాలు మొత్తం చూసుకుంటే మీ పార్టీ వాళ్లు ఉన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ అక్కడ కొనుకున్నారు. రాజధాని ఇక్కడ వస్తుందని చెప్పి, రాజధానిలో ఉండాలని చెప్పి, ఇంటి స్థలం కొనుకున్న వాళ్లు ఉన్నారు, పొలం కొనుకున్నవాళ్లు ఉన్నారు. రైతులు అమ్మినటువంటి వాళ్లు 10ఎకరాలు ఉంటే, ఒక ఎకరం అమ్ముకొని ఇళ్లు కట్టుకొని అమ్మినటువంటి వాళ్లు ఉన్నారు. ప్రభుత్వం దాచి పెట్టి మీరు పొలం కొనుక్కోండి. రాజధాని తర్వాత ప్రకటిస్తాం అని చెప్పడం వలన అక్కడ వేల ఎకరాల ట్రాన్సాక్షన్స్ జరగలేదు. ఈరోజు రాజధాని రైతులు ఉద్యమాలు చేస్తున్నారు. మీ యొక్క అసత్యాలు, అవాస్తవాల వలన ఈరోజు రాజధానిలో రైతులు ఉద్యమాలు చేస్తున్నారు.

( ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యుల నుంచి అంతరాయం )

రైతు సంఘాలు ఉద్యమాలు చేస్తు న్నాయి. మీ తప్పుడు ప్రకటనల వలన, మీ అవాస్తవాల వలన భూముల ధరలు పడిపోతున్నాయని చెప్పి రైతులు గగ్గోలు పెడుతున్నారు, ధర్నాలు చేస్తున్నారు, దీక్షలు చేస్తున్నారు. అదేవిధంగా తేది 04.09.2014 నుంచి 08.12.2014 వరకు ల్యాండ్ పూలింగ్ పాలసీ అనౌన్స్ చేసే లోపల 17,056 ట్రాన్సాక్షన్స్ జరిగినాయి. దాంట్లో

1724ఎకరాలు మాత్రమే ట్రాన్సాక్షన్స్ జరిగినాయి. అదే 09.12.2014 నుంచి 05.03.2016 వరకు కూడా 9,904ట్రాన్సాక్షన్స్ జరిగితే, 6,573ఎకరాలు మొత్తం ట్రాన్సాక్షన్స్ జరిగాయి.

(ప్రతిపక్ష సభ్యులు కొంతమంది "ఇంతసేపు ఏమిటి సార్ అని అన్నారు")

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, దీంట్లో చంద్రబాబు నాయుడు గారినో, ఈ ప్రభుత్వానినో రాజధాని అక్కడ ఇస్తాం. మీరు అక్కడికి పోయి కొనుక్కోండి. తెలుగుదేశం వాళ్లు ఏదో వేల ఎకరాలు కొన్నట్లు దానిని వక్రీకరించి సాక్షి పత్రికలో, సాక్షి ఛానల్‌లో వాయించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: ఓ.కే

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, దీనికి బహిరంగ క్షమాపణ చెప్పాలి అక్కడున్నటువంటి రైతాంగానికి జగన్మోహన్ రెడ్డిగారు, సాక్షి పత్రిక ద్వారా అవాస్తవాలు ప్రకటించినందుకు క్షమా క్షమాపలు చెప్పాల్సిన అవసరముంది. రైతులు రోజూ అక్కడ ధర్నాలు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: రైట్, ఓ.కే.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి "గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకుంటున్నారు అని అన్నారు")

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, రాస్తారోకోలు చేస్తున్నారు. భూముల ధరలు పడిపోయాయని రోడ్లు ఎక్కి కూచుంటున్నారు.

మిస్టర్ స్పీకర్: ఓ.కే

(వైఎస్సార్ సీపీ శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి సార్, సార్, అని అరవ సాగారు.)

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, వాళ్ల పత్రికని కూడా అక్కడ దహనం చేస్తున్నారు. ఇవన్నీ మరిచిపోయారా జగన్మోహన్‌రెడ్డిగారూ. అక్కడేదో జరిగిపోయింది. సింగపూర్ వాళ్లు ఏమో ఫ్రీగా ఇస్తామన్న దానికి 12కోట్లు చెల్లించారంట! మాస్టర్ ప్లాన్ ఫ్రీగా ఇచ్చారు. డిటెయిల్డ్ మాస్టర్ ప్లాన్‌కు మాత్రం రూ.12కోట్లు చెల్లించారు. వాస్తవాలు మీరు వినాలి. మీరు రోజూ కథనాలు రాస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్ కన్‌క్లూడ్.

(వైఎస్సార్ సీపీ నుంచి శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే) మైకు ఇవ్వమని ఇందాక నేను కోరాను. నాకు మాట్లాడటానికి మైకు ఇవ్వలేదు. ఇప్పుడైనా మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరసాగారు.)

అధ్యక్షా, రోజూ విషప్రచారం చేస్తున్నారు తమ అవినీతి పత్రిక ద్వారా. రామకృష్ణారెడ్డిగారూ, అన్నీ తెలుస్తాయి. మీరేమీ తొందర పడాల్సిన అవసరం లేదు. ప్రజలు అన్ని గమనిస్తూ ఉన్నారు. ఎవ్వరూ కూడా సాక్షి పత్రికలో అవాస్తవాలను సాక్షి ఛానల్‌లో అసత్యాలను పబ్లిష్ చేసినంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.

(శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే) మైకు లేకుండా అన్ని అవాస్తవాలు కాదు అని అన్నారు.)

మంత్రుల పైన రాశారు, ఎమ్మెల్యేల పైన రాశారు, శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు 86ఎకరాలు కొన్నాడని రాశారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే ఒక్క ఎకరం కొన్నట్టు చూపించండి. ప్రత్తిపాటి పుల్లారావు 196ఎకరాలు కొన్నాడని రాశారు. శ్రీ పి. నారాయణ కొన్నది 3000 ఎకరాలని రాశారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే ఒక్క ఎకరం కొన్నట్టు చూపించండీ. మీకు చేతనైతే, మీరు ఒకదానికి కట్టుబడి ఉండండీ. 3000ఎకరాలు నారాయణ గారు కొన్నారని అన్నారు. ఎక్కడ కొన్నారండీ? నారాయణ గారు కొనాలనుకుంటే ఓపెన్‌గా కొనుక్కుంటాడు. మీలాగా బినామీ పేరో, వేరే పేరు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. ఆయనకు ఆస్తులు ఉన్నాయి. Institutions ఉన్నాయి. కొనుక్కోవద్దని ఏమి లేదు. ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఎవరైనా కొనుకోవచ్చు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీ ఎమ్మెల్యేలు కొన్నారు. మీ పార్టీ నాయకులు కొన్నారు. మీ పార్టీలో ఉన్న రైతులు కొన్నారు. రామకృష్ణా రెడ్డిగారు మీరు ఎన్ని కొన్నారు, మీ తరపున ఎన్ని కొన్నారో అన్ని వస్తాయి. రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లితే అన్ని తెలుస్తాయి. ఈరోజున ..

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు వచ్చారు. )

(శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు మైకు లేకుండా దమ్ముందా అని అన్నారు.)

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు కొంతమంది మొత్తం చూపిస్తాం. ఇది నీ నందిగామ కాదు అని అన్నారు. )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, అన్ని తెలుస్తాయి వాస్తవాలు. ఈరోజున ఊరకనే పత్రిక, ఛానల్ ఒకటి ఉందని విషప్రచారాన్ని మానుకోండి. మీ విష ప్రచారానికి వేలాదిమంది రైతులు రోడ్లు ఎక్కి అక్కడ ఉద్యమాలు చేస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే) మైకు లేకుండా ఏ ఎమ్మెల్యేలు, ఏ నాయకులు కొన్నారో సిబిఐ ఎంక్వైరి వేయండని అన్నారు.)

సిగ్గుండాలి. మీరు సిగ్గు పడాలి అవాస్తవాలు రాసి, రైతుల నోట్లో మట్టి కొట్టేటటువంటి అసత్య ప్రచారం ఇప్పుడైనా మానుకోవాలని కోరుతున్నాను.(మైకు కట్ చేయబడింది.)

(శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మైకు లేకుండా సిబిఐ ఎంక్వైరీకి నేను రెడీ అని అన్నారు.)

**మ.2.10 (31)**

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారికి, ప్రత్తిపాటి పుల్లారావు గారికి ఇద్దరికీ చెబుతున్నాను. ఎంతన్నారు? రూ.43 వేల కోట్లా? అందులో కేవలం పావలా భాగం ఇచ్చేయండి మీరెక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెడతాను. మీ ఇష్ట మొచ్చినట్లు చెప్పేస్తారు. రేపు ఈ అసెంబ్లీని చూపించి ఇది కూడా నాదే అంటారు. అది కూడా తీసేసుకోండి మీరే. నోరుంది కదా అని ఇష్టమొచ్చినట్లు అబద్దాలు మాట్లాడుతున్నారు. అక్కడ జరుగుతున్నదేమిటి? అక్కడ కేపిటల్ వస్తుందని మీకూ మీ బినామీలకు మాత్రమే తెలిసివుండి, మీరు ఆ విషయాన్ని దాచిపెట్టి నూజివీడు, నాగార్జున యూనివర్సిటీ వద్ద రాజధాని వస్తుందని మిస్‌లీడ్ చేసి నువ్వు నీ బినామీలు అక్కడ భూములు కొనుక్కున్న తరువాత కేపిటల్‌ను అక్కడ అనౌన్స్ చేయడమన్నది మీకు ధర్మమా అని అడుగుతున్నాను. మీరు చేసిందేమిటి?

చివరికి అసైన్డ్ భూములకు సంబంధించి జీవో ఎప్పుడిచ్చారన్న విషయం కూడా నేను ఇంతకు ముందే చెప్పాను. అసైన్డ్ భూములకు సంబంధించిన జీవో నెంబర్ 41, ఫిబ్రవరి 2016లో ఇచ్చారు. మీకు మంచి ఉద్దేశముంటే ఈ జీవోను అప్పుడే ఏందుకివ్వలేదు? గత నెలలోనే ఎందుకిచ్చారు? అసైన్డ్ భూములను మీ బినామీలు కొన్న తరువాత మీ బినామీల రిజిస్ట్రేషన్

రెగ్యులరైజ్ చేసేందుకు ఎస్సీ ఎసీ అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని చట్టంలో మార్పు చెయ్యాలన్న దిక్కుమాలిన ఆలోచన చేయటం నిజం కాదా అని అడుగుతున్నాను.

రాజధాని నిర్మాణం కోసం కేంద్రం ఇచ్చిన రెండువేల కోట్ల రూపాయలను డైవర్ట్ చేస్తూ ప్రభుత్వమిచ్చిన డబ్బుతో కడితే సింగపూర్ ప్రైవేట్ కంపెనీలకివ్వలేమని, చివరికి సింగ పూర్ ప్రైవేట్ కంపెనీలకివ్వడం కోసం రాష్ట్ర రాజధానిని తాకట్టు పెట్టడం ధర్మమేనా అని అడుగు తున్నాను.

మొదట మీరన్నది ఏమిటంటే రాజధాని నిర్మాణం పనులు సింగపూర్ గవర్నమెంట్ వచ్చి చేస్తుందన్నారు. ఇవ్వాళ ప్లేటు మార్చి ప్రైవేటు కంపెనీలు రావడానికి రంగం సిద్ధం చేస్తు న్నారు. సింగపూర్ ప్రైవేట్ కంపెనీలు పెట్టడానికి....

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..... లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడతారు.

శ్రీ నారా చంద్ర బాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, ఏవైనా వాస్తవాలు చెబితే సమా ధానం చెప్పాలనుకున్నాను కాని అవాస్తవాలన్నీ మాట్లాడుతున్నారు. నేను ఒక విషయం అడు గుతున్నాను. ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకం కూడా అర్థం చేసుకోవలసిన అవసరముంది. రాజ ధాని నిర్మాణం కోసం మన దగ్గర డబ్బులు లేవు. అందుకే నేను ఒక పిలుపు ఇచ్చాను.

ఆ పిలుపేంటంటే స్వచ్ఛందంగా మీరు ల్యాండ్ పూలింగ్‌కు ముందుకు రండి, అలా ముందుకొస్తే డెవలప్ చేసిన తరువాత 25 శాతం తిరిగి మీకు ఇస్తామని పిలుపిచ్చాను. నా మీద విశ్వాసంతో 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇవ్వడానికి ముందుకొచ్చారు.(అధికార పక్ష సభ్యు లచే హర్షధ్వానాలు)

ఇదే జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులే కాకుండా దిల్లీ నుండి కూడా కొంతమందిని తీసుకొచ్చి వ్యతిరేకంగా ప్రచారం చేశారు. ల్యాండ్ పూలింగ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ వాళ్లు కూడా భూములిచ్చారు. రాజధానిపైన విషం చల్లుతున్నారు. ఇప్పుడు కూడా నేను చూస్తున్నాను. ఈ రోజు ఆరోపణలు చేస్తున్నారు. నేను అటువైపు వారిని అడుగుతున్నాను ఇటువైపు వారిని అడు గుతున్నాను ప్రజలకువిజ్ఞప్తి చేస్తున్నాను. పుల్లారావు పైన ఆరోపణలు చేశాడు. నారాయణ పైన ఆరోపణలు చేశారు. చాలామందిపై ఆరోపణలు చేశాడు. అన్నీ బినామీలే అంటున్నాడు. ఆయన చెపుతున్నట్లు అవి ఎక్కడున్నాయో ఆ పేర్లూ సర్వే నెంబర్లు ఇవ్వండి. మీరు డైరెక్ట్‌గా వెరిఫై చేయించండి. ఎవరితోనైనా వెరిఫై చేయించండి. అవి వాస్తవమైతే ఆ మంత్రుల్ని నేను డిస్‌మిస్ చేస్తాను. అది తప్పు అయితే జగన్మోహన్ రెడ్డికి ఏ శిక్ష వేయాలో మీరు హౌస్ సాక్షిగా డిసైడ్ చేయండి. గుడ్డ కాల్చి ముఖాన వేయడం కాదు. అందుకనే క్రిమినల్ కేసులు పెట్టారు నీ మీద. బయట కూడా మీరు చూస్తారు. మీ ఇష్ట ప్రకారం మీరు మాట్లాడితే వదిలిపెట్టే

సమస్యే లేదు. మీది అవినీతి కాబట్టి ఆ అవినీతి బురదను అందరిపైనా చల్లుదామనుకుంటే జాగ్రత్తగా ఉండండి. తమాషా అనుకోవద్దండి. ఎలాంటి అవినీతి ఉండకూడదనే నీతి నిజాయితీగా బతుకుతున్నాం. రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్నాం. 11 ఎంక్వయిరీలతో 24 గంటలూ కోర్టుల చుట్టు తిరుగుతూ మా మీద ఆరోపణలు చేస్తారా మీరు? అవన్నీ వదిలిపెట్టండి. నేను ఒకటే అడుగుతున్నాను. చర్చలు జరుగుతాయి. అప్పుడు మనం మాట్లాడుకుందాం. చర్చల్లో అన్నీ రీబటిల్ చేస్తాం. వాళ్లిద్దరి పేర్లు మీరు తీసుకొచ్చారు. ఎక్కడున్నాయి సర్వే నెంబర్లు? ఎవరు బినామీలు? మీరు ప్రూవ్ చేయండి. మంత్రులుగా వాళ్లని డిస్మిస్ చేస్తాను. మీరు ప్రూవ్ చేయగలిగితే మీకు ధైర్యముంటే ఆ నెంబర్లు ఎక్కడున్నాయో చెప్పండి. నేను సవాలు విసురుతున్నాను. మూడు రోజుల నుంచి అడుగుతున్నాను. సాక్షి పేపర్ అవినీతి ధనంతో అడ్డంగా పెట్టిన పేపర్. ప్రజాధనంతో పెట్టిన పేపర్ అది. ఈడీ ఆ పేపర్‌ను కాన్ఫిస్కేట్ చేశారు. ఆ ఆస్తి రాష్ట్ర ప్రజానీకానిది. రేపో ఎల్లుండో ఆ ఆస్తిని తీసుకుంటాం. మీరు ఫాంప్లెట్ మాదిరి రాయలేరు. నేను మళ్లీ మళ్లీ అడుగుతున్నాను. ఇక్కడ బీజేపీకి చెందిన విష్ణుకుమార్ రాజు గారున్నారు. పోలవరం గురించి వాళ్లు చెప్పినదాంట్లో వాస్తవాలుంటే ఏమిచేస్తారన్నట్లు మాట్లాడారు. నేను బీజేపీ నాయకులకు చెబుతున్నదేమంటే పోలవరం మేమే కట్టాలన్న ఆశ లేదు. ఈ రోజే కేంద్రానికివ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాము. పూర్తిచేయవలసిందిగా కేంద్రాన్ని కోరుతున్నాను. వాళ్లేదో ఆరోపణలు చేస్తే మేం వాటిని ప్రూవ్‌చేసుకోవాలనేవిధంగా మాట్లాడారు. మేం చాలా స్పష్టంగా ఉన్నాం. నేను పదే పదే చెప్పాను. పోలవరం ప్రాజెక్టు 2018కి పూర్తికావాలి. కేంద్రం చేస్తామంటే ఈ రోజే ట్రాన్స్‌ఫర్ చేస్తాను. తక్షణమే ఈ అసెంబ్లీలో కేంద్రానికి అప్పజెపుతానని మీకు తెలియజేస్తున్నాను. అనవసరమైన ఆరోపణలు చేసి ప్రాజెక్టులకు అడ్డంపడకండి. అభివృద్ధికి అడ్డుపడకండి. నేను మళ్లీ మళ్లీ సవాలు విసురుతున్నాను. మీరు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పండి. అనవసరంగా తోకజాడిస్తే మంచిది కాదు. ముందు ఇది చెప్పమనండి అధ్యక్షా. ఈ సభ జరగాలంటే వాళ్లిద్దరిపైన చేసిన ఆరోపణలను నిర్దిష్టంగా ప్రూవ్ చేసిన తరువాతనే ఫర్దర్‌గా ముందుకెళ్లాల్సిన అవసరముంది.

శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నామీదున్న కేసుల గురించి చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతుంటే, నిజంగా ఆయన నోట్లోంచి వస్తున్న మాటలు వింటుంటే నిజంగా చాలా అన్యాయస్తుడు మాట్లాడితే ఎలా ఉంటుందో అలా ఉంది. నామీద కేసులు పెట్టిందెవరు? చంద్రబాబు నాయుడు గారు, కాంగ్రెస్ కలిసి ఇద్దరూ నా మీద కేసులు పెట్టారు. నా మీద కేసులొచ్చింది ఎప్పుడు? రాజశేఖర్‌రెడ్డి గారున్నప్పుడు కాదు. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖర్‌రెడ్డి గారు హానరబుల్ మ్యాన్.

**మ.2.20 (32)**

రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నంతసేపూ రాజశేఖరరెడ్డిగారి మీద కేసులు లేవు. జగన్మోహన్‌రెడ్డిగారు కాంగ్రెస్ పార్టీలో ఉన్నంతవరకు జగన్మోహన్‌రెడ్డి మీద కేసులు లేవు. జగన్మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టిన తరవాత కాంగ్రెస్ పార్టీ, చంద్రబాబు నాయుడుగారి పార్టీ కలిసి నా మీద కేసులు పెట్టారు. అయినా అధికారంలో ఉన్న సోనియాగాంధీ గారితో పోరాటం చేయడానికి నేను వెనకాడలేదు. నీ మాదిరిగా నేను కోర్టులకు వెళ్లి కోర్టులనుంచి స్టే తెచ్చుకోలేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేనొకటే అడుగుతున్నాను. కేసులన్నీ కోర్టులలో ఉన్నాయి కాబట్టి తేలతాయి. వారి ఆస్తులు కూడా ప్రభుత్వ ఆస్తులే, అవన్నీ కూడా తేలతాయి. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ ఇద్దరు మంత్రులపై ఆరోపణలు చేశారు. ముందుగా ఈ సభ ఆ విషయం తేల్చాలి. వారిద్దరిపైన ఆరోపణలు చేసినందున సాక్ష్యాధారాలు చూపండి, లేకపోతే బేషరతుగా నేను చెప్పినవి తప్పు అని క్షమాణలు చెప్పిన తరవాతే ముందుకు వెళ్లండి. నాకేమీ బాధ లేదు. రెండు విషయాలు తేలిన తరవాతనే ముందుకు వెళ్లాలి. ఈ శాసనసభలో వాస్తవాలు మాట్లాడాలి, సాక్ష్యాధారాలు ఉండాలి. ఇష్టప్రకారం మాట్లాడడానికి వీలులేదు. నేను మరలా అడుగుతున్నాను, ముందు అవి తేల్చండి. వారిదగ్గర సమాచారం ఉంటే మాట్లాడమనండి. తరవాత ఫర్దర్‌గా ముందుకు వెళ్లమనండి.

(శ్రీ కె.అచ్చెన్నాయుడు తనకు అవకాశాం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)
(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారినుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారూ, మీరు మంత్రుల మీద ఎలిగేషన్స్ చేశారు.
(అంతరాయం)

మీరు వినండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, నేను గంటనుంచి చూస్తున్నాను. ప్రతిపక్ష నాయకుడు గొంతు చించుకొని అవాస్తవాలు ఎంత గట్టిగా మాట్లాడారో అంత గట్టిగా మాట్లాడుతున్నారు. ఈ రోజు.............

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

వినండయ్యా, వినండి. మీకేమైనా రాయలసీమ పౌరుషం ఉంటే, నీకు ఏమాత్రం రాయలసీమ పౌరుషం ఉంటే ఈరోజు సభా నాయకుడు గారు ఛాలెంజ్ చేశారు. నీ ఇష్టానుసారంగా నీ గురించి ఎవరు ఏమి మాట్లాడినా నీ పత్రికలో రాయడం, టీవీలలో చెప్పడంతోబాటు అసెంబ్లీలో అవాస్తవాలు చెప్పడం నీకు అలవాటైంది. ఈ రోజు రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనిస్తున్నారు. సభానాయకుడు స్పష్టంగా చెబుతూ నీవు ఎవరిమీద అనగా పుల్లారావుగారి పేరు మీద,

నారాయణ గారిమీద, అదే విధంగా ఒక సెంటు భూమి కూడా కొననటువంటి ఉమామహేశ్వరరావుగారి మీద 86 ఎకరాలు ఉందని చెప్పావు. వారు కొన్నట్లుగా నీ దగ్గర కనీసం సర్వే నంబరున్నా, ఆయనకు అటు తిప్పి, ఇటు తిప్పి లింకు ఉన్నట్లుగా నీవు నిరూపించాలి, లేకపోతే నీవు ఇక్కడ క్షమాపణలు చెప్పి లెంపలు వేసుకోవాల్సిన అవసరముంది. ఇక్కడ ఇన్ని నీతికబుర్లు చెబుతున్న ప్రతిపక్ష నాయకుడికి ఒక ప్రశ్న వేస్తున్నాను. నీవు దీనికి సమాధానం చెప్పాలి. ఈరోజు మనమందరం ఈ సభలో ఉన్నాం, మనం ప్రవర్తిస్తున్న తీరును ప్రజలందరూ గమనిస్తున్నారు. 2004వ సంవత్సరంలో నీ తండ్రిగారు గౌరవనీయులైన రాజశేఖరరెడ్డిగారు ఆ రోజు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికలకు వెళ్లే సమయానికి చిల్లిగవ్వ కూడా మీద దగ్గర లేదు. మీరు ఉంటున్నటువంటి ఇంటిని కూడా తాకట్టు పెట్టి ఎన్నికలలో పోటీ చేశారు. అది నేను చెప్పడం కాదు. సాక్షాత్తూ మీ తండ్రి నిండు శాసనసభలో చెప్పారు. నాకు ఉంది ఒకే ఒక ఇల్లు. దానిని రెగ్యులరైజ్ చేసే విషయంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు రాజశేఖరరెడ్డి అప్పటి ముఖ్యమంత్రిగారి మీద అభాండాలు వేశారు. ఉంటున్నటువంటి ఏకైక ఇంటిని కూడా రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం అల్లరి పెడుతుందని నిండు శాసనసభలో ఒప్పుకున్నారు. 2004 తరవాత 15.06.2016 తన ఆస్తిపాస్తుల వివరాల గురించి మీకు లేఖ రాసిన విషయంలో జగన్మోహన్‌రెడ్డిగారు సమాధానం చెప్పాలి. 2004 ఎన్నికల సమయానికి ఒక్క పైసా కూడా లేనటువంటి జగన్మోహన్‌రెడ్డిగారు ఈరోజు రూ.279,60,83,000 ఆస్తులు ఉన్నట్లుగా గౌరవ సభాపతిగారికి స్పష్టం చేశారు. ఇంత డబ్బులు నీకు ఎక్కడ నుంచి వచ్చాయో ఈ సభద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయాలి.

ఈ రోజు రాష్ట్ర రాజధాని గురించి 37వేల ఎకరాలు సేకరిస్తే అంత భూమి, అంత ఆస్తి ఎందుకని అడుగుతున్నావు. నీవు ఒక్కడివి నివాసం ఉండడానికి బెంగళూరులో 30 ఎకరాలలో 300 గదుల భారీ భవంతిని నిర్మించావు. నీకు అంత ఆస్తి ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలి. ఈ రోజు సుమారుగా 5 సంవత్సరాల నుంచి మనమందరం ఆ విషయమై విమర్శిస్తున్నా సరే ఆ ఒక్క విమర్శ గురించి అయినా సమాధానం చెప్పారా? మా మీద ఒక విమర్శ వస్తే మేం వెంటనే సమాధానం చెబుతాం, క్లారిఫై చేస్తున్నాం. అయినా ఆయన మీద ఆరోపణలు చేస్తుంటే మీ పత్రికలో గానీ, టీవీలో గానీ వారి విమర్శలను విమర్శిస్తూ ఒక్కరోజు కూడా ఖండించలేదంటే నీ విధానం ఏమిటో, నీ దోపిడీ ఏమిటో ఒకసారి అర్థం చేసుకోమని ప్రజలందరికీ తెలియజేసున్నాను. ఈ రోజు ఈ ఛాలెంజ్‌ను నీవు స్వీకరించకపోతే వెంటనే సభను విడిచిపెట్టి లెంపలు వేసుకొని వెళ్లాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మా సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే అవతిలి వ్యక్తులు.........

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారినుంచి అంతరాయం)

MR.SPEAKER: Jaganmohan Reddy garu, you are making wild allegations.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారినుంచి అంతరాయం)

మీరు వినండి.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారినుంచి అంతరాయం)

This is very irresponsible way of talking. I cannot tell.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారినుంచి అంతరాయం)

Why you are excited? మీరెందుకు అంత ఎగ్జైట్ అవుతున్నారు. You are making allegations against the Chair, against everybody, against the Minister దయచేసి మీరు కూర్చోండి. మీరు ఆరోపణలు చేస్తున్నారు. మీకు మైక్ ఇచ్చినపుడు వారి మీద ఆరోపణలు చేశారు. వారికి మైకు ఇచ్చినపుడు వారు సమాధానం చెప్పారు. మీరు చేసిన ఆరోపణలను రుజువు చేయండి. అవకాశం తీసుకోండి. మీరు ఆ మాట చెప్పడానికి అవకాశముంది. కానీ మీరు నా మీద ఆరోపణలు చేస్తున్నారు. What is this? Jaganmohan Reddy Garu

Yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, సభా నాయకుడిగా సభ హుందాగా జరగాలని కోరుతున్నాను. వారి పార్టీలో చాలా మంది కొత్త సభ్యులున్నారు. నాకు ఈ సభ ఏమీ కొత్త కాదు. సభా నాయకుడిగా చేశాను, ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా చేశాను. కానీ ప్రతిపక్ష పార్టీ విమర్శలు ఎంత దిగజారాయంటే మా సభ్యులలో చాలామందికి ఆవేశం వస్తుంది. అధికారపక్ష సభ్యులపైన, మంత్రులపైన ఎలాంటి వాస్తవాలు లేకుండా ఒక మాట అంటే చివుక్కున ఆవేశం, కోపం వస్తుంది. కొంతమందికి బాధ కలుగుతుంది. నరాలు బిగుసుకుపోయే పరిస్థితి వస్తుంది. కొంతమంది 24 గంటలూ అవినీతిలో ఉండిపోతారు, వారిని తిట్టినా, ఏమి చేసినా ఇమ్యూన్ అయిపోయి ఉంటారు. వారికి బాధ లేదు. నవ్వుతారు, వెకిలినవ్వు నవ్వుతారు, ఏకవచనంతో మాట్లాడతారు, ఇష్టానుసారంగా మాట్లాడతారు, బూతుమాటలు మాట్లాడతారు. మేమెందుకు వింటున్నామంటే కేవలం ప్రజలకోసం వింటున్నాం. ఈ సభలో భారతీయ జనతా పార్టీ సభ్యులు కూడా ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఏకవచనంతో మాట్లాడతారు. ఆయనతో ఏకవచనంతో పిలిపించుకోవడానికి మేం ఇక్కడికి

వచ్చామా? వారికి సభా సంప్రదాయం తెలియదు కానీ పెద్ద నాయకుడైపోయాడు. పద్ధతి లేకుండా మాట్లాడుతుంటే భారతీయ జనతా పార్టీ సభ్యులు కూడా చూస్తూ ఉన్నారు. దానిని నేను విమర్శించను. ఇపుడు ఒక విషయం సభ దృష్టికి వచ్చింది. ఇద్దరు మంత్రుల గురించి ఈ సభలో పదే పదే చెబుతున్నారు, బయట కూడా చెబుతున్నారు. నాలుగురోజుల నుంచి విమర్శ చేస్తున్నా కూడా ఒక్కదానిపైన కూడా సాక్ష్యం పెట్టలేదు. ఆ సబ్జెక్ట్ వదలిపెట్టాలి కానీ మరల లేవనెత్తారు. ఈ సభ జరగాలంటే సభా నాయకుడిగా ఈ సభ హుందాతనం ఉండాలంటే ఆ ఇద్దరిపైన ఆరోపణలు రుజువు చేయాలి, లేకపోతే జగన్మోహన్‌రెడ్డిపైన చర్య తీసుకోవాలి. అది నిర్ణయమైన తరవాతే సభ ముందుకెళ్లాలి. లేకపోతే, ఇష్టప్రకారం చేసి తరవాత తప్పించుకోవడం, మాకు మైక్ ఉంది కదా అని నా ఇష్టప్రకారం మాట్లాడతానంటే కుదరదు. ఎవరు మాట్లాడినా బాధ్యతగా మాట్లాడండి, సమాచారం ఇవ్వండి, సాక్ష్యాధారాలు ఇవ్వండి, వాటిపైన మేం సమాధానం ఇస్తాం. దానిపైన మీకు అనేక మార్గాలున్నాయి. మీరేమి చేయాలో చేయండి. మా తప్పులుంటే సవరించుకుంటాం, క్షమాపణ కోరతాం. మేం సమాధానం చెప్పి ప్రజలకు జవాబుదారీగా ఉంటాం. మీరు మీ ఇష్టప్రకారం ఆరోపణలు చేసుకుంటూ పోతే వినడం కరెక్ట్ కాదు. ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళతాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ సభా నాయకుడిగా నేను మిమ్మల్ని కోరేదేమంటే, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చెప్పిన దానిని నిరూపించిన తర్వాతనే ఈ సభ ముందుకెళ్లాలని కోరుతున్నాను.

**2.30 pm (33)**

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నా గురించి మంత్రులతో మాట్లాడించారు. ఆశ్చర్యమేమిటంటే ఇంతకు ముందు నరేంద్ర గారి దగ్గరి నుంచి ఉమా వరకు మాట్లాడారు. అచ్చెన్నాయుడు దగ్గరి నుంచి ప్రతీ మంత్రి టైము తీసుకుని నా గురించి తిట్టారు. తిట్టించే కార్యక్రమం చేశారు. చంద్రబాబు నాయుడు గారిని ఒకటడుగుతున్నాను. 1978 లో ఆయన రాజకీయాల్లోకి వచ్చినప్పుడు ఆయన ఆస్తి రెండెకరాలు. ఇవాళ ఆయన ఆస్తి రూ.2 లక్షల కోట్లు ఎక్కడ నుంచి వచ్చిందని అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు)

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు)

ఆయన మీద ఆరోపణలకు సంబంధించి కోర్టులో కేసు వేస్తే కోర్టుల నుంచి విచారణ జరుగకుండా తప్పించుకునే కార్యక్రమం చేశాడు. ఆయన మీద ఎంక్వైరీ వేయించుకున్నాం. ఇవేళ ఇదే సిబిఐ చేత చంద్రబాబు నాయుడు గారి ఆస్తుల మీద విచారణ చేయిద్దాం రెడీనా

అని అడుగుతున్నాను. రాజధాని భూముల మీద సిబిఐ చేత ఎంక్వైరీ చేయిద్దాం రెడీనా అని అడుగుతున్నాను. సిబిఐ చేత.... (మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో మైకు కట్ చేయడం పట్ల శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, నేను ఇప్పుడే లంచ్ చేసి వచ్చాను. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పింది కూడా విన్నాను. ఇందాక ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి గారు ఏకవచనంతో సంభోదించడమనేది మాకు కూడా చాలా బాధనిపించింది. కానీ అప్పటికే ఒక సభ్యులు మాట్లాడినందున నేను కూడా మాట్లాడటానికి చెయ్యెత్తితే నాకు అవకాశం రాని మూలాన నేను దానిని ఖండించటం లేదు. సభ మాత్రం హుందాగా జరగవలసిన బాధ్యత ఉంది. అట్లాగే జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడినప్పుడు ఏకవచనంతో సంభోదించడం చాలా దురదృష్టకరం. ఇది వరకు కూడా నేను చెప్పడం జరిగింది. సభ హుందాగా జరగాలని నేను చెప్పడం జరిగింది. ఇప్పుడు దేనికీ సంబంధం లేని సబ్జెక్టుతో జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడటమనేది... ఆస్తుల విషయంలో చంద్రబాబు నాయుడు గారికి అప్పుడింత ఉంది, ఇప్పుడింత ఉంది అని మాట్లాడటం కరెక్టు కాదు. ఇందాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక ఛాలెంజ్ విసిరారు. ఆ ఛాలెంజ్‌ని ప్రూవ్ చేసుకోవడమనేది ధర్మం. సభా సాంప్రదాయం.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మాట్లాడేందుకు లేచి నిల్చున్నారు)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి-రూరల్)ః అధ్యక్షా, నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తింది ఏదైతే ఇక్కడ చర్చ జరుగుతున్నదో నిండు సభలోనే.......

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా)ః ఆయనకు ఏ రకంగా మైకు ఇచ్చారు?

(ఈ సందర్భంలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, మీరు ప్లీజ్.... మీరు.... వినండి.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిచే అంతరాయం)

జగన్మోహన్ రెడ్డి గారూ మీకు అంత ఆవేశం వద్దు. ప్లీజ్ లిజన్. ఉండండి ఎందుకు అంత ఆవేశపడతారు? ప్లీజ్..... కొంచెం ప్రశాంతంగా ఉండండి. ఎందుకు తొందరపడతారు? సభలో

చర్చ డీవియేట్ కావడానికి కారణం జగన్మోహన్ రెడ్డి గారు. ఓకే మీరు వైల్డ్ ఎలిగేషన్స్ చేస్తూ మినిస్టర్ల మీద మాట్లాడారు.. The Leader of the House simply told to prove it. అంత కంటే ఏమీ లేదు కదా? ప్రూవ్ చేయండి. అది ప్రూవ్ చేస్తే Leader of the House prepared to take action against the Minister. అది ప్రూవ్ చేయలేకపోతే అర్థం లేని ఆరోపణ కిందకు వస్తాయి. మీరు క్షమాపణ చెప్పాలి. That is what Leader of the House asked. వారడిగింది అదే కదా? దానికి మీరు సమాధానం చెప్పలేకపోతే వీళ్లందరూ మాట్లాడుతున్నారు. అందుకనే వాళ్లకు అవకాశం ఇచ్చాను. మీరు కూడా మాట్లాడండి.

డా.ఆకుల సత్యనారాయణ(రాజమండ్రి-సిటీ)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు అడిగిన ఛాలెంజ్‌ని గౌరవ ప్రతిపక్ష నాయకులు తీసుకుంటారా, తీసుకోరా? ఇద్దరు మంత్రుల మీద ఆయన చేసిన ఆరోపణలను నిరూపించడానికి వాళ్లు సిద్ధంగా ఉన్నారా, లేదా అది తేల్చుకోమనండి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరోపణలను నిరూపించగలిగితే వెంటనే ఆ మంత్రులను డిస్మిస్ చేస్తామని చెబుతున్నారు. Let him take the challenge.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః మీరు అంత డిస్టర్బ్ కావలసిన అవసరం లేదు. మీరు ఎలిగేషన్స్ ప్రూవ్ చేయమని అంటున్నారు. మాట్లాడుతున్న వాళ్లందరూ దానిమీదే మాట్లాడుతున్నారు. ఓకె. బుచ్చయ్య చౌదరి గారూ....

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, సభకు కొన్ని రూల్స్, ప్రొసీజర్స్ ఉన్నాయి. మా దురదృష్టం ఏమిటంటే ఈ కుర్రవాడికి (శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నుద్దేశించి) జ్ఞానోదయం కావడం లేదు.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు. )

MR.SPEAKER: No, Buchaiah Chowdary garu, no, you are a senior Member. There is a way of telling, please....

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా ఈరోజు నిండు సభలో ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన్ రెడ్డి ఆరోపణ చేసినప్పుడు దానిని రుజువు చేయవలసిన అవసరం ఉంది. సభా నాయకులు ఏదైతే డిమాండ్ చేశారో బయట ఆయన పేపర్‌లో రాయడం వేరు, ఆయన టివి ఛానల్లో వేయడం వేరు. కానీ ఇవేళ ఇక్కడ సభలో ఆరోపణలు చేశారు కాబట్టి దానికి కట్టుబడి ఉండాల్సిన అవసరముంది. మీరు కట్టుబడి ఉన్నారా, లేదా, అందుకు కట్టుబడకపోతే నేరుగా క్షమాపణలు చెప్పండి. లేదా మీకు చేతనైతే రిజైన్ చేసి బయటకు వెళ్లండి. ముఖ్యమంత్రి గారి మీద ఆరోపణలు చేస్తున్నారు.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, పదే పదే ప్రతిపక్షనాయకుడిగా జగన్మోహన్ రెడ్డి గారు గత 10 రోజుల నుంచి ఆయన సొంత పత్రికలో చెబుతున్నారు. ఇవేళ ముఖ్యమంత్రి గారు స్పష్టమైన క్లారిటీతో చెప్పడం జరిగింది. ప్రభుత్వం నుంచి సవాలు చేయడం జరిగింది. ఆయన (ప్రతిపక్ష నాయకుడి నుద్దేశించి) సిబిఐ ఎంక్వైరీ అంటున్నారు. ఇవేళ సిబిఐ కాదు, దానికి మించిన దర్యాప్తు మీరే. మీ ముందు ఆయన దగ్గర ఉన్న ఆధారాలేమిటో పెట్టమనండి. మంత్రుల మీద ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకుంటారు. ఆ చర్యలు మీసాక్షిగా జరుగుతుంది. లేకపోతే ఆయన మా సభ్యులందరికీ క్షమాపణ చెప్పమని చెప్పండి. అంతే గానీ పదే పదే ఈ విధంగా సభలోని సభ్యులను అగౌరవపరచడం, బూతులు తిట్టడం, అసభ్య ప్రవర్తన ఇది మంచి పద్ధతి కాదు. ఇది తేలే వరకూ మేమందరం ఇక్కడే ఉంటాం. ఈ విషయం మీద ఆయన చెప్పిన తరువాతనే ఇంకొక విషయం మీద మాట్లాడమనండి. దీనిని వేరే విధంగా డైవర్షన్ తీసుకోవద్దు. మీరు కూడా అనుమతించ వద్దు.

శ్రీ కాల్వ శ్రీనివాసులు(రాయదుర్గం): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ మాటి మాటికీ ముఖ్యమంత్రి గారి మీద వ్యక్తిగతమైన ఆరోపణలు చేయడం, ప్రభుత్వం మీద బురద చల్లడం చేస్తున్నారు. ఆయన వంద నిమిషాలు మాట్లాడారు. ఒక్కటంటే ఒక్కటన్నా నిర్మాణాత్మకమైన సలహా ప్రభుత్వానికిచ్చారా? ముఖ్యమంత్రి గారి ఆస్తుల మీద ఈరోజు మాట్లాడుతున్నారు. ఆయన తల్లి గారే (ప్రతిపక్ష నాయకుడినుద్దేశించి ) కోర్టుకు వెళ్లి విత్‌డ్రా చేసుకున్నారు. ఆయన తండ్రి గారున్నప్పుడు 26 ఎంక్వైరీలు వేశారు. అవినీతి సొమ్ము ఒక్క రూపాయి కాదు గదా కనీసం సాంకేతికంగా కూడా ఎక్కడా తప్పు చేయలేదని నిరూపించుకున్న నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడు గారు విద్యార్థి దశ నుంచి, యూనివర్సిటీ నుంచి ఈ శాసనసభకు వచ్చారు. జగన్మోహన్‌రెడ్డి గారు ఈ శాసనసభకు రాకముందు 11 నెలలు ఎక్కడకి వెళ్లాడో ఆయన్ని అడగండి. చంచల్‌గూడ జైలులో గడిపి పవిత్రమైన శాసనసభకు వచ్చిన ఆయనకు ఈరోజు మా నాయకుణ్ణి ప్రశ్నించే అర్హత ఎక్కడిది? కాబట్టి మా ఛాలెంజ్‌ని స్వీకరిస్తారా, బేషరతుగా క్షమాపణ చెబుతారా రెండే రెండు ఆప్షన్లు. ఏది కోరుకుంటారో అడగండి. క్షమాపణకైనా చెప్పండి. విచారణకైనా సిద్ధపడండి. లేదా సవాలుని స్వీకరించి మా మంత్రుల మీద ఉన్న ఎలిగేషన్స్‌ని నిరూపించడానికి ముందుకు రమ్మని నేను సవాల్ చేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, నిన్న పేపర్లలో చదివాను. సాంబశివరావు గారు, ముని శంకర్ గారు నారాయణ గారి బావమరుదులు. వీళ్లిద్దరూ మేము కొన్నామని ఒప్పుకుంటున్నట్లుగా పేపరులో చదివాను. నారాయణ కాలేజీలో వాళ్లకు దగ్గరి వ్యక్తి ప్రమీల అనే ఆమె కూడా నేను కొన్నాను అని చెప్పడం జరిగింది. రావెల కిషోర్ భార్య ఒప్పుకుంది. పయ్యావుల కేశవ్ కూడా నా కొడుకు పేరుతో ధైర్యంగా కొన్నానని అన్నాడు.

**2.40 pm (34)**

అధ్యక్షా, నాకు నిజంగా అర్థం కావడం లేదు. నాకు ఒక్కటే ఒకటి అర్థం కావడం లేదు. ఇదే నేను చంద్రబాబు నాయుడు గారిని ఛాలెంజ్ చేస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారి మీద, మామూలు కరప్షన్ కాదు, 22 నెలల్లో, రెండు విషయాలు ఉన్నాయి. ఒకటి ఈ భూములకు సంబంధించి చంద్రబాబు నాయుడు గారే దోషి. Inside trading అనేది పెద్ద క్రైమ్. ఇదంతా inside trading క్రిందకు వస్తుంది. బాధ్యత గల ఒక ముఖ్యమంత్రి స్థానంలో మీరుండి, పలానా చోట క్యాపిటల్ సిటీ వస్తుందని తనకు తెలిసి, తనకు సంబంధించిన బినామీలతో భూములను కొనుగోలు చేయించి, ఆ తర్వాత క్యాపిటల్ సిటీని అక్కడకు తీసుకురావడం inside trading కన్నా దారుణమైన క్రైమ్. దీనిని సీబీఐ చేత ఎంక్వైరీ చేయిద్దామని నేను అడుగుతున్నాను. ఇది ఒక్కటే కాదు. (మైక్ కట్ అయ్యింది.)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇవన్నీ కాదు అధ్యక్షా, నేను ప్యాకేజీలు ఇచ్చినప్పుడు, ప్రతి ఒక్కసారి కూడా చాలా స్పష్టంగా రైతు ప్రయోజనాలను కాపాడటానికి, వీళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసినా నేను అనేకమైన ప్యాకేజీలిచ్చి వారిని కన్విన్స్ చేసి అల్టిమేట్‌గా ఒక్క రూపాయి కూడా వాళ్లకు ఇవ్వకుండా 33 వేల ఎకరాలను సేకరించాం. ఇది ప్రపంచంలో ఒక చరిత్ర. నేను వారి ప్రయోజనాలను కాపాడాలి. ఈయన బాధ ఏమిటీ? అక్కడ రాజధానిని పెట్టడమే తప్పని ఈయన బాధ. అది ఆయన వెర్షన్. నాకేమి బాధ లేదు. నేను మొదటి నుంచి అదే చెబుతున్నాను. ఇక్కడ నేను అడిగేదేమంటే శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుగారి పేరును శ్రీ పి.నారాయణగారి పేర్లను తీసుకొచ్చారు. వాళ్ల బినామీలు ఎక్కడ కొన్నారు? ఎంత కొన్నారు? నీవు (శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశించి) సర్వే నెంబర్ చెప్పు. ఈరోజు అది బినామి అని ప్రూవ్ చేయ్ వెంటనే యాక్షన్ తీసుకుంటానని చెప్పాను. ఇప్పుడేదో..

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి (మైక్ లేకుండా): వాళ్లే చెబుతున్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అదెప్పుడో చెప్పారు, అది చెప్పిన తర్వాతనే మా బినామీలు కాదు, వాళ్లు కొనుకున్నారని కూడా చెప్పారు. వాళ్లు కూడా కోర్టుకు పోతున్నారు. దాని మీద ఇష్యూ కాదు. వాళ్లు గనుక బినామీలని ప్రూవ్ చేస్తే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాం. అది కాకుండా తిప్పితిప్పి మాట్లాడుతున్నారు. ఇప్పుడు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారు అడిగారు. పోనీ చెప్పు, నీ దగ్గర సాక్ష్యాధారాలు లేకపోతే సభ్యత ఉంది. ఇష్టానుసారం మాట్లాడం కరెక్టు కాదు. మీరు ముందుగా తేల్చాల్సింది ఒక్కటే ఈ సభలో వాళ్లు బినామి అన్నావు. అది వాస్తవమా? కాకపోతే క్షమాపణ చెప్పు. కొన్ని వేల ఎకరాలు.. నేనే చెప్పాను, అందరూ కొనుక్కుంటామంటే, అక్కడి రైతులు నాకొక కండిషన్ పెట్టారు. మేము అమ్ముకోవాలి మీరు బ్యాన్ చెయ్యొద్దండీ. బ్యాన్ చేస్తే మాకు విలువ పెరగదు. మేము ఇవ్వమన్నారు. మీరు అమ్ముకోండి మాకేమి అభ్యంతరం లేదని చెప్పాము. చాలా మంది

కొనుక్కున్నారు, కొనుక్కుంటారు. ఆ విషయాలు కూడా చెప్పాను. మొత్తం ఎవరెవరు కొనుక్కున్నారో అన్ని విషయాలు చెప్పాను. చెప్పిన తర్వాత, ఇప్పుడు కావాలని ఇక్కడకు వచ్చి మాట్లాడటం, పదే పదే చెప్పడం, నేను అందుకే అడుగుతున్నాను. ఆ రెండు తేలాలి. తేలిన తర్వాతే దేనికైనా ముందుకు పోదాం. ఆ ఇద్దరి విషయం నీవు నిరూపించు.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా నేను ఒక్కటే అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడు గారిని సూటిగానే అడిగాను. ఛాలెంజ్ చేస్తూ అడిగాను. సీబీఐ చేత విచారణ చేయిద్దామని సూటిగా అడిగాను. సీబీఐ చేత విచారణ చేయిద్దామన్నాను. సీబీఐ అంటే ఢిల్లీలో కేంద్రంలో మీకున్న పలుకుబడితో మీరు మ్యానేజ్ చేసుకుంటారనే భయం కాస్తో కూస్తో నాకు ఉన్నప్పటికీ ధైర్యం చేసి అడుగుతున్నాను. సీబీఐ చేత ఎంక్వైరీ చేయిద్దామని. రెడీనా.. రెడీనా.. అసలు నాకు అర్థం కానిదేమంటే, పలానా చోట రాజధాని వస్తుందని నీకు తెలిసుండి, నువ్వు నాగార్జునా యూనివర్శిటీ దగ్గర, ఇంకొక చోట ఇంకొకచోట రాజధాని వస్తుందని భ్రమలు కల్పించి, నీ బినామీలచేత అక్కడ పూర్తిగా భూములను కొనిపించిన తర్వాత ఇక్కడ రాజధాని వస్తుందని నీవు డిక్లేర్ చేశావు. ఇది రైతులను మోసం చేయడం కాదా అని అడుగుతున్నాను. నాకు ఇంకొకటి అర్థం కావడం లేదు. అసలు మీరు యాక్షన్ తీసుకోవడమేమిటండీ? అసలు నిందితుడివి నువ్వే. Inside trading చేసింది నువ్వే.

(ట్రెజరీ బెంచీల సభ్యులు వారి స్థానాల్లో నిలబడి అభ్యంతరాలను వెలిబుచ్చసాగారు. )

Inside trading చేసింది మీరు. Oath of Secrecy .. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు Oath of Secrecy తీసుకుంటారు. Oath of Secrecy అంటే ఏమిటో తెలుసా? ఓత్ ఆఫ్ సీక్రసీ అంటే పలానా చోట ఫలానిది వస్తుందని తెలిసి, దాని వల్ల నీకు సంబంధించిన వాళ్లకు, నీకు లాభం చేకూర్చేందుకు, నీవు వాళ్లకు ఇన్ఫర్మేషన్ ఇవ్వకూడదన్నది ఓత్ ఆఫ్ సీక్రసీ. ఓత్ ఆఫ్ సీక్రెసీని మీరు బ్రేక్ చేశారు. ఇది Inside trading క్రిందకు వస్తుంది. (మైక్ కట్ అయ్యింది.)

(అంతరాయం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః అధ్యక్షా జగన్మోహన్‌రెడ్డి గారు ఈ ప్రభుత్వం మీద తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఇన్‌సైడ్ ట్రేడింగ్, అది ఇది అని చాలా చెప్పారు. ఎందుకంటే, వారి దృష్టికి, సభకు తెలియాలి, ప్రజలకు తెలియాలి. ఈ సభలో రాజధాని ప్రకటనను చంద్రబాబు నాయుడు గారు 3వ తారీకునో అయిదవ తారీకునో చేశారు. ఇది నా పేపర్ కాదు సాక్షి పేపర్. (సాక్షి దిన పత్రికను సభకు చూపిస్తూ) 08.09.2014 రాజధాని విషయంలో వారు రాసిన న్యూస్ ఐటెం. 'నదికి తూర్పు వైపున కృష్ణ పశ్చిమాన గుంటూరు జిల్లాలు ఉన్నాయి. నదికి రెండు వైపులా 30 కిలో మీటర్ల విస్తీర్ణంలో కొత్త నగరం ఆవిర్భవించనుందని అధికార పార్టీ ఎమ్మెల్యే శ్రీ గద్దె రామ్మోహన్‌రావు గారు ఎంపి శ్రీ జేసీ దివాకరరెడ్డి గారు ప్రకటించారు. ఈ నెల

మూడవ తేదిన తనను కలిసిన వామపక్ష నేతలతో కూడా సిఎం ఇదే విషయాన్ని చెప్పారు. దీనిని బట్టి నదికి పశ్చిమాన ఉన్న మంగళగిరి, వెంకటాయపాలెం, తుళ్లూరు, అమరావతి, ఇటువైపు ఇబ్రహీంపట్నం ఇవన్నీ రాశారు. ఇది సాక్షి దిన పత్రికలో వచ్చిన వార్త.

రాజధాని నగరానికి భూసేకరణ పైన సిఎం నిర్దేశం. దీనిలో కృష్ణా నదికి ఇరువైపులా భూసేకరణ కోసం సర్వే నిర్వహించాలని సూచించినట్లు సిఎం సంకేతాల ప్రకారం గుంటూరులోని కొన్ని మండలాల్లో కృష్ణా జిల్లాకు సంబంధించిన కొన్ని మండలాల్లో దీని కోసం చేశారనేది సాక్షిలో రాశారు. వైకుంఠపురం కేంద్రంగా కృష్ణా గుంటూరు జిల్లాల్లో రాజధాని ఫోటో కూడా వేశారు. మాకంటే ఆయనకు (శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారికి) సమాచారం చాలా ఎక్కువ ఉంది. పూర్తిగా రాజధాని నగరం యొక్క ఫోటో వేశారు. అవుటర్ రింగ్ రోడ్లు ఎక్కడ వస్తాయి, ఏవిధంగా వస్తాయి, వంటి వాటిగురించి రాశారు. ఇది ఎప్పుడు అధ్యక్షా? రెండు సంవత్సరాల క్రితం వార్త. 19.10.2014న ఆసియాలోనే అతి పెద్ద 192 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్డు, రింగురోడ్డు అంతర్భాగంలో రాజధాని నిర్మాణం. అవుటర్ పరిధిలో కృష్ణా నది పైన ఆరు వంతెనలు. కృష్ణా జిల్లా తాడికొండ లేదా కృష్ణా జిల్లా చిక్కవరంలో అంతర్జాతీయ విమానాశ్రయం. ఇట్లా.. ఇవన్నీ కూడా విజిటిఎం పరిధిని విస్తరించి రాజధాని అధారిటీ ఏర్పాటు. ఇది జగన్మోహన్‌రెడ్డి గారిని నేను అడుగుతున్నాను.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ' లీక్ చేశారు ' అన్నారు)

సరే లీకులో... లేకపోతే ఆయనకు ఉన్న సమాచారమో రాజధాని ఫోటోతో సహా 194 కిలో మీటర్ల అవుటర్ రింగురోడ్డు ఫోటోతో సహా సాక్షి దిన పత్రికలో వారు ప్రకటించారంటే, అసలు సమాచారం అనేది గోప్యం ఎక్కడ ఉంది. అధికారపార్టీలో ఉన్న వారికి సమాచారం ఇవ్వడం ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి గారికి సమాచారం రాకపోవడం అనేది ఏమైనా ఉందా? ఇది ఓపెన్. చంద్రబాబు నాయుడు గారు కృష్ణానది ఒడ్డున రాజధాని ఏర్పాటు ఫలానా చోట అని ప్రకటించిన తర్వాత అందులో భూములెవరైనా కొనుక్కోవచ్చు అలాగే అమ్ముకోవచ్చు. అప్పటినుండి ఇప్పటివరకు ఎంతో మంది కొన్నారు ఎంతో మంది అమ్ముకున్నారు. వాళ్ల పార్టీకి చెందిన నాయకులెవ్వరూ కొనలేదా? జగన్మోహన్‌రెడ్డి గారిని చెప్పమనండి. నెల్లూరు జిల్లా కావలికి చెందిన ఒక ఎమ్మెల్యే తాడేపల్లి దగ్గర భూమిని కొనలేదా? చెప్పమనండి. అలాగే వాళ్ల పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులెవరైతే ఉన్నారో వాళ్లు భూములను కొనలేదా? భూములను ఎవరు కొనలేదు? ఎవరైనా సరే రాజధాని ప్రాంతంలో, రాజధాని అంటూ ప్రకటించిన తర్వాత ఈరోజు వరకు కూడా ఎవరైనా భూములను కొనొచ్చు అమ్ముకోవచ్చని ఈ ప్రభుత్వం నిర్ద్వంద్వంగా ప్రకటించిన మాట వాస్తవం.

**2.50 PM (35)**

రెండవది అసైన్డ్ ల్యాండ్ గురించి ఒక ఆరోపణ చేస్తున్నారు.

అధ్యక్షా, నేను గుర్తు చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో అసైన్డ్ ల్యాండ్ అనే చట్టానికి అమెండ్‌మెంట్ తీసుకువచ్చింది మీ తండ్రిగారైన రాజశేఖర రెడ్డి గారే. 2006వ సంవత్సరంలో ఈ చట్టం అమలులోకి వచ్చిన తరువాత అసైన్డ్ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు ఏ విధంగా జరుగుతాయి? అధికారికంగా ఎవరైనా సరే అసైన్డ్ ల్యాండ్స్‌ను కొనడానికి గానీ, అమ్మడానికి గానీ వీలే లేదు, వాటిని రిజిస్టర్ చేయడానికి కూడా వీలులేదు. అసైన్డ్ ల్యాండ్స్‌కు సంబంధించిన మొత్తం పూర్తి సమాచారమంతా రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో ఉంది. ఏ ఒక్కరు అందుకు విరుద్ధంగా కొనుగోలు, అమ్మకాలు చేసిన సందర్భాలు లేవు. నిబంధనలకు వ్యతిరేకంగా ఒక సెంటు అసైన్డ్ భూమి కూడా రిజిస్ట్రేషన్ జరిగిన దాఖలాలు ప్రభుత్వ పరంగా లేవు. లేనే లేదు. ఇందాక నేను ఒక విషయం చెప్పడం జరిగింది. రాజధాని మీద కక్షతో, ఆ ప్రాంతం మీద ఆయనకున్న ద్వేషంతో, ప్రతిపక్షనాయకుడు విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.

అధ్యక్షా, చివరకు మా మీద కూడా ఆయన మాట్లాడారు. ఇందాక ఎందుకోమరి ప్రతిపక్షనాయకుడు నేను సభలో ఉన్నానేమోనని భావించి నా పేరు ప్రస్తావించలేదు గానీ పయ్యావుల కేశవ్ గారి గురించి ప్రస్తావన చేశారు. అయినప్పటికి కూడా నేను ఇప్పుడు చెబుతున్నాను. ఐనవోలు గ్రామంలో నా కూతురు పేరు మీద ఎక.3.58 సెంట్ల భూమిని నేను కొన్నాను. ఎక.3.58 సెంట్ల భూమిని నేను నా కూతురి పేరు మీద కొన్నాను. మళ్లీ ఆ భూమిలో కొంత భాగాన్ని అమ్మి మరొకచోట కొంత భూమిని కొన్నాను. భూమి కొనే హక్కు, అమ్మే హక్కు నాకుంది. రాజకీయాల్లో మాకున్న కుటుంబ నేపథ్యంలో నేను నా కూతురి పేరు మీద ఎక.3.58 సెంట్ల భూమిని కొంటే వీళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

అధ్యక్షా, మా కుటుంబం రాజకీయాల్లో ఇన్ని సంవత్సరాలు ఉన్నప్పటికి కూడా మా పిల్లలెవరో వాళ్లకు తెలియదు. మా పిల్లల పేర్లు ఏమిటో కూడా వాళ్లకు తెలియదు. కానీ, జగన్మోహన్ రెడ్డి గారు మెంటర్‌గా ఉన్న ఆయనకు సంబంధించిన సాక్షి ఛానల్, సాక్షి పేపర్ ద్వారా ఇవాళ మా పిల్లల పేర్లను తీసుకువచ్చి రోడ్డు మీద పెట్టారు. ఎంత దౌర్భాగ్యమంటే, నీతిమాలిన రాజకీయం వాళ్లది. దౌర్భాగ్యపు, దురదృష్టపు రాజకీయాలు చేస్తున్నారు. చివరకు ఇంట్లో ఉన్న పిల్లలను కూడా తీసుకువచ్చి పేపర్లల్లో ప్రచురించి ప్రకటనలు చేస్తున్నారు. ఆ విధంగా ఆడవాళ్ల పేర్లను కూడా తీసుకువచ్చి పేపర్లలో ప్రచురించడం వీళ్ల దిగజారుడుతనానికి నిదర్శనం కాదా అని నేను ఈ సందర్భంగా వాళ్లను ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, ఇక మా భయం ఒక్కటే. ఈ సాక్షి ఛానల్, సాక్షి పేపర్‌తో రేపొద్దున మా పిల్లలకు పుట్టబోయే పిల్లలను, మా మునిమనమళ్లను కూడా తీసుకువచ్చి బజారులో నిలబెట్టే

నీచ సంస్కృతికి , దౌర్భాగ్యపు రాజకీయాలకు పాల్పడే మీకు మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని నేను ప్రశ్నిస్తున్నాను. నిజంగా ఇవాళ ప్రభుత్వం ముందుకు వస్తోంది. ప్రభుత్వం మిమ్మల్ని అడుగుతోంది. ఎక్కడ అక్రమంగా బినామీ పేర్లతో భూములు కొన్నారో, వివరాలివ్వమని ప్రభుత్వం అడుగుతోంది. ఈ సభా వేదిక నుంచి నేను కూడా అడుగుతున్నాను. నేను ఒకటే అడుగుతున్నాను. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఇద్దరు ఎమ్మెల్యేలున్నారు. గుంటూరు జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు ఇద్దరు ఉన్నారు.

(ఆ సందర్భంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, నారాయణ స్వామి తదితరులు ప్రసంగానికి అడ్డు తగిలే ప్రయత్నం చేయసాగారు.)

అధ్యక్షా, వాళ్ల నాయకుడినే ఆ ఇద్దరు ఎమ్మెల్యేల పేర్లను బయటపెట్టమనండి. ఎవరు ఎన్ని ఎకరాలు కొన్నారో చెప్పమనండి. వందల ఎకరాల భూమిని రైతుల పేరుతో కొని మీ దగ్గర ఆ భూమి వివరాలు పెట్టుకుని,మీ ఎమ్మెల్యేల దగ్గర పెట్టుకుని మళ్లీ ఇవాళ ప్రభుత్వం మీద, వ్యక్తుల మీద బురదజల్లే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని నేను ప్రశ్నిస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత ప్రసంగానికి అంతరాయం)

ఏ విచారణ చేయాలి? ఏ సి.బి.ఐ. ఎంక్వైరీ చేయించాలి? వీళ్లు చేసిన అభూత కల్పనతో, అవాస్తవాలతో , దుష్ప్రచారలతో రాజధాని మీద మీరు బురదజల్లే ప్రయత్నం చేస్తే దాని మీద సి.బి.ఐ. ఎంక్వైరీ కావాలా? ఏ అంశాల మీద మీకు విచారణ జరిపించాలని నేను ప్రశ్నిస్తున్నాను. దౌర్భాగ్యపు రాజకీయాలు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి గారికి కూడా పిల్లలున్నారు. కానీ, వారి లాగా మేం దిగజారుడు రాజకీయాలు చేయదలచుకోలేదు. వారి పిల్లలను కూడా తీసుకువచ్చి మేం రోడ్డు మీద పెడితే ఒక తండ్రిగా వారి పరిస్థితి కూడా ఏమిటో ఒకసారి ఆలోచించుకోమని నేను చెబుతున్నాను. దయచేసి నేను మీద్వారా వాళ్లను కోరేదొకటే. దిగజారుడు రాజకీయాలు చేయొద్దు. నీచపు రాజకీయాలు చేయొద్దు. రాజకీయం ఉంటే రాజకీయాలు చేసుకుందాం. కానీ, ఇంట్లోని పిల్లలను, మునిమనమళ్లను, ఆడవాళ్లను తెరమీదకు తీసుకువచ్చి బురదజల్లే ప్రయత్నం వై.కా.పా.ప్రతిపక్షనాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు దయచేసి మీ ఛానల్ ద్వారా, మీ మీడియా ద్వారా చేస్తోన్న ఇటువంటి కుటిల ప్రయత్నాలు మానుకోండి. మీ దగ్గర ఏమైనా సమాచారం, ఆధారాలు ఉంటే, ప్రభుత్వానికి అందజేయండి. ప్రభుత్వం విచారణ జరిపిస్తుంది. ఓపెన్‌గా ముఖ్యమంత్రి గారు చెప్పారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా...........

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: గాలిపోగుచేసి ఒక అబద్ధాన్ని వంద సార్లు చెబితే అది నిజమవుతుందనే భావనతో మీరున్నారు. ప్రతిపక్షనాయకుడిగా మీకు మాట్లాడే అవకాశం కల్పించి మైక్ ఇస్తే, స్పీకర్ గారిచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసి పదేపదే అవాస్తవాలు, అభూతకల్పనలు చేసి ప్రజల్ని నమ్మబలికే ఒక కుటిల రాజకీయ వైఖరికి ప్రతిపక్షనాయకుడు నాంది పలికారు. దయచేసి ఆ ప్రయత్నం చేయొద్దని నేను మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, సాక్షి పేపర్‌లో వచ్చిన వార్తలను నరేంద్రకుమార్ గారు చదివారు. దాంట్లో ముఖ్యమంత్రి గారు ప్రకటించారు అని ఎక్కడైనా ఉందా? ఏ పేపర్లోనైనా లీకులు వ్రాస్తారు. అలాగే జె.సి.దివాకర్ రెడ్డి గారి పేరు, ఇంకొకరి పేరు, మరొకరి పేరో వ్రాస్తున్నప్పుడు ఏ పేపరైనా సరే లీకులపర్వంగానే వ్రాయడం జరుగుతుంది. ఎవరైనా చేసే పని అదే. నూజివీడు దగ్గర, ఆగిరిపల్లి మండల పరిధిలో రాజధాని నగరం ఏర్పాటు జరుగుతుందనే విషయాన్ని, ఔటర్ రింగ్ రోడ్ వస్తోందనే వార్తలను సాక్షి పేపర్‌తో సహా మిగతా అన్ని పేపర్లు కూడా వ్రాశాయి. సాక్షితో పాటు అన్ని పేపర్లు, అన్ని మీడియా పేపర్లు, అన్ని టి.వి. ఛానళ్లు నూజివీడు దగ్గర కూడా అనేక పరిశ్రమలు, రాజధాని నగరం ఏర్పాటు కాబోతుందనే వార్తలు వ్రాశాయి. క్యాపిటల్ సిటీ వస్తుందనే వార్తలు ఆయా పేపర్లలో, టి.వి.ఛానళ్లలో వచ్చాయి. దాంట్లో కూడా చంద్రబాబు నాయుడు గారు ప్రకటన చేసిందెప్పుడో తెలుసా? 28.12.2014న చంద్రబాబు నాయుడు గారు ప్రకటన చేశారు. అంతకు ముందు చంద్రబాబు నాయుడు గారు ప్రకటన చేయలేదు సార్. అంత వరకు కూడా చంద్రబాబు నాయుడు గారు ఆగిరిపల్లిలో క్యాపిటల్ సిటీ వస్తుందని అనేవాడు. అక్కడ, ఇక్కడ అనే కాకుండా ప్రతి చోట confusion create చేసేవాడు. క్యాపిటల్ సిటీ ఇక్కడ వస్తుందని చెప్పి చంద్రబాబు నాయుడు గారు డిక్లేర్ చేసింది 24వ తేదీ డిశంబర్, 2014న సార్. నేను ఇప్పటికి కూడా అడుగుతున్నాను. సి.బి.ఐ. ఎంక్వైరీ జరపమని నేను ఛాలెంజ్ చేసి కోరుతున్నాను. మీ పార్టీ మద్దతు తెలుపుతున్న కేంద్ర ప్రభుత్వంలో మీ పార్టీకి చెందిన ఎం.పి.లు అక్కడ కేబినెట్ మంత్రులుగా అక్కడ ఉన్నప్పటికి కూడా నేను సి.బి.ఐ. విచారణ జరిపించమని అడుగుతున్నాను. ఆ సి.బి.ఐ. విచారణ గురించి మాత్రం చెప్పకుండా మిగిలినవేవేవో చెబుతున్నారు. inside trading చేసింది నువ్వు. ఇన్‌సైడ్ ట్రేడింగ్ చేసింది మీరు, మీరు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా............

MR SPEAKER: Please be seated, Jagan Mohan Reddy garu..........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఏమిటి సార్ ఇది...........

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు వారి వారి స్థానంలో నిల్చొని అభ్యంతరం వ్యక్తం చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు. )

MR SPEAKER: Please be seated. You have challenged. Let him answer it. అసెంబ్లీ ప్రొసీజర్ గురించి మీ లీడర్‌కు చెప్పండి.

Yes, Chief Minister garu.......

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, రాష్ట్ర ప్రజానీకం ఆలోచించాలి. ఇన్‌సైడ్ ట్రేడింగ్... అదేమిటో నాకు అర్థం కాలేదు. ఇన్‌సైడ్ ట్రేడింగ్ దీంట్లో ఏముందో నాకైతే అర్థం కావడం లేదు.

అధ్యక్షా, ఈ ప్రాజెక్ట్ ల్యాండ్ పూలింగ్. ల్యాండ్‌పూలింగ్‌లో ఇన్‌సైడ్ ట్రేడింగ్ ఎట్లా వస్తుందండి? అక్కడికి కూడా నేను రైతులను పిలిపించాను. ఆ పిలుపులోని అర్థమేమిటి? మీరు నాకు భూములివ్వండి. భూమి ఇచ్చిన తర్వాత రాజధాని నగరం ఇక్కడే ఉంటుంది. నేను ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన తర్వాత 25% నుండి 30% వరకు తిరిగి డెవలప్ చేసిన భూమిని మీకు ఇస్తానని చెప్పడం జరిగింది. దీంట్లో ఇన్‌సైడ్ ట్రేడింగ్ ఏముంది? మొత్తం 34 వేల ఎకరాల భూమిని ఇమ్మని రైతులకు పిలుపునిచ్చాను. ఆ 34 వేల ఎకరాలకు మొత్తం ప్లాన్ చేయడం జరిగింది. అదే విధంగా గవర్నమెంట్ ల్యాండ్ కూడా ఆ ప్రాంతంలో 18 వేల ఎకరాలుంది. మొత్తం 54 వేల ఎకరాలు పూల్ అయింది. పూల్ అయిన తర్వాత ఒక సెంటు భూమి కూడా బయటకు పోలేదు. మా దగ్గరే ఉంది. ఒకసారి ప్లానింగ్ చేసిన తరువాత ఎవరికి ఎక్కడ భూమి ఇవ్వాలో డిసైడ్ చేయడం జరుగుతుంది. రైతులుంటున్న ఊరి దగ్గరే భూమి ఇస్తామని చెప్పాం. అక్కడ కూడా కండీషన్స్ ఏమిని పెట్టాం? ఎవరైనా భూమిని అమ్ముకోవాలనుకుంటే, అమ్ముకోమని చెప్పాం. ఎందుకంటే వాళ్లు నన్ను అడిగారు. మీరు రిస్ట్రిక్షన్స్ పెడితే, మేం చేసిన అప్పులను కట్టుకోవాలి, మీరు అమ్ముకోవడం కరెక్టు కాదు. మీకు ఏ రైతు అయితే భూమిని ఇస్తారో, ఆ ప్రకారం భూమిని మేం అమ్ముకుంటే కొంత డబ్బు వస్తుంది. తద్వారా వెసులుబాటు కల్గుతుంది కాబట్టి వేరే దగ్గర ల్యాండ్ కొనుక్కుంటామంటే, మేం కొనుక్కోమని చెప్పడం జరిగింది. అందులో తప్పు లేదు.

రెండవ అంశం 1954 వ సంవత్సరానికంటే ముందు ఎవరిపేరునైతే అసైన్డ్ ల్యాండ్‌కు సంబంధించిన పట్టాలున్నాయో అవన్నీ కూడా సేలబుల్. అంటే ఆ భూమిని అమ్ముకోవడానికి అవకాశం ఉంది. పట్టా ఎంత ఉంటుందో, అదే మాదిరిగా అమ్ముకునే ప్రొవిజన్‌ను కల్పించాం. అదే విధంగా బ్రిటీష్ పిరియడ్ నుంచి వచ్చే హక్కు అది. ఆ హక్కును as it is గా కంటిన్యూ చేశాం. అక్కడ నదిలో గానీ, ఐల్యాండ్ గానీ, బయట గానీ అసైన్డ్ ల్యాండ్ ఉంది. మనం ఏదైతే ఇచ్చామో, ఆ డేట్ కంటే ముందు 500 గజాల భూమిని వాళ్లకు ఇస్తామని మనం ఒప్పుకున్నాం.

**3.00PM. (36)**

వాళ్లు ఎవరికన్నా అమ్మినట్లైతే, అంటే మన రాష్ట్రం ఏర్పాటుకు ముందే వారి ఆధీనంలో ఉండి ఆభూమిని వారు సాగుచేసుకుంటూ ఉంటే గుడ్‌విల్ కింద 500 sq. yards వాళ్లకు ఇస్తామని ఒప్పుకున్నాం. ఇవన్నీ పాలసీలను ప్రకటించాం. ఇందులో violation చేసింది ఎక్కడుంది అని అడుగుతున్నాను. violate చేస్తే I will take action నేను పాలసీ ప్రకారం ఉంటే మీరెవరూ నన్ను అడుగుటానికి? రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములు ఇస్తే, మీ దయాదాక్షిణ్యాలు ఎవరికి కావాలని ఈ సభలో అడుగుతున్నాను. దానికి సమాధానం చెప్పమంటున్నా, మీరు ఆరోజు అడ్డు పడ్డారు, అడ్డుపడి రానీయకుండా చేశారు.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులచే జయబేరి, జయబేరి అంటూ అంతరాయం )

ప్రజలు దయదలచి ఇచ్చారు. అందుకే వందసార్లు చెప్పాను. వాళ్ల కాళ్లకు నమస్కారం పెడతామని చెప్పాం. ఆ సంస్కారం వాళ్లకు ఉంది, మీకు ఆ సంస్కారం లేదు. దీనిలో ఎక్కడ insider trading ఉంది? ప్రతిరోజు Insider trading, Insider trading అంటున్నారు, ఎక్కడా Insider trading 54వేల ఎకరాలు ప్రభుత్వ కంట్రోల్ లో ఉంది. 54వేల ఎకరాల్లో Insider trading లేదు. ఎవరికీ అక్కడ సంబంధం లేదు. ఇవన్నీ ఒక పాలసీ ప్రకటించాను. దీనిని Chronological' గా చూడండి, నేను Announce చేసిన date: 03-09-2014 న అసెంబ్లీలో Announce చేశాం. దాని తరువాత Land Pooling guidelines ఇచ్చాం. వాళ్లు handover చేశారు. కొంత మంది oppose చేశారు. కొన్ని గ్రామాలు ఇవ్వలేదు. తరువాత కొంతమంది ఇచ్చారు. కొంతమంది కొనుక్కున్నారు. ఇప్పుడే నరేంద్ర గారు చెప్పారు. కొనుకున్న దానిలో మీవాళ్లు ఉన్నారు.

( ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు తమ స్థానం నుండి లేచి నా ప్రసంగానికి అడ్డుపడి ఆయన అదనపు ప్రసంగం మాట్లాడుతున్నారు, ఎలా అధ్యక్షా... మానవత్వం ఉండాలి.. అని అన్నారు. )

That is a different issue. నేను అడిగేది Insider trading ఏముంది ? నేను ఇచ్చిన guide lines time to time ఇచ్చాను. guidelines ఎక్కడ violate అయ్యాయి ? ఈ ప్రభుత్వం ఎక్కడ violate చేసింది ? దీనికి CBI Enquiry వేయండి, దీనిని stop చేయండి అని అంటున్నారు. అది మొదటి నుంచి కూడా మీ యొక్క Agenda అది .... మీరు ఎన్ని చెప్పినా ఈ ప్రాజెక్టు ఆగదు, నీతి, నిజాయితీగా కడతాం. ఎవరూ ఆపలేరు.

నేను మిమ్మల్ని ఒకటే అడుగుతున్నాను ఇప్పుడు కూడా వీళ్లపై trading అంటూ ఆరోపణలు చేశారు దానికి సమాధానం చెప్పండి. ఎక్కడ కొన్నారు? కొన్ని పేర్లు చెప్పారు వాళ్లెప్పుడు కొన్నారు ? దానికి Insider trading ఎక్కడుంది? Insider trading Insider trading అంటే

meaning ఏంటి? ఇవన్నీ తెలియకుండా మాట్లాడటం ఏమిటి? ఏం తెలుసని మాట్లాడుతున్నారు? ఒక పద్ధతి లేకుండా ఇష్టానుసారంగా Houseలో రోజుల వారీగా మాట్లాడటం మంచిది కాదు. మొట్టమొదటి సారిగా వాళ్ల ఇద్దరి పేర్లు తేలాలి. అది చెప్పకపోతే సమాచారం లేదని చెప్పండి, లేదంటే బేషరతుగా తప్పని చెప్పండి.

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ఎంతసేపు మాట్లాడినా CBI Enquiry కి మాత్రం ఒప్పుకోలేదు. దాన్నిబట్టి అర్థమవుతుంది చంద్రబాబు నాయుడు గారు ఏలెవల్ నిజాయితీ పరుడో అన్న సంగతి.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులచే షేం.. షేం.. . అందుకు ప్రతిగా, అధిగారపక్ష సభ్యులు కొందరు తమ స్థానాల నుండి లేచారు. )

అధ్యక్షా గవర్నర్ ప్రసంగాన్ని కొనసాగిస్తున్నాను. వారు సింగపూర్ కంపెనీస్‌కు ఏదైతే భూములిచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయించడం కోసం తీసుకొస్తున్నారో ఆ సింగపూర్ కంపెనీలకు వారు పెట్టిన దానిని సర్వీసు ఛార్జీస్ కింద వసూలు చేసే కార్యక్రమం... వెసులుబాటు ఇవ్వడం ఎంత వరకు ధర్మం? రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోడానికి సింగపూర్ కంపెనీలను తీసుకురావడం, ఆ సింగపూర్ కంపెనీ ఎవరూ అన్నది ఒక పద్ధతి ప్రకారం మీకు సంబంధించిన ప్రైవేట్ కంపెనీలను తీసుకువచ్చే కుట్ర చేయడం ఎంతవరకు న్యాయం?

(అధికారపక్ష సభ్యులు కొందరు తమ స్థానాల నుండి లేచారు. )

(ఈ సందర్భంలో మైక్ కట్ చేయబడింది. )

మిస్టర్ స్పీకర్ : ఎస్.. చీఫ్ విప్ శ్రీనివాసులు గారు..

శ్రీ కాలవ శ్రీనివాసులు : సార్, జగన్మోహన్‌రెడ్డి గారు, అసత్యాలు పోగేసుకొచ్చి శాసనసభలో అడుగు అడుగున సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. నారాయణ గారి బినామీలు అని జగన్మోహన్ రెడ్డి ఆరోపిస్తున్న ముగ్గురూ కూడా 2015 జులై, ఆగస్ట్‌లో నెలలో కొన్నారు. రాజధాని ప్రకటన తరువాత మాత్రమే oath of secrecy అన్నది దానికి వర్తిస్తుంది తప్ప, దీనికి కాదు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు సీబిఐ ఎంక్వయిరీ వేయాలి అంటూ నినాదాలు చేయసాగారు. )

ఇంకొకటి ఆయన చెబుతున్నారు. Furnishing of accounts, అనేది జగనే చేసే పని.. అది వేరే వాళ్లు చేసే పని కాదు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

MR.SPEAKER: Please be seated. దయచేసి కూర్చోండి..

శ్రీ కాలవ శ్రీనివాసులు : అకౌంట్స్‌లో ఎలా మాయ చేయాలో తెలిసిన విద్య ఈ భూ ప్రపంచంలో జగన్మోహన్ రెడ్డి గారికి తెలిసినంతగా వేరే వాళ్లకు తెలియదు. రూ.10/-విలువ చేసే సాక్షి షేరును రూ.350/-లకు అమ్మారని ఆడిటర్లు కూడా సీబిఐకి చెప్పిన విషయాన్ని మనం చూస్తున్నాం.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి..

శ్రీ కాలవ శ్రీనివాసులు : ఈరోజు ఆయన సీబిఐ ఎంక్వయిరీ ఎందుకు కోరుతున్నారంటే, రాజధాని అక్కడ రాకూడదు. రాజధాని నగరం అభివృద్ధి చెందకూడదు. సీబిఐ కేసులు ఉన్నాయనే ముసుగులో పెట్టుబడిదారులు రాకూడదు అని ఒక కుట్రతో ఈ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలనే ఏకైక కుట్రతో సాగుతున్న రాజకీయకుట్ర తప్ప మరొకటి కాదు. దయచేసి దీనిని అర్థం చేసుకొని జగన్మోహన్ రెడ్డి గారు తాను చేసిన సవాలుకు సిద్ధంగా ఉన్నారా,లేదా, ఒకవేళ అసత్యాలు చెప్పితే సభకు క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నారా లేదా అనేది చెప్పాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు )

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. సూర్యారావు గారూ...

శ్రీ జి.సూర్యారావు : జగన్మోహన్ రెడ్డి గారు సుమారు రెండు గంటలసేపు ఇచ్చిన ప్రసంగం యొక్క సారాంశం ఏమిటంటే

మిస్టర్ స్పీకర్(ప్రతిపక్షనేత నుద్దేశించి) : ప్లీజ్ ఒన్ మినిట్.. గవర్నర్ ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పే తీర్మానం మీద మీరు మాట్లాడుతూ, మినిస్టర్స్ మీద, ముఖ్యమంత్రి గారిమీద, లేక స్పీకరు మీద అనేక ఆరోపణలు చేశారు. Then they came out with a ....

(సీబిఐ ఎంక్వయిరీ అంటే భయమెందుకు అంటూ ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః అంటే జగన్మోహన్ రెడ్డి గారూ, మీరు ఒక్కరే... You want to direct the House. అది కరెక్ట్ కాదు. చెబుతున్నాను వినండి ఎవరు మాట్లాడితే వారిమీద అలిగేషన్ చేస్తున్నారు. ఆ అలిగేషన్ ప్రూవ్ చేయమని వారన్నారు. ప్రూవ్ చేయండి. అవి నేను ప్రూవ్ చేయను ఇట్లాగే అలిగేట్ చేస్తాను అనుకుంటే, ఎప్పుడూ అలిగేట్ చేసుకుంటూ పోండి. Please be seated... దయచేసి కూర్చోండి.. Yes, Surya rao garu...

శ్రీ జి. సూర్యారావు (రాజోలు) ః అధ్యక్షా సుమారు రెండు గంటల వారి ప్రసంగం మేమంతా ఓపికగా కూర్చొని విన్నాం. వారి ప్రసంగం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు ఆయన ఉపన్యాసంలోని ఒకే ఒక సారాంశం మాకు అర్థమైంది. ఈ రాష్ట్ర ప్రజలకు దురదృష్టకరమై సంకేతాలను ఇవ్వడం ఒకటి. ఆ సంకేతాలలోని అర్థం ఏమిటంటే, రాజధాని అమరావతిలో నిర్మాణం కాకూడదు. నేను అందుకే మొదట్లోనే చెప్పాను వాళ్ల తండ్రి 1978వ సంవత్సరంలో రాజకీయాలలోకి వచ్చిన తరువాత మరలా 2004వ సంవత్సరం వరకు ఈ ఆంధ్రప్రదేశ్ ను, ఆంధ్రప్రదేశ్‌లో ఏ ముఖ్యమంత్రిని ప్రశాంతంగా ఉండనీయకుండాచేశారు. అట్లాగే ఇవ్వాళ వాళ్లబ్బాయి జగన్మో హన్ రెడ్డి గారు ఈ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు చెందిన ఏవిధమైన పెట్టుబడిదారులు రాకూడదు అని ఒకే ఒక్క కుటిలమైన ఆలోచనతోనే చివరకు ఈరోజు సీబిఐ ఎంక్వయిరీ కోరుతున్నారు, సీబిఐ ఎంక్వయిరీ కోరడంలో ఏమాత్రం అర్థం లేకపోగా రాష్ట్ర ప్రయోజనం కూడా లేదు. ఎందుకంటే ప్రభుత్వం పక్షాన ఎక్కడా ఒక్క పొరపాటు కూడ కనపడటం లేదు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్న సందర్భం ఎక్కడా కనిపించడం లేదు. నిజంగా కనుక తన సత్యాన్ని నిరూపించుకునేందుకు సీబిఐ ఎంక్వయిరీకి ఒప్పుకుంటే, దానిని అడ్డుపెట్టుకొని ఎంక్వయిరీ పూర్తయ్యేంత వరకు రాజధాని నిర్మాణం జరుగకూడదు అనే ఒక కుట్ర అతనిలో ఉంది. అందుకోసం ఒక దుర్మార్గమైన ఆలోచన ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారిలో కనిపిస్తోంది. చిన్నవారు, ఎంతో భవిష్యత్తు ఉన్నటువంటి వారు. ఈ రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఏరకమైన దశ , దిశ లేని పరిస్థితులో ఉన్నాం, ఈ రాష్ట్ర ప్రజానీకం ఎంతో ఆసక్తితో అమరావతి రాజధాని నిర్మాణానికోసం ఎదురు చూస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని ఏవిధంగా అడ్డుకోవాలో అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

3.10

అధ్యక్షా, ఈరోజు ఈ రాష్ట్ర రాజధాని గురించి, రాష్ట్ర బడ్జెట్ గురించి మాట్లాడుతున్నాం. ఎప్పుడో చంద్రబాబునాయుడుగారు రాజకీయ ఆరంగేట్రం చేసినప్పుడు ఇప్పుడు ఇవాళ ఏరకంగా దానిని ఉదహరించడానికి అవకాశం ఉంది అధ్యక్షా, నేను కూడా ఒకప్పుడు మంత్రిగా

ఉన్నప్పుడు చంద్రబాబునాయుడుగారి మీద హౌస్ కమిటీ వేశాను. హౌస్ కమిటీ ఇదే హౌస్‌కు రిపోర్ట్ చేసింది. ఏవిధమైన తప్పిదాలు లేవు. (అధికార పార్టీ చప్పట్లు) (ప్రతిపక్షంచే అభ్యంతరం)

అధ్యక్షా, ఈరోజు కేవలం శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు చేస్తున్న ఈ ప్రజా వ్యతిరేకం కావొచ్చు, ఈ రాష్ట్ర భవిష్యత్తు, ఈ రాష్ట్రంలో ఉన్న యువతి భవిష్యత్తుకి ఒక గొడ్డలిపెట్టు లాగ తయారయ్యాడు. ఈ రాష్ట్రం అనేక వందల సంవత్సరాలు, ఎప్పటికీ గుర్తిండిపోయేలా ఒక రాజధాని నిర్మాణం కోసం ఇవాళ కృషి చేస్తున్న ముఖ్యమంత్రి గారికి అడ్డు తగులుతున్న చాలా భయంకరమైన ప్రతిపక్షమిది. (ప్రతిపక్షంచే అభ్యంతరం)

అధ్యక్షా ఎవరిమైనా ఒక మాటనో, లేదా ఎదుటివాళ్లు మనము చేసిన తప్పిదాలనో లేవనెత్తి చూపినప్పుడు కాస్త పశ్చాత్తాపం పడతాము అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః ఓకె..

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారిని ఉద్దేశించి) అతనిలో పశ్చాత్తాపం గానీ, లేక ఆలోచించే ఆలోచనా ధోరణి గానీ ఏమీ కనబడడం లేదు. ఆయనగారి యొక్క ఉద్దేశం రాజధాని నిర్మాణం కారాదు, (అప్పటికే ప్రతిపక్ష సభ్యులు తమ సీట్ల వద్ద నిలబడి We want Justice, రాజధాని భూములపై CBI Enquiry వేయాలంటూ నినాదాలు చేయసాగారు) ఒక్క మాటతో 35,000 ఎకరాలు భూములిచ్చిన సంఘటన భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా జరగలేదు. ఒక ముఖ్యమంత్రిగా ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఒక పిలుపు ఇచ్చారు. ఇవాళ 33,000 ఎకరాల భూమిని కొనాలంటే, రూ.33,000 కోట్లు కావాలి. ఇవాళ మూడు రూపాయలు కూడా వెచ్చించకుండా కేవలం 33,000 ఎకరాలు చంద్రబాబునాయుడిగారి మీదున్న గౌరవంతో, ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం ఆయన పడుతున్న తాపత్రయాన్ని దృష్టిలో పెట్టుకుని 33,000 ఎకరాల భూమిని ఉచితంగా మహానుభావులు, ఆ రైతులు, రైతు సోదరులు ఇచ్చారు. అందులో అన్ని వర్గాల వారూ ఉన్నారు. బలహీన వర్గాలవారు, బడుగు వర్గాల వారు, అగ్రవర్ణాల వారున్నారు. అందరూ స్వచ్ఛందంగా 33,000 ఎకరాల భూమిని, రూ.33,000 కోట్లతో కొనుగోలు చేయవలసిన ఆ భూమిని ఏరకంగా చెడగొట్టాలి, ఏరకంగా అవాంతరాలు తీసుకురావాలి, ఈ రాష్ట్ర రాజధాని నిర్మాణం జరగకుండా చూడాలనేదే ప్రతిపక్ష నాయకుడి ఉద్దేశం. (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

అధ్యక్షా, నేను జగన్మోహన్‌రెడ్డిగారిని అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారికి సవాలు విసిరాడు. ఎవరైతే ఇద్దరి మంత్రులపై అభియోగాలు చేశావో నువ్వు ఈ సభలో

నిరూపించు. వెంటనే వాళ్లమీద గౌరవ ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకుంటానన్నారు. ఇంతకన్నా transparency ఏంటి అధ్యక్షా,.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్‌: ప్లీజ్, దయచేసి కూర్చోండి. మీ సభ్యులను కూర్చోమని చెప్పండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: ఇంతకంటే నిస్వార్థమైన విశ్వాసంతో, ఒక ప్రతిపక్ష నాయకుడిగా ఆయన ఇచ్చిన సవాలును స్వీకరించి, ఇవాళ గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకొస్తే, ఇవాళ ఆయన దానిని నిరూపించుకోకుండా ముఖ్యమంత్రిగారి మీదే కాదు, ఈ రాష్ట్ర ప్రభుత్వం మీదే కాదు, మీమీద కూడా చాలా దురుసుగా మాట్లాడుతున్నారు. మిమ్మల్ని కూడా అనరాని పదజాలంతో మాట్లాడతారు. ఇది ప్రజాస్వామ్యం. ఈ ప్రజాస్వామ్యంలో ఇలాంటి భయంకరమైన మనస్తత్వం ఉన్న వాళ్లని మీరు encourage చేయడానికి వీల్లేదు. మొట్టమొదటిగా ఆ మంత్రుల ఇద్దరి మీదా వాళ్లు ఏవైతే ఆరోపణలు చేశారో, ఆ ఆరోపణలు నిరూపించిన తర్వాత, ఈ సభలో ఆ ఆరోపణలు నిరూపిస్తే, ఇక్కడే ఆ మంత్రుల ఇద్దరి మీద కూడా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి అయినా అలా అన్నారా? ఒక్క చంద్రబాబునాయుడుగారే అన్నారు. నిరూపించమనండి. నిరూపించేంతవరకూ ప్రతిపక్ష నాయకుడికి మైకు ఇవ్వడానికి వీల్లేదు. మైకు ఇచ్చినా కూడా వారు సబ్జెక్ట్ మాట్లాడటానికి వీల్లేదు. ఇది మా ఆవేదన. మా అందరికీ రాజధాని కావాలి. మా బిడ్డల భవిష్యత్‌కి రాజధాని కావాలి. ఈ ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు వృద్ధి కావాలి. ఇవాళ కోట్లాదిమంది ప్రజలు ఎదురుచూస్తోన్న అమరావతిలో ఉన్న పుణ్యక్షేత్రంలో ఈ రాష్ట్ర రాజధాని చూడాలి, 2019వ సంవత్సరం కంటే ముందే ప్రజల హృదయాల్లో ఒక విష బీజాన్ని నాటడానికి, ప్రభుత్వం మీద వ్యతిరేకతను తీసుకురావడానికి ప్రతిపక్ష నాయకుడు ప్రయత్నిస్తున్నాడు.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం కొనసాగింపు)

ప్రభుత్వ కార్యచరణ తప్పు అని చెప్పడానికి ప్రయత్నిస్తున్నాడు. CBI అంటే మాకేం భయం లేదు. ఆయనకు ముందే భయం లేదు. ఆయన జీవితంలో అనేకానేక చాలెంజెస్ ఎదుర్కొన్నాడు. అనేక ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొన్నాడు. ఇవాళ కూడా ఎదుర్కొంటున్నాడు. అనేక మాటలు మాట్లాడుతున్నా, ఈ రాష్ట్ర ప్రజల కోసం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు భరిస్తున్నారు. మొదట్నుంచీ మేం ప్రార్థిస్తున్నాం, బ్రదర్స్ అందరినీ నేను కోరుతున్నాను. ఆయన చేస్తున్న ఆరోపణలను సాక్ష్యాధారాలతో నిరూపించండి. రాష్ట్రంలో ఒక గొప్ప నాయకుడిగా మిగిలిపోతాడు. అంతేగానీ,

అనవసరంగా ఈ రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధం లేనటువంటి విషయాన్ని, లేనిపోని విషయాన్ని మళ్లీ తీసుకొచ్చి, సభను పెడదోవ పట్టించే నీతిని మేమువరం కూడా అంగీకరించం అని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఓకె. మాణిక్యాలరావుగారు.

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ గవర్నరు ప్రసంగంపై మాట్లాడేందుకు మైకు ఇస్తారా ఇవ్వరా అని గౌరవ సభాపతిని అడిగారు. వైసీపీ సభ్యులచే కొనసాగుతున్న అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్, మీరు దయచేసి కూర్చోండి. జగన్మోహన్‌రెడ్డిగారూ, మీరందరూ కాస్త ఓపిగ్గా కూర్చోండి, చెబుతాను నేను. జగన్మోహన్‌రెడ్డిగారూ, మీ ప్రస్తావనలో.. మీరు దయచేసి కొంచెం వినండి. గవర్నరుగారి స్పీచ్ పైన...

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ గవర్నరు ప్రసంగంపై మాట్లాడేందుకు మైకు ఇస్తారా ఇవ్వరా అని గౌరవ సభాపతిని అడిగారు. )

జగన్మోహన్‌రెడ్డిగారూ వినండి. మీరు గవర్నరు గారి స్పీచ్ పైన మాట్లాడే సందర్భంలో ఒక అసాధారణమైనటువంటి ఆరోపణ చేశారు. ఎవర్నీ వదిలిపెట్టకుండా చేశారు. దయచేసి వినండి. అసాధారణమైన తీవ్రమైన ఆరోపణలు మీరు చేశారు. వాటికి Leader of the House చెప్పిందేమంటే, మీ ఆరోపణలు నిరూపిస్తే, ఇక్కడే చర్య తీసుకుంటామని చెప్పారు. మీరు CBI Enquiry అని అన్నారు.

(ప్రతిపక్ష నాయకుడ శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ గవర్నరు ప్రసంగంపై మాట్లాడేందుకు మైకు ఇస్తారా ఇవ్వరా అని గౌరవ సభాపతిని అడిగారు. )

దయచేసి వినండి.. మీరు CBI Enquiry అంటే, వాళ్లు ఏం చెప్పారంటే, CBI Enquiry వేస్తే, ఇవాళ కొత్తగా ఏర్పడుతున్న రాష్ట్రానికి చాలా నష్టం జరుగుతుంది, అనుమానాలు వస్తాయి. పెట్టుబడుదారులు గానీ ఎవరూ అక్కడికి రారు. అందువల్ల CBI Enquiry అవసరం లేదు. మీరు నిరూపణ చేస్తే we treat it as a genuine allegation. Evidence ఇప్పిస్తే చర్య తీసుకుంటానని అన్నప్పుడు CBI Enquiry ఎందుకు అని వాళ్లు మాట్లాడుతున్నారు. So, మీరు సాక్ష్యాధారాలు చూపించండి. Allegation prove చేయండి. అంతే తప్పితే, సభలో జరిగే చర్చల్లో ప్రజలకు అనుమానాలు వచ్చేటట్లు, రాజధాని రా కుండా పోయేటట్లు మీరు చేయడం కరెక్ట్ కాదు. ఎవరైనా సరే. ఇది కరెక్ట్ కాదు. You should have a broad

interest about the State; about the People. అలా కాకుండా చేయడం కరెక్ట్ కాదు. నేను చెప్పింది అర్థం చేసుకుని దయచేసి కూర్చోండి. మీరు మాట్లాడుదురు గానీ, మాణిక్యాల రావుగారూ మాట్లాడండి. You have an opportunity to speak. So, please be seated. చెప్పే అవకాశం మీకు వస్తుంది, అప్పుడు మాట్లాడుదురుగానీ, దయచేసి కూర్చోండి.

శ్రీ పి. మాణిక్యాల రావుః అధ్యక్షా, ఈరోజున అసెంబ్లీలో జరిగిన సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ప్రజలు చూస్తున్నారు. ఏదైతే ఇవాళ నూతన రాజధాని నిర్మాణం చేసుకోవాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన అప్పీలకు రైతులు స్వచ్ఛందంగా స్పందించి, 36,000 ఎకరాల్ని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. దీంట్లో ఎక్కడా డబ్బు ప్రమేయం లేనప్పుడు insider trading అనేది ఎక్కడుందో అర్థం కావటం లేదు. దానిమీద నాకైతే knowledge లేదు గానీ, జగన్మోహన్‌రెడ్డిగారికుంది. అయితే, నేను ఇక్కడ రైతుల పక్షాన మాట్లాడుతున్నాను. ఆ రైతులు ఇక్కడ రాజధాని నిర్మాణం చేయడం ద్వారా భవిష్యత్తులో రాజధాని ప్రాంతంలో నాకు ఎంత భూమి వచ్చినా, నేను రాజధానిలో ఉంటాను. దానికి ఆదాయం వస్తుందనే ఒక ఆలోచనతో, ఒక నమ్మకంతో, ప్రభుత్వం మీద విశ్వాసంతో ఇవ్వడం జరిగింది. ఇవాళ ఇక్కడ జరిగే బాగోతం చూసినప్పుడు చాలా అసహ్యకరంగా ప్రజలకు ఒక రకమైన అనుమానం లెజిస్లేచర్ మీద అనుమానం కలిగే ప్రమాదం ఉంది.

ఇద్దరి మంత్రుల మీద.. (ఈ సందర్భంలో ఇద్దరు కాదు నలుగురు మంత్రులమీద అని ప్రతిపక్ష సభ్యులు మైకు లేకుండా అన్నారు) తీవ్రమైన ఆరోపణలు చేసిన పరిస్థితుల్లో ప్రభుత్వం ఛాలెంజింగ్‌గా తీసుకుని, మీరు నిరూపిస్తే, నేను వారిమీద చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను అని గౌరవ ముఖ్యమంత్రిగారు అన్న సందర్భంలో, నిరూపించే ప్రయత్నం చేయవలసిన అవసరం, నిరూపించవలసిన అవసరం వాళ్లకు ఉంది. లేదూ, నిరూపించలేని పరిస్థితి వచ్చినప్పుడు, ఏదో గాల్లో అన్నాం అన్న పరిస్థితి వచ్చినప్పుడు పొరపాటు అయ్యింది, ఏదో అన్నాం అని తప్పు ఒప్పుకొని సభ సజావుగా సాగడానికి సహకరించవలసిన అవసరం ఉంది. నేను సినిమాలైతే చూడను కానీ, ఏదో ఈ మధ్య కాలంలో అప్పుడప్పుడూ టీవీ పెడుతూ ఉంటాను. వాటిలో కొన్ని కామెడీ సీన్స్ వేస్తూ ఉంటారు. అందులో ఒక దొంగ పరిగెత్తుకొంటూ బ్యాగును తీసుకొని పారిపోతూ ఉంటాడు. ఆయనను పట్టుకోవడానికి ఎవరైతే బ్యాగును పోగొట్టుకున్నారో ఆయన వెనకాల పరిగెడుతున్నాడు. సడెన్‌గా దొంగ వెనక్కి తిరిగి ఈయన్ని దొంగ దొంగ అని మళ్లీ అతని వెనక్కి తిరిగి పరిగెడుతూ మొదలెడితే, ఇతనికి అర్థంగాక పోగొట్టుకున్న వాడు కూడా వెనక్కి పరిగెడుతుంటే, జనం ఇతన్ని పట్టుకున్నారు. ఆయన తప్పించుకున్నాడు. (అధికార పార్టీ సభ్యులచే చప్పట్లు) ఈ పద్ధతిగా ఇక్కడ ఏదైతే (ప్రతిపక్ష నాయకుడు (శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డినుద్దేశించి ) నువ్వు నిరూపించు. ఎక్కడా డబ్బు ప్రమేయం లేకుండా జరిగిన ల్యాండ్ పూలింగ్‌లో insider trading తీసుకొచ్చి, CBI Enquiry ని వేసి, ఈ రాజధాని నిర్మాణం శాశ్వతంగా జరగకూడదు, ఎవరైతే ప్రభుత్వం మీద విశ్వాసంతో

ఇచ్చిన రైతులున్నారో, ఆ రైతులకు లబ్ది చేకూరకూడదు, ఎందుకంటే ప్రభుత్వం మీదే కోపం కాదు, ప్రభుత్వానికి స్వచ్ఛదంగా ఇచ్చిన రైతులను కూడా శత్రువులుగా భావించే పరిస్థితి ఇవాళ ప్రతిపక్షానికి ఉందా అని నేను ప్రశ్నిస్తున్నాను. (అధికార పార్టీ సభ్యులచే చప్పట్లు) ఇది తప్పనిసరిగా సరైన విధానం కాదు. ఏదైనా ఆరోపణ చేసినప్పుడు, నేనైతే సభాపూర్వకంగా నిరూపిస్తాను. నేనైతే మొదటిసారి శాసనసభలోకి ప్రవేశించాను. నాకు ఈ రూల్స్ గురించి పెద్దగా తెలియదు. మీరు ఏదైతే అనవసరమైన ఆరోపణలు, తప్పుడు ఆరోపణలు చేసినవాళ్లకి, దానిని నిరూపించలేని పరిస్థితి వస్తే, సభలోనే పనిష్మెంట్ ఇచ్చే పరిస్థితి గనుక ఉంటే కొంత ఇది కంట్రోల్ అవుతుంది. ప్రజలు కూడా మనల్ని విశ్వాసంలోకి తీసుకొనే పరిస్థితి ఉంటుంది.

**3.20PM(38)**

దానిని మార్చేసి, దొంగే 'దొంగ' అన్న పరిస్థితిని తీసుకువచ్చి, ఇదేదో పెద్ద మాయ, మంత్రజాలం కింద చేయాలనే పరిస్థితి మంచిది కాదు. ప్రభుత్వం మీద విశ్వాసంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రైతులు మాత్రం నష్టపోకూడదు. వాళ్ళ భూములిచ్చి ఇప్పటికి రెండు సంవత్సరాలుగా ఖాళీగా కూర్చొని ఉన్నారు. త్వరలో రాజధాని నిర్మాణం కావాలి. వారు ఆ ఫలాలను అనుభవించాల్సిన పరిస్థితి ఉంది. ప్రతిపక్ష నాయకుడినీ, ప్రతిపక్షాన్ని కూడా నేను అభ్యర్థిస్తున్నాను. అందరం కలసి సహకరిద్దాం. నూతన రాజధానిని నిర్మించుకుందాం. Constructive విమర్శ ఏదున్నా, మీరు చేయండి. అది తప్పనిసరిగా స్వీకరించడానికి ప్రభుత్వం తాను సిద్ధంగా ఉన్నానని చెప్పినప్పుడు, దానికి సంబంధించిన విషయాన్ని మాట్లాడడం ఆపేసి, తప్పుదారి పట్టించాలనే ఆలోచన మంచిది కాదని చేతులెత్తి అందరికీ నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా.కామినేని శ్రీనివాసరావు గారు తమకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

(అదే సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

(వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా.కామినేని శ్రీనివాసరావు గారికి మైకు కనెక్ట్ చేయబడింది)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, ఏమిటి అధ్యక్షా ఇది. మాకు మైకు ఇస్తారా, ఇవ్వరా చెప్పండి.

డా. కామినేని శ్రీనివాస్ (కైకలూరు): నేను ఒకే ఒక్క నిమిషం మాట్లాడతాను. మీ ద్వారా నేను ప్రతిపక్ష నాయకుణ్ణి కోరేది ఒక్కటే, ఈ విధానం ఎమ్మెల్యేలు ఎవ్వరికీ గౌరవం

తేవట్లేదు. ఎవ్వరిని అడిగినా, ఒక రాజకీయ పార్టీకి ఒక స్వంత పేపర్ అనేది ఉండకూడదు. పేపర్ అంటే దాన్ని అందరు చదివి నమ్మాలి. ఇవాళ హిందు పేపర్ చదివితే అందరూ నమ్ముతారు. స్వంత పేపరు పెట్టుకొని, మనాళ్ళందరూ పునీతులన్నట్లు....

(ప్రతిపక్షంచే సభకు అంతరాయం)

వినండి. ప్లీజ్...ప్లీజ్... జగన్మోహన్ రెడ్డి గారూ, మీరు ఇక్కడ తెలుసుకోండి. మన ముఖ్యమంత్రి గారు మనకు ఒక్కరే ముఖ్యమంత్రి గారు కాదు. సీనియర్ రాజకీయ నాయకులుగా ఈ దేశంలోని అందరూ గౌరవిస్తారు. మనం మన నాయకుణ్ణి గౌరవించుకోలేకపోతే, అది మన దురదృష్టం.

(ప్రతిపక్షంచే సభకు అంతరాయం కలుగసాగింది.)

మీకూ పేరు వచ్చింది. ఎప్పుడొచ్చింది. రాజశేఖర రెడ్డి కొడుకుగా కాకుండా, ఆ కేసుల్లో జైలుకి వెళ్ళినప్పుడు మీకు ఆ పేరు వచ్చింది.

(ప్రతిపక్షంచే సభకు అంతరాయం కలుగసాగింది.)

నేనొక సామెత చెప్తాను. పచ్చకామెర్ల వాడికి దేశమంతా పచ్చగా కనబడుతుంది. పంది బురదలో ఉండి అందిరి మీద బురద జల్లాలనుకుంటుంది. అది కరెక్టు కాదు. ప్లీజ్...

(ప్రతిపక్షంచే తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి 'ఆ భాష ఏమిటి సార్' అనడం వినిపించింది)

కాబట్టి, దయచేసి.... (మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యులు 'మీ బిజెపి పరిస్థితి అదే' అని అమ్జత్‌బాషా అనడం వినిపించింది)

(శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు తమకు మైకు ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : ఎస్. రామకృష్ణుడు గారూ...

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు): అధ్యక్షా, ఇది చాలా సీరియస్ విషయం. సంప్రదాయాలు కూడా తెలియకుండా, ఎలిగేషన్స్ పెట్టడం అనేటువంటిది, వాళ్ళకు సహజమైనప్పటికీ కూడా, ఈరోజు మాత్రం చాలా సీరియస్ ఇష్యూ. ఒకటి– సాంప్రదాయాలు పాటించలేదు. రెండవది– మాట్లాడితే నేను బుక్ చదువుతాను, చదువుతాను... చదివేది కాదు. ఈరోజు ప్రతిపక్ష నాయకులు చేసినటువంటి ఆరోపణల మీద, లీడర్ ఆఫ్ ద హౌస్ ఒక ఛాలెంజ్‌ను విసిరారు. దానికి సమాధానం ఈ హౌస్‌లోనే తేలాల్సినటువంటి విషయం. అంతేగానీ, ఏదో ఎంక్వైరీ వేయండి, ఎప్పుడో జరుగుతుంది అంటే..., మొదటి నుంచి చూస్తున్నాం, దాదాపు గత రెండు సంవత్సరాల నుండి చూస్తూ ఉన్నాం. ఏ చిన్న అభివృద్ధి జరపడానికి మేము ప్రయత్నాలు చేసినప్పటికీ కూడా అడ్డుపడేటువంటి ఒక భయంకరమైనటువంటి శక్తి. ఏదో విధంగా అడ్డుపడాలనేటువంటి ఆలోచన ఉంది.

ఈరోజు రాజధానిని బ్రహ్మాండంగా డెవలప్ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తోంటే, ఏదో ఎంక్వైరీ వేసి, ఆ ఎంక్వైరీ పేరుతో మొత్తం అభివృద్ధి జరగనటువంటి పరిస్థితి, రైతులకు న్యాయం జరగకుండా ఉండేటువంటి పరిస్థితి సృష్టించడానికి ఆయన ప్రయత్నం చేస్తున్నాడు. అది అట్లా ఉంచండి. ముఖ్యమంత్రి గారు ఒక ఛాలెంజ్ చేసినప్పుడు, ఆ ఛాలెంజ్‌కు ఎక్కడికో వెళ్ళక్కర లేదు, వేరే ఎంక్వైరీకి వెళ్ళనక్కర లేదు. వేరే ఎంక్వైరీ చేయనవసరం లేదు. మీ దగ్గరున్నటువంటి సర్వే నంబర్లు గానీ, మీ దగ్గర ఉన్నటువంటి రికార్డులు గానీ, మీకు తెలిసినటువంటి ఇన్ఫర్మేషన్ గానీ రికార్డెడ్‌గా ఉంటే ఇప్పుడే స్పీకర్ గారికి ఇవ్వండి. ఇక్కడే తేలుద్దాం. ఇప్పుడే తేలుద్దాం. లేదంటే హౌస్‌కి క్షమాపణ చెప్పండి. ఇది సీరియస్ ఇష్యూ. స్పీకర్ గారి మీద రాస్తారు. మంత్రుల మీద రాస్తారు. ముఖ్యమంత్రుల మీద రాస్తారు. మీ చేతిలో పేపర్ ఉందని ఇష్టమొచ్చినట్లు ప్రచారం చేయడానికి ఇది సందర్భం కాదు. మీరు నిరూపించాలనుకుంటే, మీ రికార్డులను ఇక్కడే పెట్టండి. ఇక్కడే చూద్దాం. చూసిన తరువాత, మీది తప్పయితే మీరు క్షమాపణ చెప్పాలి. అదే విధంగా ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా ఇద్దరు మంత్రులు గానీ, ముగ్గురు మంత్రులు గానీ... వాళ్ళ పేర్ల మీద ఏమైనా ఉన్నట్లైతే, వాళ్ళ మీద యాక్షన్ తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ విషయం ఇప్పుడే తేలాలి. మీకు కావాలనుకుంటే కొంత టైమ్ అడగండి, కొంత టైమ్ ఇస్తాం. మీరు అది చెప్పినప్పుడే ఈ హౌస్ రన్ చేయడానికి అవకాశముంటుంది.

ఇది వెరీ సీరియస్ ఇష్యూ. It relates to the prestige of the House. ఈ సభ గౌరవానికి సంబంధించినటువంటిది. ఈ సభ గౌరవం ఈరోజు నిలబెట్టుకుందామా, లేకపోతే జగన్మోహన్ రెడ్డిగారి తప్పుడు ఆరోపణలతోటి మన గౌరవాన్ని పాడు చేసుకుందామా అనేటువంటిది మనం నిర్ణయించవలసిన సందర్భం. మీరు ఎలిగేషన్ పెట్టారు కాబట్టి, ధైర్యంగా

ముందుకు రండి. ముందుకు వచ్చి స్పీకర్ గారికి ఇవ్వండి. ఒక అరగంట టైమ్ ఇద్దాం. అరగంట టైమ్‌లో మీ రికార్డులన్నీ చూద్దాం. ఒక వేళ మీరు చెప్పింది నిజం కాదంటే, మీరు హౌస్‌లో క్షమాపణ చెప్పాలి. మీరు చెప్పిందే నిజమనుకుంటే ముఖ్యమంత్రి గారు ఈ రోజో, రేపో ఆ ఇద్దరు మంత్రులను డిస్మిస్ చేస్తామని చెప్పారు. ఆవిధంగా ఎంక్వైరీ అనేటువంటి దానికి ఎక్కడికో పోనక్కర లేదు. సీబీఐకి పోనక్కర లేదు. లేదంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పోనక్కరలేదు. House has got every right to punish. మీరు కూడా నిరూపించ లేకపోయినట్లైతే మిమ్మల్ని కూడా punish చేసేటువంటి హక్కు ఈ సభకు ఉంది.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

MR. SPEAKER: O.K. Please be seated. ఇలాంటి ఒక అరుదైనటువంటి క్రైసిస్ హౌస్‌లో వచ్చినప్పుడు, నేను ఒక స్పీకర్‌గా నిర్లిప్తంగా ఉండడం కష్టం. ఈ ఆరోపణలు ప్రత్యారోపణల నేపథ్యంలో ఒక ముఖ్యమైనటువంటి విషయం మీరు గమనించాలి. మూడు, నాలుగు రోజుల క్రితం పేపర్లో వచ్చింది. ల్యాండ్ పూలింగ్‌కు ల్యాండ్ ఇచ్చిన రైతులు ఒక సమాఖ్యగా ఏర్పడ్డారు. సమాఖ్య ఉద్దేశ్యమేమంటే 'రాజధాని నిర్మాణం త్వరగా జరగాలి, మాకు ఇస్తామన్న ల్యాండ్ కాంపెన్సేషన్ ఇవ్వాలి, దాంతో మేము బతకాలి, ఈ ఆరోపణలు, ప్రత్యారోపణల నేపథ్యంలో మాకు ఇచ్చేటువంటి ల్యాండ్ ఆలస్యమవుతుంది' అని. దానికోసం అన్ని గ్రామాల రైతులు ఒక ఫెడరేషన్‌గా ఏర్పాటయ్యారు. అది మనం గమనించాలి.

ఇలాంటి ఒక ఇన్‌సెక్యూరిటీ వాళ్ళకి వస్తే, ఇలాంటి ఎంక్వైరీలు, సీబీఐ ఎంక్వైరీలు, ఆరోపణలూ, ప్రత్యారోపణలతో ఇంకా ఆలస్యమైతే, ఎవరైనా ఇక్కడకు వచ్చి పెట్టుబడులు పెట్టాలన్నా భయపడే పరిస్థితులు మనం సృష్టించుకున్న వాళ్ళమవుతాం. ఎవరు ఆరోపణలు చేసినా నాకు అభ్యంతరం లేదు. కానీ, ఈ హౌస్ ఫ్లోర్‌లో ఇలాంటివి చేసుకుని, రాష్ట్ర ప్రయోజనాలకీ, ప్రజల ప్రయోజనాలకీ నష్టం కలుగుతుంది కాబట్టి, రాష్ట్రానికి నష్టం తీసుకురావద్దని నేను కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఆరోపణలకు సంబంధించిన ఎవిడెన్స్ ఉంటే ఇవ్వండి, డిస్మిస్ చేస్తామని వారు అన్నారు. అదేరకంగా రాష్ట్రానికీ, ప్రజలకీ నష్టం జరగకుండా చూడండి అని విజ్ఞప్తి చేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తమకు మైకు ఇవ్వాల్సిందిగా కోరారు.)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, సీబీఐ ఎంక్వైరీ అంటే తేలుకుట్టిన దొంగల్లా ఎవరు భయపడి వెనక్కి పోతున్నారో ప్రజలందరికీ తెలుసు.

(అపాలజీ చెప్పాలి అంటూ అధికార పక్షసభ్యులచే నినాదాలు)

సీబీఐ ఎంక్వైరీ అంటేనే ఉలిక్కిపడుతున్నదెవరో ప్రజలందరూ చూస్తున్నారు. అధ్యక్షా, ఇటువంటిదే 2006లో ఔటర్ రింగు రోడ్డు విషయంలో, ఇదే మాదిరిగా చంద్రబాబు నాయుడు గారు సభలో ఆరోపణలు చేస్తే, ఆ దివంగత నాయకుడు, శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు వెంటనే సీబీఐ ఎంక్వైరీ వేశారు. ఒకసారి గతంలోకి వెళ్ళండి. ఇదే సభలో, 2006లో ఆ దివంగత నేత డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారిపై ఆరోపణలు వచ్చినప్పుడు, ముఖ్యమంత్రి స్థానంలో ఉండీ సీబీఐ ఎంక్వైరీకి ఆర్డరు చేశారు.

(అపాలజీ చెప్పాలి అంటూ అధికార పక్షసభ్యులచే నినాదాలు కొనసాగింపు)

ఆయనకు నిజాయితీ ఉన్నది కాబట్టి, ఆర్డరు చేశారు. ఇక్కడేమి జరుగుతోందంటే, ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు oath of secrecy తీసుకుంటారు. ఆ secrecyని చంద్రబాబు నాయుడు గారు బ్రీచ్ చేశారు. ఫలాన చోట కేపిటల్ వస్తుందని తెలిసీ అన్యాయం చేశారు. (మైకు కట్ చేయబడింది). (మైకు లేకుండా) ఏమిటి అధ్యక్షా ఇది. మీరు తరువాతైనా మైకు ఇస్తారో, ఇవ్వరో అనేదైనా చెప్పండి.

(అపాలజీ చెప్పాలి అంటూ అధికార పక్షసభ్యులచే పెద్దపెట్టున నినాదాలు కొనసాగింపు)

(లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్ : ఎస్. లీడర్ ఆఫ్ ది హౌస్.

**3.30 PM (39)**

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మొదటిది ల్యాండ్ పూలింగ్. మంత్రివర్యులు శ్రీ మాణిక్యాల రావు గారు చెప్పినట్లు Where is the inside trading. . .

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులచే సభకు అంతరాయం)

ఎవరు కొన్నా ఆ ల్యాండ్ ఎవరికి ఇవ్వాలి? ప్రభుత్వానికి వస్తుంది. ఏదైతే standard policy ఇచ్చామో ఆ పాలసీ ప్రకారం ఆ ల్యాండ్ వస్తుంది. ఇందులో ల్యాండ్ పూలింగ్‌లో inside trading అనే మాట లేదు.

(అంతరాయం కొనసాగింపు)

రెండవది 54,000 ఎకరాల ఆ భూమి ప్రభుత్వం వద్ద ఉంది. ఎవరికి ఎక్కడ ఇస్తామో ఇంకా డిసైడ్ కాలేదు. మేము లేఅవుట్స్ వేసిన తరువాత, డిసైడ్ చేసిన తరువాత ఎవరెవరికి భూమి

ఎక్కడ ఇవ్వాలో అక్కడ ఇస్తాం. వారి ఊరికి దగ్గరగా ఆ భూమి ఇవ్వడం జరుగుతుందని కండీషన్ పెట్టుకున్నాం. అది అగ్రిమెంట్‌లో భాగం. నేను పాలసీ ఇచ్చినపుడు ప్యాకేజీ ఇచ్చినపుడు ఒకటీ రెండుసార్లు స్పష్టంగా చెప్పాను. నాపై, ఈ ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకొని, ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34,000 ఎకరాలు ఇచ్చారు. మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) రైతులకు రెచ్చగొట్టారు. మీరు, ఎమ్మెల్యేలు వెళ్లారు, మీటింగులు పెట్టారు. భూములు ఇవ్వద్దని చెప్పారు. అయినా మీమాట ఎవరూ వినలేదు. మీ పార్టీ వారు కూడా ల్యాండ్ ఇచ్చారు. ఏంటీ వారు మామాట వినకుండా ఇచ్చారని, ఇంతా స్మూత్‌గా అయిపోయిందని ఒక కసి రగిలింది. విషం చిమ్ముతున్నారు. ఈరోజు ఇక్కడ మాట్లాడారు. మీరు ఆ ఇద్దరి పేర్లు చెప్పమన్నాను. చెప్పకుండా, అంటే మీరు మళ్లీ వెళ్లిపోయే పరిస్థితులు వస్తున్నాయని అక్కడ రైతులు ఆందోళన చేస్తున్నారు. మా భూమి విలువ పడిపోయిందని, మేము ప్రభుత్వాన్ని నమ్ముకున్నాం, నమ్ముకొని భూమి ఇచ్చాం. అంటే ఇంత దగాకోరు రాజకీయాలు ఉంటాయా, కాబట్టి వారిపై యాక్షన్ తీసుకోండి, మా భూమిని కాపాడండని అడుగుతున్నారు. అంటే రెండు విధాలుగా ఈరోజు ప్రభుత్వానికి అప్రతిష్టపాలు తెచ్చే పరిస్థితికి వచ్చారు. భూమి విలువ పడిపోతే ఎవరికి నష్టం? రైతులకు నష్టం, మీ ఉద్దేశం అదే. రైతులకు నష్టం జరగాలి, భూమి ఇవ్వకుండా వెనక్కు పోవాలి. ఇప్పుడు భూమి ఇచ్చేశారు. భూమి ఇచ్చిన తరువాత భూమి విలువ పడిపోతే నాపై పడాలి, ప్రభుత్వంపై పడాలి. ఇది ఎక్కడి విపరీతమైన పరిస్థితి? మీకు మానవత్వం లేదా అని అడుగుతున్నాను. బాధతో అడుగుతున్నాను. ఇంత కష్టపడి రైతులు ఇస్తే, ఆ రైతుల పొట్టకొడితే మీకు ఏమి వస్తుందని అడుగుతున్నాను. ఎందుకు ఈవిధంగా చేస్తున్నారు? మీరు చెప్పిన దానిలో వాస్తవముంటే వారిపై యాక్షన్ తీసుకుంటానని చెప్పాను. నేను చాలా స్పష్టంగా అడుగుతున్నాను. నేను ఒక్కసారి అనౌన్స్ చేయడం కాదు, అన్నీ కూడా చాలా స్పష్టంగా పాలసీలు పెట్టాం.

మామూలుగా రాజధాని ప్రాంతాన్ని అనౌన్స్ చేసేటప్పుడు ఎవరైనా భూములు కొనుక్కొని తరువాత రాజధాని అనౌన్స్ చేస్తే, ఆ భూమి వారు అమ్ముకుంటే అది inside trading అవుతుంది.

(అంతరాయం)

ఎక్కడైతే రాజధాని అనౌన్స్ చేశానో అక్కడ భూమినంతా ప్రభుత్వమే తీసుకుంది. Land Pooling లో ఇచ్చారు. స్వచ్ఛందంగా ఇచ్చారు. ఎక్కడ ఇక్కడ inside trading?. Inside trading అంటే మీనింగ్ తెలియదు. ఆర్థిక వ్యవస్థ అంటే ఇంతకు ముందే నేను చెప్పాను. GSDP growth అంటే ఏదో కొత్త నిర్వచనాలు ఇస్తున్నాడు. దీన్నిబట్టి నాకు అర్థం అవుతుంది ఏమంటే కావాలనే డ్యామేజ్ చేయడమే తప్ప ఇంకొకటి కాదు. First of all అయన (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) ప్రూవ్ చేయాలి. ఎవరి పేర్లు చెప్పారో ప్రూవ్ చేయాలి. ఆయన ఏదైతే డ్యామేజ్ చేస్తున్నాడో దీనిపై ప్రజలకు క్షమాపణ చెప్పాలి. మా మంత్రులకు కూడా చెప్పాలి. అవసరమైతే తప్పుడు ప్రచారం చేస్తూ, కావాలని ఆరోపణలు చేసి దానిని ప్రూవ్

చేయకపోతే ప్రజలు గమనిస్తున్నారు. కొన్ని వేలమంది రైతులకు సంబంధించిన విషయం, వారు ఫెడరేషన్లు పెట్టుకొని పోలీస్ కంప్లెట్లు ఇచ్చారు. కోర్టుకు పోతామంటున్నారు. వీరిపై (ప్రతిపక్షంను ఉద్దేశించి) దావా వేస్తామంటున్నారు. మాకు కూడా కంప్లెయింట్లు ఇచ్చి, మేము నష్టపోయామని వారిపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు. దీనికి ఒక పరిష్కార మార్గం లేదా అని అడుగుతున్నారు. రైతులంతా దీనావస్థలో ఉన్నారు. ఇంత దగాకోరు రాజకీయాలు ఎక్కడి నుంచి వచ్చాయని అడుగుతున్నాను. ఏమన్నా చేసుకోండి, మీరు ఏమన్నా కండీ, వారు ఏమన్నా కానీ, రాష్ట్రం ఏమైనా కానీ నా ఇష్ట ప్రకారం చేస్తానన్న రాజకీయం చాలా దుర్మార్గమైన రాజకీయం, ఇది మంచిది కాదు. రాష్ట్రంలో మీరంతా (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) భాగస్వాములు. ల్యాండ్ పూలింగ్ చేస్తే inside trading ఎలా వచ్చింది. ఆ భూమి మా దగ్గర ఉంది. ఎవరైతే రైతులు ఉన్నారో వారికి చెప్పిన ప్రకారం ఆ భూమిని అభివృద్ధి చేసిన తరువాత ఇస్తాం. అందులో ట్రేడింగ్ ఎక్కడ ఉంది? ఈ విషయం ప్రతిఒక్క రైతుకు తెలుసు. ఎన్నోసార్లు మీటింగులు పెట్టాం. బలవంతంగా లాక్కున్నామంటారు. ఎలా లాక్కుంటాం? Assignment land లాక్కున్నామన్నారు. చూపిస్తే ఆ భూమిని వారికే ఇప్పిస్తామన్నాను. కావాలని చేయడం కరెక్ట్ కాదు.

ప్రతిపక్ష నాయకుడు హుందాగా, ఒకవేళ నేను ఏదో అన్నానని అంటే వారి ఇష్టం, ఆయన సభ్యతకు వదలిపెడతాం. కానీ నేను అన్నాను, నా మాట జరగాలి, ప్రజలు నష్టపోవాలంటే అది కుదరదు, అది మంచిది కాదు. కాబట్టి ముందుగా ఈ విషయం ఆయన ఒప్పుకోవాలి. ఫలాన సర్వే నంబర్‌లో జరిగిందని, అన్యాయం జరిగిందని, ఇంకోవిధంగా జరిగిందని, ఇన్ని వందల ఎకరాలు జరిగిందని, ఇది inside trading అని నీవు సమాచారం ఇవ్వు, you tell us. ఎవరు చెప్పారు inside trading జరిగిందని, మీ నాయకుడికి inside trading అంటే తెలుసా? Inside trading చేయడం ఆయనకు అలవాటు ఉందేమో నాకైతే అర్థం కాలేదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు, సీబిఐచే దర్యాప్తు చేయించాలని అన్నారు)

సీబిఐ దేనికి, మీ ఉద్దేశం, రాజధాని రాకూడదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులచే సభకు అంతరాయం)

మీరు నీచ రాజకీయాలు చేస్తున్నారు. తమాషాగా ఉంది మీకు. ఏమి. . . ఆటలాడుతున్నారా?

(అంతరాయం కొనసాగింపు)

సీబిఐ ఎంక్వయిరీ చేసి రాజధాని రానీయకుండా తగలబెట్టాలనుకుంటున్నారు. ఏమి తమాషా మీకు? మీరు ఇదే మాదిరిగా ఆలోచిస్తున్నారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

సీబిఐ కాదు ఏ ఎంక్వయిరీ వచ్చినా రాజధాని కట్టి తీరుతాం, మీరు ఏమీ చేయలేరు గుర్తుపెట్టుకోండి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల) : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారికి insider trading అంటే తెలియదు. కనీసం ఆ పదం ఏమిటో తెలియదు. Inside trading కాదు సార్, insider trading అంటారు. కనీసం ఆ భాషనైనా తెలుసుకోండి, ఆ మీనింగ్ అన్నా తెలుసుకోండి.

అధ్యక్షా, అక్కడ సమస్య ఏమంటే మీ (సభా నాయకుడిని ఉద్దేశించి) బినామీలందరూ భూములు కొని సెటిల్ అయిన తరువాత వారి భూములు acquisition or pooling నుంచి తప్పించి వారి ప్రక్కన ఉన్న భూములన్నీ acquisition or pooling తీసుకోవడమన్నది చాలా అన్యాయమైన విషయం దొరా !. . .

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

మ్యానిఫెస్టోను ఒకసారి చూస్తే,

(ఈ సందర్భంలో కొంతమంది అధికారపక్ష సభ్యులు వారి వారి సీట్లలో నుంచి లేచి 'చెప్పాలి, చెప్పాలి అపాలజీ చెప్పాలి' అని పదే పదే నినాదాలు చేయసాగారు)

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తన సీట్లో నుంచి లేచి నిలబడి మైక్ లేకుండా మాట్లాడుతూ 'point of order sir' అని అన్నారు)

మ్యానిఫెస్టోలో చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలకు పోకముందు ఇచ్చిన మ్యానిఫెస్టో. . .

(మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంగా సభా నాయకుడు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

MR.SPEAKER : Yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఒక్క ఎకరా కూడా . . .

(ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు మైక్ ఎందుకు కట్ చేస్తారు అధ్యక్షా, నేను మాట్లాడుతున్నాను అని అన్నారు)

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ నాయకుడు ప్రసంగాన్ని పూర్తిచేయడానికి మైక్ ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : మీకు (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) అవకాశం ఇచ్చినప్పుడల్లా wild allegations తో పోతున్నారు. ఎవరిమీద అలిగేషన్ పెడుతున్నారో వారు మాట్లాడాలి కదా? దయచేసి కూర్చోండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : 29 గ్రామాలలో ఆరోజు land pooling కు నోటిఫికేషన్ ఇచ్చాం. దానికి కట్టుబడి ఉన్నాం. ఒక్క ఎకరా కూడా ఎవరికీ exemption ఇవ్వమన్నాం. కొంతమంది ప్రక్క గ్రామాల నుంచి మా భూమి కూడా తీసుకోమంటే వీలుకాదన్నాం. ఎందుకంటే ఎక్కువ భూమి తీసుకుంటే విలువ రాదు. అలాంటప్పుడు ఎవరైతే land pooling లో ప్రభుత్వాన్ని నమ్ముకొని భూమి ఇచ్చారో, వాటి విలువ పడిపోతే నష్టం వస్తుంది. ముందు ఈ ప్రాజెక్ట్ పూర్తి కావాలి. ఈ 54,000 ఎకరాల్లోనే రాజధాని ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పి, రెండు గ్రామాలు మాత్రం ముందుకు రాకపోతే వారిని convince చేయడానికి, ఆ రెండు గ్రామాలు మాత్రమే వదలిపెట్టాం. మిగిలినవన్నీ land pooling లో తీసుకుంటాం. లేకపోతే land acquisition లో తీసుకుంటామని ఆరోజే చెప్పి ముందుకు పోయాం. తుళ్ళూరు మండలంలోని నెక్కల్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ గుమ్మా పుష్పవతి 2 ఎకరాల 34 సెంట్స్ ఇచ్చారు. తుళ్ళూరు మండలంలో పిల్లి బాలమ్మ, పిల్లి జోజి 0.5 సెంట్స్ ఇచ్చారు. నెక్కల్‌లో గుమ్మా శ్రీనివాస రావు ఒక ఎకరా 69 సెంట్లు ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు కూడా land pooling లో భూమి ఇచ్చారు. మీకూ (ప్రతిపక్షంను ద్దేశించి) కొంతమంది ఓట్లు వేశారు. అలాంటివారికి కూడా అన్యాయం జరిగేటట్లుగా దుర్మార్గమైన కార్యక్రమం చేపట్టారంటే ఎంత బాధాకరం. నేను విషయాలన్నీ చెప్పాను. మళ్లీ

ఏమంటారు? వేగ్‌గా, వేరే వారి దగ్గర మీరు land pooling లో భూమిని తీసుకోకుండా అవాయిడ్ చేశారని ఆరోపణలు చేస్తున్నారు.

**03.40 PM (40)**

ఇలా చాలా వేగ్‌గా మాట్లాడడం, కన్ఫ్యూజ్ చెయ్యడం, ప్రజలను మభ్య పెట్టడం మంచిది కాదు. మేము చాలా స్పష్టంగా 29 గ్రామాలు ఏవైతే ఉన్నాయో, వాటిని అనౌన్స్ చేశాం. మేమందరినీ కన్విన్స్ చేశాం. వాళ్లు కూడా ఒప్పుకున్నారు. అందరూ కూడా ఏకగ్రీవంగా ఇచ్చారు. మీరు హైకోర్టుకి, సుప్రీంకోర్టుకి, గ్రీన్ ట్రిబ్యునల్‌కి వెళ్లారు. ఎంతమందిని పెట్టాలో అంతమందిని పెట్టి ఎంతవరకూ అడ్డం పెట్టాలో అంతవరకూ పెట్టారు. కానీ మీ వల్ల కాలేదు. ఈరాష్ట్రంలో మీరు చేసే దుర్మార్గమైన చర్య ప్రజలని రెచ్చగొట్టడం. రెచ్చగొట్ట లేకపోతే ఏదోవిధంగా కుట్రలు చెయ్యడం. కులాల మధ్య, ప్రాంతాల మధ్య లేకపోతే మతాల మధ్య చిచ్చుపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. నేను అందుకే అడుగుతున్నా. ఒక విషయం వచ్చింది. ఈ విషయం గురించి చెప్పండి మీరు. ఫలానా ఇక్కడ ల్యాండ్ పూలింగ్‌లో నోటీసు ఇచ్చారు. మరలా తీసేసారని చెప్పండి. ఒక్కపేరు చెప్పండి. చెప్పలేకపోతే అపాలజీ చెప్పండి.

(అధికారపక్షసభ్యులు క్షమాపణ చెప్పాలి అని అనసాగారు)

అంటే మీ ఇష్టప్రకారం ఫస్ట్ టైమ్ ఎంఎల్ఏ అయిన వ్యక్తి ఇంత విచ్చలవిడిగా ప్రవర్తించడం ఏమి సబబు? ఇక్కడ అనుభవం ఉన్నవాళ్లు ఇంతమంది ఉన్నారు. మీకు అనుభవం ఉంది. మాకు అనుభవం ఉంది. సభ సంప్రదాయమా ఇది. సభ హుందాతనమా ఇది. ఇది ఒక పద్ధతా. ఇష్టానుసారంగా మాట్లాడడం. ఇష్టానుసారంగా చెయ్యడం. ఇలాంటి ఆరోపణలు వేసేటప్పుడు ఒక బాధ్యత ఉంటుంది. బాధ్యత లేకుండా ఆరోపణలు చెయ్యడం ఇది మంచి పద్ధతి కాదు. ఇప్పటికైనా సరే బాధ్యతతో ప్రవర్తించండి. వాస్తవాలు చెప్పండి. నేను యాక్షన్ తీసుకుంటానని చెప్పాను. ఒకవేళ ఎవరైనా సరే ల్యాండ్‌పూలింగ్‌లో మేము నోటీసు ఇచ్చి avoid చేస్తుంటే వాళ్ల పేరు చెబితే వాళ్ల పైన కూడా యాక్షన్ తీసుకుంటాను. నేను చాలా స్పష్టంగా ఉన్నాను.

('ఓటుకు నోటు... కూర్చో' అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)
(ఈ సందర్భంలో శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పగలబడి నవ్వసాగారు)

మీ ఉద్దేశం ఏమిటయ్యా? రాజధాని రాకూడదని మీ ఉద్దేశం. అక్కడ ఉన్నటువంటి రైతులకు అన్యాయం చెయ్యాలని మీ ఉద్దేశం. దానికోసం మీరు ప్రయత్నం చేస్తున్నారు. దానికోసం ప్రయత్నం చేస్తూ ఎన్నోసార్లు రాజధానికి మేం ఫౌండేషన్ వేస్తే మీ ఇంటికి మా మంత్రులు వస్తే మీ నాయకుడు ఇంటర్వ్యూ కూడా ఇవ్వని నాయకుడు.. రాజధానిపైన మీకు ఏ మాత్రం మమకారం ఉందో అర్థం చేసుకోండయ్యా.

(అధికారపక్షసభ్యులు షేమ్ షేమ్ అని అనసాగారు)

ఇదా మీ నీతి. మీకు రాజధానిపైన వ్యతిరేకత ఉందని ఆరోజే అర్థం కాలేదు. మీకొక పద్ధతి లేదు. పద్ధతి లేని రాజకీయాలు చేస్తూ మరలా ఇక్కడ మాట్లాడుతున్నారు. అంటే ఈరోజు ఒక రాజకీయ ముసుగులో మీరు ఇంత నీచంగా ప్రవర్తిస్తారా. నేను బాధతో, ఆవేదనతో అడుగుతున్నా. అధ్యక్షా నన్ను నమ్ముకుని 34,000ఎకరాలు ఒక్క పైసా లేకుండా రైతులు ఇచ్చారు. ప్రపంచంలో ఎక్కడా జరగని ప్రజాస్వామ్యంలో ఇక్కడ జరిగితే మీరు కుట్ర పన్నుతారా అని అడుగుతున్నా. ఇది న్యాయమా అని మిమ్మల్ని అడుగుతున్నా.

(బెదిరిస్తావా ఏంది అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)
(ఈ సందర్భంలో శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పగలబడి నవ్వసాగారు)

ఈ రాష్ట్ర ప్రజానీకం ఆలోచించాలి. ఇలాంటి వాళ్లని ప్రతిపక్షంగా ఎన్నుకుంటే ఈ రాష్ట్రం ఏమవుతుందో ఒకసారి ఆలోచించాలని ప్రజలని కోరుతున్నాం.

(ఉలిక్కిపడుతున్నారు సార్ అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)
(ఈ సందర్భంలో శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పగలబడి నవ్వసాగారు)

బాధతో చెబుతున్నా.. ఆవేదనతో చెబుతున్నా. ఏమిటి సార్ ఇవన్నీ. ఇంత దారుణమేంటండి. నీతిమాలిన రాజకీయం. ఒక్క రూపాయి ఖర్చు పెట్టారా ప్రభుత్వం డబ్బులు. ల్యాండ్‌పూలింగ్‌లో స్కాం జరిగిందని. ఎవరు చెప్పారండి ల్యాండ్‌పూలింగ్‌లో స్కాం జరుగుతోందని. వాళ్లని అమ్ముకోమన్నాం. అమ్ముకుంటారు. ఇష్టం వచ్చినవి కొనుక్కుంటారు. మా మంత్రులపైన చెప్పారు. పేర్లు చెప్పమన్నాను. చెప్పలేకపోయారు. దీనికంటే దౌర్భాగ్య రాజకీయాలు ఏమున్నాయో మీరే ఒకసారి ఆలోచించాల్సిందిగా మరొక్కసారి స్పీకర్‌ని కోరుతూ నేను ప్రజలకే వదిలిపెడుతున్నాను అధ్యక్షా, ప్రజలే ఆలోచించుకోవాలి. ఇలాంటి వారిని రాజకీయాలలో పెడితే రాజకీయ ముసుగులో ఎన్ని దగాలు చేస్తారో ప్రజలు ఆలోచించుకోవలసిందిగా ప్రజలకి విజ్ఞప్తి చేస్తున్నాను.

(సిబిఐ ఎంక్వైరీ చేయండి సార్ అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు)

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (విశాఖపట్నం నార్త్) : అధ్యక్షా, ఇంత సీరియస్ ఇష్యూ మాట్లాడుతుంటే ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డిగారు, మిగిలిన వారు నవ్వుతూ casual గా ఆకతాయితనంగా ఉన్నారు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఇది చాలా దారుణం. కేవలం వారికి రాజధాని మీద ప్రేమ ఎంత ఉందో అని అందరికీ తెలుసున్న విషయం. రాజధాని శంకుస్థాపనకి ఇన్విటేషన్ కూడా తీసుకోకుండా, రాకుండా, కనీసం అభినందనలు కూడా చెప్పకుండా... అంటే వాళ్ల ప్లాన్ ఏమిటంటే కేవలం ఏదో ఒక సిబిఐ ఎంక్వైరీ వెయ్యండి అని ప్రజల్ని మభ్య పెట్టి లేకపోతే ఎవరినీ, పెట్టుబడిదారులు రాకుండా చెయ్యడమే తప్ప ఇంక వేరేది ఏమీ లేదు. చంద్రబాబునాయుడుగారు గౌరవముఖ్యమంత్రిగారు ఇంత బ్యూటిఫుల్ ప్రపోజల్ చెప్పారు. మీకు ఏదైనా ప్రూఫ్ ఉంటే మీకు సమర్పించమని చెప్పారు. దాని ప్రకారం యాక్షన్ తీసుకుంటామని చెప్పారు. అది కాకుండా లేకపోతే అపాలజీ చెప్పమన్నారు. అపాలజీ చెప్పడానికి కూడా ఇంత మంచి అవకాశాన్ని కూడా వినియోగించుకోకుండా మీరు ఇట్లా చెయ్యడం అనేది, గౌరవ ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డిగారు ఇట్లా చెయ్యడం అనేది దౌర్భాగ్యం. అయినా దీనిని ఇంకా కొనసాగించడం అనేది wild allegations చేసినప్పుడు క్రిస్టల్, క్లియర్‌గా క్లారిటీతోటి చెప్పినపుడు ఇంకా దాని మీద చర్చించడం అనేది అనవసరం. అది అందరికీ తెలుసున్న విషయం. వారి విజ్ఞతకే వదిలెయ్యడం.

(సిబిఐ ఎంక్వైరీ వెయ్యమనండి అని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు.)

సిబిఐ ఎంక్వైరీ ఎందుకండీ? అనవసరంగా ఊరికే లేని దానికి గాలిలో సిబిఐ ఎంక్వైరీ. ఈ నీళ్లలో విషం కలిసింది అందుకని సిబిఐ ఎంక్వైరీ వెయ్యమంటే వేస్తారా అధ్యక్షా? ఈ గ్లాసులో విషం కలిసింది. నేను సిబిఐ ఎంక్వైరీ వెయ్యమంటాను. మీరు వెయ్యండి ఎంక్వైరీ(ఒక గ్లాసు చూపించి అన్నారు). అటువంటిది ఏమీ లేనిదాంట్లో సిబిఐ ఎంక్వైరీ అంటున్నారు. మాట్లాడితే సిబిఐ ఎంక్వైరీకి అలవాటు అయిపోయి ఎంతసేపు సిబిఐ ఎంక్వైరీ ఇటుపక్క సిబిఐ ఎంక్వైరీ. తరువాత ఇంకొక విషయం ఏమిటంటే విచిత్రం ఏమిటంటే న్యాయం కావాలని అడగవలసింది అధికారపక్షం. ఇక్కడ చెబుతున్నారు మాకు న్యాయం కావాలి. మాకు న్యాయం కావాలని(ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) ఏంటి అధ్యక్షా, ఇది. అధ్యక్షా, దీని గురించి ఇంకా further గా చర్చించడం అనేది అనవసరం. ప్రజలందరికీ తెలుసు. దీని మీద చర్చించడం టైమ్ వేస్ట్. మిగిలిన కార్యక్రమం కానివ్వవల్సిందిగా మీ ద్వారా కోరుకుంటున్నాను.

(సిబిఐ ఎంక్వైరీ వెయ్యండి సార్ అని ప్రతిపక్షసభ్యులు అనసాగారు)

డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు) : అధ్యక్షా, మీ ద్వారా ప్రతిపక్షనాయకుడిని నేను ఒకటే కోరుతున్నాను. దయచేసి ఈ రాష్ట్రంలో రాజధానికి ఎక్కడా లేని విధంగా అన్నీ అన్యాయాలు జరిగిన తరువాత రాజధాని కట్టుకోవాలంటే ఈరోజు రాజధానికి విలువ లేకుండా అక్కడి రైతులందరికీ అన్యాయం జరుగుతోంది. మనం చేసేది కరెక్టా కాదా అని ఆయన ఆలోచించుకోవాలి. రెండవది నేను జగన్మోహన్‌రెడ్డిగారికి మీ ద్వారా విన్నపం చేసేది దయచేసి మా నాయకులు... నరేంద్ర మోడీ గారి దగ్గరి నుంచి, వాజ్‌పేయి గారి దగ్గరి నుంచి, అద్వానీ గారు, రాజ్‌నాథ్ సింగ్ గారు, అరుణ్‌జైట్లీ గారు ఎంత గౌరవం ఇస్తారో. అంత ఆవేదనగా ఉన్నారు మన ముఖ్యమంత్రిగారు.. అయన పడుతున్న ఆవేదన అందరూ చూస్తున్నారు రాష్ట్ర ప్రజలందరూ ఆవేదనగా చూ స్తుంటే ఈ వెకిలి నవ్వులు ఏమిటి అధ్యక్షా? ఏమిటది? అది సైకో మెంటాలిటీ. తప్పకుండా సైకో మెంటాలిటీ. విశాఖపట్నంలో మాకు అదృష్టం ఉంది సైకో. ...

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)
(అధికారపక్షసభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

MR.SPEAKER: Yes Jagan Mohan Reddy Garu.

(అంతరాయం)

(శ్రీ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, ఇక్కడ మూడు అంశాలు మాత్రమే ప్రస్తావిస్తాను సార్. జగన్మోహన్‌రెడ్డిగారు మంత్రుల మీద, నాయకుల మీద అనేక రకమైన ఆరోపణలు చేశారు. తనకు సాక్షి పత్రిక ఉంది కదా అని, ఛానల్ ఉంది కదా అని హద్దూ పద్దూ లేకుండా అడ్డదిడ్డంగా అనేక రకమైన ఆరోపణలు వచ్చాయి. మా గౌరవ ముఖ్యమంత్రిగారు నారా చంద్రబాబు నాయుడుగారు చాలా చక్కగా, స్పష్టంగా చెప్పారు. మీ దగ్గర ఆధారాలు ఉంటే మా మంత్రుల మీద చర్యలు తీసుకుంటాము అని చెప్పడం జరిగింది. లేని పక్షంలో క్షమాపణ చెప్పమని రెండూ చెప్పడం జరిగింది. నిజంగా జగన్మోహన్‌రెడ్డిగారికి ధైర్యం ఉంటే, చిత్తశుద్ధి ఉంటే ఆరోపణలు రుజువు చేస్తే ఒక్క నిమిషం కూడా వృథా చెయ్యం. ఇక్కడే ఈ ప్రతిష్టాత్మకమైన శాసనసభలోనే రాజీనామా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. లేని పక్షంలో భేషజం లేకుండా ఆయనని క్షమాపణ చెప్పమనండి. అంత ధైర్యం లేని వ్యక్తి ఒక పార్టీని ఎలా నడపగలరో ఆలోచించే పరిస్థితి. దీనికైనా, దానికైనా నిలబడకపోతే ఈరోజు తేలదు...

(మైకు కట్ చేయబడింది)
(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః చూశాను. You are opening Pandora box whenever you are given time …

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మీరు సబ్జెక్ట్ మాట్లాడండి లేకుంటే దయచేసి కూర్చోండి. జగన్మోహన్ రెడ్డిగారూ..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా ఇవాళ తెలుగు దేశం పార్టీ చంద్రబాబు నాయుడు గారు తన ఎంఎల్ఏలతో, తన మంత్రులతో మాట్లాడించిన తీరు చూస్తుంటే నిజంగా బాధనిపిస్తుంది. ఎక్కడైతే చంద్రబాబు నాయుడు గారు అవినీతిని క్వశ్చన్ చేస్తామో అక్కడ చంద్రబాబు నాయుడు గారు వెంటనే మీకు అక్కడ క్యాపిటల్ రావడం ఇష్టం లేదు అని మా మీద అభాండాలు వేస్తారు. నిజంగా చంద్రబాబునాయుడు గారు చేసింది తప్పు అని అందరికీ తెలుసు.

**3.50pm (41)**

అయినా కూడా చంద్రబాబు నాయుడు గారు, అన్యాయం చేశారన్న సంగతి తెలిసి ఉన్నా కూడా దానికి కప్పి పుచ్చుకునే దాని కోసం మాకు అక్కడ క్యాపిటల్ రావడం ఇష్టం లేదంటూ చంద్రబాబు నాయుడు గారు కొన్ని పేర్లు చదివి వినిపించారు.

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయం)

మా పార్టీకి చెందిన ఎంపిటిసీలు ల్యాండ్ పూలింగ్ భూములు ఇచ్చారని, మా పార్టీకి చెందిన ఎంపిటిసిలు కొంతమంది ల్యాండ్ పూలింగ్ భూములు ఇచ్చారంటే, దాని అర్థం మేము సపోర్టు చేస్తున్నం కాబట్టే మావాళ్లు భూములు ఇచ్చారు. ( చప్పట్లు)

(అధికార పక్షం నుంచి శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, శ్రీ కూన రవికుమార్, తదితరులు వారి స్థానాల్లో నిలబడి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

సమస్య ఎక్కడ వస్తుందంటే, మా పార్టీకి చెందిన వాళ్లను, మా వాళ్లను మా భూములు మీద ల్యాండ్ పూలింగ్ ఎక్విజిషన్ తీసుకుంటున్నారు. మీకు సంబంధించిన బినామీ భూములను వదిలివేస్తున్నారన్నది ఎందుకు మీ బుర్రల్లోకి ఎక్కించలేకపోతున్నామో అని నాకు అర్థం కావడం లేదు. అది తెలిసినా కూడా మీరు పక్కకు దాటేస్తున్నారు. ఈ టాపిక్‌లో సిబిఐ చేత ఎంక్వైరి జరిగితే ప్రజలకు మంచి జరుగుతుందన్నది అందరికి తెలుసు. అయినా కూడా చంద్రబాబు నాయుడుకి ఆ ఛాలెంజ్ తీసుకునే పరిస్థితి లేదు కాబట్టి నేను ముందుకు పోతున్నాను.

(అధికార పక్ష సభ్యులనుంచి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

అదే రకంగా చంద్రబాబు నాయుడు గారు కేంద్రం నుంచి తీసుకురావలసిన హామీల విషయంలో రెండు సంవత్సరాలుగా చిత్తశుద్ధిని, సీరియస్‌నెస్‌ని చూశారు.

( అధికార పక్షం నుంచి శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని అన్నారు)

కేంద్రం నుంచి తెవల్సిన దాంట్లో చంద్రబాబు నాయుడు గారి చిత్తశుద్ధి, సీరియస్‌నెస్ లేకపోగా, పోని రాష్ట్రంలో తాము ఇచ్చిన హామీల పరిస్థితి ఏమని, ఒక్కసారి గమనించినట్లయితే ..

(ఆ సందర్భంలో అధికారపార్టీ సభ్యులు వారి వారి స్థానాల్లో నిలబడి క్షమాపణ చెప్పాలని కోరసాగారు)

రాష్ట్రంలో తాము ఇచ్చిన హామీలు ఘోరంగా మోసం చేసినట్లుగా కనిపిస్తోంది. చంద్రబాబు నాయుడుగారి మ్యానిఫెస్టో ఇది (తెలుగుదేశం ప్రభుత్వం మ్యానిఫెస్టో సభకు చూపిస్తూ) చంద్రబాబు నాయుడు గారి మానిఫెస్టోలో.. చంద్రబాబు నాయుడుగారు మాట్లాడుతూ కాసేపటి క్రిందట కులాలతో మేము ఆడుకుంటున్నామని చెప్పారు. నేను ఒక్కసారి చదువుతాను. చంద్రబాబు నాయుడు గారి ఎన్నికలకు ముందు ఏరకంగా చంద్రబాబు నాయుడు గారి ఏ రకంగా మాటలు చెప్పాడు.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ఎన్నికలు అయిన తరువాత ఏమి చేశారని.., కురువ కులస్థులను బిసీ–బి నుంచి ఎస్టీలుగా గుర్తించుటకు చర్యలు తీసుకుంటాం.

(అధికారపార్టీ సభ్యులుచే నినాదాలు కొనసాగింపు)

వాల్మీకి బోయ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల్లోనూ వాల్మీకులకు, బోయలను ఎస్టీలుగా గుర్తించుటకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. గాండ్ల కులస్తులను బిసీ–బి నుంచి ఎస్సీలుగా పరిగణించుటకు చర్యలు తీసుకుంటాం.

(అధికారపార్టీ సభ్యులుచే నినాదాలు కొనసాగింపు)

దేశ వ్యాప్తంగా 17రాష్ట్రాల్లో రజకులు ఎస్సీలుగా ఉన్నందున మన రాష్ట్రంలో కూడా రజకులను ఎస్సీలుగా గుర్తించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోజు అన్ని చేసేస్తామన్న వాళ్లు, ఇవాళ పరిశీలిస్తాం, కేంద్రానికి రెకమెండేషన్ చేస్తామని ఇవాళ ప్లేటు మారుస్తున్నారు. ఇది ధర్మమేనా అని అడుగుతున్నాను. (బెల్)

MR. SPEAKER: You have taken lot of time. Please conclude.

శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ..(మైకు కట్ చేయబడింది.)

(ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాల్లో నుంచోని "ఏమిటి సార్" అని అన్నారు, )

ప్రతిపక్ష నాయకుడు , శ్రీ జగన్మోహన్‌రెడ్డి (మైకు లేకుండా) పూర్తి కాకుండానే మైక్ కట్ చేశారని అన్నారు)

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యులు వెల్‌లోకి వచ్చి రాజధాని భూములపై సీబీఐ ఎంక్వైరీ వేయాలని నినాదాలు చేయసాగారు.)

(ఆ సందర్భంలో కాలవ శ్రీనివాసులు గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

MR. SPEAKER: Enough, Yes, Srinivasulu garu. Please conclude.

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం) : అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డిగారు చెప్పేది ఎలా ఉందంటే ..

MR. SPEAKER: You have taken one hour forty minutes.

(వెల్‌లో నున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు )

శ్రీ కాలవ శ్రీనివాసులు: అధ్యక్షా, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఏమి చెప్పిందో, 60 సంవత్సరాలుగా నలుగుతున్న సమస్యల్ని ఈరోజు ఒక కొలిక్కి తీసుకువచ్చి, ఆ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తుంటే, దానిని కూడా తప్పు బడుతున్నారు. జగన్మోహన్‌రెడ్డిగారి అగ్రవర్ణ దురహంకారానికి పరాకాష్ట ఇది. ఈరోజు రజకులను గానీ,వాల్మీకులను గానీ, ఎస్సీలుగా మార్చాలన్నది అరవై సంవత్సరాలుగా నలుగుతున్న సమస్య. అది రాష్ట్ర ప్రభుత్వం చేసేది కాదు జగన్మోహన్ రెడ్డిగారు, అది కేంద్ర ప్రభుత్వం చేయాలి. కేంద్రానికి సిఫార్సు చేస్తామని, చాలా స్పష్టంగా గవర్నర్ గారి ప్రసంగంలో

వాల్మీకులకు, బోయలకు, రజకులకు న్యాయం చేస్తామన్న మొట్ట మొదటి ముఖ్యమంత్రి 60 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చంద్రబాబు నాయుడు గారు తప్ప మరొకరూ లేదనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేసుకోండి. మీ తండ్రిగారు అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమలో బిసీలను ముఖ్యంగా వాల్మీకులను, బోయలను అడుగడుగునా అణచివేసి అక్రమంగా కేసులకు ఉపయోగించుకొని ఫాక్షనిజంలో వాళ్లను బానిసలుగా చేసి వాళ్లపైన కేసులు పెట్టించి అనేక మంది ప్రాణాలు పోవడానికి కారకుడు రాజశేఖర్ రెడ్డిగారు, ఆయన కుటుంబం. అలాంటి వాళ్లను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముందుకు తీసుకురావడానికి చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే దానిని కూడా తప్పు బడుతున్నారంటే, ఇంతకంటే దుర్మార్గం, ఇంతకంటే అనాగరికం మరొకటి లేదే లేదని చాలా స్పష్టంగా జగన్మోహన్ రెడ్డిగారికి చెప్పదలచుకున్నాను. థ్యాంక్యు సార్.

MR.SPEAKER: Reply by Chief Minister garu. (జగన్మోహన్ రెడ్డిగారిని ఉద్దేశించి) Please. You have enough time

( వెల్‌లో నున్న వైఎస్సార్ సీపీ సభ్యుల నుంచి "We want justice", "రాజధాని భూములపై సిబిఐ ఎంక్వైరి వెయ్యాలని" నినాదాల కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః గంట నలభై నిమిషాలు మాట్లాడారు. మీరు అడిగిన దాని కంటే ఎక్కువ సమయం ఇచ్చాను. That is enough, please....

( వెల్‌లో నున్న వైఎస్సార్ సీపీ సభ్యుల నుంచి "రాజధాని భూములపై సిబిఐ ఎంక్వైరి వెయ్యాలని" నినాదాల కొనసాగింపు)

MR. SPEAKER: Please go back to your seats. దయచేసి కూర్చోండి.

(ఆ సందర్భంలో అధికార పక్షం నుంచి శ్రీ కాగిత వెంకటరావు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః శ్రీ కాగిత వెంకటరావు గారూ.

శ్రీ కాగిత వెంకట రావు (పెడన) ః అధ్యక్షా, రెండున్నర గంటల నుంచి ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతునే ఉన్నారు. చెప్పిందే చెప్పాడు.., అన్నదే అన్నాడు.. కానీ, అభియోగం చేసినటువంటి విషయం మీద ప్రస్తావన రావడం లేదు. ముఖ్యమంత్రి గారు ఒక్కటే చెప్పారు. ఈ అభియోగం నిరూపించమని ఛాలెంజ్ చేయటం జరిగింది. ఆ ఛాలెంజ్‌కు సమాధానం చెప్పకుండా, ఛాలెంజ్‌ను స్వీకరించకుండా కేవలం అభియోగాలు చేసి మాట్లాడటానికి సిగ్గులేకుండా ఎలా ముందుకు వస్తారు. రెండున్నర గంటల నుంచి మాట్లాడిన దాంట్లో

అభియోగాలు తప్ప, అరోపణలు తప్ప సరైనటువంటి ఆధారాలు చూపడం లేదు. గవర్నర్ ప్రసంగం మీద బాధ్యతాయుతంగా మాట్లాడడం లేదు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఏదైతే చెప్పిన విషయాలను ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నారా? లేదా? ఆయన చెప్పాలి. అలా చెప్పకపోతే శాసనసభ హుందాతనాన్ని మీరు కాపాడాలి. మా హక్కులను కాపాడాలి. ఎందుకంటే, ఇవాళ మేము కూడా ప్రజలకు సమాధానం చెప్పాలి. మాట్లాడే రైట్ మాకు ఉంది. మాకు కూడా సమాధానం కావాలి. కానీ, అబద్ధాలు చెబితే ప్రజలు నమ్ముతారనుకోవడం చాలా తప్పు. ఈ విషయాన్ని, ప్రతిపక్ష నాయకుడు ఈ సభకు క్షమాపణ చెప్పిన తర్వాతే మిగిలిన విషయాలు మాట్లాడవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

(వెల్‌లో నున్న ప్రతిపక్ష పార్టీ నుంచి నినాదాలు కొనసాగింపు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, I am appealing opposition party leaders. ఇది పద్ధతి కాదు. నేను ఒక సవాలు విసిరాను. నేను ఒక పాలసీ ఇచ్చాను. రాజధాని నిర్మాణానికి సహకరిస్తున్నందుకు, ముందుకొచ్చినందుకు చాలా స్పష్టంగా రైతు ప్రయోజనాలు కాపాడాలి. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి. ఈ రెండు కాపాడటం కోసం మీ దగ్గర ఉన్న ఆధారాలు ఇవ్వమని సవాలు విసిరాను. దానికి సమాధానం లేదు. సమాధానం లేకుండా, ఇలాంటి గొడవ చేయడం మంచిది కాదు. ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళతాయి. ఈ విధంగా మీరు చేసి, అక్కడ ఉన్న రైతాంగం పొట్టకొట్టద్దని మరొక సారి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి బిజినెస్ జరగడానికి సహకరించవలసిందిగా మరొక సారి కోరుతున్నాను.

(వెల్‌లో నున్న ప్రతిపక్ష పార్టీ నుంచి నినాదాలు కొనసాగింపు)

MR. SPEAKER: Go back to your seats.

**సా. 4.00 (42)**

( "సీబీఐ ఎంక్వయిరీ వేయాలి"...... "సీబీఐ ఎంక్వయిరీ వేయాలి"...... అంటూ వెల్‌లో ఉన్న వైసీపీ సభ్యులచే గట్టిగా నినాదాలు కొనసాగాయి )

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.... ప్లీజ్ గోబ్యాక్ టు యువర్ సీట్స్.... దయచేసి కూర్చోండి..... రాజు గారూ, మాట్లాడండి.....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం నార్తు): అధ్యక్షా, మీరు పర్మిషన్ ఇస్తే మీ ద్వారా నేను జగన్మోహన్ రెడ్డి గారిని కోరేదేమంటే వారు మాట్లాడినప్పుడు మేం విన్నాం. వాళ్ల సభ్యులను స్లోగన్స్ ఆపివేయవలసిందిగా చెప్పాలని కోరుతున్నాను. వాళ్లు స్లోగన్స్ ఆపితేనే నాకు

మాట్లాడే అవకాశముంటుంది. కాబట్టి దయచేసి వాళ్ల సభ్యులచేత ఆ స్లోగన్స్ ఆపించాలని నేను జగన్మోహన్ రెడ్డి గారిని కోరుతున్నాను.

(తన టేబుల్ మీద ఉంచబడిన గాజు గ్లాసులోని నీళ్లను చూపిస్తూ ) అధ్యక్షా, ఇది మంచినీళ్ల గ్లాసు. ఇందులో విషం కలిసింది. విషం కలిపిన నీళ్లు నాకు ఇస్తున్నారు. దీనిపై సీబీఐ ఎంక్వయిరీ వేయాలని నేను అభియోగం మోపుతాను. మీరు ఎంక్వయిరీ వేస్తారా అధ్యక్షా? అదే ఉంది వీళ్ల వాదనలో పస. సీబీఐ ఎంక్వయిరీ వేయాలనే మాటలు ప్రజలను తప్పుదోవ పట్టించడానికే తప్ప ఒరిగేదేమీ లేదు. వీళ్లు మాట్లాడిన తరువాత గవర్నర్ గారి ప్రసంగం మీద నేను కూడా మాట్లాడాల్సివుంది. నాకు తమరు అరగంటనో, ముప్పావు గంటనో మాట్లాడడా నికి సమయమివ్వాలి. ఆ విషయాన్ని తమరికి గుర్తు చేస్తున్నాను అధ్యక్షా.

( వెల్‌లో వున్న వైసీపీ సభ్యులు రాజధాని భూములపై సీబీఐ ఎంక్వయిరీ వేయాలి అని నినాదాలు కొనసాగించారు )

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి..... ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్....

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు)ః అధ్యక్షా, ఐ రిక్వెస్ట్ ది మెంబర్స్ టు టేక్ దేర్ సీట్స్..... అధ్యక్షా, ఈ డిబేట్ రాంగ్ టర్న్ తీసుకుంది. నేను వాళ్లను ఎందుకు రిక్వెస్ట్ చేస్తున్నానంటే డిబేట్ రాంగ్ టర్న్ తీసు కుంది, అన్‌రీజనబుల్ డిబేట్ అయింది. రాష్ట్రంలో అరాచకాలు సృష్టించడానికి కారణమైన ఈ డిబేట్‌ను క్లోజ్ చెయ్యవలసిన అవసరముంది. మీరు పర్మిషన్ ఇస్తే రూల్ 329 కిందడిబేట్‌ను క్లోజ్ చెయ్యవలసిన అవసరముంటుంది. డిబేట్‌ను క్లోజ్ చేసి రిప్లై తీసుకోండి. రిప్లై తీసుకున్న తరువాత ఏం చేస్తారన్నది మీ ఇష్టం అధ్యక్షా. ఎందుచేతనంటే ఛాలెంజెస్, కౌంటర్ ఛాలెంజెస్ వచ్చినప్పుడు ఈ డిబేట్‌ను కొనసాగించటానికి వీలులేదు. రాష్ట్రంలోనే సంచలనం సృష్టించే కార్య క్రమంగా అన్‌రీజనబుల్ డిబేట్ అయ్యింది. ప్రతిపక్షనాయకుడు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతు న్నారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడడానికి ఇది బహిరంగ సభ కాదు. అలా మాట్లాడడానికి ఈ సభలో రూల్స్ ఒప్పుకోవు. ఆయన రూల్స్‌ను అబ్యూజ్ చేసి మాట్లాడుతున్నారు. కాబట్టి ఉయ్ హేవ్ గాట్ ఎ రైట్ టు క్లోజ్ ది డిబేట్ అండ్ ప్రొసీడ్ ఫర్దర్. అందుచేత మీరు నాకు క్లోజర్ మోషన్ మూవ్ చేయడానికి పర్మిషనివ్వండి. హౌస్ మెజారిటీ ప్రకారం డిబేట్ క్లోజ్ అవు తుంది. డిబేట్ క్లోజ్ అయిన తరువాత సభ్యులు తమ స్థానాలకు వెళ్లాల్సివుంటుంది. అలా చేయకపోతే ఉయ్ విల్ టేక్ యాక్షన్.

(వెల్‌లో వున్న వైసీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు.)

Now, with your permission, I am moving the closure motion to end this Debate under Rule 329(1) of the Rules of Procedure and Conduct of Business in the A.P.Legislative Assembly.

MR.SPEAKER: Yes, you can move.

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, I beg to move:

"that further discussion on the Debate in question may be closed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"that further discussion on the Debate in question may be closed."

(PAUSE)

The Motion was adopted and further discussion on the Debate was closed.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ ఫార్ లెజిస్లేటివ్ అఫేర్స్ అడిగినట్లుగా డిబేట్ ఈజ్ క్లోజ్డ్. ఐ రిక్వెస్ట్ ది ఆనరబుల్ సిఎమ్ టు రిప్లై.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా........

(INTERRUPTIONS FROM MEMBERS, YSRCP)

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, this is relating to the Ruling given by the Speaker. If any Member violates the Ruling given by the Speaker, He is liable for action on the Floor of the House. So, I request all the Members to take their seats. Otherwise I have to take action against them.

(వెల్‌లో వున్న వైసీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు)

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, once under Rule 329(1), Closure Motion is moved and the Motion is taken by the Speaker, it is nothing but a Ruling of the Speaker. అందుచేత గౌరవ సభ్యులను నేను రిక్వెస్ట్ చేసేదేమంటే యాజ్ పర్ ది ప్రొసీజర్, డిబేట్ క్లోజ్ అయ్యింది. అందుచేత స్పీకర్ గారి రూలింగ్‌ను గౌరవించి అందరూ మీసీట్లలో కూర్చోండి. ముఖ్యమంత్రి గారు రిప్లై చెప్తారు.

(INTERRUPTIONS)

No.. No... Debate is closed. Nobody will be allowed.

Sir, this is relating to the Ruling given by the Speaker. If any Member violates the Ruling given by the Speaker, he is liable for action on the Floor of the House. So, I request all the Members to take their seats. Otherwise I have to take action against them.

MR.SPEAKER: Debate is closed. Go back to your seats please. Please resume your seats.

(INTERRUPTIONS)

SRI YANAMALA RAMAKRISHNUDU: I once again request the Hon'ble Members to obey the ruling given by the Hon'ble Speaker under Rule 329 which is as per the procedure. Please take your seats. Otherwise, I have to move suspension rule.

(INTERRUPTIONS)

No... No.... Debate is closed. Nobody will be allowed.

MR.SPEAKER: Debate is closed. Go back to your seats please.

సా.4.10 (43)

(వైఎస్సార్‌సీపీ సభ్యులు తిరిగి వెల్‌లోకి వచ్చారు)

MR.SPEAKER: Yes, Minister for Legislative Affairs.

SRI YANAMALA RAMAKRISHNUDU: Once the motion is carried out, there is no question of re-opening the Debate. నాకున్న 34 సంవత్సరాల అనుభవంలో ఇలా జరగడం రెండోసారి. అటువంటి పరిస్థితి వచ్చింది కాబట్టి మనం మన ప్రెస్టీజ్‌ను కాపాడుకోవాలి కాబట్టి మూవ్ చేయడం జరిగింది. దానిని డినై చేయడానికి ఎవరికీ అధికారం లేదు. ఎందుకంటే అది స్పీకర్ గారి రూలింగ్ కాబట్టి దానిని డినై చేయడానికి మాకెవరికీ అర్హత లేదు. దయచేసి మీరు కూర్చోండి.

(వైఎస్సార్‌సీపీ సభ్యులనుంచి అంతరాయం)

మరలా డిబేట్ ఓపెన్ చేయడానికి వీలులేదు కాబట్టి ఓపెన్ చేసే ప్రసక్తే లేదు. మీరు రూల్ 329 చదువుకోండి. It is over. It cannot be re-opened by any one because ruling is given and motion is carried by the House. It is the decision of the House and it cannot be denied by any one."

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి): (వెల్‌లో నిలబడి) (శ్రీ యనమల రామకృష్ణుడు గారిని ద్దేశించి) మీరు సీనియర్ సభ్యులు. ఒక్క అవకాశం ఇవ్వండి.

("రాజధాని భూములపై సిబిఐ ఎంక్వైరీ వేయాలి", "రాజధాని భూ దందాపై సిబిఐ ఎంక్వైరీ వేయాలి" అని వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(నినాదాల కొనసాగింపు)

MR.SPEAKER: Please resume your seats.

("రాజధాని భూములపై సిబిఐ ఎంక్వైరీ వేయాలి", "రాజధాని భూ దందాపై సిబిఐ ఎంక్వైరీ వేయాలి" అని వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(నినాదాల కొనసాగింపు)

MR. SPEAKER: Now, I request the Minister for Legislative Affairs to move the motion.

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, with your permission, I beg to move:

“That under Sub-Rule 2 of Rule 340 of Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon’ble Speaker may be suspended from the Service of the House for today.”

1. Sri S.B. Amzath Basha
2. Sri P. Anil Kumar
3. Sri Chevireddy Bhaskar Reddy
4. Sri A. Chand Basha
5. Smt. G. Eswari
6. Sri K. Govardhan Reddy

7. Sri Y. Isaiah
8. Sri C. Jaggi Reddy
9. Sri G. Jayaram
10. Sri K. Jogulu
11. Smt. V. Kalavathi
12. Smt. U. Kalpana
13. Sri S.V. Mohan Reddy
14. Sri Shaik Mohd. Mustafa
15. Sri B. Mutyala Naidu
16. Sri Narayana Swamy
17. Sri Jyothula Nehru
18. Sri R. Prathap Kumar Reddy
19. Smt. P. Pushpa Sreevani
20. Sri K. Raghupathi
21. Sri S. Raghurami Reddy
22. Sri Peedika Rajanna Dora
23. Sri B. Rajendranath
24. Smt. V. Rajeswari
25. Sri K. Rakshana Nidhi
26. Sri C. Ramachandra Reddy
27. Sri A. Ramakrishna Reddy
28. Sri Pinnelli Rama Krishna Reddy
29. Sri Gottipati Ravikumar
30. Sri P.Ravindranath Reddy
31. Sri Y. Sai Prasad Reddy
32. Sri K. Sarveswara Rao
33. Sri R. Siva Prasad Reddy
34. Sri Koramutla Sreenivasulu
35. Sri K. Sridhar Reddy
36. Sri Gadikota Srikanth Reddy
37. Dr. G. Srinivasa Reddy
38. Sri K. Sri Venkateswara Rao
39. Sri V. Subba Rao
40. Sri P. Sunil Kumar

41. Sri A. Suresh
42. Dr. D. Thippa Reddy
43. Sri M. Venkata Pratap Appa Rao
44. Sri J. Venkat Reddy
45. Sri R. Venkata Sujay Krishna Ranga Rao
46. Sri Y. Visweswara Reddy

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That under Sub-Rule 2 of Rule 340 of Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker may be suspended from the Service of the House for today."

1. Sri S.B. Amzath Basha
2. Sri P. Anil Kumar
3. Sri Chevireddy Bhaskar Reddy
4. Sri A. Chand Basha
5. Smt. G. Eswari
6. Sri K. Govardhan Reddy
7. Sri Y. Isaiah
8. Sri C. Jaggi Reddy
9. Sri G. Jayaram
10. Sri K. Jogulu
11. Smt. V. Kalavathi
12. Smt. U. Kalpana
13. Sri S.V. Mohan Reddy
14. Sri Shaik Mohd. Mustafa
15. Sri B. Mutyala Naidu
16. Sri Narayana Swamy
17. Sri Jyothula Nehru
18. Sri R. Prathap Kumar Reddy
19. Smt. P. Pushpa Sreevani

20. Sri K. Raghupathi
21. Sri S. Raghurami Reddy
22. Sri Peedika Rajanna Dora
23. Sri B. Rajendranath
24. Smt. V. Rajeswari
25. Sri K. Rakshana Nidhi
26. Sri C. Ramachandra Reddy
27. Sri A. Ramakrishna Reddy
28. Sri Pinnelli Rama Krishna Reddy
29. Sri Gottipati Ravikumar
30. Sri P.Ravindranath Reddy
31. Sri Y. Sai Prasad Reddy
32. Sri K. Sarveswara Rao
33. Sri R. Siva Prasad Reddy
34. Sri Koramutla Sreenivasulu
35. Sri K. Sridhar Reddy
36. Sri Gadikota Srikanth Reddy
37. Dr. G. Srinivasa Reddy
38. Sri K. Sri Venkateswara Rao
39. Sri V. Subba Rao
40. Sri P. Sunil Kumar
41. Sri A. Suresh
42. Dr. D. Thippa Reddy
43. Sri M. Venkata Pratap Appa Rao
44. Sri J. Venkat Reddy
45. Sri R. Venkata Sujay Krishna Ranga Rao
46. Sri Y. Visweswara Reddy

(Pause)

The motion was adopted and the Members named by the Chair were suspended from the Service of the House for today.

The suspended Members may please leave the House.

(INTERRUPTIONS)

I request the suspended Members to please leave the House.

(The suspended Members left the House)

సా.4.20 (44)

(ఈ సందర్భంలో శ్రీ పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

MR.SPEAKER: Debate is closed Raju garu. We cannot reopen it.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(మైకు లేకుండా)ః నేను చేసిన తప్పేమిటి?

మిస్టర్ స్పీకర్ః ఒకళ్లది తప్పు మరొకరిది రైట్ అని కాదు.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(మైకు లేకుండా)ః గవర్నర్ గారి ప్రసంగం మీద భారతీయ జనతా పార్టీ తరపున నేను ధన్యవాదాలు తెలియచేయాల్సిన అవసరముంది.

MR.SPEAKER: I agree Raju Garu. Please listen. Because the House was not in order, the debate could not be continued.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆయనేమి తప్పు చేయలేదు. ఆయన రైటే చేశారు. But as per the Rules we have to go. అందుచేత బడ్జెట్ స్పీచ్‌లో ఆయనకు ఇంకొక అరగంట సమయం ఎక్కువ ఇవ్వండి. మాకేమీ అభ్యంతరం లేదు.

అధ్యక్షా, ఇటువంటి సంఘటన ఎప్పుడూ జరగలేదు. మన అసెంబ్లీ చరిత్రలో ఇది రెండవసారి. ఈ విధంగానే గొడవలు జరుగుతుంటే మొదటి సారి సిపిఐ లీడర్ క్లోజర్ మోషన్ మూవ్ చేశారు. అందువలన డిబేట్ ఎప్పుడైనా అనుకున్న దానికంటే ఎక్కువగా వెళ్లినప్పుడు దానిని క్లోజ్ చేసే అధికారం సభకు ఎప్పుడూ ఉంటుంది. అందువలన రూల్ 329 అనేది చాలా స్పెసిఫిక్ రూల్. దానిని మూవ్ చేయవలసి వచ్చింది. దానిని మూవ్ చేయడం బాధాకరంగా ఉన్నప్పటికీ కూడా తప్పని పరిస్థితుల్లో అది మూవ్ చేశాం. దానిని యాక్సెప్ట్ చేసినందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. రోజూ ఇదే కార్యక్రమం చేసుకుంటూ పోవడం కరెక్ట్ కాదు. పబ్లిక్‌లో రాజధాని అనేది స్పెషల్ ఇస్యూ. కేపిటల్ లేకుండా ప్రభుత్వాన్ని నడిపించలేం. కేపిటల్ కట్టుకోవాలని ఒకవైపు ఆతృత పడుతుంటే అటు కేంద్ర ప్రభుత్వ సహాయంతో, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే దీనికి అడ్డుపెట్టాలనే ప్రయత్నాలు చేయడం, దీనికి వ్యతిరేకంగా నినాదాలు

ఇవ్వడం, దీనికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేయడం మంచిది కాదనే ఉద్దేశంతో in the interest of the entire population of the State, I have moved the motion.

MR.SPEAKER: Now reply by the Hon'ble Chief Minister.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, చాలా బాధాకరం. ఒక పవిత్రమైన సభలో ఈ విధంగా ప్రవర్తించినప్పుడు చాలా బాధేస్తున్నది. నేను మొట్ట మొదటిగా ఈ సభ నుంచే ఎంఎల్ఏగా నా రాజకీయ జీవితాన్ని ప్రారంభించాను. ఇన్ని సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవంలో శాసనసభలో చాలామంది ముఖ్యమంత్రులను చూశాను. చాలా మంది ప్రతిపక్ష పార్టీ నాయకులను చూశాను. కానీ ఈ విధంగా ప్రవర్తించే వ్యక్తులను నేను ఎప్పుడూ చూడలేదు. ఎవరికైనా సరే ఒక రీజన్ ఉంటుంది. ఒక పద్ధతి ఉంటుంది. వాస్తవాలు కానప్పుడు తగ్గుతారు. ఎంత హోరాహోరీగా ఆరోజు చర్చ జరిగినా వాస్తవాలు దృష్టిలో పెట్టుకుని చేస్తారు. కానీ ఇక్కడ వాస్తవం లేకపోయినా అవాస్తవాన్ని అవతలి వాళ్లమీద నెట్టడం కోసం ఇంత దుర్మార్గంగా ప్రవర్తిస్తారని నేను ఎప్పుడూ ఊహించలేదు. సభలో అలాంటివి జరిగే పరిస్థితి వస్తున్నది. అందుకే స్వామి వివేకానంద గారి ఒక కొటేషన్ కూడా గవర్నర్ అడ్రస్‌లో పెట్టాము. ఆ కొటేషన్ ఎప్పుడూ నా మనసుకు దగ్గరగా ఉంటుంది.

" We are responsible for what we are and whatever we wish ourselves to be we have the power to make ourselves. If what we are now has been result of our own past actions. It certainly follows that whatever we wish to be in the future can be produced by our present actions. So we have to know how to react".

అంటే దీనర్థం, మొదటిగా మనలో ఒక శక్తి ఉంది. మనం గతంలో ఏదైతే చేశామో ఆ చర్యల ఫలితాలు ఇప్పుడు అనుభవిస్తున్నాము. మనం ఏది కావాలంటే అది చేసుకునే అవకాశం, ఆ శక్తి, సామర్థ్యం మనకుంది. పాత యాక్షన్స్ వలన ఫలితాలు అనుభవించినప్పుడు ఇప్పుడు ఏమి చేస్తే దానిని భవిష్యత్తులో అనుభవించే పరిస్థితి వస్తుంది. అలాంటి సమయంలో మనం ఏవిధంగా ప్రవర్తించాలో, ఆ విధంగా ప్రవర్తించాల్సిన అవసరముంది. ఈరోజు వీళ్లు చేసిన పని ఒక దుర్మార్గమైన చర్య. మేం ల్యాండ్ పూలింగ్ చేస్తున్నాం. ల్యాండ్ పూలింగ్‌లో ఇన్‌సైడ్ ట్రేడింగ్ ఏమిటి? నాకర్థం కాదు. ఒకవేళ ల్యాండ్ పూలింగ్ కాకుండా రాజధాని ప్రకటిస్తే అదికూడా వేరే వ్యక్తులందరూ కొనుక్కుని తరువాత అక్కడ మనం అనౌన్స్ చేస్తే అది తప్పవుతుంది. ఇక్కడ వేరేవాళ్లెవరూ కొన్న సందర్భాలు లేవు. అదే కాకుండా ఎవరైనా కొన్నా ఇది అంతా ల్యాండ్ పూలింగ్ కాబట్టి అందరూ ఇచ్చేయాలి. అందరూ ఇచ్చిన తరువాత అక్కడ మామూలు ల్యాండ్ ఉంది. జరీబు ల్యాండ్ ఉంది. ఈ రెండింటిలో అక్కడ ల్యాండ్ విలువను బట్టి వాళ్లతో వచ్చిన అవగాహనను బట్టి ఇంత అని వాళ్లకు తిరిగిస్తాం. 1954 కంటే ముందున్న అసైన్డ్ ల్యాండ్‌ని మామూలుగా కొనుగోలు, అమ్మకాలు చేసుకునే అవకాశం ఉంది. 1954 తరువాత అసైన్డ్

ల్యాండ్ ఎవరికైతే ఉందో వాళ్లందరికీ స్పష్టమైన హామీ ఇచ్చాం. అసైన్డ్ ల్యాండు ఉన్నా 800 చ.గజాలు ఇస్తామని వాళ్లకు కూడ చెప్పాం. వాళ్లు కాకుండా కొంత మంది రాష్ట్ర విభజన కంటే ముందే ఎవరైతే వాళ్ల ఆధీనంలో ఉందో వాళ్లకు గుడ్‌విల్ కింద 500 చ.గజాలు, 50, 100 గజాల కమర్షియల్ ల్యాండ్ ఇస్తామని స్పష్టంగా చెప్పాం. అక్కడున్న రైతులందరికీ హామీ కూడా ఇచ్చాం. ఆ హామీ ప్రకారం మామూలు భూముల్లో సంవత్సరానికి రూ.30,000/- చొప్పున 10 సంవత్సరాలు ఇస్తూ ప్రతీ సంవత్సరం రూ.3000/- పెంచుతాం. మిగిలిన వాళ్లకు జరీబు ల్యాండ్‌కి ఉన్న వాళ్లకు రూ.50,000/- ఇస్తూ సంవత్సరానికి రూ.5000/- చొప్పున పెంచుతాం. వీళ్లే కాకుండా అక్కడ లేబర్ ఉన్నారు. ఆ లేబర్ కుటుంబాలకు నెలకు రూ.2500/- చొప్పున ఒక్కో కుటుంబానికి పింఛను ఇస్తాం. ఈ విధంగా ఇలాంటి కార్యక్రమాలన్నీ పెట్టి అందరికీ ఆమోదయోగ్యంగా, ప్రజలెవరూ ఇబ్బంది పడకుండా ఒక పాలసీని ప్రకటించాం.

**4.30 PM(45)**

ఇది భారతదేశంలోనే కాకుండా ప్రపంచం మొత్తం అప్రీషియేట్ చేసే పరిస్థితి వస్తోంది. మనకు ఒక రాజధాని కావాలి. మన దగ్గర డబ్బులు లేవు. అదే 34 వేల ఎకరాలను నేను ల్యాండ్ పూలింగ్‌లో కాకుండా మామూలుగా ల్యాండ్ అక్విజిషన్ ద్వారా కొనుగోలు చేయాలంటే రూ.35 వేల కోట్లు మినిమమ్ కావాలి. అందులో ఎవరైనా ఇవ్వకుండా కోర్టుకు పోతే అది ఇప్పట్లో తెగేది కాదు. కేంద్రలో ఇదే సమయంలో పెద్దఎత్తున ల్యాండ్ అక్విజిషన్‌కి అడ్డంగా కొత్త ల్యాండ్ అక్విజిషన్ చట్టం తీసుకొచ్చి, మార్పులు చేర్పులు చేయాలని పెద్దఎత్తున గొడవలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున గొడవ చేసి ల్యాండ్ అక్విజిషన్ అసాధ్యం చేసే పరిస్థితి తీసుకొచ్చారు. అలాంటి సందర్భంలో ఎంత మంది ఎన్ని ఒత్తిళ్లు తీసుకొచ్చినా, అక్కడ ఉండే రైతాంగం ఈ ప్రభుత్వం పైన వ్యక్తిగతంగా నా పైన ఉన్న నమ్మకంతో ల్యాండ్‌ను స్వచ్ఛందంగా ఇచ్చారు. ఎందుకు ఇచ్చారు అధ్యక్షా? భూమి విలువ పెరుగుతుంది, మా జీవితాలు బాగుపడతాయి, మేమిచ్చే ఈ భూమి వల్ల రాజధాని వస్తుంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడుతుంది. కాబట్టి రెండు విధాలుగా బాగుంటుందనే ఉద్దేశంతో ఇస్తే, ఈ రోజు వీళ్ల ఉద్దేశం ఏమిటో మీరు చూశారు. ఎట్టి పరిస్థితుల్లో రాజధాని అక్కడ రాకూడదు, అభివృద్ధే జరగకూడదు. ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలను వీళ్లు చేసే పరిస్థితికి వచ్చారు. అందుకనే ఈ కొటేషన్ నాకెప్పుడు నా మనస్సుకు దగ్గరగా ఉంటుంది. ఎందుకంటే ఈ రోజున నేను ఏమి చేస్తున్నానో దీని పైన రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇలాంటి వాళ్లు గొడవలు చేసి అడ్డు పడితే నేను వెనక్కు వెళితే, చరిత్ర నన్ను ఏమాత్రం క్షమించదు. అందుకనే ఈరోజున వీళ్లు చేసేది, ఒక పక్కన నాకుండే ఇబ్బందులు నాకు ఉన్నాయి. రాష్ట్రానికి ఉండే ఇబ్బందులు రాష్ట్రానికి ఉన్నాయి. ఆ ఇబ్బందులను అధిగమిస్తూనే నూతన రాష్ట్రంలో ఇలాంటి రాజధాని రాకపోతే మనకు చాలా సమస్యలు వస్తాయి. అందులో కూడా మీరొక్కసారి చూస్తే, రాజధానిలో మనకు బైఫర్‌కేషన్.. ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్. ఈ ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో చూసినప్పుడు, ఆరోజే నేను చెప్పాను. మనకుండే ఇబ్బందులు ఎన్ని ఉన్నాయంటే, కంబైన్డ్ స్టేట్‌లో 55.7 పర్సెంటు

జీఎస్‌డిపి మనకొస్తే, అదే విధంగా పాపులేషన్ మాత్రం 60 పర్సెంటు మనకుండే పరిస్థితి వస్తోంది. రెండోది వ్యాట్ వల్ల వచ్చే ఆదాయం మీరు చూస్తే మనకు 46.6 పర్సెంటు వస్తే 58.32 పర్సెంటు తెలంగాణాకు వస్తోంది. అంటే ఎక్కడికక్కడ, ఆరోజు అవలంబించిన విధానం వల్ల కొన్ని కొన్ని జనాభా ప్రాతిపదికన తీసుకున్నారు. కొన్ని కొన్ని లోకేషన్ పైన తీసుకున్నారు. పవర్ అయితే కన్‌సంప్షన్ పైన తీసుకున్నారు. ఇలాంటి చాలా ఇబ్బందులు వచ్చే పరిస్థితి వచ్చింది. డెట్ రేషియో మీరు చూస్తే మనకు 19.4 పర్సెంటు ఉంది, అదే తెలంగాణాకు 18.1 పర్సెంటు ఉండే పరిస్థితి వస్తావుంది. అంటే ఇవన్నీ కూడా ఒక హేతుబద్ధత లేదని ఆ రోజే చెప్పాను. ఇది నేను మాత్రమే చెప్పడం కాదు, తర్వాత వచ్చిన అన్ని సర్వేలలో కూడా అది ఋజువైయ్యింది. ఈరోజు ఆ ఫిగర్స్‌ని కూడా మీకు ఇస్తాను. ఆ రోజు ఎస్టిమేట్ చేసింది మనకు రూ.16,120 కోట్ల ఆదాయం తక్కువ ఉంది, లోటు బడ్జెట్ ఉందని. ఈరోజు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇప్పటికే మనకు రూ.2300 కోట్లు ఇచ్చారు. మిగిలింది కూడా వారితో నెగోషియేట్ చేస్తున్నాం. అదే తెలంగాణాకు సర్‌ప్లస్ బడ్జెట్ వచ్చే పరిస్థితి వచ్చింది. దీని వల్ల ఇప్పటికే మనకు రూ.13,776 కోట్లు రావాల్సిన అవసరం ఉంది. ఇంకా కేంద్ర ప్రభుత్వం ఇస్తామని హామీనిచ్చారు. వారితో నెగోషియేట్ చేస్తున్నాం. ఈ ఫిగర్స్‌ని మీరు చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014-15 పర్ క్యాపిటా ఇన్‌కం రూ.95,689 అదే తెలంగాణలో రూ.1,29,182, తమిళనాడులో రూ.1,35,806, కర్ణాటకలో రూ.1,30,897 ఈ సంవత్సరం మనకు 10.99 పర్సెంటు గ్రోత్ వచ్చింది. తెలంగాణాకు 9.24 పర్సెంటు వచ్చే పరిస్థితి వచ్చింది. దీని వల్ల మన పర్ క్యాపిటా ఇన్‌కం చూస్తే రూ.1,07,532, తెలంగాణా పర్ క్యాపిటా ఇన్‌కం రూ.1,43,023. దీని ప్రకారం అటు తమిళనాడు ఇటు కర్ణాటక రూ.1,45,000 నుంచి రూ.1,50,000 వచ్చే పరిస్థితి వస్తోంది. అంటే ఈరోజు దేశంలో అందరికంటే నెంబర్ ఒన్‌గా గ్రోత్ రేటు విషయంలో 10.99 పర్సెంటుగా ముందజలో ఉన్నాం. మిగిలిన రాష్ట్రాలను చూస్తే, మధ్యప్రదేశ్ 10.16 శాతం, బీహార్ 10.27 శాతం. వాళ్ల ఎకానమి మనకంటే తక్కువ ఉంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇక్కడకు వచ్చిన రాష్ట్రాలను చూస్తే తెలంగాణా వచ్చింది, ఇంకా ఒడిశా, మిగిలినవి వచ్చాయి. తమిళనాడు అవన్నీ కూడా రావాల్సిన అవసరం ఉంది. అంటే దీనిని బట్టి మనం అర్థం చేసుకోవాల్సిందేమంటే, ఈ ఇన్‌కం కూడా ఏ విధంగా పర్ క్యాపిట ఇన్‌కం ఉందనేది ఒక విషయమైతే, రెండో విషయం మీరొక్కసారి ఆలోచిస్తే స్ట్రక్చరల్‌గా మనమెంత disadvantageలో ఉన్నామనేది కూడా చాలా ఇంపార్టెంట్. ఈరోజు మన దగ్గర అగ్రికల్చర్ ఇన్‌కం జిఎస్‌డిపిలో 1,21,915 అదే తెలంగాణాలో 54,894 అదే ఆల్ ఇండియాలో ఈ సంవత్సరం చూస్తే 16,02,036. అదే మాదిరిగా ఇండస్ట్రీస్ చూస్తే మనది 1,21,178 more or less agriculture లో ఎంత జిఎస్‌డిపి కాంట్రిబ్యూషన్ ఉందో అంతే ఇండస్ట్రీలో కూడా ఉంది. అదే ఆల్ ఇండియా లెవల్లో 32,58,041 అంటే more than double. అదే తెలంగాణాలో 1,13,792 అంటే ఇది కూడా more than double. సర్వీసుది చూస్తే 2,12,391 మనది అంటే రఫ్‌గా less than double. అదే ఆల్ ఇండియా లెవల్లో చూస్తే 51,08,194 అంటే దానికంటే కూడా 55,77,502 అంటే దగ్గరదగ్గర 16 నుంచి 55 అంటే

three and half times. అదే తెలంగాణాలో 54,894 అగ్రికల్చర్ అయితే 2,58,403 కోట్లు అంటే five times. తెలంగాణాలో సర్వీసు వర్సెస్ టు అగ్రికల్చర్ అయిదు రెట్లు ఉంది. ఆల్ ఇండియా లెవల్లో three and half times ఉంది. మనది మాత్రం just not even double. what it indicates? మన ఆదాయమంతా అగ్రికల్చర్ ఆదాయం. మనకు అర్బనైజేషన్ లేదు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు జరగలేదు. సర్వీసు సెక్టార్ కూడా పికప్ కాలేదు. ఇప్పుడిప్పుడే ఇవన్నీ పికప్ చేసుకొని ముందుకు పోవాలి. మనతో సమానంగా నైబరింగ్ స్టేట్స్ కూడా ముందుకొచ్చే పరిస్థితికి వస్తున్నారు. తమిళనాడులో ఎంత కాదన్నా ఎనిమిది తొమ్మిది పర్సెంటు గ్రోత్ వస్తుంది. మన గ్రోత్ అంతా మీరు చూస్తే 10.99 పర్సెంటు ఉంది. మనకు disadvantages ఉన్నాయి. హైదరాబాద్‌లో ఇక్కడ ఆఫీసులు పెట్టుకుంటున్నాం. మళ్లా అక్కడ ఆఫీసులో పని చేయాలి. ఇక్కడ నుంచి రెవ్యూకు అక్కడకు రావాలి. ఫీల్డ్‌లో అక్కడ పని చేయాలి. ఇలాంటి అనేక disadvantages పెట్టుకున్నా ఈరోజు ఆల్ ఇండియా లెవల్లో నెంబర్ వన్‌గా గ్రో కాగలిగామంటే అది కేవలం మనం కష్టపడి పని చేయడం, అందరం కలిసి సమిష్టిగా పని చేసి ముందుకు పోగలిగాం. ఒక విధంగా అది మనకందరికీ గర్వకారణమైనా ఇంకా మనం చేయాల్సింది చాలా ఉంది. చాలా ముందుకుపోతే తప్ప ఇది వీలుకాని పరిస్థితని నేను మీకు తెలియజేస్తున్నాను. అర్బన్ పాపులేషన్‌లో మనది 29 శాతంగా ఉంది. అదే వేరే ప్రాంతాలైతే ఇంకా ఎక్కువ శాతం నమోదయ్యింది. అర్బన్ పాపులేషన్‌లో తమిళనాడుగానీ ఇవన్నీ చాలా ఎక్కువ అర్బన్ పాపులేషన్ ఉండే పరిస్థితి ఉంది. అర్బన్ పాపులేషన్ పెరగాలంటే, ఈరోజు మనం అనుకున్న ప్రకారం ఏదైతే ఈరోజు అమరావతి లాంటి సిటీలు, విశాఖపట్నం, తిరుపతి, ఇంకా అర్బనైజేషన్ వస్తే తప్ప, అర్బన్ ఆదాయం పెరిగితే తప్ప, లాంగ్ టర్మ్‌లో economy sustain చేయలేము. ప్రపంచంలో ఎక్కడ ఎకానమి అభివృద్ధి అయినా ఎక్కడ పర్ క్యాపిటీ ఇన్‌కం పెరిగినా, ఎక్కడ ప్రభుత్వానికి ఆదాయం వచ్చినా, అక్కడ అర్బనైజేషన్ ఉంటే మాత్రం ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. అగ్రికల్చర్‌ని కాపాడుకోవాలి. అదే సమయంలో అగ్రికల్చర్‌ని కాపాడుకుంటూనే, ఆదాయాలను పెంచే మార్గాలను ఇండస్ట్రి గురించి గానీ సర్వీసుల గురించి కూడా మనం ఆలోచించాలి. ఎప్పుడైనా ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ఎక్కడైతే అగ్రికల్చర్ ఎక్కువ ఉందో దానిని బట్టి సర్వీసెస్ కూడా కొంత వరకు వస్తాయి. ఎక్కడైతే ఇండస్ట్రీస్ ఎక్కువ ఉంటే సర్వీసు సెక్టార్ కూడా బాగా గ్రో అయ్యే అవకాశం ఉంటుంది. ఈ రోజు మన నైబరింగ్ స్టేట్స్‌ని మనం చూపినప్పుడు చాలా వరకు తమిళనాడులో 45 నుండి 50 శాతం వరకు అర్బనైజేషన్‌కి వచ్చేశారు. తెలంగాణాలో 39 శాతం ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 29 శాతం ఉండే అవకాశం ఉంది.

**సా.4.40 (46)**

ఇది కూడా మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. ఇలాంటివన్ని కూడా మనం ఒకసారి ఆలోచించుకున్నప్పుడు ఏ విధంగా చేయాలనే విషయాన్ని ఆలోచించుకుని ముందుకు పోవాలి. ఇప్పుడే నేను చూశాను. నేను పర్‌క్యాపిటా ఇన్‌కం, జి.ఎస్.డి.పి. గురించి చెబితే దాన్ని కూడా

ప్రతిపక్షనాయకులు ఎగతాళి చేసే పరిస్థితికి వస్తున్నారు. ఎవరో manipulate చేస్తారని చెబుతున్నారు. నాకైతే అర్థం కాలేదు. ఇవన్నీ కూడా All India level లో జరిగే తంతు. ఎవరిపాటికి వాళ్లు వ్రాసుకునేది కాదు. అందు నిమిత్తం కొన్ని సర్వేలుంటాయి. ఒక పద్ధతి ఉంటుంది. ఒక ప్రొసీజర్ ఉంటుంది. కొన్ని లెక్కలను వాళ్లు కలెక్ట్ చేస్తారు. different States అన్నింటిని కలెక్ట్ చేస్తాయి. అన్నింటిని కలిపి ఒక పద్ధతి ప్రకారం లెక్కచేసి first of all ఇప్పుడు చేసినటువంటి ఎస్టిమేట్స్ అన్ని కూడా అందులో వస్తాయి. ఎస్టిమేట్స్ చేసిన తరువాత వాటిని కరెక్ట్ చేసి మళ్లీ realistic గా calculate చేస్తారు. అయితే ఎస్టిమేట్స్‌కు తరువాత వచ్చే reality కి తక్కువ వ్యత్యాసం ఉండొచ్చు గానీ అంత పెద్దగా వ్యత్యాసం ఉండే అవకాశం లేదు. ఇది నార్మల్ ప్రొసీజర్. ప్రపంచం మొత్తం ఈ విధానాన్నే ఫాలో అవుతారు తప్ప ఇక్కడేదో జరిగిపోతుందని చెప్పి మాట్లాడటం కరెక్టు కాదని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

అయితే, మనకు ఒకవైపున resources gap ఉంది. ఇంకోవైపు ఆనాడు కేంద్రంలో ఉన్న పెద్దలు, ఎవరైతే రాష్ట్రాభివృద్ధి గురించి గట్టిగా పోరాడారో, కొన్ని విషయాల గురించి గట్టిగా చెప్పారో, అదే విధంగా ఆ రోజున రాష్ట్రానికి అన్యాయం జరిగిందని అందరు కూడా ఒప్పుకున్నారు. ఆరోజున కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అన్యాయం వల్ల, తర్వాత జరిగిన సాధారణ ఎన్నికల్లో రాష్ట్రానికి సంబంధించి ఏ ఒక్క సీటు గెలవలేదు, కనీసం డిపాజిట్ కూడా రాలేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంతటి దుర్మార్గానికి పాల్పడిందనే ఉద్దేశంతో ప్రజలు పెద్ద యెత్తున నిరశన తెలియజేశారు. అయితే, ఈరోజున మనకు కేంద్రం నుంచి వచ్చిన వాటి గురించి, వెసులుబాటు గురించి నేను చెప్పడం జరిగింది. revenue deficit గురించి కూడా నేను చెప్పాను. మనం రాష్ట్రం తరఫున రిక్వెస్ట్ చేసిన మొత్తం రూ.13,776.00 కోట్లు. ఆ మొత్తాన్ని సహాయం క్రింద అందించమని ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. అదే విధంగా backward areas కు రూ.50 కోట్లు ఒకసారి, రూ.50 కోట్లు మరొకసారి రెండు విడతలుగా కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి సహాయం అందించింది. ఆరోజున ఏమైతే చెప్పారో, కోరాపూట్, బోలంఘీర్, కలహండి మాదిరిగా స్పెషల్ ప్యాకేజీ క్రింద సహాయం అందిస్తామని, బుందేల్‌ఖండ్ రాష్ట్రానికి ఇచ్చినట్టుగా స్పెషల్ ప్యాకేజీని ఇస్తామని చెప్పడం జరిగింది. దాన్ని ఎక్స్‌టెండ్ చేస్తామని కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు చెప్పడం జరిగింది. దాని ప్రకారం సంవత్సరానికి రూ.50 కోట్ల ప్రకారం రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. Industrial incentives అయితే,ఇప్పటికి 15% additional accessories depreciation, 15% additional investment allowances వంటివి వచ్చాయి. Financial assistance to Amaravathi క్రింద మనకు ఇంతవరకు వచ్చింది దగ్గరదగ్గర రూ.850 కోట్లు. అదే విధంగా విజయవాడ నగరాభివృద్ధికి గాను రూ.500 కోట్లు, అదే విధంగా గుంటూరు జిల్లాకు రూ.500 కోట్లు, రెండు నగరాల అభివృద్ధి నిమిత్తం మనకు కేంద్రం నుంచి సహాయం లభించింది. అయితే, మనకు ఈరోజున ఉండే మార్గమేదైతే ఉందో, పెద్దయెత్తున infrastructure ఏర్పాటుచేసుకొవడానికి గాను డబ్బులు కావాలి. Infrastructure వస్తేనే

అమరావతి డెవలప్ అవుతుంది. దానికి గాను మూడు, నాలుగు మార్గాలున్నాయి. అందులో ఒకటి మనం ముందుగానే డబ్బులు వెచ్చించి infrastructure develop చేసినట్లైతే, బెస్ట్ కంపెనీలు అక్కడకు వస్తాయి. అందు నిమిత్తం కొన్ని cross subsidies కూడా ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన అవసరముంది. ఈరోజున వీళ్ల ప్రవర్తన చూస్తుంటే, భవిష్యత్తులో కూడా చాలా సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి. ప్రతి దానికి వక్రీకరించి మాట్లాడే పరిస్థితికొచ్చారు. నేను ఎంత transparent గా ఏ పని చేసినా అందుకు వ్యతిరేకంగా ప్రతిపక్షం మాట్లాడుతోంది. ఏవో జి.వో.లు తీసుకుని, ఏదో ఒక విధంగా జరిగిపోయిందని వీళ్లకుండే మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేసి ప్రజలకు తప్పుడు సంకేతాలివ్వాలని ఆలోచన చేస్తున్నారు. ఆరోజున హైదరాబాద్ నగరం అభివృద్ధి విషయంలో కూడా ఇదే మాదిరి మాట్లాడారు. నేను ఆరోజున ఒకే విషయం ఆలోచించాను. హైదరాబాద్ నగర పరిధిలో సైబరాబాద్ సిటీని ఏర్పాటు చేసినప్పుడు చాలా స్పష్టంగా ఆలోచించి ఏ విధంగా ముందుకుపోతే ప్రయోజనం ఉంటుందనే కోణంలో ఆలోచన చేయడం జరిగింది. Information Technologyకి ప్రాధాన్యతనిచ్చాం. First ప్రాధాన్యతా క్రమంలో హైటెక్ సిటీ ఏర్పాటు అయింది. తర్వాత ప్రపంచ దేశాలన్నీ తిరిగాం. ఒక ఎకరం భూమి ఇస్తే, వెయ్యి మందికి ఉద్యోగాలివ్వాలని కంపెనీలను కోరడం జరిగింది. ఒకవేళ 30 ఎకరాల భూమిని ఇస్తే, 30 వేల మందికి ఉద్యోగాలివ్వాలని చెప్పడమే గాకుండా direct employment condition పెట్టడం జరిగింది. అందు నిమిత్తం ప్రపంచంలో ఉండే అన్ని కంపెనీలు హైదరాబాద్ నగరానికి ఆనాడు రావడం జరిగింది. తద్వారా నగరం డెవలప్‌మెంట్ జరిగింది. రేపు కూడా అమరావతి నగరంలో అదే జరగబోతోంది. I am very clear, Sir. భూములిచ్చిన రైతులకు ఒక వైపు లాభం చేకూర్చేట్టుగా చూడాలి, మరో వైపున కంపెనీలు, కొన్ని Institutions, Education, Health, Tourism వంటివి రావాల్సిన అవసరముంది. అదే విధంగా అమరావతి నగరం నందు కొన్ని ఆసుపత్రులు ఏర్పాటు కావల్సిన అవసరముంది. ఆర్థిక రంగానికి సంబంధించిన అనేక పెట్టుబడులు అక్కడ రావల్సిన అవసరముంది. అవన్నీ రావాలంటే అక్కడ trunk infrastructure ను మనం డెవలప్ చేయాల్సిన అవసరముంది. అందు నిమిత్తం కొంత మంది ముందుకు రాగా వారిని ఆహ్వానించడం జరిగింది. అందు నిమిత్తమే రేపొద్దున 11th March, 2016 న నేను లండన్‌కు కూడా వెళ్తున్నాను. ఈరోజున నేను వేరే దేశాలకు వెళ్తున్నానంటే, అది హాబీ కోసమైతే కాదు. అమరావతి నగరాన్ని మంచి నగరంగా నిర్మించుకోవాలంటే కొంత మంది పారిశ్రామికవేత్తలు ముందుకువచ్చి అమరావతి నగరంలో పెట్టుబడులు పెడితేతప్ప, అమరావతి ఒక మంచి నగరంగా తయారయ్యే పరిస్థితికి రాదు. మనం infrastructure develop చేసినా, అందుకు అనుగుణంగా పనిచేస్తే తప్ప మనకు ఫలాలు అందే పరిస్థితి రాదు. అందు నిమిత్తం మనం ఒక పద్ధతి ప్రకారం రివ్యూ చేస్తున్నాం. ఇంకొన్ని దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నాం. కొన్ని Educational Institutions తో మాట్లాడటం జరుగుతోంది. అందు నిమిత్తం కూడా ఒక కమిటీని ఏర్పాటు చేశాం. ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. ఏదైనా ఈ ప్రభుత్వం దేనినైనా సరే transparent గా చేస్తుంది. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రానివ్వకుండా అడ్డుకునే

ప్రయత్నం చేస్తే మాత్రం, ప్రభుత్వం ముందుకుపోవడం తప్ప మరే మార్గం లేదు. ఒక చారిత్రక బాధ్యత మన నెత్తిన ఉంది. ఆ విషయాన్ని మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. కొంత మంది పనికట్టుకుని ప్రయత్నం చేస్తున్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి కాకూడదు, ఈ రాష్ట్రానికి అన్ని విధాలుగా నష్టం కల్గించాలనే ఉద్దేశంతో అడుగడుగునా ప్రయత్నం చేసే పరిస్థితికి కొంత మంది వస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో మనం రాజధాని నగరాన్ని గర్వంగా ఉండే విధంగా నిర్మించుకోవాల్సిన అవసరముంది. మన దగ్గర ఐడియాస్ ఉన్నాయి తప్ప డబ్బులు లేనటువంటి పరిస్థితి ఉంది. అక్కడి నుంచే మనం నూతన నగర నిర్మాణాన్ని ప్రారంభించాం. నేను ఆరోజున కూడా చాలా స్పష్టంగా చెప్పాను. సింగపూర్ గవర్నమెంట్ ముందుకు వచ్చి మన రాజధాని నగర నిర్మాణానికి సహకారం అందించింది. మాస్టర్ ప్లాన్ డెవలప్‌మెంట్‌ను సింగపూర్ గవర్నమెంట్ ఇచ్చింది. అందులో ఏమైనా తప్పు ఉందా? నేను అడుగుతున్నాను. ఒక విదేశీ గవర్నమెంట్ ముందుకు వచ్చి, చాలా ట్రాన్స్‌పరెంట్‌గా ముందుకు వస్తే, వాళ్లే స్వయంగా వచ్చి మాస్టర్ ప్లాన్ డిటైల్స్ ఇస్తే, దాన్ని కూడా వీళ్లు తప్పుపడుతున్నారంటే, వాళ్లు ఎక్కడికి పోతున్నారో నాకైతే అర్థం కావడం లేదు. ఇది అయిన తరువాత రేపు రాబోయే రోజుల్లో కొన్ని కంపెనీల ఏర్పాటు నిమిత్తం మనం వాళ్లకు భూమిని అప్పగిస్తాం. అందులో కూడా వీళ్ల ఉద్దేశం ఒకటే. ఎట్టి పరిస్థితుల్లో కూడా అక్కడ రాజధాని నిర్మాణం జరగకూడదనే నేపథ్యం వీళ్లకు ఉంది. మొదటి నుంచి కూడా వీళ్లు అపోజ్ చేశారు. ఏదో ఒక విధంగా రాజధాని నగర నిర్మాణాన్ని అడ్డుకోవాలనే నిశ్చయంతో వీళ్లున్నారు. అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలను వీళ్లు చేస్తున్నారు. ఈరోజున అక్కడ ఉండే మొత్తం రైతులు రోడ్డుమీదకు వచ్చారు. ఈ హౌస్‌కు బాధ్యత లేదా అని నేను అడుగుతున్నాను. మొత్తం రైతులు రోడ్డు మీదకు వచ్చి, "మాకు నష్టం జరుగుతోంది, ఈ ప్రభుత్వం ఆలోచించాలి, ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా, ప్రజాస్వామ్యమనేది ఉంటే, మేం నమ్ముకుని మా భూములను రాజధాని నిర్మాణానికి గాను ప్రభుత్వానికిస్తే మమ్మల్ని దగా చేస్తారా, మాకు నష్టం వచ్చే విధంగా ప్రవర్తిస్తారా" అని ప్రశ్నిస్తున్నారు. ఆ విధంగా వారి ప్రశ్నలకు సమాధానం ఏమి చెప్పాలని మనమంతా ఆలోచించుకోవాల్సిన అవసరముంది. ఆ విషయాన్ని నేను మీ అందరికి కూడా సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాజధాని నగర నిర్మాణం జరగాలంటే, మరో ఐదారు సంవత్సరాల పాటు దగ్గరదగ్గర రూ.30-40 వేల కోట్ల రూపాయలు మన దగ్గర ఉంటే తప్ప మనమనుకున్న trunk infrastructure వీలు కాదు. Trunk infrastructure వస్తే తప్ప మొత్తం మనమనుకున్న స్థాయిలో విదేశీ పెట్టుబడులు మన రాష్ట్రానికి రావు. Outer Ring Road కోసం Government of India ముందుకు వచ్చింది. అందు నిమిత్తం కూడా ముందుగానే మనం ల్యాండ్ కొని భారత ప్రభుత్వానికిస్తే బి.వొ.టి. క్రింద గానీ లేదా annuity పి.పి.పి. క్రింద గానీ రోడ్డు ఎస్టాబ్లిష్ చేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి చెప్పడం జరిగింది. అవన్ని అయినప్పటికి కూడా మళ్లీ మనకు internal roads వంటివి ఏర్పాటు చేసుకోవాలంటే, మనం

పెట్టుబడులు పెట్టాల్సిన అవసరముంది. అనేక విధాలుగా ఆలోచించి ముందుకు పోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అందునిమిత్తం రూ.30-40 వేల కోట్లు అవసరముంటుంది. ఆ మొత్తంతో drinking water గానీ, drainage ఏర్పాటు నిమిత్తం గానీ, రోడ్డు వేయడానికి గానీ, మిగతా అన్ని మౌలిక సదుపాయల కల్పనకు వినియోగించుకోవచ్చు. అందుకు గాను మనకు డబ్బు అవసరం ఎంతో ఉంది. ఆ డబ్బును మనం అప్పు క్రింద తీసుకువస్తామా అనే విషయంలో కూడా మనకు అనేక సమస్యలున్నాయి. F.R.B.M. ఉంది. అంటే మనం పరిమితికంటే మించి అప్పు చేయడానికి వీలు లేదు. అందులో కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చాలా స్పష్టంగా ఉంది. ఆ పరిమితికి లోబడే మనం అప్పు చేయాల్సిన అవసరముంది. అదే విధంగా మనం కనుక రాజధాని నగరాన్ని నిర్మించుకోలేకపోతే, ఆలస్యమైతే మనం అనుకున్న ప్రగతిని సాధించలేం. రాజధాని నగర నిర్మాణం నిమిత్తం ఒకవైపున రైతులు మనకు భూములిచ్చారు. డెవలప్ చేసిన తరువాత వాళ్లకు తిరిగి 25-30 శాతం భూములను ఇస్తాం. ఆ భూములను తిరిగి ఇచ్చిన తరువాత మళ్లీ అప్పు తీసుకురావల్సిన అవసరముంది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా అప్పు తీసుకుని వచ్చి trunk infrastructure తయారుచేసి భవిష్యత్తులో వచ్చే అప్పుతో నగర నిర్మాణం చేపట్టడమా లేకుంటే మనమే గ్రాంట్ క్రింద కొంత మొత్తాన్నిచ్చి నిర్మించడమో చేయాలి. అలా కాకుంటే ఎన్.ఆర్.ఐ. బాండ్స్ మొబిలైజ్ చేయడమా అనే కోణంలో కూడా అనేక విధాలుగా ఆలోచించడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణం నిమిత్తం ఇచ్చే గ్రాంట్‌తో మనం మొబిలైజ్ చేయడమో జరగాల్సిన అవసరముంది. చాలా విషయాలపైన దృష్టి సారించాల్సిన అవసరమంది.

అధ్యక్షా, విశాఖపట్టణం రైల్వే జోన్ కూడా పెండింగ్‌లో ఉంది.ఆ విషయాన్ని కూడా మనం మాట్లాడుతున్నాం. ఆ విషయంలో కూడా చాలా స్పష్టంగా మనం రాష్ట్రం తరఫున కేంద్ర ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేయడం జరిగింది. కన్సిడర్ చేయడం జరుగుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ విషయం కూడా negotiation లో Central Government పరిధిలో ఉంది. మరొక అంశాన్ని కూడా మనం పదే, పదే చూస్తున్నాం. స్పెషల్ క్యాటగిరి స్టేటస్ విషయం. ఇక్కడ కూడా మనం రెండు విషయాలను గుర్తుపెట్టుకోవాలి.

**4.50PM (47)**

Special Category Status వల్ల Industrial Incentives రావు కాని, మిగిలినవి అన్నీ కూడా ఏదైతే EAP Projects కానీ, కేంద్రం ఇచ్చే గ్రాంటు కానీ, వచ్చే అవకాశం ఉంటుంది. ఆరోజు దీనిని బిల్లులో పెట్టలేదు. కానీ, ఆనాటి బీజేపి నాయకులు పార్లమెంట్‌లో పట్టుపట్టిన దానిపై రాజ్యసభలో ఆనాటి ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ఆవిషయాన్ని కూడా మనం కేంద్రప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేశాం. అదే విధంగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు. ఇందులో కూడా లేనిపోని ఆరోపణలు చేశారు. నేను ఒకటే మిమ్మల్ని కోరుతున్నాను. ఇందులో ఈ

ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉన్నాం. పోలవరం ప్రాజెక్టు మనకు కావాలి. ఈరోజు వీళ్లు చెప్పిన మాటలు వింటుంటే, 2005-06వ సంవత్సరంలో ఇష్టానుసారంగా డబ్బులు తీసుకొని ఆరోజు జలయజ్ఞం అనే పేరుపెట్టి ధనయజ్ఞం చేశారు. డబ్బులు తీసుకున్నారు. ఏపనీ పూర్తి కాలేదు. ఇప్పటికీ పెండింగ్ ఉన్నాయి. దానివల్ల 10 సంవత్సరాలలో escalation పెరిగింది. over run అయింది. ఏ కాంట్రాక్టరు కూడా పనిచేసే పరిస్థితి లేకపోయింది. ఒకవేళ నేను క్యాన్సిల్ చేస్తే, ఇంకొక ప్రక్క మరో 10-15వేల కోట్ల రూపాయలు అదనంగా పైన పడే పరిస్థితి వచ్చింది. ఈ విషయంపై అందరితో మాట్లాడుకున్న తరువాత, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర క్యాబినెట్‌లో కూడా విస్తృతంగా చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకువచ్చాం. దానివల్ల ఈరోజు కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నాం. కొంతమంది అంటున్నారు. ఎందుకు మీరు పట్టిసీమ తీసుకు వచ్చారని అడుగుతున్నారు. పట్టిసీమ మేము తీసుకు వచ్చాం. కాబట్టి భారతదేశంలో మీరు చూస్తే, పోలవరం రావడానికి ఇంకా రెండు మూడు సంవత్సరాలు పడుతుంది. ఇప్పుడు మనం ఖర్చుపెట్టింది రూ.1200 కోట్లు. మొన్ననే ఈ డబ్బులతో గోదావరి నుండి కృష్ణా నదికి ఎనిమిది టిఎంసీల నీరు తీసుకు వెళ్లాం. ఇదే సభలో చాలామంది ఛాలెంజ్ చేశారు. ఈ ప్రాజెక్టు తీసుకువస్తే, మేము అస్త్ర సన్యాసం చేస్తాం, అసెంబ్లీకే రాము అన్నారు. Its is on record, నేను అడుగుతున్నాను. సంవత్సరం కంటే ముందు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత గోదావరి కృష్ణా నదులను కలిపిన ఘనత ఈ ప్రభుత్వానిదే. ఆరోజు మీరు చేసిన సవాల్ ఏమయిందని అడుగుతున్నాను. ఈరోజు ఏం సమాధానం చెబుతారని అడుగుతున్నాను. ట్రాన్స్‌పరెంట్‌గా టెండరు పిలిచాం. Incentive Clause పెట్టాం, ఆరోజు మేము పెట్టిందేమంటే ఎవరైతే టైం ప్రకారం పనులు పూర్తి చేస్తే, incentives ఇస్తాం లేక పెనాలిటీ కూడా ఉంటుందని చెప్పాం. ప్రాజెక్టు పూర్తయింది, రాబోయే రోజుల్లో 80-100 టిఎంసీల నీళ్లు కృష్ణానదికి వస్తాయి. కృష్ణా డెల్టాకు వాడే వాటరు శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో పెట్టుకొని అక్కడ నుండి కరువు ప్రాంతమైన రాయలసీమకు తీసుకువెళుతాం. ఆ నీటితో రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. అందులో సందేహం లేదు. ఆసందర్భంలో పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసే సమస్యే లేదు. దానిని ముందుకు తీసుకుపోతున్నాం, ఈరోజు కేంద్రప్రభుత్వం నుండి నిధులు ఇంకా రాకపోయినా కూడా బడ్జెట్‌లో వందకోట్ల రూపాయలు పెట్టినా ఇస్తారనే ఆశతో ఉన్నాం. తరువాత రీయింబర్స్ వస్తుంది. మనకు కష్టాలు ఉన్నప్పటికీ ఇప్పటికే రూ.1600-1700కోట్లు ఖర్చుపెట్టాం. కొంతమంది పట్టిసీమ కూడా దీనిలో కలిపారంటూ అనుమానం సృష్టించారు. ఆ అనుమానం ఎవరికీ అవసరం లేదు. పట్టిసీమ రాష్ట్రప్రభుత్వ డబ్బులతో పూర్తిచేస్తాం. ఎందుకంటే రెండు మూడు సంవత్సరాలలో మనకు ఆ వెసులుబాటు వస్తే, రేపు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ వేరే ప్రాంతాలో ఉపయోగించుకోవచ్చు. 24పంపుల్లో 12 పంపులు వేరేచోటుకు ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది. అది పెద్ద సమస్య కాదు. పెట్టుబడి నష్టం లేదు. మనం ఎక్కడికక్కడ నీళ్లు లిఫ్ట్ చేయాల్సిన అవకాశం, అవసరం కూడా ఉంది. అలాంటప్పుడు రాయలసీమ కరువు ప్రాంతంలో త్రాగేందుకు నీళ్లు లేవు కాబట్టి మదనపల్లికి వారానికి ఒకరోజు నీళ్లు ఇచ్చే వాళ్లం, ఇబ్బందులు పడ్డాం. అలాంటిది ఈ సంవత్సరం వర్షాకాలంరాగానే, మదనపల్లికే కాదు, కుప్పం,

మడకశిర, చిత్తూరులకు హంద్రీ-నీవా ద్వారా నీళ్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. అదే విధంగా గాలేరు-నగరి ప్రాజెక్టు పూర్తిచేసి గండికోట, కడప ప్రాంతాలకు నీళ్లు వచ్చేపరిస్థితి వస్తుంది. తద్వారా కడపజిల్లాకు ఏమాత్రం ఇబ్బందులు లేకుండా ముందుకు సాగుతాం.

తోటపల్లి ప్రాజెక్టుకు నేను పౌండేషన్ వేశాను, మళ్లీ నేను వచ్చిన తరువాతనే ఆ ప్రాజెక్టును పూర్తి చేశామంటే, అదే తెలుగుదేశం ప్రభుత్వం చూపించిన చొరవ. అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్టుకు నేనే పౌండేషన్ వేశాను, పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. 2017 నాటికి కనీసం ఒక టెన్నెల్‌ను అయినా పూర్తి చేయాలని వీలైనంత త్వరగా రెండవ టెన్నెల్‌ను కూడా పూర్తి చేయాలని ముమ్మరంగా పనులు చేస్తున్నాం. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే, కరువు ప్రాంతాలైన ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు నీరు వచ్చే పరిస్థితి వస్తుంది. అది కూడాపూర్తిచేసే బాధ్యత తీసుకున్నాం. వంశధార ప్రాజెక్టు ల్యాండ్ విషయంలో కొంత ఇబ్బంది వచ్చింది, మన శాసనసభ్యులందరినీ నేను రిక్వస్ట్ చేశాను ఆ ల్యాండ్ ఆక్విజిషన్‌లో కూడా ఆరోజు ఇష్టానుసారంగా చేశారు. కాంపన్‌సేషన్ చెల్లింపుల్లో కూడా ఇష్టానుసారంగా వ్యవహరించారు. అందువల్ల అక్కడున్న రైతాంగంలో విభేదాలు వచ్చాయి. మా డబ్బులు తీసుకున్నారు, ఇష్టానుసారంగా వ్యవహరించారంటే, అవన్నీ సమీక్ష చేయమని చెప్పాం. సమీక్ష చేసి ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ల్యాండ్ ఆక్విజిషన్ సమస్యను కూడా పరిష్కారం చేసుకుంటూ ముందుకు పోతున్నాం. రెండు సంవత్సరాలలో పూర్తిచేసే బాధ్యత, అవసరమైతే నాగావళి, వంశాధార నదులను అనుసంధానం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఇవన్నీ జరిగితే రాష్ట్ర కరువు రహిత రాష్ట్రంగా తయారవుతుంది. నదుల అనుసంధానానికి ప్రాధాన్యత ఇచ్చాం. ఆ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.గతంలో దుర్మార్గమైన చర్యల ద్వారా వరుసగా టెండర్లు పిలుచుకుంటూ పోయారు, అడ్వాన్సు ఇచ్చుకుంటూ పోయారు. డబ్బులు తీసుకున్నారు, ప్రాజెక్టులు పూర్తిచేయకుండా వదలిపెట్టారు. మేము ఆరోజే అసంబ్లీలో పోరాడాం, మేము ఆనాటి ప్రభుత్వాన్ని అడిగిందేమంటే, ముందు కొన్ని ప్రాజెక్టులు తీసుకుని పూర్తి చేసి, తరువాత కొన్ని ప్రాజెక్టులు తీసుకొని ముందుకు పోవాల్సిందిగా అడిగితే, ఏ ప్రాజెక్టునూ పూర్తి చేయకుండానే ఇరిగేషన్ అన్న దానిని ఒక అనర్థంగా తయారు చేసే పరిస్థితికి తీసుకువచ్చారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలు పెంచాలని ఈ ప్రభుత్వం ఆలోచించింది. వర్షాకాలం కంటే ముందు మైనస్ ఎనిమిది మీటర్లు లోతు ఉండాలి, వర్షాకాలం తరువాత మైనస్ మూడు మీటర్లు లోతులో నీళ్లుండాలి. 1200 ఫిజియోమీటర్లు పెట్టాం, రెయిన్ గేజెస్ పెట్టాం, ఎక్కడికక్కడ నీరు చెట్టు కార్యక్రమాలు పెట్టాం, పూడికలు తీస్తున్నాం. చెక్‌డ్యామ్స్ పెట్టాం ఎంత డబ్బు కావాలన్నా ఇస్తామన్నాం, మరో ప్రక్క "పంటసంజీవిని" కింద పెద్ద కార్యక్రమాలు చేపట్టి ఎనిమిది లక్షలా యాభైవేల పంట కుంటలను త్రవ్వే కార్యక్రమాలు చేస్తున్నాం. ఈ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలు ఆటోమెటిక్‌గా పెరిగే అవకాశం ఉంది. ఒక ప్రక్క నరేగాను ఉపయోగించుకుంటున్నాం. దేశంలో

ఆదర్శంగా కేంద్రప్రభుత్వం ఐదులక్షల పంట కుంటలను పెడుతామంటే, అందులో మన రాష్ట్రంలో ఎనిమిది లక్షలా యాభైవేల కుంటలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా ఒక కార్యక్రమం పెట్టుకున్నాం. రెయిన్ గన్ అనే కార్యక్రమం ద్వారా ఎప్పుడన్నా Dry spell వస్తే పంటలను కాపాడాలనుకుంటున్నాం. ఈరోజున కరువు రావడం ద్వారా వ్యవసాయంలో మనకు ఏడు శాతం మైనస్ గ్రోత్ ఏర్పడింది. అదే ఫిషరీస్‌లో 32శాతం వచ్చింది. Dairy, Poultry, Meatలో 11 శాతం plus వచ్చింది. అదే విధంగా Horticulture లో 9.995 శాతం plus వచ్చే పరిస్థితి వచ్చింది. కరువును ఎదుర్కోగిలితే వ్యవసాయంలో కనీసం 15-16శాతం గ్రోత్ వస్తుంది. ఈ ప్రభుత్వం అనుకోవడం రాబోయే 10-15సంవత్సరాలలో కనీసం 15శాతం గ్రోత్ రేటుతో ముందుకు వెళ్లాలనే లక్ష్యంతో సాగుతున్నాం.

ఈ సంవత్సరం 10.99 వరకు వచ్చాం రాబోయే 15 సంవత్సరాల వరకు ఈ కార్యక్రమాల్ని పెట్టుకున్నాం. పోలవరం ఎందుకు క్యాన్సిల్ చేయలేదని మాట్లాడుతున్నారు. నేను క్యాన్సిల్ చేయడం ఒక్క నిమిషం పని, వీళ్ల చేసిన తప్పుడు పనుల వలన ఇప్పుడు కోర్టు కూడా ఒక డైరెక్షన్ ఇచ్చింది. వీళ్ల తండ్రి మాదిరిగా మేమేమి కావాలని ఇష్టమైన కాంట్రాక్టరు కావాలని గాని, ఎవరైనా వినకపోతే ఆ కాంట్రాక్టు రద్దు చేయాలని కాని కోరుకోలేదు. తప్పుడు విధానాలు చేస్తే హైకోర్టు నుండి ఆ కాంట్రాక్టరుకు కూడా మీరు సెటిల్‌మెంట్, క్లైమ్స్ ఇవ్వమని గవర్నమెంట్‌కు డైరెక్షన్ ఇచ్చే పరిస్థితికి వచ్చింది. అంటే ఏదోఒక డాక్యుమెంట్ ఇచ్చి తద్వారా ప్రభుత్వాన్ని లిటిగేషన్‌లో పడేసే పరిస్థితికి వచ్చారు. నేను అందుకనే కేంద్రప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేశాను మీరు కావాలంటే, పోలవరం అథారిటీ పెట్టండి మేము పూర్తిగా సహకరిస్తాం కేంద్రమే ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామంటే ఈ క్షణమే ఆ ప్రాజెక్టును కేంద్రానికి ఇవ్వడానికి నాకు ఏమాత్రం అభ్యంతరం లేదు. 2018నాటికి పూర్తి చేయగలిగితే కేంద్రప్రభుత్వ పర్యవేక్షణకు అప్పగించి పూర్తి చేయాల్సిందిగా కోరుతాను.

**5.00 pm (48)**

రేపే నేను దిల్లీకి వెళ్తున్నాను. ఫైనాన్స్ మినిష్టరుని, వాటర్ రీసోర్స్ మినిష్టరుగారిని కలుస్తున్నాను. వాళ్లు గానీ మేం పూర్తి చేస్తాం, మేమే టేకప్ చేస్తామంటే ఒక్క నిమిషం కూడా వెయిట్ చేయను. Tomorrow itself, కేంద్రానికి అప్పజెప్పడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పి కూడా నేను మీకు తెలియజేసుకొంటున్నాను. మనకు కావల్సింది పోలవరం. పోలవరం పూర్తి కావాలి. అటు విశాఖపట్నం, ఇటు కృష్ణా జిల్లాలకు నీళ్లు రావాలి. ఇది అయిన తర్వాత ఈ నీటిని వీలైతే మనం ఇంకొక ఎక్స్‌టెన్షన్ తీసుకుని, పెన్నాకు కూడా కలపవలసిన అవసరముంది. మన రాష్ట్రంలో మీరొకసారి చూసినప్పుడు, intra river linkages అన్నీ పూర్తి చేయాలి. ఏదైతే rain water ఉందో, దీనిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. భూగర్భ జలాలన్నీ పెంచుకొని వ్యవసాయం బాగుచేసే పరిస్థితి తీసుకురావల్సిన అవసరముంది. కాబట్టి, ఇదొక విషయం. ఇంకా మనం చూస్తే, ఇలాంటివన్నీ కూడా కేంద్రం నుంచి మనకు రావలసిన ఇష్యూస్ అన్నీ ఉన్నాయి.

ఈరోజు నేను ఈ సభ ద్వారా ప్రతీ ఒక్కరినీ కోరేదేమంటే, మనకు ఆర్థిక ఇబ్బందులున్నాయి. అదేమాదిరిగా ఈరోజు మనం ఏదో comfortable Zone లో లేము. కష్టపడితే తప్ప, survive అయ్యే పరిస్థితి లేదు. అయితే ఈరోజు ఒకపక్క వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకుంటూనే, ఇంకోపక్క industry, Service Sector ను కూడా పెంచుకోవలసిన అవసరముంది. వ్యవసాయంలో, వెల్ఫేర్‌కు పెట్టుబడులు పెట్టాలి. అదే సమయంలో Industries గానీ, ఇంకోపక్క Infrastructure గానీ, Private Public Partnership (PPP) తో పెద్ద ఎత్తున చేసుకోగలిగితే కొంత survive అయ్యే అవకాశం ఉంది.

ఈరోజు మీరు ఒక్కసారి చూస్తే, 7 మిషన్లు, 5 గ్రిడ్స్, 5 ప్రచార ఉద్యమాలు పెట్టాం. 2022వ సంవత్సరాని కల్లా దేశంలో మూడు అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా, 2029వ సంవత్సరం నాటికి దేశంలో అత్యుత్తమ రాష్ట్రంగా, 2050వ సంవత్సరానికి ప్రపంచంలోని ఒక అత్యున్నత ప్రమాణాలు గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తయారుచేయాలని, అందులో కూడా happiness index తీసుకొచ్చాం. ఏదో ఒక అభివృద్ధి సమీక్ష అనే కాదు, happiness కావాలని, happiness ఏవిధంగా వస్తుందని నేను అడుగుతున్నాను. ఈరోజు మనం చూశాం. నా జీవితంలో ఎప్పుడూ అంత ఆవేదన రాలేదు. (ప్రతిపక్షం నుద్దేశించి) వాళ్లు మాట్లాడే మాటలు, provoke చేసే విధానం, అదేమారుగా వాళ్లు వాడే భాష, ఆ భాషను చూసినప్పుడు చాలా బాధ వేస్తుంది. After all మనం కూడా అందరం మనుషులమే. మనుషులు అయినప్పుడు ఇష్టానుసారంగా, ఏ భాష అంటే ఆ భాష మాట్లాడితే ఎంత బాధగా ఉంటుందో మీరు ఆలోచించాల్సిన అవసరముంది. ఒకవేళ మనం ఎదుర్కోలేకపోతే, ఇలాంటి వ్యక్తులను గనుక కంట్రోల్ చేయలేకపోతే, ఇక ఎక్కడికక్కడ ఇష్టారాజ్యంగా అరాచకాలు రాష్ట్రంలో జరిగే పరిస్థితి వస్తుంది. ఇప్పుడే ఇబ్బందుల్లో ఉన్నాం. ఈ ఇబ్బందుల్లో ఉండే రాష్ట్రం అరాచకాల పాలైతే రాష్ట్రం ఏమౌతుందో మనం ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరముంది. ఆ ఉద్దేశంతోనే, ఒక నిర్దిష్టమైన దాంతో ముందుకుపోతున్నాం. ఇటీవలి కాలంలో కొన్ని కొన్ని విషయాలు మీరు చూస్తే, ఈ ప్రభుత్వం చేసిన విధానాల వల్ల మంచి ఫలితాలు వచ్చాయి. ఆ ఫలితాలను కూడా మీరు ఒకసారి చూసినప్పుడు GSDP ఇప్పుడే నేను చెప్పాను. GSDP మన రాష్ట్రంలో 10.99 శాతం వచ్చింది. అదే మాదిరిగా పవర్ మీరు చూస్తే, 22 మిలియన్ యూనిట్లు కొరత మనకుంది. అలాంటిది పదిహేను రోజుల లోపల, ఒక నెల రోజుల లోపల మనం దానిని overcome అయ్యాం. కరెంట్‌ను డబ్బులు పెట్టి కొన్నాం. మనం పవర్ స్టేషన్ అన్నీ ఎఫిసియన్సీ పెంచాం. Government of India కూడా "Power for all " అనే కార్యక్రమం కింద మనం include అయ్యాం. దానివల్ల కొంత assistance వాళ్లే ఇచ్చారు.

అధ్యక్షా, ఇటీవలి కాలంలో మనం చేసిన కార్యక్రమాల వల్ల అత్యధిక Transmission efficiency Award మనకే వచ్చింది, Green take Award మనకే వచ్చింది, ఉత్తమ Plant

Load Factor Award మనకే వచ్చింది, Best infrastructure Power Plants Award మనకే వచ్చింది. అంటే దేశంలో నాలుగు అవార్డులు వస్తే, నాలుగు అవార్డులూ ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయంటే, అదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చూపించిన చొరవ. (అధికార పార్టీ నుంచి చప్పట్లు) దీనిని ఒక ఆదర్శంగా తీసుకుని, కేంద్రమంత్రి కూడా పూర్తిగా సహకరిస్తున్నారు. వారి సహకారం కూడా తీసుకొంటున్నాం. మనం ముందుకుపోయే పరిస్థితి వస్తోంది.

ఇంకోపక్క దేశంలో మీరు చూస్తే, Transmission లో గానీ, Distribution లో గానీ 10.29 శాతానికి తగ్గించాం. నాకొక నమ్మకం. Next year singe digit కి వస్తాం. ఆ తర్వాత మీరు ఆలోచిస్తే, International గా ప్రపంచ స్థాయిలో ఏ ప్రమాణాలు ఉన్నాయో, ఆ ప్రమాణాలకు రీచ్ అయ్యే పరిస్థితి వస్తుంది. అంటే, ఇది ఊరికే అయిపోలేదు. కష్టపడితే అవుతుంది. అధికార యంత్రాంగాన్ని చైతన్యం చేస్తే అవుతుంది. ఒక బాధ్యత పెట్టాం. ఆ బాధ్యత పెట్టి, రెండు సంవత్సరాలు కూడా కాలేదు. ఈరోజు గర్వంగా చెప్పగలుగుతున్నాం. దేశంలో South India లో గానీ, దేశంలో గాని power surplus State ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే. (అధికార పార్టీ నుంచి చప్పట్లు) ఆ విషయం గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. Power surplus గా తయారయ్యాం. భవిష్యత్తులో ఇబ్బంది ఉండదు. ఇంకా బాగా చేయగలుగుతాం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈరోజు ఈ సెక్టారును తీర్చిదిద్ది మెరుగైన కరెంటు, నాణ్యమైన కరెంటు, అదే సమయంలో మళ్లీ ఖర్చులు కూడా ఎక్కడికక్కడ తగ్గించుకుంటూ, సమర్థవంతంగా ఈ utility మనం ముందుకు తీసుకుపోవల్సిన అవసరముంది. ఈరోజు ఇది చూసిన తర్వాత నేను ఒకటి చెప్పాను. అవసరమైతే వేరే రాష్ట్రాల్లో కూడా ప్రైవేటు పార్టీలు ఏవిధంగా చేస్తారో, మీరు కూడా పవర్ స్టేషన్లు అక్కడ పెట్టండి. Distribution కావాలంటే తీసుకోండి. మనదగ్గర technology ఉంది. Best practices ఉన్నాయి. Management Techniques ఉన్నాయి. కాబట్టి మీరు కూడా Bid చేయండీ, అక్కడ వచ్చే ఆదాయం వల్ల ఈ సెక్టారు ఇంకా బాగా strengthen అవుతుంది. Efficiency పెరుగుతుందని కూడా ఈ డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలిచ్చాను. అవన్నీ workout చేస్తున్నారని కూడా నేను మీకు తెలియజేసుకొంటున్నాను.

ఈ సంవత్సరం జూన్ లోపల 4,50,000 ఇండ్లకు కరెంట్ కావాలంటే, అవి కూడా ఇస్తున్నాం. జూన్ తర్వాత వంద శాతం కరెంట్ అన్ని ఇండ్లకు ఇచ్చిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంటుంది. పెద్ద రాష్ట్రాలలో ఇది మొట్టమొదటి స్థానంలో ఉంటుందని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. ఒక్కొక్కసారి కొన్ని వినూత్నమైన ఆలోచనలు చేస్తున్నాం. మొన్న మీరు చూస్తే హుదుద్ తుఫాన్. చాలా నష్టపోయాం. నష్టపోయిన తర్వాత ఒక ఆలోచన వచ్చింది. బల్బులన్నీ మారుద్దాం, ఎటూ మారుస్తున్నాం కాబట్టి ఎల్ఇడి బల్బులకు పోదాం అనుకున్నాను. కేంద్రమంత్రితో రిక్వస్ట్ చేశాను. దానికి కూడా వక్రీకరించి పేపర్లో రాసుకుంటున్నారు. మనం ఈరోజు ఎంతైతే కరెంటు వా డుతున్నామో, ఆ కరెంటులో మనకు కొంత వాటా ఇస్తారు. 32

శాతం పొదుపు వస్తోంది. 32 శాతం పొదుపు ఏదైతే వస్తుందో, అందులో మనకు కొంత వాటా ఇచ్చి, మిగిలింది వాళ్ల పెట్టుబడి, వాళ్ల లాభాలు తీసుకొనే పరిస్థితి వచ్చింది. దేశం మొత్తం గానీ ఎల్ఇడి బల్బులు పెడితే రూ.40,000 కోట్లు ఆదాయం వస్తుందని మొన్ననే Economic survey, all India level లో వేశారు. కొన్ని వేల మెగావాట్ల కరెంటు పొదుపు అవుతుందని, అలాంటి వినూత్నమైన కార్యక్రమానికి మనం చొరవ చూపించాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈరోజుకీ 100శాతం బల్బులన్నీ ఎల్ఇడి బల్బులుగా మార్చాం. Town లో street lights కు మార్చాం, పంచాయతీలకు కూడా మనం వెళ్లే పరిస్థితి ఉంది. ఇంటికి రూ.500 లు విలువ చేసే బల్బు రూ.10 లకు ప్రతీ ఒక్క ఇంటికి రెండు బల్బుల ఇచ్చిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానిదే అని నేను మీకు తెలియజేసుకొంటున్నాను. (అధికార పార్టీ నుంచి చప్పట్లు)

ఇలాంటి కార్యక్రమాలు మనం చేసినప్పుడు, ఇంకోపక్క మీరు చూస్తే, ease of doing business. ఈరోజు కూడా ఒక ఆర్టికల్ వచ్చింది. Industries రాలేదని మాట్లాడతారు. మనం రెండు ప్రాంతాల్లో ఉన్నాం. Ease of doing business లో DIPP, Government of India, World Bank ఇద్దరూ establish చేస్తే రెండవ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంది. మనకంటే ముందు గుజరాత్ రాష్ట్రం ఉంది. ఒక్క శాతమే మనకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉంది. రాబోయే సంవత్సరంలో నెంబరు 1గా రావాలని మనం ప్రయత్నం చేస్తున్నాం. అదేమాదిరిగా ఇంకోపక్క మీరు చూస్తే, ease of doing business, ఇంతకుముందు చెప్పినట్లు, వీళ్లు ఆరోజు డబ్బులు పెట్టకుండా, Industries రాకుండా, పూర్తిగా industries ను భ్రష్టు పట్టించారు. ఈ ప్రభుత్వం వచ్చి ఇన్ని కష్టాలున్నా రూ.2,500 కోట్లు సబ్సిడీ ఇవ్వాల్సి వస్తే, ఆ సబ్సిడీ కూడా క్లియర్ చేశాం. ఎందుకంటే ఈరోజు textile industry ఉంది. అది sick అయ్యే పరిస్థితి వస్తోంది. మొన్ననే Ferro Alias ఉంది. Sick అవుతూ ఉంటే, రూపాయి లేదా రూపాయి యాభై పైసలు వాళ్లకు కూడా సబ్సిడీ ఇచ్చాం. అదేమారుగా Small Scale Industry కి ఒక రూ.150 కోట్లు పెట్టి, ఎక్కడ Industry sick అయితే కారణాలు అన్వేషించి, అవి కూడా revive చేయమన్నాం. జ్యూట్‌మిల్ సిబ్బంది ఉంటే అది కూడా వర్కౌట్ చేస్తున్నాం. అది ఏమాత్రం అవకాశం ఉన్నా revive చేయాలని చూస్తున్నాం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మనం ముందుకు పోతూ, ease of doing business లో ముందుకు పోతున్నాం.

నిన్నే మీరు చూశారు. విశాఖపట్నంలో Investor's meet పెట్టాం. C.I.A., Government of India, Government of Andhra Pradesh ముగ్గురూ కలిసి పెట్టాం. పెడితే మూడు రోజుల్లో 40 దేశాల నుంచి 1400 మంది వచ్చారు. 350 మంది foreigners వచ్చారు. అదేవిధంగా 340 FDI లు చేశారు. అదే మాదిరిగా నాలుగు లక్షల అరవై ఏడు వేల కోట్ల రూపాయలకు MoU లు చేసుకున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. That's what we have done. అంతేకాకుండా మీరు ఆలోచిస్తే, ఇవన్నీ అయిపోతాయని నేను చెప్పడం లేదు.

**5.10pm (49)**

ఎలా మాట్లాడుతున్నారు? ఇవన్నీ అయిపోతాయా అని అంటున్నారు. ఎక్కడా కూడా అన్నీ అయిపోవు. వాళ్ల intention తెలియజేశారు. అక్కడి నుంచి మనం వాళ్ళని ఏవిధంగా ఫాలో అప్ చేయాలో, ఫాలో అప్ చేసి అవన్నీ పూర్తయితే తప్ప, ఈరోజు మనం పూర్తి చేసే పరిస్థితి లేదు. దీనివల్ల 10 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం వస్తుంది. దీనికి స్కిల్ డెవలప్‌మెంట్ పెట్టాం. ప్రత్యేకంగా వారికి ట్రైనింగ్ ఇస్తున్నాం. ఈవిధంగా అడుగడుగునా మనం ముందుకుపోయే పరిస్థితి వస్తోంటే, దాన్ని కూడా విమర్శిస్తున్నారంటే, నాకైతే అర్థం కావడం లేదు. Industriesలో మనం definiteగా బాగా చేస్తున్నాం . ఒకప్పుడు చేశాం. హైదరాబాద్‌లో సర్వీస్ సెక్టార్ అభివృద్ధి అయ్యింది. బ్రహ్మాండంగా ముందుకు పోయాం. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే, ఒక ప్రక్కన విశాఖపట్నం–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, బెంగళూరు–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ వయా కృష్ణపట్నం, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా ముందుకు వచ్చి, మూడు రోడ్స్‌ను ఎస్టాబ్లిష్ చేసేందుకు వర్క్అవుట్ చేస్తున్నాం. 1.అచ్యుతాపురం– విశాఖపట్నంలో, 2. కృష్ణపట్నం– కృష్ణపట్నం పోర్టు దగ్గర, 3. ఏర్పేడు– తిరుపతి దగ్గర. ఇవి వస్తే పెట్టుబడులు వచ్చే అవకాశముంటుంది.

అధ్యక్షా, మనకు సుదీర్ఘ తీరప్రాంతముంది. రాయలసీమలో హార్టికల్చర్ ఉంది. వ్యవసాయ ఆధార పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున వచ్చే అవకాశముంటుంది. దీనికంతటికీ మీరు చూస్తే, కొన్ని పాలసీలు కూడా తీసుకువచ్చాం. బెస్ట్ పాలసీలు తీసుకువచ్చి అగ్రోఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ తీసుకువచ్చాం. దొనకొండ దగ్గర అల్ట్రా మెగాఫుడ్ పార్క్, ప్రతి జిల్లాలో మెగాఫుడ్ పార్క్ పెట్టాం. లైఫ్ సైన్సెస్ తీసుకువచ్చాం. టెక్స్‌టైల్ అండ్ Apparels Policy తీసుకువచ్చాం. ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి కి ఒక పాలసీ తీసుకువచ్చాం. మినరల్ బేస్డ్ ఇండస్ట్రీ, ఆటోమొబైల్, ఆటో కాంపొనెంట్స్, పెట్రోలియం, కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్, ఎనర్జీ, లెదర్, ఎయిరో స్పేస్ అండ్ డిఫెన్స్. ఈవిధంగా సెక్టరల్ పాలసీ తీసుకువచ్చాం. ఇన్వెస్టర్స్ మీటింగ్ పెట్టాం. వేరే రాష్ట్రాలకు వెళ్ళి, వేరే దేశాలకు వెళ్ళి కూడా ప్రమోట్ చేస్తున్నాం. ఎందుకంటే, మనకు పెట్టుబడులు కావాలి. పోటీతత్వంతో అన్ని రాష్ట్రాలు ముందుకు పోతున్నారు. వాళ్ళు కూడా ఇన్వెస్టర్స్ మీటింగ్ పెడుతున్నారు. మొన్న మేక్ ఇన్ ఇండియా అని ముంబాయ్‌లో పెట్టి, వాళ్ళు కూడా ప్రమోట్ చేసే పరిస్థితికి వచ్చారు. అంతకు ముందు కర్నాటకలో ఇన్వెస్టర్స్ మీటింగ్ పెట్టారు. వీళ్ళు చెప్పిన ప్రకారం, కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు వీళ్ళ తండ్రి గారు ఒక్క ఇన్వెస్టర్స్ మీటింగ్ పెట్టలేదు. ఒక్క ఇండస్ట్రీ రాలేదు. రాష్ట్రం పూర్తిగా నష్టపోయే పరిస్థితి వచ్చింది. దాని ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్నాం. ఆ విషయం వీళ్ళ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది.

ఈరోజు మనకు సుదీర్ఘ తీరప్రాంతముంది. ఆ తీరప్రాంతంలో మనం అభివృద్ధి చేసుకుంటే, ఇవన్నీ కూడా పెద్ద ఎత్తున వచ్చే అవకాశముంటుంది. అదేమాదిరిగా 'నరేగా'లో

ఇంకొక ప్రక్క infrastructure కూడా అభివృద్ధి చేసుకోవాలి. ఈరోజు పోర్టులున్నాయి, ఎయిర్ పోర్టులున్నాయి, రోడ్లున్నాయి. ఇవన్నీ కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. ఆ అభివృద్ధి కోసం అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నాం. మన దగ్గర ఉండే రిసోర్సెస్ మాత్రమే కాకుండా పది రూపాయలుంటే, వంద రూపాయలు వచ్చే విధంగా ఏమేమి చేయగలుగుతాం, దీర్ఘ కాలికంగా ప్రయోజనాలు ఏవిధంగా వస్తాయో ఆలోచిస్తున్నాం. పోర్ట్ బేస్డ్ ఎకానమీ వస్తే, ఎంప్లాయ్‌మెంట్ వస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ప్రపంచంలో ఎక్కడికి పోయినా, ఇంటర్ ల్యాండ్ కంటే పోర్ట్ ఏరియాలు నాలుగైదు రెట్లు అభివృద్ధికి అవకాశం వస్తుంది. విశాఖపట్నం పోర్టు, గంగవరం పోర్టు, కాకినాడ, కృష్ణపట్నం పోర్టులున్నాయి. అదనంగా కాకినాడలో ఇంకొక పోర్టును తీసుకువస్తున్నాం. మచిలీపట్నం పోర్టును అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నాం. భావనపాడు, శ్రీకాకుళంలో వెనుకబడిన ప్రాంతం. ఆ పోర్టు కూడా రావలసి ఉంది. ఇదే కాకుండా రామాయపట్నం, నరసాపురం, దుగరాజపట్నం వంటి పోర్టులు కూడా ఉన్నాయి. అవి కూడా phased manner లో తీసుకుని, వాటిని కూడా అభివృద్ధి చేసుకుంటే, తీరప్రాంతం ఉంది కాబట్టి, పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగే అవకాశం వస్తుంది.

అదేమాదిరిగా ఎయిర్‌పోర్టులకు కూడా మనకు సుదీర్ఘ ప్రాంతముంది. విశాఖపట్నంలో ఒక ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రావాలి. ఈరోజు ఇక్కడి నుండి ఎవరైనా పోవాలంటే, చెన్నై, హైదరాబాద్, బాంబేలకు వెళ్ళే పరిస్థితి వస్తోంది. అలాకాకుండా విశాఖపట్నం నుండి వెళ్ళే పరిస్థితి వస్తే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి. అన్ని ఎయిర్ పోర్టులు expand చేస్తున్నాం. కొత్త ఎయిర్‌పోర్టులకు నాంది పలుకుతున్నాం. కర్నూలులో ఓర్వకల్ ఉంది. నెల్లూరులో ఒక ఎయిర్‌పోర్ట్ రావాల్సిన అవసరముంది. చాలావరకు మన రాష్ట్రంలో ట్రాఫిక్ పెరిగే అవకాశం వచ్చింది. ఎక్కడా ఫ్లైట్స్ లేవు. అలాంటిది ఒకటొకటే బిల్డప్ చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం.

అదేమాదిరిగా రోడ్లు. ఎంత అధ్వాన్నంగా పెట్టాలో, అంత అధ్వాన్నంగా పెట్టారు రోడ్ల విషయంలో. ఈరోజు ఈ ప్రభుత్వం 'నరేగా'ను ఒక సవాలుగా తీసుకున్నాం. ట్రాన్స్‌పరెంట్‌గా. భారతదేశంలో ఏ రాష్ట్రం బాగా అమలు చేశారంటే, అందులో మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కేంద్ర ప్రభుత్వం గుర్తించే పరిస్థితి వచ్చింది. నరేగా పనులని అనుసంధానంగా తీసుకున్నాం. మిగిలిన అన్ని గవర్నమెంట్ ప్రోగ్రాములకి, ఆస్తులను క్రియేట్ చేయడానికి ఏమేమి చేయగలుగుతామో ఒక ప్రణాళిక తయారు చేసుకున్నాం. ఇంతకు ముందు నరేగా లోని డబ్బులు మురిగిపోయే పరిస్థితి వచ్చింది. దాదాపుగా రూ.6000 కోట్లు మెటీరియల్ కాంపొనెంట్. అంటే అక్షరాలా డబ్బులే. వాళ్ళుగానీ పనులు చేసుంటే, ఈ పది సంవత్సరాల్లో అదనంగా రూ.6000 కోట్లకు పనులు చేసి ఉండేవారు. దాన్ని ఉపయోగించుకోకుండా మొత్తం మురిగి పోయాయి. నరేగా లో 60 శాతం లేబర్ కాంపొనెంట్. 40 శాతం మెటీరియల్ కాంపొనెంట్. అంటే డబ్బులిస్తారు. దాంతో ఏ మెటీరియల్ కావాలంటే ఆ మెటీరియల్ ఉపయోగించుకోవచ్చు. అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో ఏ పని తీసుకున్నా, 60 శాతం లేబర్, 40 శాతం

మెటీరియల్. ఇంకా ఏదైనా డబ్బులుంటే, ఆ డబ్బులు కూడా ఇంటిగ్రేట్ చేసుకుంటే, అదనంగా 60 శాతం మరలా లేబర్ కాంపొనెంట్ వచ్చే పరిస్థితి వస్తుంది. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం అగ్రికల్చర్‌కు అనుసంధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని మనం సమర్థవంతంగా ఉపయోగించుకుంటే, ఉపయోగ పడుతుంది. మన దగ్గర ఉన్న నరేగా డబ్బుల్ని ఉపయోగించుకుని, ఈ సంవత్సరం మూడు వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు వేశాం.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు)

ఈ నెలాఖరుకి నాలుగు వేల కిలోమీటర్లు పెట్టుకున్నాం. ఈ సంవత్సరం ఐదువేల కిలోమీటర్ల రోడ్లు వేయాలనుకుంటున్నాం. ఇది అయిన తరువాత, పంచాయితీ రోడ్లకు ఇబ్బందులున్నాయని ఆ రోడ్లపైన దృష్టి పెట్టాం. ఈరోజు నేను గర్వంగా చెప్పగలుగుతాను, ఆర్ అండ్ బి లో ఏరోడ్డు మీద కూడా గుంత లేకుండా చేయగలిగాం. పాట్ హోల్స్ అన్నీ క్లియర్ చేశాం, రోడ్డు ప్రక్కనుండే బంప్స్ అన్నీ క్లియర్ చేశాం. ప్రక్కనుండే జంగిల్ క్లియర్ చేశాం. లేటెస్ట్ ఎక్విప్‌మెంట్ తెప్పించాం. అన్ని రోడ్లు standardize చేసి, నాణ్యత కూడా ఒక పద్ధతి ప్రకారం చేసి, బెస్ట్ రోడ్ వ్యవస్థ తయారు చేయాలనుకుంటున్నాం. అందుకే, రోడ్లకు ప్రాధాన్యత ఇచ్చాం. ఇలాంటి కార్యక్రమాలకోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను కూడా రిక్వెస్ట్ చేశాం. మన రాష్ట్రంలో రెండు వేల కిలోమీటర్లు నేషనల్ హైవేలో పెట్టారు. రాజధాని ఔటర్ రింగ్ రోడ్డును కూడా తీసుకున్నారు. వీటన్నింటినీ చూస్తే, దగ్గర దగ్గర రూ.60,000 కోట్లు B.O.O.T., P.P.T., ANNUITY వీటి కింద చేయడం కోసం, పెద్ద ఎత్తున రోడ్డు ప్రాజెక్టును తీసుకున్నారు. అందులో మన దగ్గర కూడా రూ.60,000 కోట్లు విలువ చేసే పనులను కేంద్రప్రభుత్వం తీసుకోవడం జరిగింది. అదేమాదిరిగా, నరేగా డబ్బులతో మెటీరియల్ కాంపొనెంట్‌ని ఉపయోగించుకుని స్కూల్ బిల్డింగులు, అంగన్‌వాడీ బిల్డింగ్‌లు, రోడ్లు, పంట సంజీవని కింద పంట కుంటలు వంటి చాలా పనులు చేసే పరిస్థితికి వచ్చాం. అదేమాదిరిగా, International Fleet Review నేను గర్వపడుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ఒక ఆఫర్ ఇచ్చింది. ఇండియన్ నేవీ వారు వచ్చి International Fleet Review పెడతాం, మీరు సహకరించమని అడిగితే, నేను ఆనందంగా సహకరిస్తామని చెప్పాను. దానికి ప్రధానంగా రెండు కారణాలు. విశాఖపట్నంలో హుద్ హుద్ తుపాన్ వచ్చింది. కళావిహీనమైపోయింది. చాలా బాధపడ్డాం. ప్రజలకు ఒక పిలుపు ఇచ్చాం. హుద్ హుద్ తుపాన్ గురించి మీరు భయపడవలసిన అవసరం లేదు. మీరు ధైర్యంగా ఉండండి. తొందరగానే రికవర్ కావాలని పిలుపిస్తే, ధైర్యంగా ముందుకొచ్చారు. దానికోసమే, నేను ఏ అవకాశం వచ్చినా వదిలి పెట్టకుండా, ఇన్వెస్టర్స్ మీట్ వస్తే, అక్కడే పెట్టాలనుకున్నాను. International Fleet Review వస్తే అక్కడే పెట్టాం. International Fleet Review లో యాభై దేశాలకు సంబంధించినటువంటి నేవీ..., అమెరికా, రష్యా, చైనా, జపాన్.

**5.20 PM (50)**

ఏదేశం తీసుకున్నా 50 దేశాల నావీ వచ్చి RK Beach Road లో మన ప్రధానమంత్రికి, మన రాష్ట్రపతికి మన ల్యాండ్‌లో సెల్యూట్ ఇచ్చారంటే మనందరికీ గర్వకారణమని చెప్పి మీకందరికీ తెలియజేసుకుంటున్నాను. దీనివల్ల మరలా విశాఖపట్నంను ప్రపంచపటంలో పెట్టగలిగాం. మన దగ్గర డబ్బులు లేవు, డబ్బులు లేవని ఇంట్లో పడుకుంటే పేదరికాన్ని చూస్తూ భయపడాలి. దానికి కొంత పెట్టుబడి అయ్యింది. కానీ అది చేసిన దానివల్ల విజిబిలిటీ వచ్చింది. ఈ రెండు సంఘటనల వల్ల మరలా విశాఖపట్నాన్ని మనం ముందుకు తీసుకుపోయాం. ఈరోజు భారతదేశంలో కేంద్రప్రభుత్వం రేటింగ్ చేస్తే ఒకప్పుడు 230, 240 ఉండే విశాఖపట్నం ఇప్పుడు ఐదవ ర్యాంక్ వచ్చిందంటే తెలుగుదేశం ప్రభుత్వం చూపిన చొరవ.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

భవిష్యత్తులో నంబర్ వన్ విశాఖపట్నం అవుతుంది. అదేవిధంగా అమరావతిని కూడా మనం తయారుచేసుకుంటాం. ఇలాంటి కార్యక్రమాలతో ముందుకు పోతున్నాం.

ఇంకొక ప్రక్క ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాం. ఒకప్పుడు ఐటీ అంటే మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో నాలెడ్జ్ ఎకానమికి నాంది పలికాం. సిటీలు లేకుండా కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఐటీలు ఎప్పుడూ కూడా సిటీ లైఫ్‌ను కోరుకుంటారు. Second cities ఉన్న విశాఖపట్నం, maximum try చేస్తున్నాం. Infrastructure గానీ అన్నీ ట్రై చేశాం. ఆరోజు ఒకే కంపెని HSBC వస్తే తరువాత వచ్చింది ఒక్క సత్యం కంప్యూటర్స్ తప్ప పెద్దఎత్తున రాలేదు. ఈరోజు మళ్లీ దానికింద IOT కి కూడా ఆఫర్ ఇచ్చాం. మ్యానుఫ్యాక్చరింగ్‌కు ఆఫర్ ఇచ్చాం. One by one మనం పుష్ చేస్తున్నాం. ఈరోజు నేను గర్వంగా చెబుతున్నాను భారతదేశంలో అనతికాలంలో Hardware Electronics, Cell Phone Manufacturing గానీ, ఎలక్ట్రానిక్స్ గానీ, హార్డ్‌వేర్ గానీ ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా తయారయింది. శ్రీసిటీలో వచ్చాయి, తిరుపతిలో వచ్చాయి ఈవిధంగా పెద్దఎత్తున అభివృద్ధి చేసే పరిస్థితి వచ్చింది.

రెండవది ఐటీని ప్రభుత్వంలో ఉపయోగిస్తున్నాం. ఈ ప్రగతి తీసుకొచ్చాం. Pensions, PDS, Scholarships, Hostel Attendance అన్నింటినీ IT Solution పెట్టి ముందుకు వెళుతున్నాం. దీనివల్ల కొంత వెసులుబాటు వచ్చింది. రాబోయే సంవత్సరంలో నాకొక నమ్మకం ఉంది. అన్ని డిపార్ట్‌మెంట్స్‌ని వంద శాతం Information Technology తో ముందుకు పోతాం. Transparency తీసుకొస్తాం. వెల్ఫేర్‌లో చాలా ఉపయోగపడే పరిస్థితి వచ్చింది.

ఇవే కాకుండా అనేకమైన సమస్యలను ఎదుర్కొన్నాం. మనకు ఉండే తక్కువ వెసులుబాటుతో మనకు కొన్ని ఇబ్బందులు కూడా వచ్చాయి. ఈరోజు రైతులకు debt

redemptions, రుణవిముక్తికి వెళ్లాం. రూ.24,000 కోట్లు ఇవ్వాల్సి వచ్చింది. అయితే ఆరోజు ఎన్నికలలో హామీ ఇచ్చాం. రెండవది వారు నిజంగానే ఇబ్బందులలో ఉన్నారు. రైతులను ఆదుకోవాలనుకున్నాం. ఇప్పటికే రూ.7,400 కోట్లు ఇచ్చాం. ఇంకా ఈ ఇన్‌స్టాల్‌మెంట్ ఇవ్వాలి. వచ్చే మూడేళ్లల్లో 10 శాతం వడ్డీ రేటుతో వారికి ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఉంది. డ్వాక్రా కోసం ఇప్పటికే రూ.10,000 ఇస్తున్నాం. ప్రతి సభ్యులకు రూ.3,000 ఇచ్చాం. వడ్డీ కూడా మాఫీ చేసి ఆ డబ్బులు కూడా మనమే ఇచ్చాం. డ్వాక్రా సంఘాలు భారతదేశంలో బ్యాంక్ లింకేజ్‌లో నెంబర్ వన్‌లో మనమే ఉన్నాం. దేశం మొత్తంలో బ్యాంక్ లింకేజ్‌లో 37 శాతం ఆంధ్రప్రదేశ్ ఉంది. మన తరువాత 17 శాతం మిగిలిన రాష్ట్రాలు ఉన్నాయి. అది డ్వాక్రా సంఘాలను తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చేసిన విధానం. ఆన్ లైన్ ట్రేడింగ్ పెట్టాం. పెద్దఎత్తున ఆదాయం పెంచాలనుకుంటున్నాం. నిన్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 20 Point Economic Program ఇచ్చాం. అందులో ఆరోగ్యం, ఆర్థికం, విద్య, వారికి భద్రత అన్నీ కలిపి ఇచ్చాం. అవి కూడా మనం అమలు చేస్తే ప్రపంచంలో 2030కి ఆంధ్రప్రదేశ్‌లో సమానత్వం చూపించే విధంగా కార్యక్రమాలు మనం చేస్తున్నాం.

ఇంకొకప్రక్క, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగస్తులను కూడా నమ్మకంలోకి తీసుకోవాలనే ఉద్దేశంతో 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం. దాని ప్రభావం ఈ సంవత్సరం ఉంది. అయినా కూడా వారికి కూడా నమ్మకం రావాలి. ఈ ప్రభుత్వానికి సహకరించాలి. అందరం కలిసి అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మనం ముందుకు పోయాం. రిటైర్‌మెంట్ వయస్సు 58 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలు చేశాం. దీనివల్ల వారిలో నమ్మకం రావడం జరుగుతుంది.

ఈరోజు 10.99 శాతం గ్రోత్ వచ్చిందంటే అందరి సహకారంతో వచ్చింది తప్ప ఇంకొకటి కాదని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరంలో హుద్‌హుద్ తుపానును, కరువును ఎదుర్కొన్నాం. నెల్లూరు, చిత్తూరులలో అకాల వర్షాలు కుంభవృష్టిగా వస్తే వాటిని కూడా ఎదుర్కొన్నాం. ఇవన్నీ ఫేస్ చేసినా, రాష్ట్రంలో ఒకసారి చూసినపుడు పెద్దఎత్తున మిగిలిన కార్యక్రమాలతో ముందుకు పోయాం.

ప్రభుత్వ విధానమైతే వెల్ఫేర్‌ను నిర్లక్ష్యం చేయడానికి వీలులేదు. పేదవాడికి అండగా ఉండాలి పేదవాడు ఆనందంగా ఉంటే మనం చేసే పనులకు ఎక్కువ సహకారం ఉంటుంది. తద్వారా మనం అనుకున్న ప్రగతి తొందరగా అయ్యే పరిస్థితి వస్తుంది. అందుకే టెక్నాలజీని ఉపయోగించుకొని 43,50,000 మందికి రూ.1,000, వికలాంగులకు రూ.1,500 చొప్పున జీతాలు ఏవిధంగా ఇస్తున్నామో అదేవిధంగా మొదటి ఐదు రోజుల్లో పూర్తిగా పెన్షన్లు డిస్ట్రిబ్యూట్ చేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం పెట్టుకుంది. టెక్నాలజీ సపోర్ట్ తీసుకున్నాం. ఫింగర్ ప్రింట్ తీసుకుంటున్నాం, ఐరిష్‌ని అనుసంధానం చేశాం. ఒక్క పైసా ఎక్కడా దుర్వినియోగం కాకుండా మొత్తం ఈ కార్యక్రమాన్ని చేయగలిగాం. డోర్ డెలివరీ, ఇంటికి వెళ్లి వారికి డబ్బులు

ఇస్తున్నామంటే ఇది ఒక మంచి కార్యక్రమమని ముందుకు వెళుతున్నాం. ప్రతినెలా రూ.457 కోట్లు ఇస్తున్నాం. సంవత్సరానికి రూ.5,500 కోట్లు ఇచ్చి వారిని ఆదుకుంటున్నాం.

ఇంకొకప్రక్క ఈ-పాస్ పెట్టాం. రూ.1,36,00,000 మంది కార్డుహోల్డర్స్‌కు ఇస్తున్నాం. మన రాష్ట్ర జనాభా 4,96,00,000 ఉంటే నాలుగు కోట్లమందికి PDS క్రింద బియ్యం ఇస్తున్నాం. ఒకప్పుడు నాలుగు కేజీలు ఉంటే ఐదు కేజీలకు పెంచాం. దీనివల్ల మొత్తం ఈ సంవత్సరం రూ.4,500 కోట్లు అయ్యే పరిస్థితి ఉంది. అయినా ఫరవాలేదు పేదవాడికి తిండి పెట్టాలి, ఆహార భద్రత ఉండాలనే ఉద్దేశంతో పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

పండగలప్పుడు సహకారం ఇచ్చాం. వెల్ఫేర్‌లో ఇదొక ప్రాధాన్యత. ప్రతిఒక్కరి సెంటిమెంట్‌ను గౌరవించాం. రంజాన్ తోఫా గానీ, సంక్రాంతి కానుక కార్యక్రమాలు చేశాం. భారతదేశంలో ఇంతకు మునుపు లేనివిధంగా దీపం కార్యక్రమం క్రింద 33,00,000 గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఈ సంవత్సరం పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి కేంద్రప్రభుత్వ సహకారంతో ముందుకు వెళ్లాం. అదే సందర్భంలో ఎట్టి పరిస్థితులలో రాబోయే సంవత్సరాలలో వంద శాతం గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలనుకుంటున్నాం. ఇది చేయగలిగితే భారతదేశంలో వంద శాతం పేదవారు వంటను గ్యాస్‌తో చేసుకోవలసిన పరిస్థితి వస్తుంది. అందులో కూడా మనం ముందున్నాం.

Saturation mode కు వెళుతున్నాం. ఎవరికి గ్యాస్ కనెక్షన్ కావాలంటే వారికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. దానికి కావలసిన సబ్సిడీని చెల్లిద్దాం. మీరు లీడ్ తీసుకుంటే అన్ని గ్రామాలలో పూర్తి అయ్యే పరిస్థితి వస్తుంది.

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పెట్టుకున్నప్పుడు మరుగుదొడ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. దీనిని ఇంకా ముమ్మురంగా ప్రజలలోకి తీసుకెళ్లాలి. 2,41,614 టాయ్‌లెట్స్ పూర్తి చేశాం. ఇంకా మనం 50 లక్షలు నిర్మించాల్సి ఉంది. మీరు లీడ్ తీసుకున్నారు, కొంతమంది శాసనసభ్యులు లీడ్ తీసుకున్నారు. వారి వారి నియోజకవర్గాలలో saturation కు వెళ్లారు. 100 శాతం ODF కు వెళ్లారు. ఇక్కడ ఉండే సభ్యులను నేను కోరుతున్నాను. దీనిని చొరవ తీసుకోండి, కేంద్రం ఇచ్చే నిధులు గానీ, అది చాలకపోతే మ్యాచింగ్ మనమివ్వడం గానీ వంద శాతం పూర్తి చేయాల్సి ఉంది. Village, Village గా ODF గా తీసుకోండి. ODF క్రింద తీసుకుంటే ఇవన్నీ పూర్తి చేసుకొనే పరిస్థితి వస్తుంది.

ఇంకొకప్రక్క, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకున్నాం. ఒకప్పుడు వీరు మాట్లాడే మాటలు చూస్తుంటే వీరు అధికారంలో ఉన్నప్పుడు వీరి తండ్రి, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు SC

Finance Corporation మూతపడింది. డబ్బులు ఎప్పుడూ ఖర్చుపెట్టలేదు. ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ వంద శాతం అమలు చేస్తున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

**05.30 P.M (51)**

అదేమాదిరిగా డబ్బులు కూడా అనేక విధాలుగా ఉపయోగించుకుంటూ, ఒక ప్రక్కన వెల్ఫేర్‌కు ఉపయోగిస్తున్నాం. ఇంకొక పక్కన దీర్ఘకాలికంగా వాళ్లకు ఉపాధి కల్పించడం కోసం ఉపయెగిస్తున్నాం. కడాన ఓవర్‌సీస్  ఎడ్యుకేషన్‌కి కూడా ఉపయోగిస్తున్నాం. పిల్లల చదువు కోసం ఉపయోగిస్తున్నాం. నేను ఈ సభ ద్వారా అనౌన్స్ చేస్తున్నా. ఒకప్పుడు స్కాలర్‌షిప్‌లు ఈ సంవత్సరం చదువుకుంటే వాళ్లు అప్పు చేస్తే 5,6 సంవత్సరాలకు, 3,4, 5 సంవత్సరాలకు వచ్చేవి. ఈరోజు నేను రాబోయే సంవత్సరం జూన్ నుంచి నెలవారీగా స్కాలర్‌షిప్‌లు ఇస్తాం. ఆ నెలకు వచ్చే స్కాలర్‌షిప్ ఆ నెలలోనే వాళ్ల బ్యాంకు అకౌంట్‌కి వేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అప్పు తీసుకునే పరిస్థితి లేదు. పిల్లలు కూడా చదువుపైన శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుంది. ఇలాంటి కార్యక్రమానికి నాంది పలుకుతున్నాం. ఈరోజు బిసి సబ్‌ప్లాన్ తీసుకువచ్చాం. రూ.5,879కోట్లు మనం దీనికి నిధులుగా పెట్టాం. దీనివల్ల మనం ఒకసారి ఆలోచిస్తే బిసిలలో చేతివృత్తులు, కుల వృత్తులు ఉన్నారు. ఇప్పుడే మాట్లాడి చెబుతున్నారు. నేను వీళ్లకి సవాలు విసురుతున్నా(ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) వీళ్లు గవర్నమెంటులో ఉన్నప్పుడు బిసిలకు కొన్ని ఫెడరేషన్లు పెట్టి కుర్చీలు, బల్లలు కూడా ఇవ్వలేదు. ఒక్కపైసా ఖర్చు పెట్టలేదు. ఎవరైతే వీవర్స్ ఉన్నారో, చేనేత కార్మికులకు రుణాలు మాఫీ చెయ్యమని మేము ఆందోళన చేసిన చేస్తామని బుకాయించి అది కూడా చెయ్యకపోతే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత  చేనేత కార్మికులు తీసుకున్న రుణాలను పూర్తిగా రద్దు చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

రీయింబర్స్‌మెంట్ చేశాం. అంతా అయిపోయింది . ఇంకా ఏదైనా ఉంటే ఆ కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నాం. అదేవిధంగా రుణాలను కూడా చేతివృత్తులకి, కులవృత్తులకి పెద్ద ఎత్తున ఇస్తున్నాం. మేళాలు పెట్టాం. చేతి వృత్తుల వారికి ట్రైనింగ్ కూడా ఇప్పిస్తున్నాం. నైపుణ్యం పెంచుతున్నాం. నా ఆలోచన ఒకటే ఈ బిసి సబ్‌ప్లాన్ వల్ల వాళ్ల పిల్లల చదువుకే కాకుండా పెద్ద ఎత్తున ఉపాధి కలగాలి. చేతివృత్తులను  గౌరవించాలి. ఈ లేటెస్ట్ టెక్నాలజీస్ ఏవైతే వచ్చాయో అవన్నీ ఉపయోగించుకోవాలని చెప్పి కూడా మనం ముందుకు పోతున్నాం. ఇంకొకపక్కన ఎన్నో

సంవత్సరాల నుంచి వెనుకబడినటువంటి వాల్మీకులని ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టాం. అందుకనే వాళ్లని కూడా ఎస్టీలో చేర్చడానికి వేరే రాష్ట్రల్లో ఉన్నట్లు ఎస్టీలలో చేర్చడానికి గవర్నర్ కూడా హామి ఇచ్చారు. సభలో కూడా పెట్టాం. దానిని పర్స్యూ చేస్తాం. అదేవిధంగా ఇంకొకపక్కన ఎవరైతే రజికులు ఉన్నారో వారిని కూడాఎస్సీలో చేర్చాలంటే దానిని కూడా రికమెండ్ చేసే పరిస్థితి వచ్చాం. ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకి అండగా ఉంటాం. తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీకి వెన్నుముక వెనుకబడిన వర్గాలు. ఈ ప్రభుత్వం వాళ్లకి అండగా ఉంటుందని మరొక్కసారి హామి ఇస్తున్నా. బడుగు, బలహీన వర్గాలకి అండగా ఉంటాం. షెడ్యూల్డ్ కులాలు ఉన్నారు. షెడ్యూల్డ్ తెగలు ఉన్నారు. వెనుకబడిన వర్గాలు ఉన్నారు. వీళ్లకి ఆస్తులు లేవు. సమస్యలున్నాయి. అనేక విధమైన ఇబ్బందులున్నాయి. వాళ్లని అందరితో సమానంగా పైకి తీసుకురావల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. అదేవిధంగా ఈరోజు ఈ ప్రభుత్వం ఆలోచించేది కాపులు కూడా ఉన్నారు. కాపులకి నేను హామి ఇచ్చాను. నేను పాదయాత్ర చేశాను. అవన్నీ చూసిన తరువాత నేను పితాపురం వెళ్లాను. పితాపురం వెళ్లినపుడు నాకు అనిపించింది. మా నాయకులతో మాట్లాడాను.  కాపులను ఆర్థికంగా పైకి తీసుకురావాలి. వాళ్లకి కూడా రిజర్వేషన్లు ఇవ్వాలి. వాళ్లు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. విద్యాపరంగా వెనుకబడి ఉన్నారు. వాళ్లని పైకి తీసుకురావాలనే ఆలోచనతోనే నేను ఆరోజు హామి ఇచ్చాను. ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకి అన్యాయం చెయ్యకుండా కాపులకి న్యాయం చేసే బాధ్యత, ఆర్థికంగా, విద్యాపరంగా పైకి తీసుకువచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని ఆరోజు చెప్పాను. దాని ప్రకారం ఈరోజు కమీషన్ వేశాం. ఈ కమీషన్ వేస్తే ఇప్పుడు చాలామంది మాట్లాడుతున్నారు. ఆ కమీషన్ మీరు చూస్తే మంజునాథ కమీషన్ వేశాం. మెంబర్‌లని పెట్టాం. ఎనిమిది నెలల్లో రిపోర్టు ఇమ్మన్నాం. రిపోర్టు వస్తూనే క్యాబినెట్ చర్చించి దీనిని ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలో తీసుకువెళ్తాం. మొన్ననే రూ.200కోట్లు విలువ చేసే లోన్స్ అన్నీ ఇప్పిస్తున్నాం. ఇంకా ఈనెలలో ఎంత వీలైతే ఇంకా రూ.200,రూ.300కోట్లు విలువ చేసే లోన్స్ ఇప్పిస్తాం.రాబోయే సంవత్సరంలో మీరు బడ్జెట్లో చూశారు. గవర్నర్ అడ్రస్‌లో చూశారు. రూ.1000కోట్లు పెడుతున్నాం. నేను ఒకటే హామి ఇస్తున్నా. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. పనిచేసినపుడు అందరూ సహకరించాల్సింది పోయి వీళ్లు ఇలా  మాట్లాడే పరిస్థితి వస్తోంది. నేను అడుగుతున్నా. 2004లో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో పెట్టారు. ఆరోజు రాజశేఖర్‌రెడ్డే ముఖ్యమంత్రి. చిన్న చిన్న కులాలు కాపు, ఒంటరి, బలిజ, తెలగ ఈ నాలుగు కులాలను ఆరోజు ఎందుకు చేర్చలేదని అడుగుతున్నాను. ఈరోజు ఏ నాయకులు అయితే మాట్లాడుతున్నారో ఈ నాయకులు ఆరోజు ఎందుకు మాట్లాడలేదు అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. చెప్పినమాట నెరవేరుస్తాం. ఆ నేరవేర్చే భాగంలోనే మంజునాథ కమీషన్ వేశాం. డబ్బులు పెట్టాం. తప్పకుండా చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని హామి ఇస్తున్నా. నేను ఇలాంటివి చేస్తుంటే మభ్య పెట్టడానికి, రెచ్చగొట్టడానికి, వేరే వర్గాలలో విద్వేషాలు రావడానికి కొంతమంది నాయకులు ప్రయత్నం చేసే పరిస్థితికి వస్తున్నారు. నేను ఏ నాయకులు చెబితే చెయ్యలేదు. నేను ఒకటే ఆలోచించాను. సమాజంలో పేదరికం ఎక్కడ ఉంటే

అక్కడ ఈ ప్రభుత్వం ఉండాలి. 2,811కి.మీలు 208రోజులు నేను పాదయాత్ర చేశాను. సమస్యలన్నీ అధ్యయనం చేశాను. అదేవిధంగా నేను నడిచిననాటి జ్ఞాపకాలు నాకు శాశ్వతంగా గుర్తుంటాయి. ఇప్పుడు కూడా నా ఎడమ వేలుకి sprain అయ్యింది. ఎక్కువ నడిస్తే నాకు నెప్పి వస్తుంది. అలాంటప్పుడు నాకు నిర్దిష్టమైన ఆలోచన ఉంది. ఈరోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కానీ, ఆరోజు కంబైన్డ్ స్టేట్‌గా ఉన్నప్పుడు నేను పాదయాత్ర చేసినా ఆంధ్రప్రదేశ్ మొత్తం తిరిగాను. అందుకని నేను ఈ నిర్ణయం తీసుకున్నాను. ఏ నిర్ణయమైతే నేను తీసుకున్నానో ఆ నిర్ణయాన్ని తప్పకుండా అమలు చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రంలో ఉండే ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నా. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధికి మనం ముందుకు పోవల్సిన అవసరం ఉంది. ఎక్కడ పేదవాళ్లు ఉంటే అక్కడ ఈ ప్రభుత్వం ఉంటుంది. పేదరిక నిర్మూలన, ఆర్థిక అసమానతలు తగ్గించడం ఈ ప్రభుత్వం యొక్క ఏకైక లక్ష్యం. దీనికోసం రాత్రింబవళ్లు పనిచేస్తాం. తప్పకుండా జయప్రదం అవుతాం. ఇదేసందర్భంలో అందరూ ఏ విధంగా సహకరించాలో సహకరించాల్సిన అవసరం ఉంది. ఈరోజు మైనారిటీ సోదరులు ఉన్నారు. ముస్లింలు ఉన్నారు. ఈరోజు ముస్లింలకి కూడా ఇబ్బందులు ఉన్నాయి. అందుకే ఆరోజు రిజర్వేషన్లు కూడా సరిగ్గా చెయ్యకుండా చివరికి హైకోర్టు కొట్టేస్తే, సుప్రీంకోర్టుకి వెళ్లారు. నేను అందుకనే చెప్పాను. దేశంలో ఉండే బెస్ట్ అడ్వకేట్స్ పెడదాం. మీరు ఫైట్ చెయ్యండి. ఎట్టి పరిస్థితుల్లో పేదరికంలో ఉండే ముస్లింలకి కూడా రిజర్వేషన్లు ఇవ్వాలని చెప్పి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముస్లింల రిజర్వేషన్లకి కూడా ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆ రిజర్వేషన్లు ఏవిధంగా గౌరవించాలో గౌరవిస్తాం. అంతేకాదు ఇంకొకపక్కన మీరు చూస్తే బడ్జెట్ కూడా పెంచుతాం. ఉర్దూ యూనివర్శిటీ పెట్టాం. అదేవిధంగా మనకి కావల్సినటువంటి మైనారిటీ సమస్యల కోసం వక్ఫ్‌బోర్డు ద్వారా ఏమి చెయ్యాలో ఇవన్నీ మనం చెయ్యడం కోసం మనం ముందుకుపోవడం చూస్తున్నాం. రేపే మీరు చూస్తారు అధ్యక్షా. ఈ ముస్లింలకి కూడా పెద్ద ఎత్తున ఈరోజు బడ్జెట్ పెంచే పరిస్థితికి వచ్చాం. ఇంకొకపక్కన బ్రాహ్మిణ్స్‌కూడా చాలామంది పేదవాళ్లు ఉంటే వాళ్లు కూడా ముందుకి పోవడం కోసం ఆ కార్యక్రమం కూడా చేస్తున్నాం. అంటే ఈరోజు ఇవన్నీ చూస్తే నేను ఎక్కడైతే పేదవాళ్లు ఉన్నారో వాళ్ల మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెడుతున్నాం. బడ్జెట్‌లో ప్రత్యేకమైన ప్రొవిజన్స్ పెట్టాం. ఇంకా అగ్రవర్ణాలలో పేదవారు ఉంటే ఆ అగ్రవర్ణాలలోని పేదవారిని ఆదుకోవడం కోసం ఈ ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని వారికి కూడా న్యాయం చేస్తాం తప్ప ఎవరికీ అన్యాయం జరగడానికి వీలు లేదని చెప్పి మీకు తెలియజేస్తున్నాను.

ఇది కాకుండా హౌసింగ్‌కి అయితే పెద్దఎత్తున కార్యక్రమాలు చేస్తున్నాం. ఈరోజు హౌసింగ్‌లో రూ.2,75,000 ఇస్తున్నాం. అందులో కూడా రూ.1,75,000 ఎస్సీ,ఎస్టీలకి సబ్సిడీ ఇస్తున్నాం. మిగిలిన వాళ్లకి రూ.1,25,000 ఇస్తున్నాం. అర్బన్ ఏరియాలో రూ.5,50,000 పెట్టి ఒక మంచి ఇల్లు కట్టించి దానికి కూడా సబ్సిడీ ఇవ్వడమే కాకుండా బెస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్

చేసి నెలవారీగా వాళ్లు కట్టే అద్దె ఈ ఇంటికి కట్టుకుంటే వాళ్లకి సొంతమవుతుంది. One of the best houses కట్టాలని చెప్పి కూడా మనం ఆలోచిస్తున్నాం.

ఈరోజు మనం చేసే హెల్త్ ప్రోగ్రామ్స్ చూస్తే దేశం మొత్తం appreciate చేసే పరిస్థితి వచ్చింది. ఈరోజు మొత్తం అన్నీ హాస్పిటల్స్‌లో free diagnosis కింద ముందుకు పోతున్నాం. ప్రతీ ఒక్క ప్రైమరీ హెల్త్ సెంటర్ కానీ, రిఫరల్ హాస్పిటల్ కానీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కానీ, జిల్లా హాస్పిటల్స్ కానీ ఏమేమి చెయ్యగలుగుతామో వైద్యపరీక్షలన్నీ ఉచితంగా చేయిస్తున్నాం. దీనివల్ల పేదవారికి చాలావరకూ ఉపయోగపడుతోంది. ఇంకొకపక్కన మీరు చూస్తే తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్ పెట్టి ఎవరైతే గర్భిణీ స్త్రీలు ప్రసవించిన తరువాత నేరుగా ఇంటికి పోయే ఏర్పాటు చేశాం. 102 కాల్ సెంటర్ పెట్టాం. ఎక్విప్‌మెంట్ ఎక్కడైతే గవర్నమెంటులో ఉందో వాటన్నింటినీ ఔట్‌సోర్సింగ్ చేసి ఇవన్నీ maintain చెయ్యడం కోసం ఒక విధానాన్ని ప్రవేశపెట్టాం. ఈరోజు బెస్ట్ హౌసెస్ కట్టాలని కూడా మనం ఆలోచిస్తున్నాం.

**5.40pm (52)**

Tely Sonology ఇవన్నీ కూడా shortly ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పాం. ఇంకొక పక్క శానిటేషన్ కూడా ఒక సైంటిఫిక్ అప్రోచ్‌గా తీసుకున్నాం. అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌ను ఒక డెలివరిస్ ప్లేస్ క్రింద అన్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి ఇవన్నీ కూడా తీసుకుపోయే పరిస్థితికి వచ్చాం. ఆల్ ఇండియా మెడికల్ ఇనిస్టిట్యూట్ వస్తే చాలావరకు ఉపయోగపడుతుంది. దీనిని కూడా మనం ముందుకు తీసుకుపోగలిగితే కొంత వరకు ఉపయోగం వచ్చే పరిస్థితి వస్తుంది. ఇది కాకుండా, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్‌లో అంగన్‌వాడీ సెంటర్స్‌లో న్యూట్రిషియన్ కోసం శ్రద్ధ పెడుతున్నాం. ఈ వర్కర్లు ఎవరైతే ఉన్నారో, సూపర్ వైజర్లకు 7వేలు, వర్కర్లకు 4500 రూపాయలు చేశాం. అదనంగా రూ.312కోట్లయినప్పటికీ పేద పిల్లలకు తిండి పెడుతున్నారు. వాళ్ల బాగోగులు చూస్తారన్న ఉద్దేశంతో పెద్ద ఎత్తున భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున వీళ్ల శాలరీలు పెంచిన ప్రభుత్వం ఈ ప్రభుత్వమని మీకు తెలియజేసుకుంటున్నాను. (చప్పట్లు) అంగన్‌వాడీ సెంటర్లన్నీ బిల్డింగులు కట్టాలని అనుకుంటున్నాం. నిన్ననే 20పాయింట్ ప్రొగ్రామ్ ఒకటి అనౌన్స్ చేశాం.

ఇంకొక పక్క ఎడ్యుకేషన్‌లో బడి పిలుస్తుందని కార్యక్రమం పెట్టాం. డిజిటల్ క్లాస్ రూమ్స్ తీసుకువస్తున్నాం. అన్ని వెల్ఫేర్ హాస్టల్స్‌ని ఒక పద్ధతి ప్రకారం రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మారుస్తున్నాం. వెల్ఫర్ హాస్టల్స్‌కు కొంచెం ఖర్చు అవుతుంది. ఇంకా కొంచెం ఖర్చు పెడితే రెసిడెన్షియల్ స్కూల్స్ కూడా వస్తాయి. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో క్వాలిటి చాలా బాగుంది. అందుకని పేద పిల్లలందరూ కార్పొరేట్ స్కూల్స్ కంటే మిన్నగా రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకునే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను. ఇదే కాకుండా ఇంకొక పక్కన ఏడు సెంట్రల్ ఇనిస్టిట్యూషన్స్ వచ్చినాయి. IIT, IIIT, NIT, IISER &

IIM ఇవ్వన్నీ కూడా వచ్చాయి. ఇవన్నీ కొన్ని అడ్మిషన్స్ అయినాయి. కొన్ని బిల్డింగులు కట్టుకోవాలి. ఇక్కడ కూడా సెంట్రల్ యూనివర్సిటీ, ట్రైబల్ యూనివర్సిటీ రావాలి. అవి వచ్చిన తరువాత అన్ని కూడా సవ్యంగా జరిగితే, ఆరు, ఏడు సంవత్సరాలు పడుతుంది. ఇప్పుడు మనం ప్రారంభిస్తే ఫైనల్ కోర్సు పూర్తి అవ్వడానికి ఆరు సంవత్సరాలు పడుతుంది. అందులో నిధులు కొరత లేకుండా చేస్తే తప్ప ఇవన్నీ కూడా సాధ్యం కావు. ఆ విషయం కూడా గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఇంకొపక్కన క్యాపిటల్ సిటీలో కూడా చాలామంది ప్రైవేట్ యూనివర్సిటీలు వస్తామని అన్నారు. Amethi, SRM, Amritha, INDO-UK, Health Care, ఇలాంటివన్నీ వస్తామని అన్నారు. అవి కూడా వర్క్అవుట్ చేస్తున్నాం. ఇంకొక పక్క ఈరోజు స్మార్ట్ వార్డ్ గానీ, స్మార్ట్ విలేజ్ కింద పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకున్నాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం, కాకినాడని స్మార్ట్ సిటిలుగా డిక్లేర్ చేశారు. మన ప్రభుత్వం తరపున కర్నూల్ని కూడా స్మార్ట్ వార్డ్గా అనౌన్స్ చేసుకోవడం జరిగింది.

అదేమాదిరిగా ఎస్హెచ్జికి, డ్వాక్రా సంఘాలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నాం. ఎక్కడికక్కడ డిజిటల్ లిటరసీ గానీ, లైవ్ స్కిల్స్ గానీ చేస్తున్నాం. ఇంకొక పక్కన మీరు చూస్తే, అనేక కార్యక్రమాల ద్వారా బ్యాంకు లింకేజీ గానీ, capital infusion గానీ, అన్న సంజీవని క్రింద అన్ని మెడికల్ ఆసుపత్రులను వీళ్లకు ఇచ్చాం. ఇంకొక పక్క పెద్ద పెద్ద మల్టీ నేషన్స్తో లైజాన్ పెడుతున్నాం. వీళ్లు తయారు చేసిన వస్తువులను, ప్రపంచం మొత్తం అమ్మడానికి ఇదొక కార్యక్రమం క్రింద తీసుకునే పరిస్థితికి వచ్చాం. ఈరోజు మీరు చూస్తే స్పోర్ట్స్కి అక్కడ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేని పరిస్థితి, యూత్కి ఒక యావగేషన్ ఉండాలి. అందుకే యూత్కి ప్రాధాన్యత ఇస్తున్నాం. చదువు ఎంత ముఖ్యమో వాళ్లకు కేరిర్ కూడా అంతే ముఖ్యం. అందుకే స్కిల్ బిల్డింగ్ తీసుకువచ్చాం. ఈ సంవత్సరం రూ.500కోట్లు పెట్టాం. యూత్ ఎంపవర్మెంట్ కోసం రూ.500కోట్లు పెట్టి, అవసరమైతే ఇంకా ఎస్సీ, ఎస్టీకి డబ్బులన్ని మొబిలైజ్ చేసి యువతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. స్కిల్ డెవలప్మెంట్కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాం. ఉద్యోగాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాం. మనం చేసే ఇండస్ట్రీల వల్ల, సర్వీసుల వల్ల యువత బాగుపడే పరిస్థితికి వస్తుంది. అదే మాదిరిగా గవర్నమెంట్లో ఏవైతే ఉద్యోగాలున్నాయో ఎస్టిమేట్ చేసి రాబోయేరోజుల్లో వీలైనంత తొందరలోనే ఇంటర్వ్యూలకు పిలుస్తున్నాం. గవర్నమెంట్లో ఉండే ఉద్యోగాలకు ఇంటర్వ్యూలను పిలిచి, వీలైనంత తొందరలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని మీకు తెలియజేస్తున్నాను. ఉద్యోగాలు కల్పించడమే కాదు. అక్కడ నుంచి స్వయం ఉపాధి గానీ, ఇంక్యూబేషన్ గానీ, స్టార్టప్ విలేజస్ గానీ, మన రాష్ట్రంలోనే కాకుండా వేరే రాష్ట్రాలకు ఉద్యోగాలు పోవాలంటే ప్లేస్మెంట్ ఏజెన్సిని రమ్మని వాళ్లకు స్కిల్ డెవలప్మెంట్ చేసే కార్యక్రమం ఒకటి పెట్టుకొని మనం ముందుకు పోతున్నామని మీకు తెలియజేస్తున్నాను.

ఇదేకాకుండా, కల్చర్ మరియు స్పోర్ట్స్ అయితే, ఆరోజు నేషనల్గేమ్స్ హైదరాబాదులో పెట్టాం. ఆఫ్రో ఏషియన్ గేమ్స్ వచ్చాయి.ఈరోజు ఇదే స్ఫూర్తితో మళ్లీ 2018గానీ, 2019గానీ

నేషనల్ గేమ్స్ మన రాష్ట్రంలో పెట్టాలని కోరుకున్నాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒప్పుకున్నారు. ఒలంపిక్ గేమ్స్ అసోసియేషన్ ఒప్పుకుంది. తప్పకుండా మొట్ట మొదటిసారిగా 2018లో గానీ, 2019లోగానీ నేషనల్ గేమ్స్ మన రాష్ట్రంలో వస్తాయి. ఇది ప్రారంభం. ఇక్కడి నుండి ఏవిధంగా ముందుకు పోవాలో, ఆ విధంగా ముందుకు పోతాం.

ఇంకొకపక్క కల్చర్‌కు, టూరిజానికి ప్రాధాన్యతనిచ్చాం. మన రాష్ట్రంలో ఎక్కువ కల్చర్ ఉంది. కూచిపూడి మన వారసత్వం. కానీ కూచిపూడిని మనం మర్చిపోతున్నాం. ప్రపంచమంతా గుర్తుపెట్టుకునే పరిస్థితి వచ్చింది. అందుకనే కూచిపూడికి పూర్వ వైభవం, పూర్వ ప్రాధాన్యత రావాలని, ఎక్కడైతే కూచిపూడి నృత్యం పుట్టిందో, అక్కడ కూచిపూడికి ప్రాధాన్యత ఇవ్వాలని రూ.100 కోట్లు గ్రాంట్ చేశాం. దాన్ని ఇంకా ముందుకు తీసుకుపోతాం. దానిని ఒక మంచి సెంటర్‌గా చేసి, ప్రతీ ఒక్క స్కూల్లో, కాలేజీల్లో ఇటీవల చూస్తున్నాం. ఏ ఫంక్షన్ ఉన్నా కంపల్సరీగా కూచిపూడి నృత్యాన్ని పెట్టమని చెప్పాం. చాలా బాగా చేస్తున్నారు. మంచి ఆదరణ వచ్చే పరిస్థితి వచ్చింది. మన సంప్రదాయాల్ని, సంస్కృతిని, మన భాషను కాపాడుకోవాలి. ఇవి కాపాడుకోకపోతే మనకు ఇబ్బందులు వస్తాయి. దానికి కూడా ఎప్పటికప్పుడు ఈ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇంతకుముందు మీకు చెప్పాను. టూరిజం కూడా చాలా ఇంపార్టెంట్ సెక్టార్. ప్రపంచం మొత్తం చూస్తే, పది లక్షల రూపాయలు ఖర్చు పెడితే, వ్యవసాయంలో 25 మందికో 26 మందికో ఉద్యోగాలు వస్తాయి. అదే పది లక్షల రూపాయలు ఖర్చు పెడితే, ఒక పదహైదు, పదహారు మందికి ఇండస్ట్రీస్‌లో ఉపాధి కలిగే అవకాశముంది. అదే టూరిజంలో ఖర్చు పెడితే అరవై, డెబ్బై మందికి ఉపాధి కలిగే అవకాశముంది. ఇవాళ ప్రపంచం మొత్తం టూరిజం పెద్ద ఎత్తున అభివృద్ధి అవుతోంది. సర్వీస్ సెక్టార్‌కు మూల కారణం టూరిజం. అలాంటిది మన దేశంలో తక్కువ ఉంది. కొన్ని రాష్ట్రాలే ప్రాధాన్యత ఇచ్చారు. మనకు religious tourism చాలా బాగుంది. దేవుళ్లపైన, దర్గాలపైన నమ్మకం ఎక్కువ కాబట్టి వస్తున్నారు. దీనిని ఇంకా టూరిజంగా చేయగలిగితే బ్రహ్మాండమైనటువంటి బీచ్‌లు, Hills ఉన్నాయి. ఇంకొక పక్కన ప్రకృతి సంబంధించిన విషయాలు ఉన్నాయి. గండికోట బెస్ట్ ప్రదేశం ఉంది. ఇవన్నీ కూడా చేసి టూరిజంని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. ఇంకొక పక్క ఐడియాలు ఏవిధంగా ఉంటాయన్నదానికి ఏపీ ఆప్టిక్ ఫైబర్ కూడా ఒక ఉదాహరణ. దీనిని కూడా రాజకీయం చేశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిజిటల్ ఇండియాలో ప్రతి ఒక్క ఇంటికి ఫైబర్ తీసుకువెళ్లాలని ఒక కార్యక్రమం పెట్టారు. కానీ, దానిని 100 mbps గ్రామానికి కడితే, నేను ఒక్కటే అడిగాను.100 mbps గ్రామానికి కడితే,1000కుటుంబాలకు పాయింట్ వన్ వస్తుంది. అది చాలదు అంటే, ఎస్టిమేట్స్ ఇవ్వమని అన్నారు. నేను ఎస్టిమేట్స్ తయారు చేసి 4900కోట్లు రూపాయలు అవుతుంది. అది ఇంకా కన్సిడరేషన్‌లో ఉంది. Meanwhile, మాకు ఒక ఆలోచన వస్తే కరెంట్ పోల్స్ పైన ఒక ఫైబర్‌ను తీసుకువస్తున్నాం. ఈ ఫైబర్‌ను ఇంటి ఇంటికి ఇవ్వడానికి జూన్ లోపల

పూర్తి అవుతుంది. ఈ ఆప్టిక్ ఫైబర్ ఇంటికి వస్తే, 10 నుంచి 15 mbps మీ టివికి, ఇంటర్‌నెట్‌కు, మీ ఫోన్‌కు గానీ 150 రూపాయలు నెలకు కడితే ఎంత band width కావాల్నో ఉపయోగించే సదుపాయాన్ని ఈ గవర్నమెంట్ ఇస్తుందని మీకు తెలియజేస్తున్నాను. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఆలోచించుకునే పరిస్థితికి వచ్చారు. దీని కోసం రూ.380 కోట్లు ఖర్చు అయ్యింది. దీని గురించి కూడా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. అంటే, మనం ఆలోచించుకోవాల్సింది ఈ ప్రభుత్వం ఈ ఒక్క కార్యక్రమమే కాదు ఏదైనా సరే వినూత్నంగా పోగలుగుతున్నామో అవన్నీ పోవడానికి మనం ఆలోచిస్తున్నాం. ఈరోజు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 12,014 కోట్ల రూపాయలు ఇరిగేషన్ పైన ఖర్చు పెట్టాం. అదేమరి ఇంకొక పక్కన చూస్తే, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకుంటూ మిగిలిన అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు 15, 20 వేలు ఖర్చు పెడితే పూర్తి అవుతాయి. అది పూర్తి అయితే రాష్ట్రం కరవు రహిత రాష్ట్రంగా తయారు అవుతుంది. మీరు అన్ని ప్రాజెక్టులు చూస్తే, ప్రతీ ఒక్క దానికి ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీ-నీవా ప్రాజెక్టుకు 362 కోట్ల రూపాయలు పెట్టాం. గాలేరు-నగరి ప్రాజెక్టుకు రూ.434 కోట్లు ఖర్చు పెట్టాం. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.249 కోట్లు ఖర్చు పెట్టాం. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రూ.15కోట్లు, పోలవరం కుడి కాలువకు 981 కోట్ల రూపాయలు, పట్టిసీమ ప్రాజెక్టుకు 1200 కోట్ల రూపాయలు, పోలవరం ఎడవ కాలువకు 34 కోట్ల రూపాయలు, తోటపల్లి ప్రాజెక్టుకు 71 కోట్లు, వంశధార ప్రాజెక్టుకు 30 కోట్ల రూపాయలు. ఈ విధంగా ప్రాధాన్యత ఉండే కార్యక్రమాలను 3380 కోట్ల రూపాయలు ఇప్పటికి ఖర్చు పెట్టడం జరిగింది.

**సా.5.50 (53)**

నేను ఒకటే మాట చెప్పాను. ఇరిగేషన్‌కు నిధుల కొరత లేదు. అవసరమైతే అప్పు తీసుకుంటాం. ఎట్టి పరిస్థితుల్లోనైనా పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామని చాలా స్పష్టంగా చెప్పాను. ఆ మాటకు కట్టుబడి ఉన్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ తొందరలో ఇరిగేషన్‌ను పూర్తి చేసుకోవలసిన అవసరముంది. ఇప్పుడు ఇష్టానుసారంగా మాట్లాడే పరిస్థితికొచ్చారు. పోలవరం కుడి కాలువ7వ ప్యాకేజ్ ఎల్‌అండ్‌టీకి 25.10. 2004లో ఇవ్వడం జరిగింది. విష్ణుకుమార్ రాజు గారు మాట్లాడారు. వాస్తవాలుంటే చెప్పమని అడిగారు. అన్నీ ఇక్కడ సమాధానాలు చెప్పలేము. ఏదైతే ఇంతకుముందు అలిగేషన్ చేశారో పోలవరం కుడికాలువ 7వ ప్యాకేజి ఎల్‌అండ్‌టికి 25.10.2004లో ఇచ్చారు. ల్యాండ్ ఆక్విజిషన్ ఎక్కడికక్కడ పనులు కాకుండా మొత్తం మిగిలి పోయే పరిస్థితి వచ్చింది. వాళ్లను చేయమంటే వాళ్లు చేయము అన్నారు. మేం ఒక రూల్ చేసుకున్నాం. అదే రేటుకు ఎవరు వచ్చినా వాళ్లకివ్వాలనుకున్నాం. ఎవరూ రాకపోతే క్యాన్సిల్ చేసి టెండర్‌కు పోతున్నాం. అందులోనే వేరేవాళ్లొచ్చారు. ఒక్క పైసా ఎక్కువ ఇవ్వలేదు. కాని అదనంగా వర్క్ చేసినప్పుడు దానికి కూడా డబ్బులు పే చేశారు తప్ప వాళ్లు చెప్పినట్లు ఏదో రేట్లు పెంచేశారన్నది నిజం కాదు. అది వాళ్లకే తగును తప్ప ఈ ప్రభుత్వం చేయలేదని మీకు తెలియజేస్తున్నాను. నేను ఎక్కువ మీటింగులు పెట్టానంటే ఇరిగేషన్‌కే పెట్టాను. చాలా టెక్నికల్ సమస్యలున్నాయి. చాలావరకు సమస్యలుంటే ఎప్పటికప్పుడు చర్చించడమేకాకుండా కేబినెట్‌లో

కూడా చర్చించి అన్నీ క్లియర్ చేసుకుంటూ వచ్చాం. వాళ్లు చేసిన పనులు చూస్తే చాల బాధ కలుగుతుంది. ఆ రోజు వీళ్లు మట్టి పనులు చేసి డబ్బులు డ్రా చేశారు. ఒక్క స్ట్రక్చర్ కట్టలేదు. కాంప్లికేటెడ్ వర్క్స్ చేయలేదు. పది సంవత్సరాల తరువాత రేట్లు పెరిగిపోయి వాళ్లు కూడా దివాళా తీసే పరిస్థితికొచ్చారు. ఈ రోజు దేశం మొత్తం కాంట్రాక్టర్లు కూడా ఎన్‌పీ అయిపోయారు. దానికి కారణం ఒక పద్ధతి లేకుండా డబ్బులు తీసుకొని వీళ్లందర్నీ ముంచేసే పరిస్థితికొచ్చారు. ఈ ప్రభుత్వం ఎవ్వరికీ సపోర్ట్ చేయలేదు. సపోర్ట్ చేయాల్సిన అవసరం లేదు. పనులు కావాలి. ఆ పనులు ఎప్పటికప్పుడు కావాలంటే కొన్ని నిర్ణయాలు చేశాం. ఆ నిర్ణయాలు కేబినెట్‌కొచ్చాయి. కొంతమంది మాట్లాడుతున్నారు సిఎస్‌లు సంతకం పెట్టలేదు, ఇంకొకటి ఇంకొకటి అని. నేను చెబుతున్నాను. ఏదైనా పనిచేసినప్పుడు ఒక ట్రాన్స్పరెన్సీ పెట్టుకొని కేబినెట్‌కు వచ్చినప్పుడు డెఫినెట్‌గా అవన్నీ కూడా చర్చిస్తాం. ఫైళ్లు పెట్టడం అవన్నీ వాళ్ల బాధ్యత. కొన్ని కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల ఆ ఫైళ్లు కేబినెట్‌కు రాకపోతే మళ్లీ ఆ ఫైళ్లు తెప్పించుకున్నాం. క్లియర్ చేశాం. ప్రాజెక్టులన్నీ ఒక ప్రత్యేకమైన ఫాస్ట్రాక్‌లో పెట్టాం. ఇక్కడెవరికో ఇంటరెస్ట్ ఉందని కాదు. ఈ ప్రభుత్వం పనిచేసేది రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేస్తున్నాం. కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం కాదు. ఆ విషయం మీ నాయకులు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. 24 గంటలూ ఇష్టప్రకారం చేశారు. నిన్నామొన్నా మీరు పేపర్లలో చూశారు. చాలా దారుణమైన వార్తలు. ప్రతిదానికీ లింకు పెట్టి అవినీతి పేపరుందని పేజీలకు పేజీలకు రాసేస్తున్నారు. అంటే ఎక్కడికిపోతున్నారో నాకైతే అర్థం కావడం లేదు. దానితో ప్రతిఒకరికీ టెన్షన్. నిద్ర లేచింది మొదలు ఇష్టానుసారం రాసేస్తే, గుడ్డ కాల్చి ముఖాన వేసి నువ్వే తుడుచుకో అంటే ఏం న్యాయమో మనం ఆలోచించుకోవాల్సిన అవసరముంది. ప్రతిఒకరికీ ఆత్మాభిమానం ఉంది. నీతినిజాయితీగా బ్రతుకుతున్నాం. నా మీద ఒకసారి కాదు రెండుసార్లు కాదు 26 సార్లు కాంగ్రెస్ నాయకులు కాని వీళ్ల తండ్రి గారు కాని కోర్టుకెళ్లారు. కాని ఏంచేశారని అడుగుతున్నాను. నీతినిజాయతీగా ఉన్నాం కాబట్టి ఎప్పుడు కూడా ఎంక్వయిరీలు ఫేస్ చేయకూడదనుకున్నాం కాబట్టి ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్నాం కాబట్టి మనం ముందుకు పోగలిగాం. ఏలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం. అలాంటిది 24 గంటలు కూర్చోని ఇష్టానుసారంగా రాసేసి ఈ ప్రభుత్వాన్ని మెలైన్ చేద్దామనుకుంటే మెలైన్ చేయలేరు. ఆ విషయం వీళ్లు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. కావాలని చేస్తున్నారు. ఈ రోజు ఇక్కడ లేకపోవచ్చు. నేను ఈ రోజు వాళ్ల విషయం ఇక్కడ తీసుకురావాలనుకోలేదు కాని రాష్ట్ర ప్రయోజనాల కోసం తీసుకురావలసిన అవసరముంది. ఒకసారి వాళ్ల పేపర్లో చూడండి. టీవీలో చూడండి. ఎక్కడనుంచి వచ్చాయి అవి? ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉన్నాయి. ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్‌మెంట్‌లో ఉన్నాయంటే అవి ఈ రాష్ట్రం యొక్క ఆస్తులు. ఈడీ అటాచ్‌మెంట్ చేసిన తరువాత వాటిని వేరేవాళ్లకు అప్పజెప్పారు. గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు ఇదే విధమైన అవినీతికి పాల్పడితే దానిని వేరే బ్యాంకులో కలిపారు. అలాంటివి ఈ రోజున ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉన్నాయి. మనం ఒక బిల్లు కూడా పాస్ చేశాం. ఆ బిల్లు ప్రకారం స్పెషల్ కోర్టులు పెట్టాం. ఒడిశాలో తీసుకొచ్చారు. బిహార్‌లో తీసుకొచ్చారు. ఏవైతే అవినీతి అక్రమ

ఆస్తులున్నాయో అవన్నీ తీసుకొని ప్రజా ప్రయోజనాల కోసం ఖర్చు పెట్టారు. ఆవిధంగా హేండోవర్ చేసుకొని ఖర్చు చేస్తే మనం కూడా ఆ దిశగా పోతుంటే మన మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. కామినేని శ్రీనివాస్ గారు చెప్పింది చాలా వాస్తవం. పంది పూర్తిగా బుర దలో కూరుకుపోయి మన మీద కూడా ఆ బురదను చల్లే ప్రయత్నం చేస్తుంది. అంటుకునే సమస్య లేదు. అలాంటి పందులను దగ్గరికి కూడా రానిచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వానికుండదని నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. (అధికార పక్ష సభ్యులచే హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి.) అప్పుడప్పుడూ నిరాధారమైన ఆరోపణలు చేసినప్పుడు బాధ కలుగుతుంది. ఏకవచనంతో ఇష్టానుసారంగా మాట్లాడినప్పుడు మనస్సు చివుక్కుమంటుంది. అయినా కూడా ప్రజల కోసం పని చేస్తున్నాం. ప్రజా ప్రయోజనాల కోసం పని చేస్తున్నాం. అలా పనిచేయాలనుకున్నప్పుడు మనం వాటిని పట్టించుకోకూడదు. మనం వాటిని యాజిటీస్‌గా తీసుకుంటే పని చేయలేం. నేను ఇంతకు మునుపే సీసీ రోడ్ల గురించి చెప్పాను. కాంగ్రెస్ హయాంలో రూ.5,688 కోట్లు మెటీరియల్ ఎక్స్‌పెండిచర్ ల్యాప్స్ అయింది. ఈ ప్రభుత్వంలో మేమొచ్చిన తరువాత 3751 కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లు వేశాం. ఇంకా ఈ నెల వరకు ఐదారువందల కిలోమీటర్లు వేసే పరిస్థితి ఉంది. ఈ ప్రోగ్రామ్ మనకు బాగా ఉపయోగపడే పరిస్థితి వస్తుంది. నేను ఇంతకుము నుపు చెప్పినట్లు ఆంధ్రప్రదేశ్‌లో 33 నుంచి 37 శాతం బ్యాంక్ లింకేజి ఉంటే మన తరువాత కర్నాటక, తమిళనాడు వరుసగా 16, 14 శాతం ఉన్నాయి. వేరే రాష్ట్రాలయితే రెండుమూడు శాతం మాత్రమే ఉండే పరిస్థితి ఉంది. ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారం చేసుకుంటూ ఈ ప్రభుత్వం ముందుకుపోతున్నది. ఇవన్నీ చూసినప్పుడు ఈ ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన విధానం ప్రకారం ముందుకుపోతున్నది. మనం చేసే పనులను డిస్టర్బ్ చెయ్యాలని కొంతమంది ఇష్టానుసారంగా మాట్లాడే పరిస్థితికొస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఈ రోజు జరిగిన సంఘటనలు చూస్తే ఫస్ట్‌డే వాళ్లు మాట్లాడారు. మాట్లాడి తిట్టవలసిందీ లేనిపోనివన్నీ తిట్టి బయటికిపోయే పరిస్థితికొ చ్చారు. ఈ రోజు మనం ఏమాత్రం వద్దనుకున్నా ఈ సబ్జెక్ట్ డీల్ చేయకపోతే ప్రజల్లో అపోహలొస్తాయనే ఉద్దేశంతో మనం వాళ్లను సస్పెండ్ చేసి ముందుకుపోయే పరిస్థితి వచ్చింది. నాకు ఈ సమయంలో మహాత్మాగాంధీ కొటేషన్ ఒకటి గుర్తుకొస్తున్నది.

"First they ignore you. Then they laugh at you. Then they ridicule you. Then they fight with you and attack you. Move on and stick to your principles. Then only you will win". .... మహాత్మా గాంధీ

ఇది ఎగ్జాక్ట్‌గా హండ్రెడ్ పర్సెంట్ ఇక్కడ వర్తిస్తుందనిపిస్తుంది. (అధికార పక్ష సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తపరిచారు.) మీరు చూస్తేఒక్కోసారి మనల్ని లెక్కపెట్టకుండా మాట్లాడతారు. ఈ రోజు కూడా రాజు గారు అంటున్నారు. ఏంటయ్యా నువ్వు నవ్వుతున్నావని. మనకర్థం కాదు. ఏం చెప్పినా నవ్వుతారు. మనం నవ్వలేం. మనకు ఒక ఆరోపణ చేస్తే బాధ కలుగుతుంది. మనసు చివుక్కుమంటుంది. అలాంటి సమస్యలుంటాయి. రిడికుల్ చేస్తారు. చిన్నా పెద్దా తార తమ్యం లేకుండా ఇష్టానుసారం రిడికుల్ చేయడం, ఎగతాళి చేయడం, గేలి చేయడం, అదేవి

ధంగా మన మీద అటాక్‌కు కౌంటర్ అటాక్ పెడతారు. ఇవన్నీ చూస్తుంటే చాలా బాధేస్తుంది. ఏదేమైనా మనకు ఒక మ్యాండేట్ ఉంది. ప్రజలు అచంచల విశ్వాసం పెట్టుకొని ఎన్నికలలో మనకు ఓట్లు వేశారు. వాళ్లకు కష్టాలున్నాయి. అభద్రతాభావంతో ఉండే ప్రజానీకం తెలుగు దేశం పార్టీ, బీజేపీ వస్తే ఈ రాష్ట్రం బాగుపడుతుందన్న ఉద్దేశంతో ఆ రోజు ఓట్లు వేయడం జరిగింది.

**సా.6.00 (54)**

అదే మాదిరిగా ఈ ప్రభుత్వం ఎపుడు కూడా గుర్తుంచుకోవాల్సింది ఏమంటే ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా సమీక్షించుకుంటున్నాం. ఇటీవల ఇసుక విధానంలో కొన్న సమస్యలు వస్తే నేను ఏమాత్రం పట్టుదలకు పోకుండా ఆరోజు చాలా స్పష్టంగా ఏమి చేస్తే బాగుంటుందని ఆలోచించి రాష్ట్రంలో ఇసుకను ఉచితంగా ఇస్తే పరిష్కారం వస్తుందని భావించి దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇసుకను ఉచితంగా అందిస్తున్నాం. అందుకని ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉంటే ప్రజానీకానికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయం మీరు కూడా ఆలోచించించండి. ఈ రోజు అనేక కార్యక్రమాలను శాచ్యురేషన్ విధానంలో తీసుకెళుతున్నాం. క్షేత్రస్థాయిలో పనుల ఫలితాలు సానుకూలంగా కనిపిస్తున్నాయి. అయితే మనకు తగినంత ఆదాయం రాకపోవడంతో మనకు ఇబ్బందులున్నాయి. మనకు ఇంకా కొన్ని కమిట్‌మెంట్స్ ఉన్నాయి. ఈ విషయంలో కేంద్రం కూడా సహకరించాలి. నేను రేపు కూడా కేంద్రం వద్దకు వెళుతున్నాను. నేను వారిని కోరేది ఒకటే. మన రాష్ట్రంలో మనకు రెవెన్యూలోటు కనిపిస్తుంది. పొరుగు రాష్ట్రాల కంటె మనకు రూ.35వేలు, 40వేలు తలసరి ఆదాయంలో తక్కువ ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా తక్కువ ఆదాయం వచ్చే పరిస్థితి ఉంది. ఇలాంటి సమయంలో కేంద్రం కూడా సహకరిస్తే అయిదారు సంవత్సరాల తర్వాత మనం అభివృద్ధి చేసిన వాటిద్వారా కేంద్రానికి కూడా ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది. మన రాష్ట్రంలో పెరుగుదల రేటు 11 శాతం ఉంటే ఆ పెరుగుదలవల్ల కేంద్రానికి, రాష్ట్రానికి కూడా పన్నుల ద్వారా ఆదాయం వస్తుంది. దానివలన కూడా కేంద్రానికి ఆదాయం పెరుగుతుంది. మనకు కూడా ఉన్న ఇబ్బందులు తొలగుతాయి. రేపు కేంద్రం వద్దకు వెళ్లి మరలా ఒకసారి మాట్లాడతాను. రాష్ట్ర విభజన సమయంలో చెప్పినవన్నీ ఒకసారి చూసి వాటి ప్రకారం నిధులు ఇవ్వమని కోరతాను.

ఇంతకు ముందు ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ నేను ఢిల్లీ వెళ్లి ఎందుకు మాట్లాడలేకపోతున్నానంటే నా మీద తెలంగాణలో కేసు ఉన్నందుకు అని మాట్లాడుతున్నారు. నేనొకటే చెబుతున్నాను. నేను ఏ తప్పూ చేయనపుడు ఎవరికీ భయపడాల్సిన అవసరంలేదు. నా జీవితంలో ఎపుడూ భయపడలేదు. అదే మాదిరిగా కేంద్రంలో కూడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి ఎప్పటికప్పుడు పర్స్యూ చేసి ఎంత వీలైతే అంతవరకు నిధులు తెచ్చుకోగలిగాం. అయితే మనకుండే ఇబ్బందులలో విభజన చట్టంలో పెట్టినవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తే తప్ప మనం రికవరీ కాలేము.

ఇంకొక మాట కూడా చెప్పాలి. రాష్ట్ర విభజన సమయంలో హైదరాబాదు లాంటి నగరాన్ని అభివృద్ధి చేయాలంటే 5 లక్షల కోట్లు అవసరమని అంటే, అప్పటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దిగ్విజయ్ సింగ్‌గారు మాట్లాడుతూ, బిల్డింగులకు 5 వేల కోట్లే కదా, మేం ఇస్తాం, బ్రహ్మాండమైన సిటీ కడతామని చెప్పారు. మనం చెప్పిన విషయాలను ఏమాత్రం లెక్కచేయకుండా బిల్డింగులకోసం మాత్రమే నిధులు ఇస్తామన్నారు. ఆ విషయాలను చట్టంలో పెట్టారు. మీ అందరి సమక్షంలో కేంద్రానికి ఒక విషయం చెప్పదలచాను. మనకు పొరుగున ఉన్న మూడు రాష్ట్రాలతో సమానంగా మనం అభివృద్ధి చెందేవరకు మనకు అవసరమైన నిధులతోబాటు విభజన చట్టంలో పెట్టినట్లుగా ఒక పాలసీ తీసుకొని మనకు పూర్తిగా సహకరిస్తే మన రాష్ట్రం అభివృద్ధి కావడమే కాకుండా తద్వారా కేంద్రానికి కూడా సహకరించే పరిస్థితి వస్తుంది కాబట్టి అవన్నీ చేయాలని ఈ సభ ద్వారా మరొకసారి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రతిపక్ష నాయకుడు చాలా వల్గర్‌గా మాట్లాడారు, ఏకవచనంతో మాట్లాడుతూ నేను ఢిల్లీలో ఏదో చేస్తున్నట్లు మాట్లాడారు. వారు చెప్పినట్లు నేనెవరికీ భయపడాల్సిన అవసరం లేదు, భయపడను. ప్రస్తుతం మన రాష్ట్రం ఇబ్బందులలో ఉంది కాబట్టి మనకు అందరి సహకారం అవసరం కాబట్టి అందరి సహకారం తీసుకోవడంలో ముందుంటాం. ఇలాంటి ప్రతిపక్షం ఉండి అడ్డుపడుతున్నా కూడా మనం మాత్రం ముందుకు వెళ్లడం తప్ప నా జీవితంలో వెనక్కి తిరిగి చూసిన సందర్భం లేదనే విషయం వారు గుర్తుపెట్టుకోవాలి. విభజన వలన మన రాష్ట్రం ఇబ్బందులలో ఉంది, కష్టాలలో ఉంది. ఇపుడిపుడే కోలుకొనే పరిస్థితి ప్రారంభమైంది. ఇంకా చాలా ముందుకు వెళ్లాల్సిన అవసరముంది. ఆర్థికవనరుల లేమితోబాటు చాలా సమస్యలున్నాయి. వారు ప్రతి ఒక్క దానినీ వక్రీకరించి మాట్లాడుతున్నారు.

పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ ప్రాజెక్టు వచ్చినా కూడా వారు భరించలేకపోతున్నారు. రాబోయే సంవత్సరం రాయలసీమకు నీరు వస్తే, చివరకు వారి ప్రాంతానికి, వారి గ్రామానికి నీరు వచ్చినా, వారి పక్కవారు, వారి గ్రామస్తులు బాగుపడినా కూడా వీరు చూసి ఓర్వలేని మనస్తత్వం ఏమిటో నాకు అర్థం కావడంలేదు.

ఇంకొకపక్క చూస్తే నేను రాజధానికి తాత్కాలిక భవనాలు నిర్మిస్తుంటే తాత్కాలిక భవనాలకు రూ.320కోట్లు ఖర్చు పెడుతున్నారని మాట్లాడుతున్నారు. ఆ తరవాత నేను క్లారిటీ ఇచ్చాను. రాజధాని తాత్కాలికంగా ఉంటుంది కానీ భవనాలు శాశ్వతంగా ఉంటాయని, ఆ భవనాలను తరవాత ఇతర అవసరాలకు ఉపయోగించుకుంటామంటే దానికి కూడా మరలా తప్పుపడుతూ మాట్లాడుతున్నారు. మరలా రాజధాని కడతామంటే ఎందుకు కడుతున్నారని అంటున్నారు. వారి ఉద్దేశం ఏమిటో ఎవరికీ అర్థం కావడంలేదు. మనం హైదరాబాదులో ఇక్కడ

ఉంటూ అక్కడ పరిపాలించడం కరెక్ట్ కాదు. మనం ప్రజలకు అందుబాటులో ఉండాలి. ఇపుడు నేను అక్కడ ఉన్నా అధికార యంత్రాంగం ఇక్కడ ఉంటే సమీక్షలకు అక్కడకు వస్తుండడంవలన చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి, సమస్యలు వస్తున్నాయి. పాలకులు, అధికార యంత్రాంగం అంతా ఒకే చోట ఉండాలని నిర్ణయం తీసుకున్నాను. మీద్వారా సభకు, ప్రజలకు ఒక విషయం తెలియజేస్తున్నాను. జూన్ తరవాత వచ్చే శాసనసభ సమావేశాలు మన రాజధాని అమరావతిలోనే ఉంటుందనే విషయం గుర్తుపెట్టుకోవాలి. కొంతమందికి అక్కడ సమావేశం కావడం ఇష్టం లేదు. అందరూ కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని వారు బాధపడుతున్నారు.

ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని సంఘటనలు చూస్తుంటే చాలా బాధ కలుగుతుంది. కులాల మధ్య చిచ్చుపెడుతున్నారు. వీరి రాజకీయం కోసం, వీరి స్వార్థంకోసం కులాల మధ్య చిచ్చుపెడుతున్నారు. నేను ఏ కులానికీ అన్యాయం చేయను. ఈ ప్రభుత్వానికి అలాంటి ఉద్దేశం లేదు. అందరికీ న్యాయం చేస్తాం, అదే సమయంలో కొన్ని కొన్ని విషయాలలో చేసిన వాగ్దానాలను నిలబెట్టుకుంటాం. ఇంకొకపక్క ఆలోచిస్తే ఎవరైతే పేదవారున్నారో వారందరికీ అండగా ఉంటాం. ఒక కులంవారి దగ్గరకు వెళ్లినపుడు మీకు అన్యాయం జరిగిందని చెప్పి వారిని రెచ్చగొట్టడం, వారిని చూపించి ఇంకొక కులంవారిని రెచ్చగొట్టడం చేస్తున్నారు. ఇదెక్కడి చోద్యం? మతాలను రెచ్చగొట్టడం, ప్రాంతాల వారీగా రెచ్చగొట్టడం చాలా దుర్మార్గమైన కార్యక్రమం. రాష్ట్రంలోని ప్రజలందరినీ కోరుతున్నాను. మనం కష్టాలలో, సమస్యలలో ఉన్నాం. ఇటువంటి సమయంలో మన మధ్య విబేధాలు, మనస్పర్థలు సృష్టించినచో అది భావితరాలకు, భవిష్యత్తుకు దెబ్బ తీస్తుంది. నేను మీద్వారా ఒకటే హామీ చేస్తున్నాను. నేను కాపులకు గానీ, వెనుకబడిన వర్గాలకు గానీ, ఎస్సీ, ఎస్టీలకు కానీ, బ్రాహ్మణులకు గానీ, ఏ కులానికీ అన్యాయం చేయను. ఎవరైనా కులాల పేరిట సమాజంలో చిచ్చుపెట్టాలనుకొంటే మాత్రం ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మరొకసారి మీద్వారా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ గుర్తు చేస్తున్నాను. ఇన్ని సంవత్సరాలుగా ఏమీ చేయని వ్యక్తులను మీరేమీ చేయలేకపోయారు. ఈ రోజు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తే కొద్ది రోజులు మాత్రమే వేచి ఉండి పూర్తి ఫలితాలు వచ్చేవరకు వేచి ఉండకుండా లేనిపోని సమస్యలు సృష్టించడం మంచి పద్ధతి కాదని, మంచి పరిమాణం కాదనే విషయం గుర్తు పెట్టుకోవాలి.

దక్షిణ భారతదేశంలో మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలకంటె తక్కువ తలసరి ఆదాయంతో ఉంది. ఇది మనం కోరుకున్నది కాదు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రం కూడా మనకంటె ముందు ఉన్నాయి. మన మాత్రం వారందరి కంటె వెనుక ఉన్నాం. ఇది మనం కోరుకున్నది కాదు. విభజన చట్టంలో పొందుపరచినవి, విభజన సమయంలో హామీ ఇచ్చినవి కరెక్ట్‌గా చేసి ఉంటే మనకు ఈ ఇబ్బంది వచ్చేది కాదు. ఇలాంటి సమయంలో అందరం కలిసి ఆలోచించాలి, సమష్టిగా పయనించాలి, ఎప్పటికప్పుడు అర్థం చేసుకోవాల్సిన అవసరముంది.

వాటిని అర్థం చేసుకోకుండా, మనం మన పొరుగున ఉన్న రాష్ట్రాలతో సమానంగా పైకి రావాలంటే మనం ఇంకా అదనంగా కష్టపడాలి. త్యాగాలు చేయాల్సిన అవసరముంది. అలాంటి విషయాలను వదలిపెట్టి రాజకీయాల కోసం, స్వార్థం కోసం ఇష్టానుసారంగా కులాల మధ్య, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం  గురించి ఆలోచించాలని ప్రజలందరినీ కోరుతున్నాను. ఎప్పటికప్పుడు పూర్తి సమాచారం మీ ముందు పెడతాను. ప్రభుత్వం ఏమి చేస్తుందో మీకు తెలియజేస్తాను. దేశంలో ఆర్థికాభివృద్ధిలో, పాలసీలలో ముందున్నాం, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందున్నాం. మీరు కూడా పూర్తిగా సహకరించి ఈ రాష్ట్రాన్ని బాగుచేసుకొనే కార్యక్రమాలలో ముందుకు తీసుకెళ్లే కార్యక్రమాలలో అందరూ భాగస్వాములు కావల్సిందిగా మరొకసారి కోరుకుంటున్నాను.

గవర్నర్‌గారి ప్రసంగంలో పొందుపరచినవాటికి దశ, దిశ నిర్దేశించాం. ఏయే శాఖలకు ఏవిధంగా పెట్టబోతున్నామో, ఎలాంటి అప్రోచ్ తీసుకుంటున్నామో చాలా స్పష్టంగా అందులో పొందుపరచాం. కాబట్టి ఈ శాసనసభలో ఉంటే సభ్యులు, ప్రజలు అర్థం చేసుకోవాలి. ఎవరైతే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారో వారు కూడా అర్థం చేసుకొనే విధంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేసుకుంటున్నాను. గవర్నర్‌గారి ప్రసంగాన్ని ప్రతి ఒక్కరూ ఆమోదించవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటూ, దీనిని ప్రజలలోకి తీసుకెళ్లి ప్రజలలో కూడా చైతన్యం తీసుకొచ్చి వారు కూడా అర్థం చేసుకొనే విధంగా చేస్తే ఈరోజు జరిగిన పరిణామాలన్నీ ప్రజలకు వివరించగలిగితే ప్రజలు మనతో ఉంటారు. రాజధాని విషయంలో వారు చేస్తున్న రాజకీయాలపట్ల నాకు చాలా బాధ కలుగుతుంది. వారు అంటున్న మాటలకు ఎంత బాధ కలుగుతున్నదంటే అంత బాధ కలుగుతున్నది. చివరికి అక్కడి రైతులే వారికి సమాధానం చెప్పే పరిస్థితి వస్తుంది.

**6.10 pm (55)**

నేను రాజధాని ప్రాంత రైతులకు హామీ ఇస్తున్నాను. మీరు అధైర్యపడవద్దు. టెంపరరీగా ఇలాంటివన్నీ చేస్తుంటారు. అయినా కూడా మీరు ఏ నమ్మకమైతే నామీద పెట్టుకున్నారో ఆ నమ్మకంతో ముందుకు పోయి మీకు న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని మరొక్కసారి హామీ ఇస్తూ రాష్ట్రంలో ఉండే ప్రజానీకం అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. బాధ ఉంది, ఆవేదన ఉంది, తపన ఉంది. రాత్రింబగళ్లు పని చేస్తున్నాం. అయినా ఇలాంటి అడ్డంకులున్నాయి. ఇలాంటి అడ్డంకులను అధిగమించి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి మీ కష్టాలను పూర్తిగా తొలగించడానికి నిరంతరం పనిచేస్తాం. నిండు మనస్సుతో ఆశీర్వదించమని ప్రజలందర్నీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

జైహింద్,  జై జన్మభూమి.

MR.SPEAKER:   The question is :

The following Motion moved by Sri D.Narendera Kumar is before the House.

"That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in the Seventh Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 5.3.2016"

(Pause)

The Motion was then adopted by the House.

MR.SPEAKER: Now, the House is adjourned to meet tomorrow at 9.00 a.m.

**(The House then adjourned at 6.11 P.M. to meet again tomorrow at 9.00 a.m. i.e. on Thursday the 10th of March, 2016)**